# సౌశీల్య సాక్షులు

(పరలోకంలో విశ్వాసి చేయలేని పని,
ఆధ్యాత్మిక ముత్యాల సరాలు,
పువ్వులు నేర్పు సత్యాలు)



శ్రీమతి గ్రేస్ విజయ

# దేవునికి నా స్తుతులు

దేవుని దివ్యచరణాలకు వినయంతో నమస్కరిస్తూ నిండు కృతజ్ఞతలతో స్తుతిస్తూ మహిమపరచగల పుస్తక పరిచర్యలో కొనసాగు ధన్యతకై ఆనందిస్తున్నాను. దేవుడిచ్చిన తలాంతులను గుర్తించి వినియోగించు ధన్యతనిచ్చారు. ఆయన రాజ్య స్థాపనలో ఉపయోగపడే చిన్న సాధనంగా నిలబెట్టిన దేవ దేవునికివందనాలు. సువార్త పరిచర్య, భోదనా పరిచర్య, వ్యక్తిగత సేవలో కొనసాగించుటకు ప్రోత్సాహాన్ని స్తున్న సహవిశ్వాసుల బృందానికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. నా అన్నయ్య ప్రభువు చెంత చేరగా అమెరికా అన్నయ్య కాలి భాస్కర్ అన్న గారి ప్రోత్సాహాన్ని బట్టి రెండు పుస్తకాలు ముద్రించుటకు కృపనిచ్చిన దేవునికి, ఆర్ధిక సహకారాన్నిచ్చిన నా ఏకైక కుమార్తె డా॥ బ్యూలా కుటుంబానికి కృతజ్ఞతలు.

ప్రభువు మనల్నందరినీ దీవించి పరలోక వాసులనుగా చేయాలని
వినయంగా ప్రార్థిస్తూ....సదా మీ సేవలో సోదరి

**గ్రేస్ విజయ**





మా పరిచర్యలకు ఎల్లవేళలా సహకరించే మా కుమార్తె డా॥ బ్యూలా కుటుంబము



స్వర్ణోత్సవ వివాహ సంధర్భంగా మా కుటుంబాలన్ని కలిసి....

# పరలోకంలో విశ్వాసి చేయలేని పని

రచయిత:

మార్క్ కాహిల్

తెలుగు అనువాదం

శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్.

# One Thing you can't do in Heaven

by

Mark Cahil

**Transilated into Telugu by**

**Mrs. Grace Vijaya Ts**

**For Copies**
**Philips Publications,**
**D.No.47-2-7, Lourdu nagar,**
**Gunadala,**
**Vijayawada - 520 004.**

**Spandana Spiritual Monthly Magazine,**
**E.S.I.Hospital Road,**
**Gunadala,**
**Vijayawada - 520 004.**

**Printed at**
**Spandana Offset Printers,**
**Vijayawada 2, Ph 2430148**



# అంకితము

ప్రభువు మహిమార్ధము గొప్ప విశ్వాసి మార్క్ కాహిల్ గార్కి యీ పుస్తకాన్ని అంకితము చేస్తున్నాము.

ప్రభువు నిత్యత్వాన్ని గూర్చిన విలువైన భావాలతో ప్రభువును సేవిస్తున్న మార్క్ కాహిల్ గారితో పాటు క్రీస్తు సేవలో ఆత్మల రక్షణకై శ్రమిస్తున్న విశ్వాసులందరికీ నా అభినందనలు కృతజ్ఞతలు.

# ముందుమాట

ప్రభువు పాదాలకు వినయంగా నమస్కరిస్తూ అద్భుత పరిచర్య చేస్తున్న మార్క్ కాహిల్ గార్ని అభినందిస్తూ క్రైస్తవ సమాజానికి చిరుకానుకగా ఈ పుస్తకాన్ని అందిస్తున్నాను. ప్రతి క్రైస్తవుడూ మంచి సాక్షిగా జీవించాలనే క్రీస్తు ఆజ్ఞను అక్షరాలా పాటించుచూ నిత్యత్వంలో నిత్యమూ జీవించే అర్హత తోటి వారికి కావాలనే తీవ్ర తపనగల విశ్వాసి మార్క్ కాహిల్, "ప్రతిచోట నీ సాక్షిగా నన్ను నిలుపు ప్రభూ, నీ ఆత్మాభిషేకంతో నన్ను నీ కొరకు నమ్మకమైన సేవ చేయనీయండని" ప్రతి క్షణం శ్రమించే అంకురిత దీక్షగల విశ్వాసి అనుభవాలు ప్రతిక్రైస్తవుడు తెలిసికోగల సత్యాలు. అమెరికాలో సమిట్ క్యాంపు కాన్ఫరెన్సులలో అతని ప్రసంగాలు అగ్నిజ్వాలలుగా విద్యార్థి హృదయాలను ఆత్మాభిషేకంతో దహించు శక్తిగలవి. ప్రతి విశ్వాసిని ఉత్సాహపరిచి హృదయం స్పందించే, ఉద్రేకం కల్గించు సాక్ష్యాల నిలయాలు నిరీక్షణతో నిత్యత్వ తలంపులతో నిలిచిన నిజ భక్తుని సత్యవాక్కులు. ప్రతి గుండెల్లో నిలిచి పోగలవని నా నమ్మకము. ప్రథమ క్రైస్తవ విశ్వాసుల పరిచర్యను చదివాము గాని స్వయంగా చూడగల ధన్యత నాకు 2010 లో అమెరికాలో నిర్వహించిన ఫ్యామిలీ కాన్ఫరెన్స్, డాక్టరు చిగురుపాటి డేవిడ్ గారు డాక్టరు పాటూరి జోసెఫ్ గారి నిర్వహణలో న్యూజెర్సీలో ప్రసంగీకునిగా మార్క్ కాహిల్‌గారిని చూచి, వారి వాక్కులు విన్నాను. ఉచితముగా

వారి పుస్తకాలనందుకున్నాము. One Thing you cannot do in Heaven అనే పుస్తకంలో వారి అనుభవాల్ని నోటితో పలికారు.

అద్భుత అనుభవంతో సమర్ధతతో అతి వేగంతో, చాకచక్యంతో చెప్పు నేర్పును గమనించి ఆశ్చర్యచకితులయ్యాము. వారి వాక్కులు మరలా వినే భాగ్యము 2011 సంవత్సరంలో న్యూజెర్సీ మీటింగులలో కల్గిన సందర్భంలో వీరి భావాలు తెలుగులో తెలియజేయాలనే ఆకాంక్షతో యీ సాహసం చేసాను. ఇ మెయిల్ ద్వారా మార్క్ గారిని సంప్రతించాను. వారి సాక్ష్యము కావాలని అడిగాను. నా పుస్తకమే నా సాక్ష్యంగా తీసికోమన్నారు. నిజమే, వీరి అమూల్యానుభవాలతో నిండిన గొప్ప ఉజ్జీవాన్ని రగిలించే సాక్ష్యం నాకు లభించినందుకు దేవుని కీర్తించాను. మార్క్ గారివలె గొప్ప సాక్షిగా నుండగలమా? వీరి ప్రతిభ, సవాలు చేసే ధైర్యము, సమయస్ఫూర్తి అభినందనీయాలు. క్రీస్తు సువార్తను అతి సమర్ధతతో అతి వేగంగా ప్రతి స్థలంలో, ప్రయాణాల్లో, షాపుల్లో, హోటల్లో, జైలు ప్రాంతాల్లో, ఆట స్థలాల్లో వేదికపై అందించు ధన్యత మార్క్ గారివలె ప్రతి విశ్వాసి నేర్చుకొని నిత్యత్వంలో ప్రభుని ప్రశంసలందుకొని తరించాలనే నా చిన్న ప్రయత్నం. నా ప్రథమ కుమారుడైన డేవిడ్ రవిని 2010లో సెప్టెంబరులో కోల్పోయిన దుఃఖంలో వీరి పుస్తకాన్ని చదివి ఆదరణ పొందాను. నా బిడ్డ సేవ చేయాలని ప్రభువుకు సమర్పించాను.

వీరి పుస్తకంలో యేసుక్రీస్తుకై ప్రత్యేక కృతజ్ఞతలు తెల్పారు. వారు వ్రాసిన మాట ఎంతో అర్ధవంతమైనది. "నేను ఎందుకు జీవించాలో క్రీస్తు తెల్పారు. క్రీస్తు మరణము నాకు స్ఫూర్తిదాయక మైనదన్నారు".

వారిని క్రైస్తవ వాతావరణంలో పెంచిన జన్మనిచ్చిన తల్లిదండ్రులకు తోబుట్టువులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెల్పారు.

కొందరు హితులు బహిరంగంగా ప్రసంగించుటకు ప్రోత్సహించారని అభినందిస్తూ కృతజ్ఞతలు తెల్పారు. ఆయన రచనలను వింటూ ప్రోత్సహిస్తున్న వారందరి పట్ల ప్రత్యేక కృతజ్ఞతా భావాన్ని కల్గియున్నానని పుస్తకములో ప్రత్యేకంగా వ్రాసి తెలియజేసారు.

The message must be heard PHD

యీ మాటల ద్వారా ప్రముఖులెందరో విలువైన ప్రశంసలు వ్రాసారు.

బ్రెయాన్ కాలేజీ ప్రొఫెసర్ Jett myers గారు, గారు, లైఫ్‌స్టైల్ మినిస్ట్రీవారు, బిబ్లికల్ డిసైపుల్‌షిప్ మినిస్ట్రీవారు, న్యూజెర్సీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎరిక్‌గారు, మార్క్‌గారు కాన్సాస్ నుండి, స్టీవ్‌గారు, ఆటలు ఫెలోషిప్ అధినేత అట్లాంటా నుండి ప్రిన్స్‌పాల్ Dan గారు, రిచర్డ్ కింగ్ పాస్టరు అట్లాంటానుండి Central Christian Church పాస్టరు గారైన Joe, కాన్‌సాస్ నుండి విలువైన మాటలు వ్రాసి మార్క్‌గారి రచనలను ప్రసంగాలను, వారి ప్రతిభను పొగిడారు. మార్క్ కాహిల్ గారి వెబ్‌సైట్ చూచి ఇంగ్లీషులో పుస్తకాన్ని చదువవచ్చు.

www.markcahill.org

ఈ పుస్తకాన్ని ప్రచురించిన బృందానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు

www.biblicaldiscipleship.org

వీరి ఆద్వర్యములో మనమంతా విలువైన పుస్తక భావాలందుకున్నందుకు వీరికి నా కృతజ్ఞతలు

మార్క్‌వంటి కుమారుల సేవా ఫలితాలను ప్రోత్సహిస్తూ నిత్యత్వం గూర్చి నిత్యం ధ్యానించాలనే మార్క్ ఆలోచనలతో పూర్తిగా ప్రభావితమయ్యాను. ప్రతి విశ్వాసికి,

ముఖ్యంగా నావంటి వారికి నిత్యత్వపు భావాలతో అనుదినం క్షణం ద్యానించుటలో పొందు శాంతి అపూర్వమైనదని అనుభవంతో తెలిసికున్నాను. ప్రతి పేజీలో మార్క్ దినచర్య అతి స్పష్టంగా తెలియ జేసారు. ఉదయము లేచింది మొదలు నిద్రపోవువరకు ప్రతివ్యక్తి కర్తవ్యము సవివరంగా బోధించారు. వీరిని అనుకరించగల్గిన ప్రతి చదువరి జీవితము క్రీస్తుకు అతి సన్నిహితులుగా జీవిస్తూ ధన్యమైన నిత్యత్వ దీవెనలు పొందగలరని హామీ యిస్తున్నాను. మనమంతా యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసములో సాగిపోదాము. నవయుగ సైనికులమై పరలోక పౌరులమై తరిద్దాం. ప్రభువు దీవెన సదా ఉండాలని ప్రార్థిస్తూ

ప్రభువునందు మీ సోదరి

**గ్రేస్ విజయ.**

# విషయసూచిక

## పరలోకంలో విశ్వాసి చేయలేని పని

1. అధ్యాయము 1

పరలోకములో విశ్వాసి చేయలేని పని

సాక్ష్యము చెప్పుట ........................................ 12

2. విశ్వాసము ప్రదర్శించుట ఎట్లు............................ 17

3. ఆత్మల రక్షణ ఎట్లు? .................................... 24

4. సాకులు లేని సువార్త కావాలి ........................... 35

5. కరపత్రము విలువైనది.................................... 43

6. అందరికీ యేసు కావాలి ................................. 48

7. సాక్ష్యము చెప్పు విధము ................................ 55

8. నశించు ఆత్మల పట్ల భారము ............................ 60

9. ఆత్మ విలువ గ్రహించాలి ................................. 69

10. దేవుడే జవాబునిస్తాడు ................................ 71

11. క్రీస్తుకై సంసిద్ధత ...................................... 78

12. సమర్పణ జీవితం ........................................ 83

13. నేటి పౌలుగా మార్క్ సేవ ............................... 87

## పరిచయం....

# పరలోకంలో విశ్వాసి చేయలేని పని

## ONE THING YOU CAN'T DO IN HEAVEN

**ప**రలోకంలో ప్రవేశానికి కనీస అర్హతలేముంటాయి? క్రీస్తు రక్తంలో కడుగబడిన విశ్వాసి తన సాక్ష్యము, ఆత్మల భారము, సువార్త పరిచర్యలో యిహలోకంలో స్తుతిస్తూ ఆరాధించుటయే. పరలోకంలో పాపులుండరు గనుక సాక్ష్యము చెప్పే అవసరత వుండదు. భూదిగంతాలలో సాక్షులుగా మన కీయబడిన భూలోకంలో జీవించే జీవితాన్ని సార్ధకం చేసికోవాలి. అట్టి సమర్ధతగల యువకుడే మార్క్ కాహిల్. క్రీస్తు కోరిన రీతిగా ప్రతిచోట క్రీస్తు గూర్చిన సాక్ష్యమివ్వగల సమర్ధత, సమయస్ఫూర్తి, క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా నిత్యత్వంలో నిరంతరము నివసించే అర్హత పొందగల వారిగా తీర్చిదిద్దు బాధ్యత కల్గిన గొప్ప సాక్షిమార్క్. క్రీస్తుపట్ల అచంచల విశ్వాసం, క్రీస్తును గూర్చి కనిపించే ప్రతి వ్యక్తితో ముచ్చటించాలన్న తీవ్ర తపనగల ప్రేమ నిండిన వ్యక్తి మార్క్ తన దినచర్య వింతగా ఆరంభించేవాడు. ప్రతిదిన చర్యలో ఏ షాపింగు సెంటర్లు, సినిమా థియేటర్లు, సముద్ర తీరాలలో క్రీస్తును ఎరుగని వారికి నిర్లక్ష్యభావంతో జీవితంలో గమ్యము లేక నిరాశతో వ్యసనాలకు బానిసలై వ్యర్ధ జీవితాలకు అర్ధం కల్గించే సంభాషణలతో క్రీస్తుగలవారిగా మార్చుటలో తీవ్ర ప్రయత్నంచేసే మార్క్ జీవితం ఆదర్శమైనది. మార్క్ సమయస్ఫూర్తితో క్రీస్తు సువార్త

నందించే ప్రయాసలో ప్రతి హృదయము స్పందించేలా ఆరని జ్యోతిగా మారిన జీవితాల సాక్షాలు లెక్కించలేనివిగా నిలిచాయి. నిత్యత్వంలో నిరంతరము ఆనందించే ఆశకల్గినవారు సమర్ధవంతంగా ఎలా సాక్ష్యాన్ని నిలుపుకోవాలి? ఏరీతిగా క్రీస్తు సువార్త ప్రచారకులుగా క్రీస్తు హృదయభారాన్ని పంచుకోవాలి? యీ వివరాలు తెల్పే రచనలు మార్క్ కాహిల్ ప్రచురణలు 400,000 పుస్తకాలు ముద్రించబడుట గమనార్హం. క్రీస్తు సాక్షులుగా ప్రతి విశ్వాసి వుండాలన్న నినాదాన్ని అతి శ్రద్ధగా స్వీకరించిన గొప్ప మనస్సున్న మార్క్ క్రియాత్మక జీవితసత్యాలు, మెళుకువలు, యువకులకు ఉజ్జీవాన్ని రగిలించేవిగా పేరు పొందాయి. యింగ్లీషు పదము జిజ్ఞాస అనే మాటకు మార్క్ జీవితమే సాక్ష్యము. నులువెచ్చని నామకార్ధ క్రైస్తవులను మండే నిప్పు కణికెలుగా మార్చగల నేర్పు మార్క్‌లో వుంది. ఈ తరంలో అనేక ప్రాంతాలలో సెమినార్లలో ప్రత్యేక వక్తగా ఆహ్వానించగా మార్క్ ప్రసంగం ద్వారా, వ్యక్తిగత సాక్ష్యంద్వారా అనేకులు ఉత్తేజాన్ని పొందగల్గారు. క్రీస్తునుగూర్చి సాక్ష్యమిచ్చుట, క్రీస్తు అనుచరులుగా మార్చుటలో నేర్పు ఓర్పు పద్ధతులన్నీ మెళుకువలతో అందించిన జీవిత సత్యాలు మార్క్ రచనలలో సవివరంగా నేర్చుకోగలరు.

అపరిచితులతో సంభాషణ ఏ రీతిగా ఆరంభించాలి? సాక్ష్యమివ్వగల పరిస్థితులపట్ల సదవగాహన, యితరులు ప్రశ్నించే డొంకతిరుగుడు వ్యవహారాన్ని ధైర్యంగా తట్టుకొని వారికి తగిన జవాబులందించే చాకచక్యం మార్క్‌లో ఎంతైనా నిలిచిందనుటకు మార్క్ రచించిన పుస్తకాలే సాక్ష్యంగా నిలిచాయి. మనమెదుర్కోగల స్నేహితులైనా, అపరిచితులైనా క్రీస్తు కొరకు సంపాదించుటకు ఎల్లప్పుడూ సంసిద్ధులమై యుండాలన్నదే మార్క్ జీవితాశయము. యిట్టి గొప్ప తలంపులున్న పుస్తకము చదివి జీవితాన్ని సార్ధకం చేసికొని క్రీస్తుకై జీవించాలన్నదే నా ఆశయం.

దేవుని కృప మీతో ఉండుగాక. ఆమెన్.

# అధ్యాయము 1

## 1. పరలోకంలో విశ్వాసి చేయలేని పని!

ప్రతి క్రైస్తవ విశ్వాసి ఒక మిషనెరీగా సాక్షిగా జీవించాలని గుర్తించాను. నేను క్రీస్తును నమ్మిన నాటినుండి ప్రతి చోట నీ సాక్షిగా జీవిస్తానని ఒప్పందం చేసికొన్నాను. సంతోషం పొంగిపొరలే క్రైస్తవునిగా నాటి నుండి నేటి వరకు అన్ని సమయాల్లో, స్తుతి ఆరాధన నా గుండెలు నిండి పొంగిపారుతూనే ఉంది. నా పేరు మార్క్. అమెరికాలో అనేక ప్రాంతాల్లో ఆహ్వానాలందుకొని సెమినార్లలో ప్రసంగించుట కన్నా, సముద్రతీరాల్లో, బిజీగా ఉండే షాపింగ్ స్థలాల్లో, ప్రతి వ్యక్తితో క్రీస్తును గూర్చి ముచ్చటించుటలో పరమానందాన్ని పొందుచూ సాగిపోతున్నాను. నా జీవితంలో ఒకే గురి ధ్యేయముంది. నిత్యత్వంలో నిరంతరము నివసించే ధన్యత ప్రతి వ్యక్తి పొందగల్గాలి. నా వంతు తీవ్ర ప్రయత్నం చేయుటలో జాప్యం చేయను. పౌలువలె సమయము సద్వినియోగం చేస్తూ ఆత్మను ఆర్పక రగిలించే తీవ్ర తపనతో నున్నాను.

దేవుని పరిచర్య భారంతో అమెరికాలో ఫ్లొరిడా ప్రాంతంలో అందమైన సముద్రతీరంలో సంచరించసాగాను. అది మయామీ ప్రాంతము. సూర్యకాంతి బంగారు వన్నెతో యిసుక తెన్నెలపై ప్రసరిస్తూ వింత అందాలతో ప్రకృతి పులకరించేలా నిలిచిన

ఆ ప్రాంతంలో సంచరించే వ్యక్తులు ఆశ్చర్యపరిచారు. పాపభీతిలేనివారై అర్ధనగ్నంగా మత్తు పానీయాలకు బానిసలై అలనాటి సొదొమా గొమొర్రాల పాపక్రియలను తలంపులకు తెస్తాయి. వారి ముఖాల్లో శాంతి, ఆనందం కన్పించదు. విషాదఛాయలు, అయోమయభావాలు, గమ్యం, గురిలేని జీవితాలుగా గ్రహించాను. వారు నిజానికి సత్యాన్వేషణలో, ప్రేమకై తపించే అమాయకులుగా జాలిపడి వారితో మాట్లాడుటకు సందర్భము, సమయస్ఫూర్తికై క్రీస్తును ప్రార్ధించి తల ఎత్తి పరికించాను. తాత్కాలిక సుఖాలకై ఎండమావుల నన్వేషించే బాటసారులే, వీరి కొరకై క్రీస్తు ఈ లోకానికి వచ్చారని, వారి పట్ల ప్రేమకల్గిన క్రీస్తు రక్షకుడు ఆదరణ ఆప్యాయతనిచ్చి సరియైన నిత్యరాజ్యమార్గాన్ని చూపిస్తారని వారికి తెలిపే బాధ్యత ఎవరిది.? యాజకులు, పరిసయ్యులు గాయపడి త్రోవలో పడియున్న బాటసారిని ఉపేక్షించినప్పుడు మంచి సమరయుడేమి చేసాడు? పనులన్నీ మానుకొని గాయాలు శుభ్రపరిచి పూటకూళ్ళ వాని యింట్లో ఆతిద్యానికి సొమ్ము చెల్లించాడు. ఎవరు పొరుగువాడు? నీవూ, నేను అని గ్రహించ గల్గుచున్నామా? నేను ఆ బీచ్ ప్రాంతాలను గమనించగా ఎవరిని ప్రప్రధమంగా సంధించగలనో తీర్మానించు కున్నాను. జక్కయ్యను దర్శించిన క్రీస్తు మాటలు జ్ఞాపకమొచ్చాయి. నశించిన దానిని వెదకి రక్షించుటకే కదా! క్రీస్తు ఈ లోకంలో జన్మించి జీవించారు. ప్రతి దినము దేవుడిచ్చిన దానము గనుక ప్రతి అవకాశాన్ని వినియోగించాలి కదా! ప్రతి రోజు చేయగల మంచి పని రాబోవు కొన్ని మిలియన్ల సంవత్సరాల వరకు వెలుగులోకి వస్తాయన్న సత్యం తెలిసి కోగలవా? మనము మాట్లాడు వ్యక్తులు క్రీస్తును ఎరుగనివారైతే క్రీస్తు గూర్చి నిత్యత్వం విలువను గూర్చి హెచ్చరించాలి లేదా క్రీస్తు నెరిగినను నామకార్ధ జీవితంలో నులివెచ్చని స్థితిలో నుంటే క్రీస్తు ఉమ్మివేస్తానన్న సత్యం గ్రహించి వారిని ఉజ్జీవపర్చి, మండే జ్వాలగల హృదయం కల్గునట్లు మెళుకువలెన్నో నేర్పించే తరుణంగా వినియోగించాలి. లోకంలో

నిజమైన ప్రేమ కల్వరి ప్రేమ మాత్రమేనని వెలుగు చూపుచూ చీకట్లో సంచరించే వారికి చేయూత నీయాలి. అందుకే ఉప్పు వెలుగు మీరే అన్నారు. నేనే వెలుగునన్నారు. మీ సత్క్రియలనే వెలుగులో నింపుకోవాలని క్రీస్తు తేల్చారు కద! నాకు సమీపంగా సముద్ర తీరాన ఒక యువతి నిర్లిప్తంగా నిరాశగా శూన్యంలోకి ఒంటరిగా నిలిచి తేరి చూచుచుండగా నేను ఆమెను చేరి పలుకరించాను. “హల్లో, బాగున్నారా? ఎందుకంత దిగులుగా ఉన్నారు? నేనొక ప్రశ్న మీ ముందు వుంచాలని ఆశిస్తున్నానండి.” అన్నాను. నా ముఖం వైపు ఒక్క క్షణం చూచింది. నేను అల్లరిపెట్టే యవ్వనస్తునివలె కాక అప్యాయత, ఆతృత, తపనలో ఏదో మంచి మాట్లాడే తపన నా ముఖంలో వెదికింది. క్రీస్తు అనుచరులలో క్రీస్తు ప్రకాశం నిలిచి ఉంటుంది. ఒకసారి శిష్యులను చూస్తున్న అపరిచితులు ప్రశ్నించారు. వీరు క్రీస్తుతో సంచిరించిన వారే కదా! మన ముఖభావాలు మన ఆదర్శాలను చూచాయగా తెల్పుతాయి. ప్రభువు కృపలో నా సంభాషణ కొనసాగించాను ప్రకృతిలో ప్రతివ్యక్తి బ్రతికి చివరకు మరణిస్తారు. ఔనా, మరి మరణం తర్వాత ఏముందో తెలుసా? ఒక్కసారి ఆశ్చర్యంగా నా వైపు చూచి తను యూదా మతస్తురాలనని నాకు చాలా విషయాలు తెలుసునని తెల్పింది.

కీర్తన 145:18. నిజముగా దేవునికి మొఱ్ఱపెట్టువారికి ఆయన సమీపంగా వుంటారు. నేను ముందుగా ప్రార్థించి వచ్చినందున ఆయన నాతో ఉన్నారని గ్రహించి ఆమెలో ప్రశ్నలన్నిటికి చురుగ్గా జవాబు చెప్పుట గమనించి ఆశ్చర్యపడి ఆసక్తిగా నా మాటల్ను వినసాగింది.

సమరయ స్త్రీతో క్రీస్తు సంభాషణ ఎంతో ఆశ్చర్యంతో ఆసక్తి కల్గించే ఆధ్యాత్మిక సత్యాలున్నాయి. ప్రభువిచ్చిన తలాంతును బట్టి ఆమెతో చెప్పిన వివరాలను బట్టి ఆమె ఎంతో ఆనందించి నాకు కృతజ్ఞతలు తెల్పింది. ఆమె స్నేహితులు సమీపంలో నున్నారు

వారిని పరిచయం చేసింది. క్రీస్తును గూర్చి యీ వయస్సులో అన్ని వివరాలు అవసరమా? అని వింతగా ప్రశ్నించారు వారి నిర్లక్ష్యానికి విచారించాను. యూదురాలైన స్నేహితురాలి మాటలు నమ్మని స్నేహితులు నన్ను వింత ప్రశ్నలతో వేధించారు. నిజమైన శాంతి ఆనందం యిచ్చే అనుభవాలన్ని క్రీస్తులో ఉన్నాయా? ఎలా నమ్మాలి? నేను చాలా ఓర్పుతో నేర్పుతో నేను రుచి చూచి ఎరిగియున్నాను గనుక నా అనుభవమే నా సాక్ష్యమే దీనికి నిరూపణ అని నమ్మగలరా? నేను యువకుడనే. నాకీ వయస్సులో క్రీస్తు చాలినంత దేవునిగా ఆనందం, తృప్తి శాంతినిచ్చాడని ప్రయాసతో మిమ్మ పలుకరించి చెప్పు బాధ్యత తీసికొన్నాను ఎందుకని? మీరు కూడా యిట్టి ఆనందం పొందాలనే కదా! నా ప్రయాస గ్రహించారా అని చెప్పగానే మొదటి యువతి “అయితే, నీవు దేవుడు పంపిన దేవదూతవా?” అని అడిగింది కాదు. నాకు ఒక అడ్రసు ఉంది. ఫోను నంబరుంది. వారికి నా అడ్రసు యిచ్చి సంప్రతించమని తెల్పాను. ఈ రీతిగా క్రీస్తును గూర్చి చెప్పాలనే నిజమైన తపన, ఆకాంక్ష, నీలో వుంటే ఆ ప్రేమ, దివ్య శక్తి ప్రభువందిస్తారు. యితరులు అపరిచితులు సహితము మనలో క్రీస్తు ప్రేమను గుర్తించగలరు. నిజానికి నేను చాలా ఎత్తుగా ఉంటాను. బాస్కెట్ బాలు ఆటగాడ్ని. ఆట తెలిసినంత మాత్రాన సరిపోదు. నేను చాలా సమయము ప్రాక్టీసు అనగా తర్ఫీదు పొందాలి.

అదే రీతిగా పరలోకంలో సాక్షమిచ్చే అవకాశం లేదు గనుక భూలోకంలోనే అన్ని సమయాల్లో సాక్షిగా వుండేలా పదే పదే తర్ఫీదు పొందాలి గత నాలుగు సంవత్సరాలుగా నేను ప్రతి వ్యక్తిని కలిసినపుడు క్రీస్తును గూర్చి చెప్పడం మానలేదు. విమాన ప్రయాణము చేసే రోజుల్లో, యింటివద్ద, నడిచే రోడ్డుప్రక్కలో, పార్కుల్లో సముద్ర తీరాల్లో ప్రతి స్థలము నాకు వేదికగా మారింది. నేను క్రీస్తు రాజ్య ప్రతినిధిని. నేను ఒకసారి ఒక వ్యక్తితో మాట్లాడగానే డాక్టరు వద్దకు రోగి వెళ్ళగానే అనారోగ్య

పరిస్థితి గుర్తించగల్గినట్లు వెంటనే అతని ఆత్మీయ నాడిని గ్రహించేస్తాను. అతనికి ఆత్మీయ జీవితంలో ఎట్టి లోటుతో నున్నాడో గ్రహించగానే భక్తి గర్వంతో నామకార్థస్థితిలో భక్తి నటిస్తూ దేవుని శక్తిని ఆశ్రయించని వాడై, సాక్ష్యమివ్వని స్థితిలో నిర్లక్ష్య వైఖరిలో నుంటే క్రీస్తు సందేశాలు సౌలు సందేశాలు వాక్యాధారంగా హెచ్చరించి కర్తవ్యాన్ని బోధించగలను. అమాయక స్థితిలో భక్తిని గూర్చి శక్తిని గూర్చి, మారుమనస్సు అవగాహన లేనివాడైతే పసివాడికి నడక నేర్పినట్లు ప్రతి అంశాన్ని వివరించుటలో ఆసక్తి చూపించేవాడిని అతనికి ఆకర్షణీయంగా ఆనందపర్చే రీతిగా అనుభవాలన్ని మేళవించి చెప్పుటలో దేవుని ప్రేరణ స్పష్టంగా గ్రహించగల్గాను.

ఒక రోజు నేను ప్రయాణం చేస్తుండగా నా ప్రక్కనున్న ప్రయాణీకునితో మాటలు కలిపాను. అతను పోలీసు ఆఫీసరు. నిత్యత్వంలో గడపడానికి సిద్ధంగా నున్నారా? అని ప్రశ్నించాను ఆయన దేవుని గూర్చిన సంభాషణ పట్ల చాలా ఆసక్తి కనపర్చారు. నేను ఆయనతో మాట్లాడినప్పుడు “అయ్యా, మీరు అమెరికాలో జంట భవనాలు కూలిన సమయంలో పెంటగాన్ ఆఫీసరుగా చనిపోయి యుండవచ్చు. ప్రభువు మిమ్ములను రక్షించినందుకు కృతజ్ఞత కల్గియున్నారా? అని అడిగాను. నేను మాట్లాడిన అనుభవాలన్నీ తన నిత్యత్వ నిరీక్షణకు సోపానాలయినట్లయితే నాకు ప్రభువు సిద్ధపరిచిన పరిచర్యలో నావంతు సేవలో నేను విజేతనయినట్లుగా దేవుని స్తుతించగలను. కొన్నిసార్లు నా పరిచర్యలో ఫలితాలు స్పష్టంగా జవాబులను పొందగలవిగా నిలిచి యుండనప్పటికినీ, ప్రతి అనుభవాన్ని సంవత్సరాది మొదలు అంతమువరకు దేవుని కనుదృష్టి నాపై నిలిచి యుంటుంది. నా ఫలితాన్ని నిత్యత్వంలోనే స్పష్టంగా చూడగలననే నిరీక్షణతో ఓర్పుతో కనిపెట్టగలను.

# అధ్యాయము -2

## 2. విశ్వాసము ప్రదర్శించుట ఎట్లు?

దేవుని ప్రేమించే విశ్వాసులు, అది యితరులకు ప్రదర్శించగల విశ్వాసానుభవం వ్యక్తపర్చుట చాలా క్లిష్టము. మనము ఆదివారము నిద్రలేచాక, అరే, యీ రోజు ఆదివారం ఆరాధనకు వెళ్ళాలి కదా! తప్పనిదైన పని అని భావించే వారుంటారు. చర్చికి వెళ్ళి సహవిశ్వాసులతో ఆరాధనలో పాల్గొని ఆత్మీయమేలు పొందాలని తపించే విశ్వాసులు కొందరుంటారు.

నాకు తెలిసిన అనుభవంలో చైనాలో కొందరు విశ్వాసులు దైవారాధనకై 6 గంటలు కాలినడక నడిచి ఎంతో భక్తితో క్రీస్తును ఆరాధించుటకు ఆశించేవారి ప్రయాస ప్రశంసనీయాలు. ఆరాధన రెండుగంటలు మాత్రమే పూర్తిచేసికొని ఆ దివ్యానుభవం గుండెల్లో రగిలే ప్రేమజ్వాలనార్పక తిరిగి 6 గంటలు ప్రయాణించి యిల్లుచేరే విశ్వాస పరిమాణమెంత? కొందరు విశ్వాసులైననూ వర్షము వచ్చిందంటే ఆరాధన మానుకుంటారు. అట్లే నిరాసక్తి గల భక్తి విశ్వాసులుగల క్రైస్తవులు చాలా వుంటారు. రోజులో కొంత సమయాన్ని వాక్యధ్యానము ప్రార్థనకు వెచ్చించుటకు సమయాన్ని కేటాయించలేక మధ్యరాత్రివేళలో నిద్రపోయేముందు గాబరాగా 5 నిమిషాల వాక్యం

చదివేసి రెండు నిమిషాల్లో ప్రార్థన ముగించి క్రమంగా ప్రభుని సేవిస్తున్నామని చెప్పుకొనే క్రైస్తవులు కొందరుంటారు. అది ఒక అలవాటు ప్రక్రియ కాగా కొందరు విశ్వాసులు క్రీస్తుకొరకు సమయాన్ని గడుపుటలో ఎంతో వింతైన తృప్తిని, శాంతిని ఆహ్లాదకరమైన అనుభూతిని పొందేవారే నిజ విశ్వాసులు. సృష్టిలో ఒక ధూళి అణువుగా మనలను గుర్తుంచుకొని గర్భంలో పిండంగా మనలను చూడగల దేవునికొరకు మన అమూల్య సమయాన్ని వెచ్చించి కృతజ్ఞతతో దేవుని పాఠాలు నేర్చుకొనుట ఉత్తమ క్రియకావాలి.

1 దిన. 5:17. "ఎడతెగక ప్రార్థన చేయుడి" సమాజముగా కూడుకొనుట మానక సహవాసాన్ని కోరుకోవాలని పౌలు హెచ్చరించాడు. మన శరీరానికి ఆహారం ఇచ్చి పోషించినట్లు ఆత్మకు వాక్య పోషణ నివ్వాలని విశ్వాసి గ్రహించాలి. విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించే యేసు వద్ద విశ్వాసమును అభివృద్ధి చేసికోవాలి.

నా జీవితంలో యితరులతో క్రీస్తు విశ్వాస అనుభవాల్ని పంచుకొనుట నా కర్తవ్యంగా భావిస్తాను.

ఒకసారి అమెరికాలో కాలిఫోర్నియాలో ఒక మంచి హోటలు గదిలో నుండగా ఏదో ఒక సెమినార్‌లో ప్రసంగించుటకు ఆహ్వానం అందుకొనేవాడిని. ఆ హోటలు కాపలాగా పనిచేసే సెక్యూరిటీ గార్డ్‌నైనా ప్రభువు కొరకు ఆ ఆత్మ రక్షించాలని నిర్ణయించాను. అతని పేరు లూయిస్. ఎంతో ఉత్సాహంగల యువకుడు. అతనిని పలుకరించి యోగక్షేమాలు అడిగి అతని వివరాలన్ని సేకరించాను. ఓర్పుతో వినేవారుంటే, చెప్పేవారు హృదయంలో రహస్యాన్నీ బయలుపెట్టడానికి సాహసిస్తారు. అతనొక అమ్మాయి ప్రేమలో పడ్డాడు. ఆ అమ్మాయి అతనిని తిరస్కరించింది. అతను మరువక ఆ అమ్మాయితో పెండ్లి జరిగినట్లు ఊహిస్తూ కలలు కనేవాడు. అతని పని రాత్రివేళ గనుక చర్చికి వెళ్లుటకు నిర్లక్షము చేసేవాడు." నీ దగ్గర బైబిలుందా" అని ప్రశ్నించగా,

వెంటనే తాను పనిచేయు స్థలంలో చిన్న షెల్ఫు లాగి చూపించాడు. నెల పత్రికలు, బైబిలు ఉంది. “అయ్యా, నీవు బైబీలు చదువుట నిర్లక్ష్యం చేయకు. రోజుకు 3 1/2 అధ్యాయాలు చదువగల్గితే ఒక సంవత్సరంలో పూర్తిగా బైబీలు ఒకసారి పూర్తి చేయగలవు. గనుక రోజూ కనీసం 15 నిమిషాలు దేవుని వాక్య ధ్యానంలో కాలాన్ని సద్వినియోగం చేసికొని ఆత్మీయ మేలుపొందు అంటూ సలహా యిచ్చాను. “లూయిస్ హృదయంలో దేవుని వాక్యం పట్ల ఆసక్తి కల్గించు ప్రభూ” అంటూ మనస్సులో ప్రార్థించాను.

మరుసటి దినం లూయిస్‌ను దర్శించగా వింతైన చిరునవ్వుతో నన్ను పలుకరిస్తూ, మార్క్, నేను ఒక్క రోజులో 10 అధ్యాయాలు బైబీలులో చదివేసాను. ఎంతో ఆశ్చర్యకరమైన అనుభవం కల్గింది. నేను ప్రేమించిన అమ్మాయి ఆలోచనలనుండి నన్ను నేను తప్పించుకోగల్గాను. నన్ను తిరస్కరించిన అమ్మాయిపట్ల చెడు భావాలు రాలేదన్నాడు. దేవుని వాక్యం శక్తిగలది. అది రెండంచుల ఖడ్గము. మన జీవితానికి వెలుగు నిస్తుంది నీ వాక్యం నా పాదాలకు దీపము నాత్రోవకు వెలుగని కీర్తనలలో వ్రాయబడింది కదా. దైవవాక్యం దేవుని ప్రేరణచే వ్రాయబడినదే కదా! అందుకే అది ప్రభావం గలది. దైవజనుడు సంసిద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కల్గిన ప్రతిలేఖనము ఉపదేశించుటకై ఖండించుటకై తప్పు దిద్దుటకు నీతియందు శిక్షచేయుటకు ప్రయోజనకరమై యున్నది”

యీ వాక్యాధారముగా నేను అవసరమయిన వ్యక్తులకు బోధించుటలో, దిద్దుటలో సంసిద్ధునిగా నున్నాను. యీ విలువైన అనుభవాల కొరకై బైబిలును యిష్టంగా చదవాలి. యిష్టంగా దేవునికి స్వేచ్ఛార్పణలను యివ్వాలి. నా స్నేహితుడొక విశ్వాసి విశ్వాసంతో అతని నెల జీతంలో 25 మంది దేవుని పరిచర్య చేయు వ్యక్తులకు డబ్బు పంపిస్తున్నాడు

తన అవసరాలకు చాలకపోతే లోను తీసికొని సర్ధుకొనేవాడు. యివ్వడంతో ఆనందం సంతృప్తి ఎరిగినవాడే ఆ విశ్వాసి.

లూకా 6:38 "ఇయ్యండి అప్పుడు మీకియ్యబడును. అణచి, కుదించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరలా కొలవబడును. మలాకీలో ధశమ భాగము దేవుని సొమ్ము అది దొంగిలించ రాదు అని తెల్పారు. దేవుని కొరకు ఎన్నో పనులు చేయవచ్చు, యిచ్చుట సాక్ష్యమిచ్చుట యివన్ని క్రీస్తును ప్రేమించడానికి కొన్ని పనులు చేయుట విశ్వాసికి యిష్టత కల్గించగలవు దేవుని ఆరాధించుటలో కూడా అనేక రకాలుంటాయి. బిగ్గరగా అరచి పాటలు పాడి ఆరాధిస్తున్నామని చెప్పుకుంటారు.

దావీదు వ్రాసిన 150 కీర్తనల్లో ఎన్నో రీతులుగా దేవుని స్తుతించ వచ్చునని తెల్పాడు. ఎల్లప్పుడూ దేవుని స్తుతించాలని నేర్పాడు. ఏది ఎట్లున్నా, మనస్సుతో ఆరాధించాలనే ప్రాముఖ్యము పరలోకం చేరాలి గనుక మంచి పనులు చేయాలనే ఆశ కన్నా పరలోకం వెళ్ళుట  ప్రధమ ఆశయంగా మన జీవితంలో తపన, ప్రయాసతో యిష్టంగా జీవితాశయం కావాలి నాలో అయిష్టత ఉంది గనుక క్రీస్తుకు దూరంగా నివసిస్తున్నవారిని క్రీస్తు ప్రేమికులుగా మార్చుట నాకు ప్రధమ కర్తవ్యంగా నిలిచింది. నాకున్న ప్రగాఢ వాంఛ అదియే. ఒక ఆత్మను రక్షించుటలో ఆనందం ప్రతి విశ్వాసి అనుభవం కావాలి. అదే రీతిగా మనుష్యులను మార్చు ఆత్మల జాలరిగా జీవించాలి.

ఆది. 1:26 "దేవుడు ఆత్మ స్వరూపి గనుక తన స్వరూపంలో మనల్ని సృష్టించాడు మన ఆత్మ ఎంతో విలువ గలది.

ఆ లెక్కించలేని విలువగల ఆత్మలను రక్షించి క్రీస్తు వారసులను చేయుటలో శ్రమించాలని ఆశిస్తాను. యిదే ఆశ నా నోటికిఆ పని చెప్తూ నా కాళ్ళను నడిపిస్తూ

నా గమ్యం నా ఆశయాన్ని తాజాగా నిలుపుకుంటాను.

మార్కు 16:15 “మీరు సర్వలోకానికి వెళ్ళి సువార్తను ప్రకటించండి” క్రీస్తు ఆదేశం ఎందరు జ్ఞాపకంలో ఉంచుకొని ఆచరించగల్గుచున్నాము? నా సేవ ముమ్మరంగా చేయాలంటే జనాలు ఎక్కువగా సంచరించే ఎగ్జిబిషన్ ప్రాంతాలు, తిరునాళ్ళ జరిగే స్థలాలు, నదీ తీరాలు, సముద్రతీరాలు అనువైన ప్రాంతాలు. ఒకరోజు నేను ముగ్గురు యవ్వనంలో నున్న స్త్రీలు వెఱ్ఱిచూపులను బట్టి క్రీస్తును ఎరుగని వారని గ్రహించాను అర్ధనగ్నంగా విచిత్ర వేషధారణను చూస్తూ కొందరు ఆనందిస్తున్నారు. వారి ఖాళీ శరీరంలో పచ్చబొట్లు పొడిపించుకున్నారు.

కీర్తన 139 లో దేవుడు మానవుని సృష్టించుటలో ఔన్నత్యాన్ని గమనిస్తే ఆశ్చర్యం, ఆనందం కల్గిస్తాయి. మన శరీరంలో ఎముకలు ఏర్పడు రీతి తల్లి గర్భంలో అది ఎదుగుట ఎంత వింత? ఒక సృష్టిని ఒక తల్లి గర్భంలో పెంచుట దేవుని నిర్ణయమేమని గ్రహించామా? దేవుని ప్రతిరూపాలుగా మనమున్నామని గ్రహించిన నాడే దేవుని మనసారా ఆరాధిస్తాము. మన ఆకృతి మనకు ఆశ్చర్యము కల్గిస్తే, మనలో మన మెదడులో కల్గే ఆలోచనలు మనలనెంత ఆశ్చర్యపర్చగలవో ఆలోచించామా?

దేవుడు నీకు మంచి ఆలోచనలతో విజ్ఞానంతో నడిపిస్తున్నాడు. ప్రతి వ్యక్తి కూడా యీ సత్యమైన మార్గమైన జీవమైన క్రీస్తును అంగీకరించాలి. నిత్యజీవ వారసులనుగా చేయు ప్రయత్నం చేయుటలో ఎందుకింత నిర్లిప్తింగా జనులు తమ స్వంత జీవితాలతో రాజీపడి జీవిస్తున్నారు? వారికి మేల్కొలుపు కావాలంటే విశ్వాసిగా నా ప్రయత్నం తీవ్రం చేస్తున్నాను. మన దగ్గర వారిని చూస్తే, వారంతా దేవుని స్వరూపంలో నిర్మించబడ్డారనీ, వారి ఆత్మలపట్ల అవగాహన లేని వారిగా నుంటే, వారిని క్రీస్తు స్వారూప్యంలో జీవించాలని హెచ్చరించాలనే తపన, తీవ్ర వాంఛ సువార్త చాటే

అవకాశాలు వెదుకుటలో తీవ్ర ప్రయత్నాలు చేయాలి. మరింత ధైర్యంతో సాక్ష్యమివ్వాలి. మన సుఖ జీవితాన్ని వదలి కాస్త శ్రమించాలి. మన సన్నిహితులు క్రీస్తు ప్రేమను గ్రహించి మనవలె ఆనందంతో శాంతితో జీవిస్తుంటే మనకది ఎంతో ఆనందాన్నిస్తుంది.

ఒక్కొక్కసారి అనుకున్నట్లుగా మనము మాట్లాడే ప్రతివ్యక్తి స్పందించలేరు. చాలా వ్యతిరేకత ఎదుర్కుంటాము. ఒకసారి యవ్వనస్తుల సెమినార్‌లో ప్రసంగిస్తున్న వేళ వాళ్ళ స్థానిక పాస్టరు గారు నాలో వ్యతిరేక భావాలు వ్యక్తపరచ్చారు. ఈ పట్టణ రణగొణ ధ్వనుల కతీతంగా ప్రశాంతంగా బోధించాలని పాస్టరు చెప్పారు. నా దృక్పధంలో సాక్ష్యమివ్వగల స్థలాలను రోడ్డు కావచ్చు, బజారుగానీ, షాపింగు సెంటర్లు యివన్నీ విశ్వాసికి వేదిక కావాలి. ఆవతలి వ్యక్తి చిరాకుపడినా పర్వాలేదు. ఎందరో మంచిని గ్రహించుటకు సంసిద్ధంగా వున్నారన్నది నిజము. నా బోధ ముగించాక షాపున్న స్థలంలో ఒక వ్యక్తి కలిసాడు అతను ఇరాన్ దేశస్తుడు.

“మీరు ఎంతో సర్దాగా ఏ స్థలమైనా దేవుని గూర్చి వివరించుట నాకెంతో ఆనందంగా ఉందండీ” అన్నాడు. అంతేకాదు నేను అమెరికా వచ్చిన ప్రత్యేక ఉద్దేశ్యము క్రీస్తు ప్రభువును గూర్చి క్రైస్తవ్యము గూర్చి పూర్తి అవగాహన కావాలని ఆశించాను. నేనొక క్రొత్త నిబంధన గ్రంధాన్ని నిన్ననే కొన్నాను అన్నాడు. ఎప్పుడైనా క్రైస్తవ సంఘాన్ని దర్శించి ఆరాధనా క్రమాన్ని గమనించావా అని ప్రశ్నించాను. లేదని తెల్పాడు. అలాగయితే రేపు నాతో ఆరాధనకు రాగలవా? అని అడిగాను. ఎంతో యిష్టత ప్రకటించాడు అతని ఆసక్తి గుర్తించిన తర్వాత నేను మనస్సుతో దేవుని స్తుతించాను దేవుని గూర్చి వినాలని, క్రీస్తును అనుభవపూర్వకంగా తెలిసికోవాలని ఆశించేవారు చాలామంది వున్నారు. ఏదో అదృశ్య వ్యక్తి వారికి తెలిపితే బాగుంటుందని కోరేవారున్నారు. విశ్వాసులమైన మనము పరిస్థితులను గ్రహించి సాహసంతో ముందుకు

రావాలి మన మాటకోసం, చిన్న సహాయం అందుకొనుటకు, ఒక్క ఆప్యాయత చూపుచూ కరచాలనం చేసే వ్యక్తులకై లోకం వేచియుంది. నీ సన్నిహితులు, స్వకీయులు నీ ప్రేమగల స్పర్శ, కౌగిలింత దుఃఖితులకు అందించే ఓదార్పు మాటలు, కన్నీరు తుడిచే హస్తము గుండెల్లో దాగిన గోడు చెప్పుకొన్నప్పుడు చెవి అందించేవారు, ఓపికతో వినేవారు కావాలని ఎందరో కనిపెట్టి చూస్తున్నారని విశ్వాసి గ్రహించాలి.

# అధ్యాయము 3

## ఆత్మలను రక్షణలోనికి ఎలా రప్పించగలము?

ప్రతి విశ్వాసి జాలరియై ఆత్మల రక్షించుట ఎట్లు? అని ఆలోచించి కాలము గడుపుట కన్నా అందుబాటులో నుండి ప్రార్థనా పూర్వకముగా వేచియుండి ఆత్మలను రక్షించు భారం కల్గివుండాలి. విశ్వాసిగా ఆత్మీయ వేడిమితో రగిలే ప్రేమ జ్వాలగా నిలిచి ఉండాలి గాని నిరుత్సాహంతో చల్లగా నులివెచ్చగా వుండరాదు. సెమినార్లలో ప్రసంగించుటకు ఎందరో ఆహ్వానించేవారు. మార్కు ప్రసంగం ఉత్సాహంగా ఉంటుందని యువకులు ఆశించేవారు. చాలాసార్లు ఉజ్జీవ సభలలో గ్రూపు లీడరుగా వ్యవహరించే వాడిని (Counsellor) పదవికి ఆత్మీయ అనుభవంతో ప్రశ్నలకు జవాబు సంసిద్ధంగా ఉంచుకోగల సమర్థులై యుండాలి.

ఒకసారి అమెరికాలో మిస్సోరీ ప్రాంతంలో ఉజ్జీవం కొరకు క్యాంపు నిర్వహించాను. ఆ మీటింగులో ముగ్గురు లీడర్లము వున్నాము. ఆ రాత్రి నా సాక్ష్యం పంచుకోలన్న భారంతో ఉన్నాను. మంచి సిద్ధపాటుతో వేదిక చేరాను. నేను సిద్దపడిన అంశమునకు విభిన్నంగా వేరొక అంశము చెప్పుటకు నా అంతరాత్మ బోధిస్తుంది. వెంటనే క్యాంపు వారితో ప్రశ్నలు సంప్రతించాను. మన విశ్వాసం ప్రకటించినచో కల్గు ముఖ్యమైన మూడు మార్పులను గూర్చి చెప్పగలరా? అని అడిగాను.

1. క్రీస్తును స్వంతరక్షకునిగా స్వీకరించవచ్చు

2. క్రీస్తును తృణీకరించవచ్చు

3. క్రీస్తును గూర్చిన విశ్వాసమనే విత్తనాన్ని సూటిగా వారి హృదయంలో నాటవచ్చును.

రెండు మంచి అనుభవాలు సరియైనవే తృణీకరిస్తారనే భయంవల్ల మాత్రమే అనేక విశ్వాసులు సాక్ష్యము చెప్పుటకు సువార్త బోధించుటకు వెనుకంజ వేస్తారు.

1పేతురు 4:14 "మీరు నిందలపాలైనను దేవుని కొరకు చేయుచున్నందున మీరు ధన్యులు. ప్రభుని హస్తము ఆయన కొరకు సాక్ష్యమిచ్చు విశ్వాసులను ఆదరించి ఘనపర్చగలదు. ఆయన సన్నిధి కాంతి మనపై ప్రకాశిస్తుంది.

దేవుడు దాచిన మేలు ఎంతో గొప్పదై, ఎక్కడా ఎన్నడూ పొందనిదై ఆశ్చర్యపరుస్తుంది. ఒకసారి ఆలబామాలో విద్యార్థులతో ప్రసంగిస్తూ పరిచర్యలో నుండగా వారి ఆసక్తి నన్ను ఆశ్చర్యపర్చింది. వారంతా గుంపులుగా సిద్ధపడి వేర్వేరు స్థలాల్లో సముద్ర తీరప్రాంతాలలో, షాపులవద్ద, సాక్షమివ్వాలని సిద్ధపడ్డారు. వారి సవాలు చేసిన విశ్వాసము, ధైర్యము నన్ను ఆనందపర్చింది. వారికి దేవుడు బహుమానాల్ని దాచియుంచారు.

వారు మంచి ప్రతిఫలము కల్గించే సాక్ష్యాలు అందుకొని దేవునిలో ఆనందించారు. మన వంతువారికి ప్రోత్సాహాన్ని అందించాలి. నేను కూడా ప్రముఖ ఆటగాడ్ని గనుక ఆటలాడే గుంపులలో సాక్ష్యమివ్వాలంటే చాలా సరదాగా ఉండేది. ఒకసారి కెంటకీ ప్రాంతంలో ఆటల గుంపువారికి వాక్యము బోధించాను. వారంతా ప్రభువు ప్రేమచే ప్రేరేపించబడ్డారు. సువార్తనందించాలని ప్రతి యింటింటికి కరపత్రాలందించి వ్యక్తిగత సాక్ష్యము పంచుకొనుట నన్ను చాలా ఆనందపర్చింది. కొందరి అనుభవంలో కొన్ని

గృహాలు పరిచర్యను నిరాకరించారు. కొందరి యిళ్ళల్లో వ్యక్తులు లేనందున చాలా ప్రయాసతో కొన్ని యిళ్ళు చేరారు. ఎనిమిది యిళ్ళల్లో సహకారం లేకపోయినను ఓర్పుగా తొమ్మిదవ యిల్లు చేరగా ఒకవృద్ధుడు ఆహ్వానించాడు. కానీ జారెడు కుర్చీలో తాపీగా బీరు త్రాగుతూ కన్పించాడు. ఆ వృద్ధునితో క్రీస్తు గురించి చెప్పసాగారు "మీరెందుకిలా సమయాన్ని నష్టపర్చుకుంటున్నారు? నా పాపాల్ని దేవుడెన్నటికీ క్షమించలేడు." యీ రీతిగా నిర్లక్ష్యంగా జవాబుచెప్పాడు. సైతాను చాలామందిని లోపరచుకుంటూ వ్యర్ధంగా జీవితాన్ని గడిపేయుటకు తీర్మానించుకొనుట చాలా విచారకరము. క్రీస్తు అందించే ఉచిత రక్షణను స్వీకరించలేని బలహీనులగుట గమనిస్తున్నాము. ఎంతో నేర్పుతో వృద్ధుని మనస్సును ఉత్తేజపర్చుటకు ప్రయత్నించారు. ఆ వృద్ధుడు జవాబుగా "బాబూ, నేను వియత్నాంలో నుండగా చాలా మందిని యుద్ధంలో చంపాను. మనుష్యులను చంపుట ఆటగా సరదాగా భావించానని పశ్చాత్తాపంతో పలికాడు. ఎంతపాపినైనా క్రీస్తు క్షమించి శాంతిని ప్రసాదిస్తాడన్న సత్యము వివరంగా చెప్పగా, యీ యవ్వనస్తుల నిజాయితీ గల మాటలు విన్నాడు. ఆ వృద్ధుడు, విద్యార్ధుల సాక్ష్యాన్ని, వారి ఆప్యాయతను గుర్తించి క్రీస్తుకు తన జీవితాన్ని సమర్పించాడు. కనీసం ఒక గంట సేపు వారు క్రీస్తు ప్రేమను గూర్చి చర్చించారు.

మీరు చెప్పిన క్రీస్తు మాటల్ని నమ్ముచున్నాను. ఆ క్రీస్తు నాకీ పరిస్థితిలో చాలా అవసరమని గ్రహించాను. నాకై ప్రార్ధించండి అని అడిగాడు. అందరూ ఆప్యాయంగా ఆ వృద్ధుని ఆలింగనం చేసికొని ప్రభుని ప్రార్ధించారు. పరిశుద్ధాత్మ ఉనికి ఆ వృద్ధుని తాకింది. ఎంతో గొప్ప శాంతితో ఆ గది అంతా వింత దైవ ప్రసన్నతను అందరూ అనుభవించారు.

"అయ్యా, మీరెంతో నాకు మేలుచేసారు. స్వకీయులకే నాపై యిసుమంతైనా

ప్రేమలేని వృద్ధుడను, నా పట్ల శ్రద్ధ వహించారు. నాకు మీరెంతో మేలుచేసారు. నేనిప్పుడు నా బైబీలు శ్రద్ధగా చదువుట కారంభిస్తాను. సంఘమును దర్శించి సహ క్రైస్తవులతో కలసి క్రీస్తును ఆరాధిస్తాను, వందనాలు అని చెప్పాడు. ఆ వృద్ధునికి సాక్ష్యమిచ్చిన విద్యార్థులు ఆ వృద్ధుడు వీరిని తృణీకరిస్తాడు అనుకొని తప్పించుకొని వెళ్ళి యుంటే, ఆ ఆత్మ రక్షణ, పరలోకపు ఆనందం, వీరి పరిచర్యకు ప్రతిఫలంగా దేవుడు దాచిన బహుమతిని కోల్పోయివుండేవారు. ఎన్నిసార్లయినా విశ్వాసము అనే అంశాన్ని వివరించి సాక్ష్యము చెప్పినప్పుడు, ఎల్లప్పుడు సత్ఫలితాలనే యిస్తుంది.

ఒకసారి డెన్వర్ ప్రాంతములో షాపింగు సెంటరులో సాక్ష్యము చెప్పుచుండగా యిద్దరు వ్యక్తులలో ఒకడు శ్రద్ధగా వినసాగాడు. మరొకడు నిర్లక్ష్యముగా ముఖం త్రిప్పుకున్నాడు. అతని ప్రవర్తన వింతగా వున్నదేమని వివరాలు కనుక్కోగానే వానికి జంతువులు బలి అర్పించు అనుభవం కల్గిన వాడని తెలిసికో గల్గాను. గతంలో ఒక స్థలంలో ఒక పసిపాపను నరబలిగా యివ్వడం జరిగిందని నిజాయితీగా ఒప్పుకొన్నాడు. అతనికి క్రీస్తు త్యాగము గూర్చి వివరించాను.

నేను ప్రతి సమయంలో క్రీస్తు ప్రతినిధిగా వున్నానని గ్రహిస్తాను. ప్రతి సందర్భములో క్రీస్తు మనలను విజేతులుగా ఉంచగలదని నా నమ్మకము బాధగల అతని మనస్సు నెమ్మది కొరకు పదే పదే మాట్లాడాలని నాకు ఆశకల్గింది నా సమయాన్ని వినియోగిస్తూ అతని ఆత్మ రక్షణకై ప్రత్యేక శ్రద్ధ వహించాను. సరిగ్గా గతంలో హైస్కూలు చదివే విద్యార్థులతో క్రీస్తును గూర్చి సంప్రదించు అనుభవాల్లో సైతాను వారి జీవితాన్ని కూలగొట్టాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని గ్రహించగలను. వారి అలవాట్లు తారుమారు చేస్తూ అబద్ధాలు చెప్పిస్తూ పెడదారి పట్టిస్తుంది. అన్ని పరిస్థితులతో తీవ్ర ప్రార్థనాత్మతో క్రీస్తు సువార్త నందిస్తూ సాగిపోతున్నాను. నా సాక్షి జీవితంలో ప్రతిస్థలము

వేదికగా మార్చుకోగల్గాను. ఆటలాడేస్థలాలు షాపింగు సెంటర్లు, కాఫీ హోటళ్లు, కాలేజీ ఆవరణాలు, ఫుట్‌బాల్ స్థలాలు వినోద కేంద్రాలు, కళాక్షేత్రాలు, పార్కులు బస్‌స్టాపులు, విమానాశ్రయాలు ప్రతి స్థలంలో ఎందరో వ్యక్తులతో క్రీస్తు సువార్తను ప్రకటించిన అనుభవాలన్నీ సాక్ష్యం చెప్పగలను.

ఒకసారి అట్లాంటాలో మ్యూజిక్ పండుగలు చాలా ఆడంబరంగా జరుగుట తెలిసికొని దర్శించాను. ఆ స్థలంలో 12 వేదికలు అమర్చారు. ఎందరో కళాకారులను ఆహ్వానించారు. ఆ రోజుల్లో 3 లక్షలమంది ప్రేక్షకులు వీక్షించడానికి విచ్చేసారు. ఆ సందర్భంలో నేను నా విశ్వాసులైన సన్నిహితులతో 3వేల కరపత్రాల నందించాము. ఎందరికో సాక్ష్యము చెప్పాము. ఎంతో గొప్ప సేవను గణనీయంగా ప్రభువు ప్రేమతో మాకు అవకాశమిచ్చి ఆనందం కల్గించారు.

ఆ రోజుల్లో సాక్ష్యం ద్వారా ప్రభావితమైన వారి సాక్ష్యాలు ఆనందం కల్గించాయి. ఒకసారి ప్రయాణంలో నన్ను ఒక వ్యక్తి పలుకరించి, "మీరు నాకు తెలుసు. మీరు క్రీస్తు బోధకులే కదా! మీరు చెప్పిన చక్కని సందేశాలన్నీ మరువలేను. ఒకసారి అట్లాంటాలో వేడుకలలో స్వలింగసంపర్కులకు ప్రాధాన్యతనిచ్చే స్థలాలు కనుగొన్నాను. వారికి సువార్త సత్యాలు అత్యవసరం. వారిలో మరణించే వారి సంఖ్య ఎక్కువగా వుంటుంది. వారితో నేను ముచ్చటించగా 80 మంది స్వలింగసంపర్కుల గ్రూప్ ఫోటో తీసికున్నామని చెప్పారు. 1999లో తీసుకున్న ఆ ఫోటో చూపిస్తూ వారిలో కేవలం 5 మంది మాత్రమే బ్రతికి వున్నామన్నారు. పాపమునకు జీతము మరణము వీరు కనీసం క్రీస్తు సువార్త వినుటకు బ్రతికి వున్నారా అని తలంచాను. దేవుని స్తుతించగల్గాను. నా అనుభవంలో యిట్టి పాపుల పట్ల అధిక ప్రేమ, భారంతో సువార్త చెప్పాలని తలంచాను. ఎన్నటికీ విముఖత చూపరాదని తెలిసికో గల్గాను.

వారి చీకటి జీవితంను గుర్తించి వారికి వారు వెలుగులోనికి రావాలని దుఃఖంతో ప్రార్థించాను. ఒకసారి పాపపు స్థితిలో జీవించే ఒక స్త్రీని కలిసికున్నాను. వారికి డబ్బు కావాలి. డబ్బులు ఎరగా చూపిస్తే మాట్లాడుటకు ఆసక్తి చూపించగలరని నమ్మి నేను 10 డాలర్లు యిస్తాను. నాతో మాట్లాడడానికి 10 నిమిషాలు వినియోగించగలరా? అని అడిగాను. నేను పోలీసు సిబ్బందినని అనుమాన పడింది నేను మాట్లాడితే, నా మాటల్ని రికార్డు చేయదలచావా? అని తిరిగి ప్రశ్నించింది. లేదు అని నమ్మకం కల్గించాను. నా కారులో ఎక్కి కూర్చుంది. మాట్లాడాలంటే చాలా చిరాకుగా కన్పించింది. నా సాక్ష్యం చెప్పి క్రీస్తు సువార్త పరిచయం చేయదలంచగా ఏమాత్రము సహకరించనందున ఆమెను పంపించి వేసాను. మరొక వేశ్యను కలిసి క్రీస్తు ప్రేమను పరిచయం చేయదలచగా అతి కష్టం తర్వాత 30 నిమిషాలు శ్రమపడ్డాక కాస్త దారిలో పడింది. ఆమె జీవితగాధ ఆశ్చర్యాన్ని కల్గించింది. ఆమె రోజుకు 500 డాలర్లు అనగా 25 వేలు సొమ్ము సంపాదించేదట దానిలో చాలామట్టుకు మత్తుపానీయాలు సేవించేదట. ఆమెకు 6 సంవత్సరాల వయస్సున్న కుమారుడున్నాడు. నిరాశతో నిండిన ఆమె జీవితంలో క్రీస్తును ఆహ్వానించే రీతిగా సమయస్ఫూర్తితో, ఆమె గ్రహించే రీతిగా ఆప్యాయతతో క్రీస్తు ప్రేమను బోధించాను. క్రీస్తు యిట్టివారిపట్ల ప్రత్యేక ఆసక్తి దయచూపించారు. ఇకను పాపము చేయకుమని కుమారీ అని సంబోధించి ఆప్యాయత చూపారు. క్రీస్తు యేసుకు కల్గిన ఈ మనస్సు కల్గియుండుట అనగా మంచి దయను కనపర్చుటయే. కొందరు గత జీవితానుభవాలను బట్టి దుఃఖించేవారు. క్రీస్తును కూడా పాపుల స్నేహితుడని హేళన చేసారు. నన్ను కూడా కొందరు సంఘస్తులు సూటిగా ప్రశ్నించారు.

"మార్క్, వ్యభిచారులతో నీకు పని ఏమి? యితరులు గమనించితే నీవు కూడా పాపంలో నున్నావని అనుమానపడవచ్చు" నని బెదిరించారు. భయంకరపాపులతో

సాంగత్యం చేస్తున్నాడు. అతనికై ప్రార్థించాలి అని కొందరన్నారు. మా సంఘానికి అపకీర్తి రానీయకు అని కూడా అన్నారు.

ఈ లోకం తీరే వింతైనది

కొందరు వారు వంకరగా ఆలోచిస్తూ యితరులు ఏదో అనుకుంటారేమోనన్న చెడు ఆలోచనలన్నీ బయటపెట్టి బలహీనులను చేయ చూచుట వారి బలహీనతయే వ్యభిచారులతో నేను వ్యవహరించిన తీరు కొందరికి ఆశ్చర్యాన్ని కల్గించింది. కానీ నేను జంకలేదు. ఒకసారి ఒక వ్యభిచార స్త్రీతో "అమ్మా, నీకెవరైనా క్రీస్తు ప్రేమను బోధించారా? ఎవరైనా వారి క్రైస్తవ సహవాసానికి మిమ్ములను ఆహ్వానించారా? అని ప్రశ్నించగా లేదండీ అన్నది. నాకు చాలా బాధనిపించింది. క్రీస్తు అందరికీ ప్రభువు. మరొక తోటి స్త్రీ ఆమెతో మాట్లాడితే బాగుండేదే గానీ, నేను సాహసంతో, క్రీస్తు నాకిచ్చిన ప్రేమ భారంతో, ఏ స్థలమైనా ఎవరైనా ఎదురైతే నన్ను నేను క్రీస్తుకొరకు వారిని సంపాదించుటకై తెగించి సాక్ష్యం చెప్పగల సాహసం ప్రభువు నాకిచ్చారు. అది నా కర్తవ్య నిర్వహణగా గ్రహించి క్రీస్తు అనుచరునిగా ఆయన ఆజ్ఞలన్నీ అక్షరాలా పాటించుటకే నిలిచాను.

ఒకసారి నా పరిచర్యలో భాగంగా ఫ్లొరిడాలోని విద్యార్థులతో క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుటలో మెళుకువలను నేర్పాను. వారంతా ఉత్తేజితులై 30 మంది స్పందించి మూడు గుంపులుగా సాక్షమిచ్చుటకు బయలుదేరారు. త్రాగుబోతులు నివాసాలకు, వ్యభిచార గృహాలకు, సముద్ర తీరాలకు బయలుదేరారు. మీరు నిజంగా అంకిత భావంతో ప్రేమ సందేశాలనందించుటకై వెళ్తున్నారా? అని అడిగాను "ఔనండి. మేము సామాన్యంగా సమావేశమగు క్రైస్తవ సంఘంలో యీ పరిచర్యలందించు తర్ఫీదు గలవారమేనని చెప్పగా, నాకున్న భారం వీరికుందని తెలిసికొని చాలా ఆనందించాను.

నేను ఆనందంతో ప్రసంగించిన అగస్టీన్ చర్చిలో పాస్టరుగారు అతని సతీమణి ఆరాధన తర్వాత సమీపంలో నున్న షాపింగ్ సెంటరులో బోధించుటకై సిద్ధమయ్యారు. వారి గతంలో యిట్టి ప్రోత్సాహం ఆనందం లేదన్నారు.

ఒకసారి విమానాశ్రయము సమీపంలో కరపత్రాలు పంచిపెట్టు వేళలో ఒక వ్యక్తి కరపత్రము తీసికొనిన వెంటనే "నేను గుర్తున్నానా అని అడిగాడు" అయ్యా నేను యీ ప్రాంతానికి దగ్గరగా స్టోన్ పర్వత ప్రాంతం చెత్త ఏరే పనివానిగా నున్నాను. నేను అభాగ్యులపట్ల అత్యంత ప్రేమ కనుపర్చాలనే ఆశ వుండేది. మా నాన్న అమ్మ గారిని దర్శించిన సమయంలో ఆ ప్రాంతంలో చెత్తపని చేసే వారికి కరపత్రాలందించి, వారిలో అతి పేదవారికి ఒక్కొక్కరికి 7 డాలర్ల చొప్పున సొమ్మందించే వాడిని. భోజనం కొనుక్కోమని ప్రోత్సహించేవాడిని. వారిపట్ల క్రీస్తు ప్రేమతో దయగల్గి ఉండేవాడిని. నేనందించే సహాయంకన్నా కరపత్రంలో సందేశము అత్యంత విలువైనదని తెల్పే వాడిని యీ రీతిగా అనామక ప్రజలకు అర్హత లేనివారికి సహాయమిచ్చి ప్రేమద్వారా క్రీస్తును పరిచయం చేయుసేవలో ఆనందించే వాడిని. క్రీస్తు కొరకు తపనతో సేవ చేసేవారు ధన్యులని నాకు తెలుసు" యీ రీతిగా నేను సహాయము చేసిన వ్యక్తులు తిరిగి అనేకులకు క్రీస్తు ప్రేమనందించిన సాక్షాలు విని దేవుని స్తుతించు చున్నాను. మరొక రోజు విమానశ్రయములో ఒక వ్యక్తిని కలిసాను. నాతో గతంలో బాస్కెట్‌బాల్ ఆటలో పాల్గొన్న చార్లెస్ అనే స్నేహితుడు కలసిన వెంటనే క్రీస్తును గూర్చి పరిచయం చేసాను. నా మాటను వినగా ఆశ్చర్యపడి యూదుడైనందున వాక్య సత్యాలను బట్టి "మీకింత జ్ఞానము గల సందేశాలను ఎట్లు అందించగల్గుచున్నావు? అని అడిగాడు. నేను నమ్మిన సత్యాల గూర్చి సవివరంగా తెలిసికొనవలెను కదా!

నీకు నేను మంచి విలువైన సందేశాలున్న పుస్తకాలను పోస్టుద్వారా పంపుతాను.

అందుకొని చదివి గ్రహించమని అన్నాను. వెంటనే పోస్టులో పుస్తకాలు పంపగా ఎంతో ఆనందంతో స్వీకరించి కృతజ్ఞత తెల్పాడు. ఒకసారి సేవార్ధము షాపింగు సెంటరులో ఎవరికీ రోజు వాక్యం బోధించాలో తిరుగుట కారంభించాను. "నేను మీకు గుర్తున్నాననండీ? అని ఒక అపరిచితుడు పలుకరించాడు యిదే స్థలంలో రెండు సంవత్సరాలక్రితం పరిచయం చేస్తూ కరపత్రాలిచ్చారు. నాకు ఆ క్రీస్తు కావాలని ఆశ కల్గినది. వెంటనే క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. నేడు గొప్ప విశ్వాసంతో క్రీస్తును వెంబడిస్తున్నాను. ఎందరో రక్షణ పొందుటకు సిద్ధంగా నున్నారు. క్రీస్తు చెప్పిన మాట ప్రకారము మనుష్యులను పట్టు జాలరిగా నుండాలి మరొక పర్యాయము ప్రముఖ ఆటగాళ్ళ జట్టునకు ప్రసంగము చేయు అవకాశము కల్గింది. వారంతా మంచి విశ్వాసులు. డైటోనా బీచ్ ప్రాంతానికి మిషన్ ట్రిప్‌గా ప్రణాళికతో వెళ్ళారు. అనాధలను కలిసి సందేశాలిస్తూ ఆదరిస్తారు. మానసిక వికలాంగులను, జైలులో నున్న బాలనేరస్తుల శిబిరాల్ని దర్శించేవారు. ఆ తర్వాత సెయింట్ పాట్రిక్‌డేలో తిరిగి కలిసాము. ఆ రోజు తెల్లవారిన వేళ ఉదయం 3:30 ని॥ల సమయంలో రోడ్డుమీద తిరుగుచూ, నలుగురు విద్యార్ధులతో కలిసి సాక్షమిచ్చాను. మోటరుసైకిల్‌పై ప్రయాణించే ఒక యువకునితో కలసి అతని అనుభవాన్ని పంచుకోగల్గాను. "మార్క్, నా జీవితంలో మరువరాని సంఘటన ఏమనగా నేను చూస్తుండగా యిద్దరు అధిక వేగంతో ప్రయాణిస్తున్న యిద్దరు వ్యక్తులు చెట్టుకు ఢీకొనగా ప్రమాదానికి గురైనందున ఒకరు మరణించగా మరొక వ్యక్తి కంగారులో నుండగా నేను సువార్తను చెప్పాను. యోహాను 10వ అధ్యాయములో సమృద్ధి జీవమిచ్చే క్రీస్తు మనకు కావాలని తెల్పి ధైర్యము చెప్పాను. అని యవనస్తుని సాక్ష్యమును బట్టి దేవుని స్తుతించాను. నాకు సమీపంగా కొందరు విద్యార్ధులు చేరి మీ ఫోను యిస్తారా అని అడిగారు. ఈ కరపత్రాన్ని చదివినట్లయితే నా ఫోను ఉచితంగా యిస్తానన్నాను. లోనికి ఆహ్వానించి వాక్యం

బోధించాను. వారిలో ఒకడు సైతాను సంకేతాన్ని 666 సంఖ్యను తలుపుపై వ్రాసాడు. నేను మౌనంగా తలుపుపై వ్రాతలన్నీ తుడిచివేసాను. అతని స్నేహితుడు నాతో సహకరించి నేను చెప్పిన వాక్యాన్ని శ్రద్ధగా విన్నాడు. మంచి సిద్ధపాటుతో నున్న వినయముగల హృదయాన్ని బట్టి రక్షణానుభవం స్వీకరించి ధన్యుడయ్యాడు నాలో ప్రభువుంచిన విశ్వాసము నిరీక్షణ ప్రేమను బట్టి ఎన్నో సత్ఫలితాలను పొందుకొని ఎంతో ఆనందించాను. దేవుడే ఎన్నో సాక్ష్యాలనందించుట ద్వారా తగిన ప్రోత్సాహమిచ్చి మరింత తపనతో సేవచేయుటకు శక్తినందిస్తున్నారు. ఒక బీచ్ ప్రాంతంలో సేవచేస్తున్న సమయంలో నాకాలు విపరీతంగా వాచిపోయింది. నడవలేనంత నొప్పితో బాధపడసాగాను. 10 మంది సభ్యులు నన్ను పట్టి వేన్‌లో ఆస్పత్రి ఎమర్జన్సీ రూముకి తరలించారు. నాకు యీ శ్రమలో బాధపడుట దేవుడే ఏదో ప్రణాళికతో నన్ను యీ శ్రమకు గురి చేసారని గ్రహించి మౌనంగా ప్రార్థించసాగాను నా సాక్ష్యము వుపయోగపడే క్రొత్త స్థలము అవకాశము దేవుడే యిస్తారని నమ్మాను. అది ఆస్పత్రి ప్రాంతము. చిమ్మ చీకటిగా ఉంది. లోనికి ప్రవేశించగానే వెలుగు కన్పించింది. ఆధ్యాత్మికంగా చీకటిలో నున్న ప్రజలకు నాతో వచ్చిన యౌవనస్తుల సాక్ష్యానుభవము, ప్రార్ధనా శక్తి క్రొత్త వెలుగును నింపింది హల్లెలూయ. నిరాశతో ఆత్మహత్య ప్రయత్నం చేసినామెకు నాతో నున్న యౌవ్వన విశ్వాసుల సందేశం ఆత్మీయ బలాన్నిచ్చి ధైర్యమిచ్చింది. అదే ఆస్పత్రిలో ఎమర్జన్సీ వార్డులో ఆపదలో నుండి అతి భయంతో దిగులుతో నున్న యిద్దరు రోగులకు క్రీస్తే గొప్ప వైద్యుడని పరిచయము చేసి సాక్ష్యమిచ్చారు.

నా బలహీన పరిస్థితిలో కూడా నిరీక్షణతో నున్న నా మాటలు విన్న వారంతా ఆశ్చర్యపడ్డారు. సాధారణంగా బాధలోనున్న రోగులు వారి మూల్గులతో యితరులను విసిగించి బాధించుట పరిపాటి. దానికి వ్యతిరేకంగా ఎంతో నిబ్బరంతో, ధైర్యంతో ఆప్యాయతతో మాట్లాడిన నా వైఖరి ఆశ్చర్యపర్చింది. నా ప్రవర్తనను గుర్తించిన వారు

మాత్రం వీరు క్రీస్తు అనుచరులని గుర్తించారు. ఆ ప్రాంతంలో చెప్పిన సువార్తను ఎంతో యిష్టంగా స్వీకరించారు. ఎంతో విసుగుతో నున్న వృద్ధ స్త్రీ మా మాటల ద్వారా ఊరట పొంది అత్యానందంతో తిరిగి వెళ్ళింది. ప్రతి శ్రమలో, ఆనందంలో కూడా క్రీస్తుకు సాక్ష్యమిచ్చే తరుణాలు ప్రభువే యిస్తారని మనము నమ్మాలి. అపజయమెదుర్కొనిన ఒక రోజు మనకుందంటే అదే మనము సాక్ష్యము చెప్పకుండా నిర్లక్షం చేసినరోజు. క్రీస్తు సహించలేని సిలువ భారం ధైర్యంతో ఎదుర్కొని మన కొరకై శ్రమను భరించగా ఆయన కొరకై మనమంతా సాక్షులుగా నిలవాలి కదా!

# అధ్యాయము 4

1. ప్రతి వ్యక్తి దేవుని సృష్టిలో భాగము గనుక ఆ దేవుని ఆరాధిస్తూ క్రీస్తు కొరకై జీవించాలి దేవుని గూర్చిన పరిజ్ఞానం పెంపొందించుకొని అందలి అద్భుత భావాలను సందర్భానుసారంగా ప్రతిచోటా సాక్షిగా నుండి వివరించుట విశ్వాసి విధి. ఒక్క పాపినైనను నిత్యత్వానికి చేర్చుటలో మెళకువలను నేర్చుకోవాలి. అదే విశ్వాసి అత్యున్నత ఆదర్శం కావాలి. సాహసం కావాలి. చాలా సందర్భాల్లో యితరులు మన మాటల్ని ఎట్లు అందుకోగలరోన్న భయం ఆవరించి ముందుకు సాగలేని బలహీనత కల్గుతుంది. దేవుడు మన గూర్చి ఎట్లు భావిస్తున్నారో అది తెలిసి కోవాలి. ఫిలిప్పీ 1: పౌలు చెప్పినట్లు బ్రతుకుట క్రీస్తే, చావైతే లాభము. ఎట్టి శ్రమలు నిందలు భరించినను క్రీస్తు కొరకై సాక్షిగా నిలుచుటయే క్రైస్తవ జీవిత లక్ష్యము. పౌలు ప్రతి విశ్వాసికి ఆదర్శం కావాలి. నాకు ఆయనయే క్రీస్తు తర్వాత హీరోగా ఆరాధిస్తాను.

గలతి 1:10 “నేను మనుష్యుల దయను సంపాదించ గోరుచున్నానా? దేవునికి దాసులు కావాలంటే దేవుని దయ కావాలి. మనుష్యుల దయకాదని స్పష్టంగా గ్రహించాలి. అప్పుడే అద్భుత ఫలితాలు పొందగలము. రెండవ సత్య మేమనగా ఎట్లు సాక్ష్యమివ్వాలో మెళకువలను తెలిసికొనక పోవుట వల్ల సాక్షులు కాలేరు.

ప్రప్రథమంగా క్రీస్తులో బలము పొందుటకు ప్రతి గొప్ప విశ్వాసికి సంఘముగానీ,

వ్యక్తిగానీ, మంచి పుస్తకాలుగానీ ప్రభావితము చేయగల్గినప్పుడే మంచి శక్తిగల విశ్వాసులుగా నిలిచిన అనుభవం పొందగలము ఆ అనుభవాలన్నీ కొత్త సందర్భాలో క్రొత్తవ్యక్తులకు అందించి మనవంటి అనుభవం పొందుటకు సహాయపడాలి. నేను తర్ఫీదు నిచ్చిన విధ్యార్ధులతో ఒకడు ఎనిమిదవ తరగతిలో నుండగా క్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. అతనికి ఎంతో ఉత్సాహము కల్గినా తనతోటి అమ్మాయితో క్రీస్తు ప్రేమ సందేశాన్ని తెలిపాడు అదేరోజు ఆ అమ్మాయి క్రీస్తును రక్షకునిగా స్వీకరించింది. అంతేకాదు తన స్నేహితులందరితో తన నూతన అనుభవాన్ని పంచుకోగల్గింది. యిదొక అంటువ్యాధిగా ఆనందానుభవం పారిపోవుట దేవుని ఉచిత కృపయే. బైబీలులో యిట్టి అనుభవాలెన్నో గమనిస్తాము. అపోస్తులుల కార్యాలు 17వ అధ్యాయములో తెలియని దేవునికి ఆరాధనతో ఆరంభించి క్రీస్తు సువార్తతో ముగించిన పౌలు జ్ఞానం దైవప్రభావముతో నిండింది. ఒకవేళ మరణము ఎదుర్కొను సభ్యులు మనకెదురైతే నిత్యజీవము గూర్చి సంభాషణ వారికి అభయము నిస్తాయి. ప్రమాద పరిస్థితులెదుర్కొనే విద్యార్ధులలో కాల్పులు, దర్నాలు, మరణాలు యివన్నీ ముఖ్యమైన చర్చనీయ అంశాలుగా క్రీస్తు ప్రేమ వార్తతో ముగించగల్గితే ప్రయోజనము కల్గుతుంది. ఒక సారి అట్లాంటానుండి కాలి పోర్నియా ప్రయాణములో ఒక పైలట్‌తో సంభాషణ కొనసాగింది. సంభాషణ ఆరంభంచి అలాస్కాలో విమాన ప్రమాదాన్ని గూర్చి ఆరంభించాను. కేవలము యాంత్రిక లోపంవల్ల పసిఫిక్ సముద్రములో విమానము పడిపోయింది. ఆ రోజు చాలా మంది మరణించారు. అనేక సార్లు మన జీవితాలన్నీ యంత్రాలపై ఆధారపడి జీవించ వలసి వస్తుంది. ఏదో ఒక రీతిగా ప్రక్కవారితో వాస్తవాలు చర్చించుట ద్వారా మాటలు కలిపి చివరకు నిత్యత్వం గూర్చి చర్చించుటలో అర్ధము గల సువార్త నా ప్రభువు దీవెనతో రక్షణ కార్యం జరుగుతుంది.

మరొక చర్చనీయాంశముగా సెప్టెంబరు 11వ తేదీ, 10 సంవత్సరాల క్రితం

ట్విన్ టవర్లు కాలిపోవుట గూర్చి మాట్లాడాను. 3000 మంది బలైపోయారు. వారి ఆత్మీయ జీవిత స్థితిగతులన్నీ దేవునికే తెలియాలి. చాలాసార్లు మనము దేవుని గూర్చి సంభాషించాలంటే స్నేహితులను కోల్పోతామని భయంలో క్రీస్తును గూర్చి సంభాషించలేము. ఒక సందర్భంలో సంగీత కచేరీ చేయు ప్రాంతానికి వెళ్ళాము. కరపత్రాలిస్తూ గడిపాను. అనే వ్యక్తిని కలిసాను. కరపత్రాన్ని అందించగానే చిరాగ్గా విసిరికొట్టాడు. రాన్ అనే స్నేహితుడు అరగంట గడిచాక కాస్త ప్రశాంతంగా నాతో మాట్లాడాలని ఆశించాడు. తన గతంలో ఆత్మీయ అనుభవాల్ని చెప్పసాగాడు మార్క్, నేను కూడా క్రీస్తు కొరకు గతంలో చాలా సేవ చేసాను. ఒక రాక్ స్టారులో స్నేహం కలిపి క్రీస్తు గూర్చిన సత్యాలు విశ్వాస విత్తనాలుగా నాటాను. నిత్యత్వంలో స్నేహితులు కావాలనే ప్రయాసపడ్డాను. నేను సాక్ష్యము చెప్పిన కొందరు స్నేహితులు నన్నెంతో ప్రశంసించేవారు. “రాన్, నీవు మా ఆత్మీయస్థితిని బట్టి ఆలోచించి మంచి ఆత్మీయ పరిపక్వతగల విశ్వాసిగా మమ్ములను తీర్చి దిద్దుటలో ప్రయాసపడుచూ తపనతో క్రీస్తు సేవచేస్తున్నావు నేను భవిష్యత్తులో గడుపగల్గే నిత్యత్వంలో అనేక స్నేహితులను ప్రభువు కొరకు సంపాదించుకోవాలనే ఆకాంక్షతో నున్నాను. నాకు చాలా వ్యతిరేకతలు వస్తూనే వుంటాయి. ఒక స్నేహితుడు నాతో యీ పిచ్చి కబుర్లు చెప్పకు. నిత్యత్వం గూర్చి ఆలోచించే రోజులివి కాదులే. తర్వాత కూల్‌గా ఆలోచిస్తాను ఫో అనేసాడు. నా వుద్దేశములో క్రీస్తును నమ్మి నిత్యత్వంలో గడుపుటే నిమ్మళమైన గొప్ప అనుభవమని గ్రహించాలి కదా! అని తెల్పాను.

ఒక్కొక్కసారి రక్షణానుభవంలో నున్న వ్యక్తులు కలిస్తే ఎన్నో అనుభవాల్ని పంచుకోగలము. కొందరు సువార్త వింటారు. పట్టించుకోరు. మనము క్రొత్త కోణంలో సువార్త సత్యాలను వివరించినప్పుడే చైతన్యం కల్గుతుంది. విభిన్న వ్యక్తులతో పరిచయాలు వారి సాక్ష్యాలు, వారి సందేశాలు హృదయములో చైతన్యాన్ని కల్గిస్తాయి. విభిన్న

వ్యక్తుల ఆత్మీయ సంభాషణలు ఎంతో ప్రయోజనాన్నిస్తాయి.

పౌలు అనుభవం కూడా యిదే! 1కొరింథి 3:6 “నేను నాటితిని అపొల్లో నీళ్ళు పోసాడు. వృద్ధి కలుగజేయువాడు ప్రభువే.” ప్రతి దినమూ, యీరోజే నీ విశ్వాసాన్ని అపరిచితులతో గానీ పరిచయస్తులతో తెలియజేయాలని ప్రభువు కోరుచున్నట్లయిన సిద్ధంగా ఉన్నావా?

ఒకసారి అట్లాంటాలో ఒక వ్యక్తి మాట్లాడుతూ నీవు నాకు క్రీస్తు గూర్చి చెప్పిన వ్యక్తులలో ఈ సంవత్సరంలో 8వ వ్యక్తివి. అని విసుక్కున్నాడు. నాకు చిరాకు కలుగలేదు గానీ చెప్పడంతో నిర్లక్ష్యం ఏనాడూ చేయలేదు. చేయను.

డల్లాస్‌లో కూడా ముగ్గురు వ్యక్తులు కలిసినపుడు నీవు యిప్పుడు మరణిస్తే తప్పక పరలోకం చేరగలవా? అని ప్రశ్నించాను. లేదండి. అంటూ ముగ్గురూ తప్పించుకొని వెళ్ళిపోయారు. నాకు కాస్త నిరాశ కల్గింది. “ప్రభువా, ఎందుకీరీతిగా జరుగుతుంది? నీవే శ్రద్ధ వహించి యీ తలంపులన్నీ వారిలో తీరిగ్గానైనా పని చేసి ఫలితం పొంద కృపనీయుడి” అని భారంతో ప్రార్థించాను. సరిగ్గా ఒక గంట తర్వాత ఒక వ్యక్తికి మేల్కొలుపు కలుగగా ఆలోచించసాగాడు. “నేనీరోజు ప్రమాదంలో మరణిస్తే నా గతి ఏమి?” మార్క్‌గారూ, చాలా వందనాలండి. మీరు అడిగిన ప్రశ్న నాలో ఆలోచనల్ని కల్గించింది. వెంటనే ప్రార్థన చేయుట కారంభించాను అన్నాడు. వెంటనే దేవునికి స్తుతి చెల్లించాను అతనికి మంచి మాటల్లో క్రీస్తు ప్రేమను తెల్పగా ఎంతో ఆనందపడి దేవుని స్తుతించాడు. నిజమే, ఎంతో మంది నశించి పోతున్నామన్న చింతలేని వారిగా గడిపే వ్యక్తులకు క్రీస్తును గూర్చిన సందేశం వినే అవకాశము కల్గించాలంటే నీవు, నేను, అంతాకలిసి ప్రభువు సేవలో ముందంజవేస్తూ అవకాశాలన్ని వెతకాలికదా!

మనము నివసించే గృహాలకు సమీపంగా జీవించేవారు, స్కూలు ప్రాంగణాలు,

పట్టణప్రాంతాలు, రాష్ట్రాలు, దేశాలు, ప్రపంచములో క్రీస్తు గూర్చిన ఆలోచనలు ఎలా చేరగలవు? భూధిగంతాలలో సాక్షులుగా నిలవాలన్న క్రీస్తు సందేశము ఎవరికి? నీకు, నాకు అనే క్రీస్తు ఉద్దేశించారని గ్రహించగల్గుచున్నావా? చదువరీ మేలుకో, లెమ్ము తేజరిల్లుము క్రీస్తును గూర్చి సాక్ష్యమివ్వదగినంత విశ్వాసము నీలో కొదువగా వుందా? నులివెచ్చని క్రైస్తవునిగా నున్నావా? క్రీస్తు అసహ్యాంచు కోగలరని తలంచు. సువార్తీకరణ భారము వహించే మండేగుండెలుగల విశ్వాసిగా మారాలని నిర్ణయించుకో.

ఎన్నో పరిశోధనలాధారంగా 97% చర్చికి వస్తున్న క్రైస్తవులలో సువార్త సేవ చేయాలన్న జిజ్ఞాస, తపన, ప్రయాస లేనివారుగా వున్నారు. ఆది క్రైస్తవుల విశ్వాసం గమనిస్తే హతసాక్షులయిన స్తెఫను, యాకోబు జీవితాలు ఆశ్చర్యం కల్గిస్తాయి. పోనీ, సాక్ష్యము చెప్పుటకు సిద్దమగుటకు ప్రతిసారి వేయి డాలర్లు నీకు బహుమతిగా యిస్తానని ఎవరైనా ముందుకు వస్తే అందుకు సంసిద్ధమా? డబ్బులకు సేవ చేసే దౌర్భాగ్యస్థితి మనకెన్నడూ రారాదు.

ఒకసారి లాస్ ఏంజల్స్ బియోలా విశ్వ విద్యాలయములో విద్యార్థులకు సాక్ష్యము చెప్పి వాక్యపరిచర్య చేయగా కొందరు చాలా ఆసక్తితో విన్నారు. “మార్క్, నేను నీవు చెప్పిన సువార్త శ్రద్ధగా విన్నాను చాలా ఆసక్తికరంగా ఉంది. నా క్రియలద్వారా నా విశ్వాసాన్ని కనపర్చాలని ఆశిస్తున్నాను. అని తీర్మానించుకొన్న సాక్ష్యము వినగల్గి ఆనందించాను.

రోమా 1:16 “సువార్తను గూర్చి సిగ్గుపడువాడను కాను” ఈ పరిస్థితి అందరికీ రావాలి.

మరొక సదస్సులో విద్యార్థులనుద్దేశించి ఒక ప్రశ్నను వారి ముందుంచాను.

“మీరెవరి సహాయంతో రక్షణానుభవాన్ని స్వీకరించారు?

వారిలో ఒక విద్యార్థి "నా తల్లిదండ్రులు గొప్ప విశ్వాసులు. వారి ఆదర్శ జీవితము, వారి సుబోధలే నన్ను క్రీస్తు చెంతకు నడిపించాయి. మరొక విద్యార్థి జవాబు ఏదనగా "నన్ను నా స్నేహితులు సమీపంలోగల ఉజ్జీవ సభలకు నడిపించారు. ఆ ప్రసంగీకుని సువార్త సూటిగా నా హృదయాన్ని స్పందించింది. నా పాప జీవితం గూర్చి పశ్చాత్తాపపడి ప్రభువు చెంత చేరాను. గొప్ప రక్షణానందం కల్గింది. నా జీవితాన్ని సమర్పించుకున్నాను. మరొక వ్యక్తి "ఆదివారము ఆరాధన సమయంలో రక్షణ పొందానని తెల్పాడు. మీరంతా క్రీస్తును స్వీయ రక్షకునిగా స్వీకరించుట చాలా మంచి అనుభవమే గాని, ఈ అనుభవాన్ని సాక్ష్యముగా తోటివారికి తెల్పుట ప్రాముఖ్యమైన పనిగా భావించాలని తెల్పాను.

రోమా 10:13-17 సువార్త ప్రకటించు పాదాలు సుందరమైనవి." సువార్త గూర్చి ప్రకటన గూర్చి సరియైన అవగాహన గానీ జ్ఞానము గాని నాకు లేదు సాక్ష్యమివ్వడం నాకు తెలియదు అని చాలామంది చెప్తారు. వీటికి సరియైన జవాబు బైబిలు గ్రంథమే. బైబిలు ఆధారముగా జీవించాలి. అంతేకాదు. ప్రార్థనా జీవితము, మోకాళ్ళ అనుభవమే నిన్ను పూర్తిగా మార్చగలదు. అభాగ్యులు, నిరాశతో నిలిచినవారు ప్రియులను కోల్పోయినవారు, మానసికంగా గాయపడినవారికి క్రీస్తు సహచర్యము క్రీస్తు గూర్చిన తలంపులు ఊరట నిస్తాయి. క్రీస్తును గూర్చి ప్రకటించు ఆసక్తి కల్గినప్పుడు మనల్ని మనము మర్చిపోగలము. క్రీస్తు కొరకు యితరులను ప్రేమించుటలో సమయాన్ని గడపగలము. సమస్త జ్ఞానమునకు మించిన శాంతి ప్రభువే యిస్తారు. నీవు మాత్రము రక్షింపబడుట చాలదు. నీ ప్రియులు రక్షణానుభవం లేక నశించి నిత్యాగ్నికి గురి కాగలరని తలంచి వారి క్షేమము గూర్చి ఆలోచించు.

1 కొరింథి 2:12 "మనము దేవుని వద్దనుండి ఆత్మను పొంది యున్నాము" అని పౌలు తెల్పాడు. నాకు సుపరిచితమైన స్నేహితుడు బైబిలులో క్రొత్త నిబంధన మొత్తము

కంఠతపెట్టేసాడట. అది నన్ను చాలా ఆశ్చర్యపరిచింది. ఒక్కొక్కసారి బైబిలు వాక్యం జ్ఞాపకం రావాలంటే చాలా శ్రమ పడతాను. బైబిలు కంఠతపెట్టిన స్నేహితులు రక్షణ పొందకముందే నేర్చుకున్నాను. తలతో అర్ధం చేసుకొనుట వేరు హృదయముతో వాక్యం గ్రహించుట వేరని తలంచాలి. అనేకమంది క్రైస్తవులు యిదేరీతిగా నున్నారు. నేను సాక్ష్యమిచ్చు ప్రాంతాలలో ఎందరో ఎన్నో ప్రశ్నలు అడిగేవారు. కానీ క్రీస్తును అంగీకరించుటకు ముందంజ వేయరు. వారిని ప్రోత్సహించాలంటే కొంత సంసిద్ధత కావాలి. నీ సాక్ష్యము క్రీస్తు–సమరయ స్త్రీతో మాట్లాడిన రీతి ఆసక్తితో ప్రేమతో నిండినవై యుండాలి. సమరయస్త్రీతో క్రీస్తు మాట్లాడినట్లు సరియైన రీతిగా మాటలు కలుపుచు సందేశమిస్తూ ఆసక్తితో మాట్లాడాలి. ఒకసారి డాక్టరుతో సంప్రతించినపుడు రెండు విషయాలు రోగులతో సంప్రతించలేము అన్నారు. అవేవనగా మతం గూర్చి రాజకీయాలు గూర్చి చెప్పలేము. అందుకే మనము మాట్లాడే వ్యక్తుల హృదయాలు సున్నితమై, మెత్తనివై వాక్యము విత్తుటకు చదును చేయబడిన పొలము వలె వుండాలని నమ్మకంతో ప్రార్ధించాలి. ఆ తర్వాత తీరిగ్గా నిత్యత్వము గురించి తేలిగ్గ అర్ధము చేసికోగలరు. చాలాసార్లు సాక్ష్యము చెప్పుటకు వెనుకాడువారు చెప్పే సాకు ఏదనగా సరిగ్గ సమర్ధవంతంగా చెప్పలేను అనే భయము వెంటాడుతుంది. యితరులు ముందు బుద్ధిహీనులుగా కనబడుతామని బిడియ పడతారు నిరుత్సాహ పడతారు. ఆ రీతిగా బుద్ధిహీనమైన మనస్సుకు దూరమై తగిన జవాబులందించుటకు క్రీస్తు రాయబారులుగా సంసిద్ధులము కావాలి. ఒక్కోసారి క్లిష్టమైన ప్రశ్నలతో యితరులు మనల్ని బాధించవచ్చు అట్టి సందర్భాలలో అతి మర్యాదతో మంచిజవాబు ద్వారా తాత్కాలికంగా తప్పించుకొనుటకు అయ్యా, త్వరలో మీకు ఫోను ద్వారాగానీ, యిమెయిల్ ద్వారా గాని మిమ్ములను సంప్రదించగలను. క్షమించాలి అని చెప్పాలి. వారి అడ్రస్ తీసికోవాలి. అసలు క్రీస్తు కొరకు కొన్ని ఆత్మలను సంపాదించాలంటే తప్పక కొంత శ్రమపడుట

తప్పదు. ఇంతవరకు ఎన్నో రీతిగా సాక్ష్యము చెప్పాలనే మెళుకువలన్నీ వివరించాను గనుక ఏ మాత్రము సాకులు చెప్పి తప్పించుకోరాదు పోనీ నోటితో సాక్ష్యము చెప్పుట క్లిష్టతరమైతే కరపత్రాలందించుట క్షేమము.

## కరపత్రాల ద్వారా సేవ

ప్రతి విశ్వాసి దగ్గరగా కన్న విలువైన సందేశాలు గల కరపత్రాలు పర్సులో నుంచుకొనుట ఉత్తమము. ఇది మన విశ్వాసాన్ని యితరులతో పంచుకొనుటకు వీలైన సాధనము. ఎందరో నశించిన ఆత్మలుగా నిలిచిన వారి సమీపంలో బైబిలు గ్రంథముంటుంది గానీ దానిని చదువరు కరపత్రాల ద్వారా క్రీస్తును గూర్చి మరింత తెలుసుకొనుటలో ఆసక్తి పెంపొందించవచ్చు. సాక్ష్యము చెప్పుటకు ముందుగా కరపత్రాలందించుట మంచిది. కొన్నిసార్లు నా దగ్గర కొన్ని స్వీట్స్ ఉంచుకొని అది మీకు కావాలా అని అడిగి స్వీట్స్‌తో పాటు కరపత్రం అందించి అన్నిటి కన్న మంచి బహుమతి క్రీస్తే అని తెల్పుతాను.

# అధ్యాయము 5

## కరపత్రము విలువైనది

సువార్త చెప్పాలంటే కరపత్రము గొప్ప సహకారి కాగలదు. ఒకసారి షాపులో ఒక యువతి కనిపించగా "నీకొక గిఫ్ట యిస్తాను వస్తారా? అని పిలిచాను." ఆమె నేనిచ్చిన కరపత్రాన్ని చేత్తో పట్టుకొని గట్టిగా అరుస్తూ షాపులో చదువుట కారంభించింది. అదే షాపులో ఒక వ్యక్తి కన్పించి సరిగ్గా గత సంవత్సరము యిదే స్థలములో యిదే కరపత్రాన్నిచ్చారు అన్నాడు. నేను నమ్మలేకపోతున్నానని తెల్పాను. మా యింట్లో షెల్ఫ్‌లో యింకా ఉందన్నాడు. నా నమ్మకంలో అతను తప్పక చదువుకొని వుంటాడని తలంచాను. ఎక్కువ సందడిగా నున్న ప్రాంతాల్లో కరపత్రాలు నవ్వుతూ అందిస్తే తప్పక తీసికొని ఆనందంగా చదువుట నాకు చాలా తృప్తినిస్తుంది. ఒకసారి యిద్దరమ్మాయిలు కన్పించి, యీసారి మాకొరకు ఏ క్రొత్త కరపత్రాలు సిద్ధం చేసారు? అని ప్రశ్నించారు. ఒక్కొక్కసారి పార్క్ చేసిన కారున్న ప్రాంతాలు దర్శించి కరపత్రాలందిస్తే ప్రయాణంలో చదివే సమయం వుపయోగించగలరనే నా ఆకాంక్ష. ఒక్కొక్కసారి విమానము బయలుదేరే ముందుగా కరపత్రాలు అదనంగా కావాలా అని అడిగి అందించేవాడిని. వారు దైవ సందేశాల్ని మనస్సులో దాచుకొని వారి జీవితాల్లో క్రీస్తును అనుసరించాలనే నా

ఆశయము. ఒక్క ఆత్మ విలువ చాలా గొప్పది. సముద్రతీరాలు సాక్ష్యమిచ్చే స్థలాలుగా ఎన్నుకొనేవాడిని. దక్షిణ కారోలీనా సముద్ర ప్రాంతంలో ఒక వ్యక్తితో 20 నిమిషాలు స్వీయ సాక్ష్యాన్నందించాను. 20 సంవత్సరాలలోపు వయస్సున్న ముగ్గురి అమ్మాయిలతో మాట్లాడాను. ఒకమ్మాయి నాకు వద్దు అని నిరాకరిరంచగా యిద్దరమ్మాయిలు మాత్రం చాలా సంతోషంగా స్వీకరించారు. నేను నీకు డబ్బులిస్తాను కరపత్రం చదువుతావా అని ప్రాధేయపడి ఒక్కటి లేదా ఐదు లేదా 10 డాలర్లు కావాలా అని అడిగాను. అసలు నీకేవరైనా డబ్బులిచ్చి కరపత్రాలు చదవమని చెప్పారా? అని ప్రశ్నించాను. లేదని చెప్పింది. నాకు మీటింగుల సమయాల్లో ఆహ్వానము స్వీకరించి విలువైన సందేశాలనందించినందుకు వచ్చిన 4000 డాలర్లలో 10 డాలర్లు చాలా తక్కువ సొమ్ము గనుక యిష్టంగా వాడాను. ప్రభువు సూటిగా నాతో మాట్లాడారు. ఒక్క ఆత్మ విలువ ఎంత? 10 డాలర్లా? 20 డాలర్లా? 4000 డాలర్లా? మన బ్యాంకులో సొమ్మంతా వినియోగించినను ఒక్క ఆత్మను రక్షించాలని ప్రభువు తెల్పారు. క్రీస్తు సిలువ మరణం అనుభవించింది ఒక్కొక్క ఆత్మ కొరకు వెలపెట్టి రక్తమిచ్చి కొన్న విలువ గ్రహించాలి.

రిటైర్డ్ సమయంలో డబ్బులు కావాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తాము. చివరకు మరణిస్తే ఏం చేస్తామా? నిత్యత్వము కొరకు వినియోగించేదెంత? దేవుడు నీకిచ్చిన డబ్బుతో ఏం చేసావని ప్రశ్నిస్తే ఏమి జవాబు చెప్పగలము? ఎన్ని బైబిళ్ళు కొని పంచిపెట్టావు? సువార్త పరిచర్యకు ఎంత వినియోగించ గల్గుచున్నావు? సువార్త ప్రకటించు సేవకులకు ఎంత వినియోగించి సహకరించ గల్గుచున్నావు? నీకు సువార్తపట్ల భారముందా? నా దగ్గరున్న సొమ్ము సువార్తకు ఎట్లు వినియోగించాలో ప్రార్థించాను. ప్రభువు పట్ల ప్రేమ నన్ను బలవంతపెట్టగా చైనాలో ఒక ప్రాంతంలో వారికి బైబిళ్ళు కొని పంచాను. ఆత్మీయ ఆకలి దప్పిక తీర్చు సాధనమదియే.

ఒకసారి సరిగ్గా నా పన్నులు చెల్లించే సమయంలో నావద్ద డబ్బులేదు. ఎవరో నాకు తెలియని వ్యక్తుల ద్వారా నాకు సహాయమందింది. యితరులకు దేవుని పేర సహాయపడితే ప్రభువే మన అవసరాలన్ని తీర్చగలరు. యివ్వడములో నున్న ఆనందాన్ని ప్రభువు నేర్పించారు.

అపో. 20:35 లో పుచ్చుకొనుట కన్న యిచ్చుట ధన్యత అని ప్రభువు నేర్పించారు. నాకు యిష్టము లేని పని ఏదనగా నా నిత్యావసరాలు కొరకు డబ్బు సమయం వినియోగించుట.

తినడము యిష్టమే గానీ, కొనుట కాదు. ఒకసారి నిత్యావసరాలు కొనుక్కొని డబ్బు చెల్లించుటకు క్యూలో నిలిచాను. నా ముందున్న వ్యక్తులు వేరే దేశస్తులు వారు చాలా పేదవారిగా కన్పించారు. వాళ్ళబ్బాయికి ఇంగ్లీషు తెలుసు. అతనొక ఆటవస్తువు కావాలన్నాడు నా దగ్గర డబ్బులు లేవు వద్దు అన్నాడు. వాళ్ళ నాన్న మాటలకు దిగాలుగా చూస్తుంటే నాకు చాలా జాలి కల్గి నేనే కొనిపెట్టాను. నాకు చాలా ఖర్చు అయింది. కానీ నేను ఇంగ్లీసులో సువార్తను ఆ బాబుకు బోధించి, వాళ్ళ నాన్న అమ్మకు వాళ్ళ బాషలో క్రీస్తు గూర్చి చెప్పమని కోరగా ఎంతో ఆనందపడ్డాడు. కొన్ని సార్లు యితరులకు హాస్యాస్పదంగా కన్పించే రీతిగా ఖర్చుపెట్టవచ్చు గానీ ప్రభువు గుర్తించగలడు.

కొన్నిసార్లు యితరులకు నిత్యావసరం వస్తువులకోసం కాదుగానీ కొన్ని ఆత్మలు సంపాదించాలని పచారి షాపుకు వెళ్ళి వ్యక్తిగతంగా సేవచేయుటతోపాటు కరపత్రాలు పంచుటకు సిద్దపాటుతో పరిచర్య చేయుట నాకిష్టమైన పని. బీరు బాటిల్సు అమ్మే స్థలములోను కారు పార్కింగు స్థలములో పెప్సీ అమ్మే స్థలాల్లో కరపత్రాలు పెట్టి వుంచుట వల్ల చాలామంది ఆశ్చర్యకరంగా కన్పించి తీసికొని చదువుట దూరంగా

నిలిచి గమనించి ఆనందిస్తాను. దేవుని కొరకు ఈ పనులు చాలా అవసరము. ఒకసారి వ్యాను దగ్గర నిలిచి ముగ్గురు యువకులకు కరపత్రాలిచ్చాను. యిదే కరపత్రాన్ని బీరు కొనుక్కున్న స్థలములో చూచానన్నారు. సువార్త అనే విత్తనాన్ని అన్ని స్థలాల్లో నాటాలనేది విశ్వాసి కర్తవ్యము. నశించిపోవు ఆత్మల కొరకు సృజనాత్మకంగా క్రొత్త పద్ధతుల ద్వారా సువార్త అందునట్లు ప్రయాసపడాలి.

ఒకసారి కెనడాలో సువార్త చెప్పాలని ప్రయాణము చేయవలసి వచ్చినప్పుడు వీసా సమస్య వల్ల 2 గంటలు కనిపెట్టవలసి వచ్చింది. ఆ సమయంలో నా వద్ద నున్న కరపత్రాలు పంచుతూ అటు యిటూ తిరుగుచూ కాలాన్ని గడిపాను. చివరకు ఒక గిఫ్టు షాపు చేరాను అక్కడున్న ఒక వ్యక్తి నన్ను గుర్తించాడు తన తండ్రి ఎయిర్‌ఫోర్స్‌లో పాస్టరుగా నున్నాడని చెప్పాడు. మా నాన్న నా జేబు చూపించి, యిది కరపత్రాలుంచే జేబు అని చెప్పాడు. మీరిప్పుడు కరపత్రము యిచ్చినప్పుడు మానాన్న గారి ఉద్దేశ్యము నాకు అర్థమయింది. నాకు దీని విలువ తెలిసిందన్నాడు. నాకు నా ప్రయాణం ఆలస్యమైనందుకు చింత లేదుగానీ ప్రయాణములో నా కరపత్రము విలువ గ్రహించిన కూలివానిగూర్చి ఆనందించాను. ఒకసారి అట్లాంటాలో స్కూలు విద్యార్థులకు వాక్యం చెప్పినప్పుడు ఒక స్కూలు టీచరు ఈ రోజు మీ సాక్ష్యము వినే చాన్స్ మాకు లభించగలదా? అని ఆసక్తి కనపర్చింది. అదే సమయంలో ఎప్పుడో ఎక్కడో అందుకున్న కరపత్రం ద్వారా మమ్ములను వెదకుచూ వచ్చి “అయ్యా, మీరేనా ఈ కరపత్ర మిచ్చారు? ఈ సందేశం నాకెంతో అవసరముగా ఉందని భావించాను. చాలా వందనాలు అని తెల్పింది. ఆమె ఒక నాట్యం చేసే స్త్రీ. ఆమె గదిలో ఉండే స్త్రీ మంచి విశ్వాసి గనుక యీమెకు క్రీస్తుగూర్చి చాలాసార్లు తెల్పినను విన్పించు కోలేదట. నా మాట ఆమెకు కేకుపై వేసిన పూతవలె పనిచేసిందని ఆనందించింది. నా మాటలతోపాటు నా కరపత్రాన్ని యిష్టంగా అంగీకరించిన స్త్రీని ఆప్యాయంగా అలింగనం చేసికున్నాను.

ఆమె ధరించిన వస్త్రాలు చాలా అసభ్యంగా వున్నాయి. రెస్టారెంటులో అందరూ చాలా వింతగా చూస్తున్నారు. నేనయితే ఆమె హృదయంలో మార్పువల్ల ఆమెపొందిన ఆనందాన్ని శాంతిని గుర్తించాను. ఏదెట్లున్నను, యితరుల అభిప్రాయం నాకు ముఖ్యం కాదు. దేవుని దృష్టిలో నేను చేస్తున్న పని ఆశీర్వాదకరమైన దని నేను పూర్తిగా గ్రహించగలను. కనీసము 5 సెంట్లు ఖరీదుగల కరపత్రము ఒక లోకస్తురాలైన యువతి జీవితంలో స్పందన కల్గించగల్గితే అది చాలా ఆనందం కల్గించింది. ఓ చదువరీ, నీవు విశ్వాసివైతే నిత్యత్వం కొరకు అనేకులను సిద్ధం చేయు ప్రయత్నంలో నీ విశ్వాసపు పరిధిలో ముందుకు సాగు. నిత్యత్వాన్ని రక్షణను కరపత్రము ద్వారా అందించే ధన్యత పొందుకో.

www.chick.com

www.livingwaters.com

ఈ వెబ్‌సైటు ద్వారా మరింత ఆత్మీయజ్ఞానాన్ని పొందు.

నీకు తెలియని వారితో కరపత్రం ద్వారా సత్సంబంధాలు కల్గించుకొనుట క్రొత్త వింత ఆహ్లాదకరమైన అనుభూతిగా భావిస్తాను.

అట్టి అనుభవం నీవు పొందాలని నేను నిన్ను హెచ్చరిస్తూ సలహాలనందిస్తున్నాను.

# అధ్యాయము-6

## అందరికీ యేసు కావాలి.

చార్లెస్ స్పర్జన్‌గారి మాటల్లో ఆత్మలను రక్షించే జాలరిగా నుండుట ప్రపంచములో ఆనందకరమైన అనుభవం. ఒక్కొక్క ఆత్మను ప్రభు సన్నిధికి తెచ్చుట క్రొత్త పరలోకాన్ని భూమిపై అనుభవించుట మన మరణం తర్వాత ఏముందో తెలిసికొనుట కన్నా ప్రాముఖ్యమైన సంగతి మరొకటి ఏమీ లేదు.

జార్జ్ హారిసన్ అనే గాయకుడు క్యాన్సర్ రోగిగా బాధలోనున్నాడు. నా మధురమైన ప్రభువు (My Sweet Lord) అనే పాట పేరు పొందింది. అతను క్రైస్తవుడు కాదు అన్యుడే. ప్రతి వ్యక్తిలో దేవుడు ప్రతిభను దాచాడు. నిత్యత్వం గూర్చి ప్రతి వ్యక్తి ఆలోచించాలి. ప్రతి సమాధిపై విలువైన మాటలు వ్రాసి వుంచుతారు. ఆ మాటలు చదివినప్పుడు ఆత్మీయ పరిణతలో విశ్వాసి ఆధ్యాత్మిక మేల్కొలుపుపొంది ఎన్నో మెళ కువలను సంపాదిస్తారు. ప్రతి మరణించిన వ్యక్తిని గూర్చి మూడు ముఖ్యాంశాలుంటాయి. ఆ వ్యక్తి పేరు, పుట్టిన తేదీ, మరణించిన తేదీ, కొన్నిసార్లు కొన్ని మాటలుంటాయి.

మనము జీవించిన కాలము కొద్ది కాలమేగాని నిత్యత్వంలో ఎక్కువ కాల

ముంటాము అది నమ్మాలి. నిత్యత్వముగూర్చి కనీసము 5 నిమిషాలు ఆలోచించగల్గితే అతను క్రీస్తుద్వారా రక్షణ పొందగలడు. అందుకే సైతాను ప్రతివ్యక్తిని స్పష్టంగా దృష్టి మరల్చు ప్రయత్నం చేస్తుంది.

సాధారణంగా యిహలోకంపై మమత ఎక్కువగా ఉంటుంది. విద్య, జీతము, వివాహం, కుటుంబ బాధ్యతలు, రిటైర్‌మెంటు, బ్యాంకులో దాచిన సొమ్ము యివన్నీ ఆలోచిస్తూ నిత్యత్వం గూర్చి ఉపేక్షిస్తాము. ప్రస్తుత కాలంనుండి 150 సంవత్సరాలలో నీవెక్కడ వుంటావు? నీవు సంపాదించిన సొమ్ము, నీ డిగ్రీలన్నీ ఏమవుతాయి? ఆ తర్వాత జరిగేదేమి? యిది ప్రతి వ్యక్తి ఆలోచించాలి.

ఒక రోజు షాపులో పనిచేసే కుర్రవానితో సంభాషణ కొనసాగించాను. హైస్కూలు చదువు పూర్తయితే తర్వాత ఏమిచేస్తావు? కాలేజిలో చేరతానన్నాడు. ఆ తర్వాత ఏమి చేస్తావు? చదువు, వివాహం ఉద్యోగము, రిటైర్‌మెంట్ యివేకదా జరిగేది అన్నాడు. ఆ తర్వాత అని ఆగి కనిపెట్టాను. మరణిస్తాము కదా! అన్నాడు. ఆ తర్వాత ఏమి చేస్తావు? నా చేతిలో లేని పరిస్థితి గనుక నేను ఎన్నడూ ఆలోచించలేదన్నాడు. నా మాటలపై ఆసక్తి కల్గింది. నిత్యత్వం గూర్చి, క్రీస్తు ప్రేమ, త్యాగం, సిలువ, పునరుత్థానం గూర్చి చాలా వివరంగా బోధించాను. విత్తనము విత్తుటలో బాధ్యత వహించాను. ఫలితము దేవుని చేతికి వదిలి ప్రార్థించాను.

ఒకరోజు విమాన ప్రయాణ సమయంలో ఆ ప్రక్కనున్న ఒక నాస్తికునికి కరపత్ర మిచ్చాను. దానిని తిరిగి భద్రంగా తిరిగి యిచ్చేసాడు. నిత్యత్వం నీకు నాకు సుదూరం గానే ఉంది గానీ, దాన్ని గూర్చి ప్రతి ఒక్కరూ తెలిసికోవలసిన బాధ్యత ఉందని తెల్పాను.

2కొరింథి 5:8 ఏది విత్తితే, అదే పంట కోస్తాము అందుకే విత్తుటకు నిర్లక్ష్యము

చేయరాదు. ఎప్పుడైనా కరపత్రాన్ని ఎవరికైనా అందిస్తే అది ఏ రీతిగా అందుకుంటున్నారో ముఖ కవళికలను బట్టి తేలిగ్గా గ్రహించగలము. దానికి అనుగుణంగా సరియైన సమాధానం హెచ్చరికగా దేవుడే అందించగలరు.

ఒకసారి ఒక మిలటరీ క్యాంపువారికి క్రీస్తు గూర్చి సాక్ష్యమిచ్చాను. నేను గమనిస్తుండగా పూర్తిగా యూనిఫారంలో నున్న మరొక వ్యక్తితో మాట్లాడే ఒక సైనికుడు కన్పించాడు. బార్‌లో త్రాగుటకు సిద్ధంగా ఉన్నాడు. నీవేమి చేస్తున్నావు? అని అడుగగా, నాకు కనబడిన వ్యక్తులతో మాట్లాడుతున్నానన్నాడు. నీవిలా మాట్లాడుటకు కారణమేమి? అని అడుగగా, నేను క్రీస్తును నమ్మిన విశ్వాసిని. దేవుని ప్రార్థించుట ప్రేమించుట నా కిష్టము. అందుకే అందరూ ప్రేమించాలని అందరూ నిత్యత్వంలో గడపాలని వారికొరకు ప్రత్యేక శ్రద్ధ తీసికొని వారితో మాట్లాడాలంటే నా కిష్టము. నాకతనిని చూడగానే చాల ప్రేమ కల్గింది. అకస్మాత్తుగా అలింగనము చేసికొని నా అభినందన తెల్పాను. మా యిద్దరి మాటలు విని మామధ్యగల ఆప్యాయత క్రీస్తును బట్టి కల్గిందని నమ్మాడు. వెంటనే అతని హృదయాన్ని దేవునికి సమర్పించాడు. మేము ముగ్గురము చాలా ఆనందంతో దేవుని స్తుతించాము. నాకు సమీపంలోనున్న క్రీస్తు విశ్వాసిని చూస్తూ, నా పుస్తకాల గూర్చి యింకా మరెన్నో సంగతులన్నీ వివరించాను. ఎంతో ఆనందంగా మాటలన్నీ విన్నాడు.

ఎవరైనా సరే మనము వారిపట్ల గొప్ప శ్రద్ధ వహిస్తున్నట్లుగా వారు గుర్తిస్తే తప్పక మనము చెప్పే విషయాలన్నీ వింటారు. నా ఆశయము ఒక్కటే ఏదనగా స్నేహితులను పరిచయము చేసికొనుట, నీవొక మంచి స్నేహితునిగా నుండుట, మరొక అపరిచితుని మంచి స్నేహితునిగా క్రీస్తు నొద్దకు నడిపించి, అందరూ నిత్యత్వంలో క్రీస్తుతో గడిపే ధన్యత పొందునట్లు కనిపెట్టుట మనము యితరులతో మాట్లాడే

సమయంలో నిజాయితీగా మెలగాలి ప్రేమ కల్గి వుండాలి. ఒక్కొక్కసారి యితరులను ఒత్తిడి చేసి విసిగించరాదు. భూలోకంలో అధిక ప్రేమామయులు క్రైస్తవులే కావాలి దేవుని పట్ల నీకుగల అపరిమిత ప్రేమ ప్రకాశము గొప్ప వెలుగుగా నీలో నిలిచి యుండుట యితరులు స్పష్టంగా చూడగల్గేలా జీవించాలి.

నిజమైన స్నేహితుడైన విశ్వాసి తనతోటి స్నేహితుడు నరకం చేరుటకు యిష్టపడడు. పరలోకం చేరాలనే ఆశిస్తాడు. నామకార్ధ క్రైస్తవులతో సమయము గడుపుట నాకే మాత్రము యిష్టం లేదు. వారితో స్నేహము చేయడము కేవలము వారిని నిత్యత్వంలోకి నడిపించడానికి మాత్రమే. క్రీస్తు కొరకు వారిని ప్రేమించుటకు వారంతా నిత్యత్వం చేరుటకు నేను సహకరించాలని నా ఆకాంక్ష. మనము నిత్యత్వం కొరకు స్నేహితులను ఎక్కువగా ఆహ్వానించి, ఆకర్షణీయంగా మన ప్రవర్తన మంచి ప్రేమతో నిండి వుండాలి. నాకయితే ఆటలంటే చాలా యిష్టము బేస్‌బాల్ ఆట నాకెంతో ప్రాముఖ్యము. నా ఆటలో స్నేహితులు సరదాగా గడుపుటకు యిష్టపడేవాడ్ని.

ఒకసారి ఆరుమంది ఆటగాళ్లమంతా భోజనానికి హోటలు చేరాము. అందరినీ ప్రశ్నించాను. నా మనస్సులో మాట నిత్యత్వం మాత్రమే. అదే చర్చించ సాగాను. నా ముఖ్య స్నేహితుడు చార్లెస్ నాలో నున్న ఆధ్యాత్మిక తపనను గుర్తించి, నా ప్రశ్నను సరిగ్గా అర్ధం చేసికున్నాడు. నేను తగిన సమయములో దేవుని గూర్చిన తలంపులను ప్రశ్నల రూపంలో అందించక పోతేనే విచారించాలి అని భావిస్తాను.

ఒకసారి నా స్నేహితుని సోదరుడగు డారెల్‌తో మాట్లాడాను. నాతో మాట్లాడి "మార్క్, నాకు ఈ మధ్య గుండె జబ్బు వచ్చింది తెలుసా? అని అడిగాడు. మార్క్, ఈ మధ్య నాకు దర్శనము కల్గింది. ఒక సొరంగాన్ని వెలుగును చూచాను. ఆ తర్వాత మంటలు కన్పించాయి." అన్నాడు. అయితే నీవు చూచింది నరకము. ఔనా అని

చెప్పగా నేను సూటిగా మాట్లాడాను. "నాకీలోకంపై ఆశలు చావలేదు. నాకు నిత్యజీవము అవసరము లేదు అని నిర్లక్ష్యంగా చెప్పిన అతని మాటలు నన్ను బాధించాయి.

చాలామంది లోకంపై మమతలు పోగొట్టుకోలేనివారిగా నున్నారు. అందుకై అందరి కొరకు మనము ప్రార్ధించాలి. మరొక సందర్భంలో చార్లెస్ అనే స్నేహితునితో మాట్లాడు సమయంలో కొందరు నూతన వ్యక్తులు కలిసారు. నాకయితే నా ప్రక్కనున్న వ్యక్తితో మాట్లాడాలనే ప్రేరణ కల్గింది. నేనయితే అమెరికాలో ప్రముఖుడైన మైఖెల్ జోర్డాన్ అనే గొప్ప సాక్షితో మాట్లాడాలని ఆశించాను. అయితే ప్రభుని ఆత్మ ప్రేరణ మాత్రం నా ప్రక్క వ్యక్తితో మాట్లాడాలని చెప్తుంది. నాకయితే మాట్లాడాలని లేదు. వెంటనే దేవుని ఆత్మ నాతో మాట్లాడసాగింది. "నీవు గొప్పవాడని పేరున్న జోర్డాన్‌తో మాట్లాడదలిచావు గానీ, నీ ప్రక్కనున్న వ్యక్తి తక్కువ వాడని భావిస్తున్నావా?" వెంటనే క్రీస్తు ప్రభోదానికి లోబడి మాట్లాడిన తర్వాత అతని ఆసక్తిని బట్టి క్రీస్తు సువార్త బోధించగా మంచి సంతోషము శాంతి పొందాను. దేవుడు ప్రతి వ్యక్తిపట్ల ఆసక్తి కల్గియున్నాడు. ప్రతివ్యక్తి మెడలో గుర్తింపు కార్డుకై క్రీస్తు రక్తం ద్వారా వెలపెట్టి కొన్న గుర్తు వ్రేలాడుతుందని తప్పక గ్రహించాలి.

ఒకసారి నాకు ఒక వ్యక్తి ప్రశ్న నన్ను ఆశ్చర్యపరిచింది. "మనము త్రాగుబోతులున్న వారిమధ్య అసభ్యనృత్యాలు చేయువారి మద్య నున్నప్పుడు క్రీస్తు మన గూర్చి ఏమి తలస్తారో గ్రహించావా? నాకు తోచిన రీతిగా జవాబిచ్చాను. "మన మనస్సులో తలంపులను దృక్పదాలను క్రీస్తు గ్రహించగలరు" అన్నాను. మన హృదయ భారము ఆత్మల రక్షణ అనే పరిచర్య క్రీస్తువల్ల కల్గినదే గనుక అట్టి గ్రహింపు కేవలము ఆత్మలను రక్షించుటకే. వీరంతా దేవునికి కావాలి. ఈ సైతాను నిలయమైన కేంద్రాలలో క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చేవారు తప్పక ఉంటారు. అందరూ త్రాగే స్థలాలలో తాగకుండా

శోధనలను జయించుట చాలా శ్రేష్టమైన అనుభవం. ఒకసారి మైకెల్ జోర్డాన్ అనే ప్రముఖుడిని కలిసి, చనిపోయాక ఏమి చూడగలవు? అని ప్రశ్నించాను. అందాల ముత్యాల గుమ్మాలు కన్పిస్తాయి అని తెల్పాడు. కొందరు మనము దేవుని గూర్చి చెప్పుచున్నప్పుడు యిష్టపడలేరు. తప్పించుకోవాలని ప్రయత్నిస్తారు. వారిష్టపడక పోయినా పర్వాలేదు. ఒక రోజు నా స్నేహితుడు చార్లెస్ మైకో యింకా కొందరు త్రాగుచూ వంటగదిలో కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు. ఆటకూడ ఆడుకుంటున్నారు. చాలా డబ్బు పోగొట్టుకుంటున్నారు. "అయ్యో, చాలా డబ్బు పోయింది చార్లీ అన్నాను"

సరేలే, ఒక్క రాత్రిలో 5000 డాలర్లు సంపాదించాను. 40000 డాలర్లు పోయినా పర్వాలేదు అన్నాడు. వాళ్ళందరూ నిజంగా ఆనందంగా ఉన్నారా? అని గమనిస్తే, వారంతా చాలా శూన్యంగా కన్పించారు. వాళ్ళ కళ్లల్లో అశాంతి, అసహనం చూచాను. యీ లోకంలో తృప్తి పర్చేదేమీ లేదని గ్రహించాను. క్రీస్తును సంతోషపెట్టు జీవితమే సరియైనదని గ్రహించాను. అదే విలువైన ఆనందయాత్ర నా స్నేహితుడు మైక్ ఒకప్పుడు దేవుని ఎరిగినవాడే కాని తండ్రి మరణంతర్వాత చాలా హృదయ కాఠిణ్యంతో నలిగిపోయాడు. అట్టి పరిస్థితుల్లో ఎవరి వలననైనను క్రీస్తు ఆదరణ వాక్యాలన్నీ ఊరట కల్గిస్తాయి. తగిన మార్పు కల్గిస్తాయి. ఒకప్పుడు, 8,9, గ్రేడులు చదివే వారికి పాఠాలు బోధించే రోజుల్లో వార్తపత్రిక చదివి వినిపించేవాడిని. ఆటలపేజీ, ముఖ్యవార్తలు విద్యార్థులు తెలిసికోవాలని ఆశించేవాడిని ఒక రోజు మరణించిన వారి పోటోలు చూచాను. వృద్ధులతోపాటు యవ్వనస్తులు కూడా ఉన్నారు. బ్రతికిన వారికి సువార్త తెలియజేయవచ్చు గానీ, చనిపోయే వారికెట్లు సువార్త తెలుపగలము? యీ ఆలోచనతో మరింత ఆతృతతో క్రీస్తు గూర్చి చెప్పాలని త్వరపడ్డాను. క్రీస్తు గూర్చి చెప్పాలని త్వరపడ్డాను. మన కాపరి ఊపిరి క్రీస్తే. ఈ రోజు సజీవంగా నిలిచామంటే అది

దేవుని దానమేనని కృతజ్ఞత కల్గియుండాలి. క్రీస్తు తిరిగి వచ్చు పర్యంతము సాక్షిగా వుండాలని ఏనాడు మరువరాదు. ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నేనుండునట్లు ఆత్మాభిషేకమునిమ్ము ఆత్మీయరూపుండా అని పాడుకోవాలి పౌలు తన సందేశంతో చెప్పిన రీతిగా తన జీవితాన్ని క్రీస్తుకే అర్పించాడు. "అర్పింతునునే నా సమస్తము నాదు జీవితమూ ప్రభూ నీదు ప్రేమేనన్ను తొందరచేయుచున్నది." అట్టి ప్రేమ నిన్ను నన్ను తొందరచేస్తుందా?

# అధ్యాయము -7

## సాక్ష్యము చెప్ప విధమేమి?

చాలా మంది విశ్వాసులకు సాక్ష్యము ఎట్లు చెప్పాలో తెలియదు. ఒక వేళ చెప్పిననూ యితరులు సరిగ్గా వినరేమో, లేదా సరిగ్గా గ్రహించరేమోననీయు, సరిగ్గా అంగీకరించరేమో నని అసలు చెప్పేవిధానము గూర్చి అవగాహన లేనివారై యుంటారు. ఒకసారి పెట్రోలుబంకు వద్ద అపరిచితునితో మాట్లాడదలచాను. కొన్నిసార్లు వింతగా ప్రశ్నించవలసి వస్తుంది.

“మీరు పండుగలు ఆసక్తిగా జరుపుకుంటారా? ఈస్టర్, క్రిస్మస్ ఆచరిస్తారా? ఎందుకని ఆచరించుట? దాని ప్రాముఖ్యత తెలుసునా? అట్టి ప్రశ్నల ద్వారా క్రీస్తును పరిచయము చేస్తాను.

కొందరు అపరిచితులు నన్ను ప్రశ్నించగా, ఫలానా వీధి ఎక్కడ? దారి చెప్పగలరా? అని అడుగగా ఎక్కడికి వెళ్ళాలని మీరు కనిపెడ్తున్నారు? అని ప్రశ్నించారు. నేను పరలోకము వెళ్ళాలని ఆశిస్తున్నానని జవాబువచ్చింది. దానికి దారి తెలుసా? యీ ప్రశ్నలద్వారా నిత్యత్వం గూర్చి సవివరంగా నేను చెప్పే అవకాశం కల్గింది. క్రీస్తుద్వారా రక్షణ పొందుటను బట్టి నిత్యత్వం చేరగలమని వివరించుట నా అభీష్టము. ఈ రీతిగా

సంభాషణను పొడిగించే అవకాశం కల్గుతుంది. నాలోనున్న ఒకే ప్రశ్న ఏదనగా మరణం తర్వాత ఎక్కడ వుంటాము. దానికి తగిన సిద్ధపాటు వివరణ అందరూ తెలిసికోవాలి. అదే నా ఆకాంక్ష.

మరొకసారి ఒక అపరిచితునితో మాట్లాడుచూ, మిమ్ములను ఒక ఆసక్తికరమైన ప్రశ్న వేయనా? చిన్న ప్రశ్న? క్లిష్టమైనదా? యీ రీతిగా వారిలో ఆసక్తిని పెంచాలని నా ఆశయం మీరు దేవునితో విశ్వాసయాత్రలో ఎక్కడున్నారు? ఎలా ఉన్నారు? మీ అనుభవాలెలా ఉన్నాయి? మీ అంతిమ గమ్యమేమి? కార్ల్ సాగాన్ అనే వ్యక్తి దేవుని ఎరుగనినాడు. దేవుని స్వీకరించకయే మరణించాడు. అతనికి నిత్యత్వంలో స్థానం లేదు అవకాశం జారవిడిచాడు. ఎంత దుఃఖకరమైన అనుభవం ఎదుర్కుంటాడోనని చాలా చింతించాను. ఎవరైనా నిత్యత్వం గూర్చి అతనికి బోధించి ఉండాల్సింది కదా! ఒకసారి లాస్ ఏంజల్స నుండి అట్లాంటాకు విమానంలో ప్రయాణిస్తూ వుండగా చింపిరి జుట్టుతో నున్న వ్యక్తి నా ప్రక్కన కూర్చున్నాడు. నేను మాట కలుపలేదు అతను త్వరగా నిద్రపోయాడు. అప్పటికే నేను గతంలో హాంకాంగు పట్టణాన్ని దర్శించి అలసిపోయి ఉన్నాను. నా ప్రక్క వానికి క్రీస్తును పరిచయము చేయవలసిన బాధ్యత నాకుంది. మౌనంగా ప్రార్థించాను.

"ప్రభువా, నేనీవ్యక్తితో మాట్లాడాలంటే అతను మేల్కొని వుండాలి అతను తిరిగి వెళ్ళిపోవు ప్రయత్నంలో వున్నాడు. నేను వెంటనే మాట్లాడుటకుపక్రమించాను. ప్రతి వ్యక్తికి మాట్లాడాలంటే కొంత మనస్సులో ఉత్సాహం ప్రోత్సాహం అవసరమే. అతనిని పలుకరించగానే అతను సామాన్యవ్యక్తి కాదనియు, ప్రముఖుడని గ్రహించాను. గొప్ప సంస్థ అధినేత మరియు ఆటగాడుగా పేరున్న వ్యక్తి. నా మాటలు ఆనందంగా అంగీకరించుట విశేషమే. అవకాశము తీసికొను బాధ్యత మనపై ఉంది.

1 థెస్స 5:11 "ఒకరి నొకరు ఆదరించి ఒకని కొకడు క్షేమాభివృద్ధి కలుగజేయుడి" నశించు ఆత్మలకది చాలా అవసరము ఆ ప్రముఖవ్యక్తితో సంప్రతించగా మనస్సులో మాట తెల్పాడు. మా అమ్మ దగ్గరకు న్యూయార్కు వెళ్ళినప్పుడు నన్ను చర్చికి తీసికొని వెళ్ళేది. ఆజ్ఞాపకాల ఆధారంగా నా సంభాషణ పొడిగించి వివరంగా సువార్త బోధించగల్గాను.

ఒక భక్తుడు ఆస్ట్రేలియాలో 40 సంవత్సరాలుగా జీవించేవాడు. కనీసం ఒక రోజులో 10మంది వ్యక్తులను కలిసి, ఒక ప్రశ్న వారి ముందుంచి ఒక కరపత్రాన్ని అందిచేవాడట ఆ కరపత్రంలో ప్రాముఖ్యాంశము "నీవు మరణిస్తే 100% పరలోకం వెళ్తానన్న నిశ్చయత ఉందా? అతను నమ్మకంగా సేవ చేయసాగాడు గానీ చాలా కాలము ఎట్టి స్పందన తిరిగి పొందలేదట. ఒక పాస్టరుగారు ఈ భక్తుని సేవను గుర్తించారట అందుకే యీ ప్రశ్న చాలా విలువైనది. ఒకసారి ఒక విద్యార్థితో ఎక్కువ సేపు సంప్రతించదలచి నాతో డిన్నరుకు వస్తావా అని అడగగా సరే అన్నాడు. నేను కనిపెట్టాను. తీరా గమనిస్తే 6 గంటల తర్వాత డిన్నరుకై వేచియున్న నాకొక దుఃఖకరమైన వార్త అందింది. పిస్టలుతో కాల్చుకొని చనిపోయాడు. అతని మెల్లని స్వరాన్ని బాధను గ్రహించలేక పోయాను. మరొకసారి అపరిచితునితో నా మామూలు ప్రశ్న వేశాను. "నీవు తప్పు వ్యక్తితో మాట్లాడు చున్నావు." అని చాలా విముఖత చూపాడు. యేసును నమ్మిన వారికి మాత్రమే నిత్య జీవముంది.

రోమా 10:9,13 యేసును నోటితో ఒప్పుకోవాలి హృదయంతో నమ్మాలి క్రీస్తు పునరుత్థానుడై తిరిగి లేచాడని నమ్మాలి. అప్పుడే రక్షణ పొందగలము. క్రీస్తు కొరకు ధైర్యంగా నిలవాలి పౌలువలె చెప్పగల్గాలి. బ్రతుకుట క్రీస్తు, చావైతే లాభము. సన్నిహితంగా వుంటే, నిత్యత్వంలో ఆయన కౌగిలిలో హాయిగా వుంటాము. నేడే

మరణం సంభవిస్తే ఆవలి వైపు ఏముందో తెలుసా అనే ప్రశ్నతో, వారి నమ్మకాలు, వారి ఆత్మీయస్థితి సరిగ్గా గ్రహించగలము. సమయోచితంగా సంభాషణ రుచికరంగా ఉప్పువేసినట్లు చెప్పు నేర్పు దేవుడే ఇస్తాడు. ఒక్కొక్కసారి నా ప్రశ్న కొందరికి ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. “ఒక వ్యక్తి సిలువపై మరణించారని నీకుతెలుసా?” జవాబుగా లేదంటారు. సిలువ చాలామందికి మెడలో ధరించే ఆభరణంగా ఉంటుంది. ఒకసారి నేను ప్రయాణంలో నుండగా ఒక వ్యక్తి ఇంద్రధనస్సు గుర్తున్న చొక్క రిబ్బనుతో కుట్టిన సంచితో కన్పించాడు. అతను హోమోసెక్స్ అని గుర్తులను బట్టి గ్రహించి, మాట్లాడాలని ఆశించాను.

“అయ్యా, మీ రిబ్బను చాలా బాగుంది. యిది దేనికి గుర్తు? అన్నాను. కొన్ని మనము బరువైన ప్రశ్నలు క్లిష్టంగా భావించేవి ప్రయోగిస్తే జవాబు కూడా అదేరీతిగా ఉంటుంది. నా నమ్మకాలు యీ రీతిగా ఉన్నాయి అని తెలియజేయు గుర్తులు అన్నాడు. నా దేవుని పట్ల నాకు కొన్ని నమ్మకాలున్నాయి. యిది కరపత్రము క్రీస్తు గూర్చి వివరాలున్నాయి చదవండి అన్నాను. అతని చొక్కాపై గుర్తును బట్టి అతనికి గుర్తించి క్రీస్తును పరిచయం చేయగా ఆనందంగా వెళ్ళాడు.

ఒక షాపువద్ద కన్పించిన అమ్మాయి మెడపై పచ్చబొట్టు గుర్తుగా ఉంది. అది ఈ ప్రపంచం గూర్చి, నిత్యత్వం గూర్చిన భావాలు తెలియజేస్తాయి అంది నా కెందుకో ఆమెలో నిరాశ శూన్యభావాలు కన్పించాయి. నా దగ్గరున్న 10 డాలర్లు చేతిలో పెట్టి నేను రచించిన పుస్తకాన్ని చదువుకో అని చెప్పాను. ఆమె ఆశ్చర్యపడి చూచింది. నా ప్రక్కనున్న స్నేహితుడు నన్ను నిరుత్సాహపర్చాడు.

“ఆ 10 డాలర్లు పుస్తకం బదులుగా వేరే వస్తువుకై ఖర్చు పెడితే ఏం చేస్తావు? అన్నాడు. దేవుని కొరకు 10 డాలర్లు నష్టపడినా పర్వాలేదు. అది ఆమె ఉపయోగిస్తే

ఒక ఆత్మ పరలోకం చేరగలదనే నిరీక్షణ అంతే నా ప్రశ్నలలో మరొక పద్దతి ఉంది. “నీకు పరలోకం చేరుట యిష్టమేనా?” ఎలా వెళ్ళాలో తెలుసా? నేను పరలోకం వెళ్ళే మార్గం నీకు చెప్పనా యీ రీతిగా సువార్తలో కొన్ని వాక్యభాగాలు వివరిస్తాను.

నార్వే వెళ్ళే వ్యక్తితో యీ ప్రశ్నలుంచగా, నాకేమీ క్లూ తెలియదు అన్నాడు. నీ యిల్లు నార్వేలో ఉందన్నావు. ఆ స్థలం చేరగలవా? షాపు మార్గం తెలుసు. అన్ని తెలుసు పరలోకం వెళ్ళే మార్గం అందరికీ తెలియాలి. అదేనాతపన. కొన్ని సార్లు నా ప్రశ్నలలో “నీ జీవితంలో దేనికి ప్రాధాన్యతనిస్తావు?

డబ్బు, కుటుంబము, ఆరోగ్యం సుఖానుభవం? చాలా మంది జవాబుగా కుటుంబము అని చెప్తాడు. చాలా కష్టించి చాలా డబ్బు సంపాదించానన్నాడు. చనిపోయాక నీ వెక్కడుంటావు? నీ తర్వాత నీ కుటుంబం నీతో ఉండాలనే ఆశ వుందా? అని అడిగాను. నేను అంతగా ఆలోచించలేదండీ అన్నాడు. నిత్యత్వం తెలుసుకోగల మంచి సంభాషణ కొనసాగింది. మనకు పరలోకం చేరు అర్హత చీటీలో పాపము లేనిదిగా ఉండాలని గుర్తుంచుకోవాలి.

ఒకసారి ఒక విద్యార్థితో మాట్లాడుచూ, “ఒక వేల షాపులో బట్టలు 50% తగ్గింపు ధర వుంటే ఏం చేస్తావు? అని అడిగాను. నాకవసరమైతే నే బట్టలు కొంటాను. 99% తగ్గింపు వుంటే నా కొరకు నా స్నేహితుల కొరకు కూడా కొంటాను అన్నాడు. అయితే క్రీస్తు అందించే ఆఫర్ 100% ఉంటుందని తెలుసా? నీవు చేసిన పాపాలు, గతంలో చేసినవి, చేస్తున్నవి, చేయబోవునవి క్రీస్తు పవిత్ర రక్తంలో విమోచిస్తారనే నిశ్చయత నీకుందా? ప్రార్ధనా పూర్వకంగా క్రీస్తును గూర్చి అన్ని సందర్భాలలో పరిచయము చేయుటకు ప్రతి అవకాశాన్ని ఉపయోగించాలి. నా జీవితంలో ప్రతి రోజు నేను ఆశించినట్లు ప్రభువు చిత్తములో సమర్ధవంతంగా జీవించగల్గుచున్నాను.

# అధ్యాయము -8

## నశించు ఆత్మలపట్ల నీ భారమేమి?

ప్రతి విశ్వాసి యితరులను సంప్రతించునప్పుడు మాటల్లో తప్పక కొన్ని అంశాలను దృష్టిలోనుంచుకోవాలి. ఆపపము, పశ్చాత్తాపము, సిలువ పాపము గూర్చిన వివరాలు తెలియకపోతే రక్షకుని అవసరతే తెలియదు. బుద్ధుడు, మహమ్మద్ యీ రీతిగా కొందరి ప్రముఖులతో పోలిస్తే క్రీస్తు ఔనత్యాన్ని వివరించాలి. క్రీస్తే ప్రపంచ సమస్యలన్నిటికీ ఒకే జవాబుగా నమ్మాలి.

రోమా 3:23 అందరమూ పాపం చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోతున్నాము. యీ సత్యం అందరికీ తెలియాలి.

ధర్మశాస్త్రము పరిపూర్ణమైనది. ఆత్మలను రక్షిస్తుంది. ధర్మశాస్త్రానికి విధేయులైతే అది పాపము నుండి విజయమిస్తుంది. ఆజ్ఞాతిక్రమము పాపము. మన పాపం మనల్ని పట్టుకుంటుంది. పది ఆజ్ఞలు పాటించాలనే (Con Scince) జ్ఞానము అవసరము లేనిచో క్రీస్తును చేరలేరని గ్రహించాలి. పాపం చేసిన వ్యక్తి నేరభావంతో వుండవచ్చు గానీ నష్టజాతకుడినని తలంచరాదు. మనస్సాక్షితో పాపాల్ని ఒప్పుకోవడం అవసరము ధర్మశాస్త్రము అద్దంవలె అసలు పాపాల్ని, పాపపు లక్షణాలను రంగును

సూచిస్తుంది. ధర్మశాస్త్ర సహజలక్షణాలను గ్రహిస్తే పాపపు నైజాన్ని గుర్తించవచ్చు.

మత్తయి 3:2 బాప్తిస్మమిచ్చే యోహాను మాటల్లో దేవుని రాజ్యం సమీపించింది. మారుమనస్సు పొందాలన్నాడు. యిద్దరిద్దరిగా వెళిన శిష్యులు ప్రజలు పాపం గూర్చి పశ్చాత్తాపడాలని కోరాడు. అనే మాటకు అనగా తిరిగి ఆలోచించుట దైవ చిత్తానుసారమైన దుఃఖము మారుమనస్సు కల్గిస్తుంది. మరణానికి దారి తీస్తుంది.

యోహాను 6:44 దేవుని చేరాలంటేనే దేవుని చిత్తంలో ఎవరైనా దేవుని ప్రేమించి పాపముకు దూరం కాగలరు. బలవంతంతో ఎవరినీ దేవుని చెంతకు ఎవరూ చేర్చరు. మనస్ఫూర్తిగా దేవుని చేరాలి. క్రైస్తవ జీవితంలో హేయమైన క్రియలున్నాయి. బీరు త్రాగరాదు. మారకద్రవ్యాలేమీ వుపయోగించరాదు. వ్యభిచార పాపములకు దూరంగా వుండాలి. మోసాలు చేయరాదు. తల్లిదండ్రులకు విధేయత చూపాలి. ఎవరైనా ఒక్కసారిగా పరిపూర్ణుడు కాలేడు. ఒక్కొక్క మెట్టుగా విశ్వాసిపైకి రావాలి. మారిపోవాలన్న ఆశ కల్గాలి. మన సువార్తలో సిలువ లేకపోతే కుదరదు. పరిశుద్ధంగా జీవించాలి. క్రీస్తు మనలో వుంటే మన జీవిత విధానంలో మార్పు కన్పిస్తుంది. లోకం పట్ల అసహ్యత కల్గి యవ్వనస్తులు క్రీస్తు కొరకు జీవించుట నాకు ఆనందం కల్గిస్తుంది.

ఏరోజైనా విశ్వాసాన్ని గూర్చి సాక్ష్యం చెప్పడానికి నిర్ణయించుకోవాలి. ఒకరోజు విద్యార్థులు ఆటలాడే స్థలం చేరాను. ఆ ఆటలో మెళకువలను తెలిసికోవాలన్న వంకతో వారితో మాట కలిపాను. ఆ విద్యార్థి ఒక స్కూల్లో సీనియర్ హైస్కూలు విధ్యార్థి నీకు మరణము సంభవిస్తే పరలోకం చేరే నిశ్చయత ఉందా? నేను చాలా మంచి బాలుడను. పరలోకం వెళ్ళగలను అని ఒక కుర్రాడు చెప్పాడు. నియామాలు దేవుడు కొన్ని కొలబద్ధలుగా నుంచాడు. అవే పది ఆజ్ఞలు సరియైనవిగా మీకు తెలుసా? చిన్నప్పుడు విన్నాను లెండి అన్నాడు. నీవు అబద్ధాలు చెప్పేవాడివా? అన్నాను. నిన్నేమని పిలవాలి?

అనగా అబద్ధీకుడు అనాలి దొంగతనం చేసావా? ఔను అన్నాడు. అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించవా? అవును అన్నాడు.  అయితే నీవు అబద్ధీకుడవు, దొంగవు వ్యభిచారివి అని పిలువవచ్చా?

యిదే పది ఆజ్ఞను అతిక్రమించుట 10 నిమిషాలముందు మంచివాడినే అన్నావు. నీలో పాపముందని గ్రహించావా? నిజమే సైతాను ప్రతి వ్యక్తిని భ్రమపరచి న్యాయతీర్పు నాటికి మంచి వాడవు కావచ్చులే అనే రీతిగా జాప్యం చేయిస్తూ సిలువ శక్తికి ప్రతివారిని దూరం చేస్తుంది. చందాలు వేస్తూ, చర్చికి వెళ్తూ మంచి పనులు చేస్తే రక్షణ లభిస్తుందా? ఒక వృద్ధుడిని రోడ్డు దాటించితే, ప్రక్కవారికి కాస్త సహాయపడి పనులు చేస్తే తీర్పుతో నీతిమంతులు కాగలరా? పరలోకం చేరగలరా? ఈ మధ్య ఒక సినిమా రెండవ ప్రపంచయుద్ధం గూర్చి చూచాను. "Savng Private Ryan" ఒక సైనికుడు మరణించేసమయంలో భార్యతో సంభాషించాడు. “హానీ, నేను నా జీవితాన్ని మంచిగా జీవించానా? నేను మంచివ్యక్తి నేనా? అతని భార్య నిజాయితీగా చెపుతుందని ఆశించాను తృప్తికరమైన జవాబు మనుష్యులనుండి సాక్ష్యంగా రాదు. యితరులు నిర్ణయించలేరు.

రోమా 2:16 మరణించాక క్రీస్తు సింహాసనము ముందు న్యాయ పీఠం ఎదుట తీర్పు ముందు నిలవాలి దేవుని తీర్పు స్థిరమైనది న్యాయమైనది. ఆ తీర్పుకై సరిగ్గా జీవించాలని తెలిసికోవాలి. దేవుడెప్పుడు అందుబాటులో నుండువారికి సమీపంగా ఉంటారు.

ఒక రోజు కొలొరాడో ప్రాంతం వెళ్ళదలచి ప్రయాణమయ్యాను. అట్లాంటా మీదుగా వెళ్ళాలి. ఎందుకీ ప్రయాణం దేవుడు నిర్ణయించారో తెలియదు. నాకు సమీపంలో ఒక స్త్రీ కూర్చొని ఉంది.

D M C అనే స్టిక్కరు ఉంది. Dave Mathew bank. యవ్వనంలో నున్న కాలేజీ పిల్లలకీ గుర్తుంటుంది. 70 వేలమంది పాల్గొనే టీమ్‌లో ఒక సభ్యురాలనని తెల్పింది. నా ప్రశ్నతో సమీపించాను.

అమ్మాయీ, నీవు పరలోకంలో జీవించగలననే నమ్మకముందా?

నేను లూథరన్ మిషన్ చర్చికి బాల్యంలో వెళ్ళాను. నేను చాలామంచి వ్యక్తిని అని అన్నది.

నీ వెన్నడూ ఎవరినీ కోపగించుకోలేదా? అబద్ధమాడ లేదా? అవి చిన్న పాపాలే కదా తప్పుకాదు లెండి అంది.

దేవుని క్షమాపణ అడిగావా అన్నాను.

క్షమాపణ ఏంటి? అంది ఆ క్షణంలో క్రీస్తు గూర్చి క్షమ గూర్చి తెల్పుటకు అవకాశం కల్గింది. రెండు రెండ్లు ఎంత? అనగానే నాలుగు అంది. సత్యం కూడా మారేది కాదు అన్నాను.

నా ఇ మెయిల్ అడిగింది. నేను నీకు ఒక కౌగిలి ఇవ్వనా అంది. యిద్దరము అపరిచితులమే. నా మాటలు ఆమెకు చాలా నచ్చాయి. ఎంతో ఆప్యాయంగా నిర్మలమైన శుద్ధ హృదయంతో అలింగనం చేసికున్నాము. ప్రభువులో ఆనందించాము. క్రీస్తు ప్రతి విశ్వాసి పట్ల కోరే సాక్షము నా పరిచర్య వంటిదేనని గ్రహించాలి.

వేసవి కాలంలో జనాలు ఎక్కువగా బీరు త్రాగుతారు గనుక ఆ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా వుంటారు. వారిని దర్శించి దేవుని విషయాలన్ని చెప్పాలని నాకు ఆశ. ఎవరో ఒకరన్నా ఆసక్తిగలవారు దొరికి పోతారు. 25 సంవత్సరాలున్న జంటను అట్లాంటాలో కలిసాను. పది ఆజ్ఞలు పాటిస్తున్నాను. పరలోకం చేరే నమ్మకముందని

అబ్బాయి చెప్పాడు. వెంటనే ప్రక్కనున్న అమ్మాయి మాత్రం నాతో అక్రమ సంబంధం కావాలని కోరుకుంటున్నాడు. అతని ఆలోచనలు సరిలేవని తెల్పింది.

పది ఆజ్ఞలలో నాల్గవ ఆజ్ఞ మీరుచున్నావు పరలోకం ఎలా చేరగలవు? చిన్న అబద్ధాలు తేలిగ్గ చెబుతున్నావు కదా! అన్నాడు. దేవుని క్షమాపణ అడగాలి అప్పుడే సరియైన నెమ్మది కల్గుతుంది అని చెప్పగా మౌనంగా తలలు వంచారు. రోడ్డుపైన మౌనంగా ప్రార్థించి దైవసందేశాన్ని తెల్పాను. నెమ్మదైన హృదయాలతో వెళ్ళారు. అదే విశ్వాసి చేయగల పరిచర్య.

ఆ తర్వాత మిన్నిసోటాలో మీటింగు పూర్తి చేసికొని తిరిగు ప్రయాణంలో నా మామూలు ప్రశ్న వేసాను. మరణం ఆవల వుండినదేమి? అనే మంచి ప్రశ్న వేసావు గానీ ఆవల ఏమీ వుండదు. మరెన్నో ప్రశ్నలు వేయగా అతని పాపపు స్థితి గ్రహించాడు. దేవుని గూర్చి వివరించగా ఆనందంగా వెళ్ళాడు. నాకు తృప్తి మిగిలింది.

దేవుని వాక్యం మనం శ్రద్ధతో విత్తితే అది నిష్ప్రయోజనం కాదు. ఫలమిస్తుంది. మరొకసారి రిట్రీటులో 300 మంది యవ్వనస్తులకు సెమినారు ఏర్పాటు చేయగా మంచి సువార్త బోధించాను. అది శని, ఆది వారాలలో నిర్వహించాము. పది ఆజ్ఞలను నిత్యజీవితంలో సమర్థవంతంగా ఏరీతిగా అన్వయించుకోవాలో తెలుపగా శ్రద్ధగా విన్నారు. నా ప్రసంగము ముగింపులో వారి ముఖాలలో ఆనందము కన్పించింది. వ్యభిచార తలంపులు మనస్సులో దాచరాదని స్పష్టంగా బోధించాను. పరిశుద్ధాత్మ అభిషేకంతో బోధిస్తే ప్రజల హృదయాల్లో తీవ్రంగా పని చేయుట దేవుని సంకల్పము. నాకా వారాంతర సేవ ఎంతో ఆనందాన్ని ప్రయోజనకరంగా గడిపిన అపార తృప్తిని పొందాను.

2కొరింథి 5:7 వెలి చూపువలన కాక విశ్వాసం ద్వారా విశ్వాసి జీవిస్తాడు. నాకు

ప్రశంసలతో నిండిన ఇ మెయిల్ ఉత్తరాలెన్నో వస్తాయి.

ఒక ఇ మెయిల్ సారాంశమేమనగా

"నా అనుభవంలో మీరు చెప్పిన ప్రసంగ సారాంశము చాలా విలువైనది. నా మిగిలిన జీవితమంతా జ్ఞాపకముంచుకోగలను. ఒక సంఘ పాస్టరు తన సంఘస్తులను ప్రశ్నించాడు.

"మార్క్ కాహిల్ ఎట్టివాడు? జవాబుగా ఇంత వరకు విన్న ప్రసంగాలలో ఆయన చాలా గొప్ప వక్త. చాలా మంచి మాటలు చెప్తాడు. మాకు చాలా యిష్టమైన వ్యక్తి" అని జవాబు వచ్చింది. మరొక అమ్మాయి మార్క్ ప్రసంగం చాలా ప్రభావితం చేసింది. నా జీవితంలో రెండుసార్లు దేవుని స్వరం విన్నాను. చిన్నప్పుడు 7వ తరగతిలోను, రెండవసారి మార్క్‌గారి ప్రసంగం ద్వారానే అని తెల్పింది.

మనము చూచిన అనుభవాల్ని విశ్వాసంతో గమనించడం కన్నా విశ్వాసం ద్వారా జీవిస్తూ నడవాలి. దేవుని నేనమ్మాలి. దేవునికే విధేయత చూపాలి. నేను చెప్పిన వాక్యమెన్నడూ నిష్ప్రయోజనమేనాడూ కాలేదు. చార్లెస్ ఫిన్నీ అభిప్రాయంలో ఒక పాపి తప్పక తాను పాపినని గుర్తించి ఒప్పుకోవాలి. అతను దురదృష్టవంతుడని భావించారాదు. భయపడరాదు. పాపం ఒకరి జీవితాన్ని ప్రభావితం చేస్తుందని గ్రహించాలి. పది ఆజ్ఞలనే ప్రమాణంగా గ్రహించి ఎంత పాపం చేస్తున్నామో తెలిసికోవాలి.

డి. ఎల్.మూడీ గారి అభిప్రాయంలో దేవుడెన్నడూ పరిపూర్ణుడే. సరియైన న్యాయముగల రూల్స్ అందిస్తారు. ఆ నియమాలన్నీ రక్షించుటకు కాదుగానీ ఎంత పాపిగా నున్నారో కొలిచి చూచుకొనుటకు ధర్మశాస్త్రం వుపయెగపడుతుంది. వందలు వేలమంది గ్రహింపు లేక నశించి పోవుచున్నారు. జాన్ బన్యన్ దృష్టిలో, చట్టము

సహజతత్వాన్ని తెలిసికోలేని వాడు పాపనైజాన్ని గ్రహించలేడు. క్రీస్తు శిష్యులు యిద్దరిద్దరుగా వెళ్ళి పశ్చాత్తాపం గూర్చి బోధించేవారు. బాప్తీస్మమిచ్చిన యోహాను సందేశమిదే.

Re - Pent లాటిన్ భాషలో రెండు మాటలు కలిగిన అర్థము.

తిరిగి ఆలోచించుట (again to think) నిజమైన మార్పుగల హృదయము కావాలని అర్థము.

2 కొరింథి 7:10 "దైవ చిత్తానుసారమైన దుఃఖము మారుమనస్సు కల్గిస్తుంది. లోకానుసారమైన దుఃఖము మరణము దేవుని దగ్గరకు వచ్చుటనగా పాపము నుండి దూరమగుటయే.

నా స్నేహితుడు హెబ్రీ బాష మాట్లాడేవాడు పిల్లలంతా హెబ్రీభాష చదవగల్గిన వారు. యెషయ 66 అధ్యాయం 2800 సంవత్సరముల క్రితము దొరికిన తోలు పత్రములో మాటలు చదివేవారు. repent అనే మాటకు అర్థము మరలి రావాలి. అనే భావము. ఇతరులకు సాక్ష్యము చెప్పునప్పుడు పాపము పశ్చాత్తాపం సిలువ మాటలు తెల్పాలి. క్రైస్తవుడయిన మరుసటి రోజు ఒక బిల్లీగ్రెహెం వంటి భక్తుడుగా మారలేడు. ఎంతో తర్ఫీదు కావాలి.

యోహాను 6:44 దేవుని అనుమతి లేనిదే ఎవరూ తండ్రియొద్దకు రాలేడు.

ఒకసారి త్రాగుబోతుతో మాట్లాడునప్పుడు అతను చిన్నప్పుడు నాతో కలిసి చదివాడు. క్రీస్తు గురించి చెప్పాలని చాలా ఆశపడ్డాను. వినిపించుకొనే స్థితిలో లేడు. రక్షణ పొందితే అతను క్రొత్త జీవితము ఆరంభించగలడు. ప్రతి వ్యక్తి విశ్వాసం అభివృద్ధికావాలి. ప్రతి వ్యక్తి క్రీస్తు స్వారూప్యంలోకి మారాలి. మన జీవిత విధానం మారాలి.

క్రీస్తు మనలో వుంటే మన జీవితమే మారుతుంది. పరిశుద్ధాత్మ శక్తి పవిత్రమైనది. మనలో పరిశుద్ధత నిలుస్తుంది. పాపము చేస్తే పదే పదే పశ్చాత్తాపపడాలి. నాగతంలో స్నేహితులు చెప్పేవారు." మార్క్ నీవు చాలా మారిపోయావు. క్రీస్తు మనలో వుంటే యితరులు తేలికగా గుర్తించగలరు. కొందరు చిన్న పిల్లలు పది ఆజ్ఞలు మీరి జీవించుట చూచి వారికి మంచి చెప్పాలని ప్రయత్నించాను. "నిజమేనండి, మేము చిన్న వయస్సులోనే చాలా పాపాలు చేస్తున్నాము. తల్లిదండ్రులకు అవిధేయులమై, అబద్ధాలాడుచూ, చిన్న దొంగతనాలు చేస్తూ పది ఆజ్ఞలు మీరుతున్నాము. మా జీవితం మాకే అసహ్యంగా ఉంది అన్నారు. యీ రీతిగా వ్యక్తులను హెచ్చరించి క్రీస్తు గురించి వివరిరంచుట విశ్వాసికర్తవ్యము విశ్వాసికి సమర్పణ జీవితము కావాలి.

క్రైస్తవ సత్యాలను నమ్మినంత మాత్రాన మారుమనస్సు అనుభవంరాదు. క్రీస్తు రక్తంలో కడుగబడి, పశ్చాత్తాపంతో ఆయన కృపద్వారా రక్షణ పొందిన వారే జీవితంలో మార్పు కోరుకొంటారు. పెదవులతో ఉచ్చరించుట కాదు హృదయంలో స్థిరమైన మార్పు వస్తుంది.

రోమా 10:9 నోటితో ఒప్పుకుంటే చాలదు నమ్మాలి. హృదయపూర్వకంగా జీవితాన్ని సంపూర్ణ సమర్పణ చేసికోవాలి. అదే విశ్వాసము. విశ్వాసము అంటే జీవితము జీవించుట ద్వారా నమ్మడం దేవునితో నాకు మంచి సంబంధం ఉందని చెప్పుకొనుట కాదుగానీ జీవించి చూపించుటకావాలి.

2కొరింథీ 5:17 ఎవరైనా క్రీస్తునందుంటే వాడు నూతన సృష్టి. పాతవి గతించెను. సమస్తము నూతనమాయెను. మన జీవితంలో ప్రతి అనుభవంలో మార్పురావాలి. పశ్చాత్తాపంతో క్రీస్తును చేరాక దేవునికి మన జీవితం అర్పించక క్రీస్తును ప్రభువుగా నిలుపుకున్నాక మన జీవితం లోకాశలకు భిన్నంగా ఉండాలి. ఒక్కొక్కసారి కంచెకు

రెండువైపులా చెందిన వారంగా జీవిస్తాము. ద్వంద్వ మనస్థత్వంతో పాపంలో లోకాశలతో జీవిస్తూ, క్రీస్తు సేవ చేస్తున్నామని భ్రమపడగలము. కొన్ని సార్లు నటిస్తాము.

క్రీస్తుతో జీవించుట అనగా పాప జీవితమునుండి పూర్తిగా మరలిపోయి జీవించుట నిజ క్రైస్తవుని దేవుని సేవ పట్ల తీవ్ర తపన వుంటుంది. సాక్ష్యమివ్వాలనే కోరిక ఉంటుంది. ప్రార్థించాలనే ఆశ ఉంటుంది. బైబీలు ధ్యానించాలనే కోరిక ఉంటుంది. దేవని నుండి దూరంగా జీవించే వారి పట్ల భారము దుఃఖముంటుంది. వారికి క్రీస్తు ప్రేమ గూర్చి చెప్పాలనే తీవ్ర ఆకాంక్ష చెలరేగగా ప్రభువు ప్రేమ వారి పట్ల తొందరచేస్తూ వారిని రక్షణ మార్గంలోకి తేవాలనే ఆశ ఉంటుంది.

# అధ్యాయము-9

## ఆత్మ విలువ గొప్పది

చార్లెస్ స్పర్జన్ గారు ఒకసారి యిలా చెప్పారు. ఒక్క ఆత్మ రక్షింపబడితే పరలోకంలో ఆనందం కల్గుతుంది. ప్రభుని నమ్మకుండా ఒకవ్యక్తి చాలా దూరంగా అడవీప్రాంతంలో జీవిస్తున్నాడని తెలిసి ఎన్నో వేలమంది విశ్వాసులు వెళ్ళి క్రీస్తు ప్రేమను వివరించగల్గితే అందరితపన, ప్రయాస, ఖర్చు మొత్తము విలువైనదికాగలదు. ఎన్నో సంవత్సరాలుగా ప్రసంగించిననూ ఒక్క ఆత్మ కూడా రక్షనలోనికి రాలేకపోతే, ఒక్క ఆత్మ అడవిలో రక్షింపబడితే ఎంతో గొప్ప విలువ కలది కాగలదు. చాలాసార్లు సాక్ష్యమివ్వాలని చాలా త్వరపడి పోతాము. సువార్త వివరించుట అతి సులభమైన పని ఏమాత్రము కానేరదు. సువార్త వివరించుట సులభమైన పనికాదు. మనము వారితో సంప్రతించునప్పుడు వారేది నమ్ముచున్నారు? ఎందుకునమ్ముతున్నారు? అనే ప్రశ్న తెలిసికోవాలి. క్రైస్తవులు కానిచో ప్రశ్నలద్వారా వారి పరిస్థితి గమనించుకోవాలి. "నిత్యత్వము గూర్చి మీనమ్మకాలేమి? నా వద్ద నాలుగు మంచి ప్రశ్నలున్నాయి.

1. వానిలో మొదటి ప్రశ్న

ఒక క్రైస్తవవ్యక్తి అనగా అర్ధమేమి?

What do you mean by a christan?

మనకెన్నో జవాబులు వస్తాయి.

ఎ) మేము క్రైస్తవులమని చర్చికి వెళ్ళు అలవాటుంది.

బి) భక్తులకు చందాలిస్తాము.

సి) ప్రేమతో పేదలను ఆదరిస్తాము.

యివన్నీ ఆచరిస్తే క్రైస్తవులు కాలేరు.

2. బైబీలులో మత్తయి సువార్తను 18 మంది వ్రాసారన్నారు. నిజమేనా?

How do yo know that the bable is true?

ఈ రీతిగా ప్రశ్నిస్తూ వారి ఆత్మీయ జ్ఞాన పరిమితి అంచనా వేయవచ్చు. ఒకసారి హోటలు గదిలో ముగ్గురు క్రొత్తవ్యక్తుల మద్యలో కూర్చున్నాను. వారంతా వింతగా చూస్తున్నారు. “మీరెన్నడూ క్రొత్తవారి మద్యకూర్చోనలేదా” అని ప్రశ్నించాను. లేదని జవాబిచ్చి నీవు ఒక క్రైస్తవుడి? అని అడుగగా, ఔను అన్నాను. కొన్ని సార్లు విసుగు కల్గించి కోపం తెచ్చే ప్రశ్నలు వేస్తారు. ప్రతిసారి జవాబు ఇవ్వడానికి సంసిద్ధంగా ఉండాలి. క్రీస్తు జీవించారు, మరణించారు లేచారు మన విశ్వాసము వ్యర్థం కాదు యిదే భావం మన నరనరాల్లో జీర్ణించుకొని పోవాలి.

1కొరింథి 15:17,19 “క్రీస్తు పునరుత్థానుడై లేచి వుండకపోతే నీ విశ్వాసము వ్యర్థమే. క్రీస్తులోనె మన నిరీక్షణ దాగి ఉంది. బుద్ధుడు, సాయి బాబా, వెంకటేశ్వర్లు మొదలగు వారి ఫోటోలు పూజించేవారికి మరణం తర్వాత ఏముందో తెలియజేయాలి.

# అధ్యాయము -10

## దేవుడు జవాబులందిస్తారు.

గొప్ప భక్తుడు స్పర్జన్‌గారి అభిప్రాయంలో ఆత్మల రక్షణ గూర్చి దేవుడు కొన్ని వాగ్ధానాలిచ్చారు. పరలోకం వైపు తేరిచూడాలి పాపులు రక్షింపబడి బంగారు వీధుల్లో తిరిగేభాగ్యాన్ని వారికి ఎవరివ్వగలరు? నీవు నేను నడుము కట్టుకొని బాధ్యతతో సాక్ష్యమిస్తూ వివరించగల్గి వారిని నమ్మించగల్గితే పాపులకాభాగ్యం లభిస్తుంది. క్రీస్తు గాయాలు పరికించి చూడాలి. క్రీస్తును ప్రేమిస్తూ మహిమపర్చాలి. ఆయనకు కిరీటము పెట్టి గౌరవించే ఆశ ప్రతి విశ్వాసికి వుండాలి. అట్టి ప్రేమను చూపాలని ఆశిస్తే క్రీస్తు కోరిన రీతిగా ఆత్మల భారం గలవారమై ప్రయాసపడాలి. దేవుని ప్రేమించి ఆత్మల సంపాదనయే అతి విలువైన కానుక కావాలి. అద్భుత అవార్డులు, ఆణిముత్యాల అలంకరణలు కాదు. నా ప్రసంగాలు విని ప్రభావితమయిన విద్యార్డులు చాలా మెళుకులను తెలసికో గల్గారు. వారంతా దేవుని వాక్యాన్ని చాలా యిష్టపడేవారు.

కొలస్సి 4:2–6 "ప్రార్థనల యందు నిలకడగానుండి కృతజ్ఞతగలవారై వానియందు మెళకువగా నుండండి. సమయము పోనీయక సద్వినియోగము చేసికొనుచు

సంఘమునకు వెలుపటి వారియెడల జ్ఞానము కల్గి నడుచుకొనుడి” మీ సంభాషణ ఉప్పువేసినట్లు ఎల్లప్పుడు రుచిగలదిగా కృపాసహితముగా ఉండనీయుడి. ఎవరికి ఎలా జవాబు చెప్పాలో మృదువుగా ప్రేమను ఎలా వివరించాలో నేర్చుకోవాలి.

నేను ఎప్పుడూ సంసిద్ధంగా వుంటూ మంచి జవాబు లిస్తానని నా స్నేహితులు కొందరు మెచ్చుకుంటారు. “నీవు రెడీగా మంచి జవాబులతో సిద్ధంగా ఉండుట నేనాశ్చర్యపడతాను. మార్క్ నీవు మంచి క్రీస్తు విశ్వాసివి అవును. నా నమ్మకమంతా క్రీస్తుపై నాకు గల ప్రేమ విశ్వాసంపై ఆధారపడివుంటాయి. కొందరు బైబిలుగూర్చి చాలా ప్రశ్నిస్తారు. బైబిలు హెబ్రీ భాషనుండి తర్జుమా చేసారని 1611 లో కింగ్‌జేమ్సు వ్రాసారని చెప్పగా ఆసక్తితో వింటారు.

ఎక్కడనుండి నీకీ సమాచారము లభిస్తుంది? Where do you get your information?

పది ఆజ్ఞలలో జీవిత సారం యిమిడి వుందని చెప్తాను. మనము అన్యులలో విశ్వాసాన్ని విత్తాలంటే పరిశుద్ధ హృదయంతో సంసిద్ధంగా నిలవాలి.

1పేతురు 3:15 నిర్మలమైన మనస్సాక్షి గలవారై మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్ములను హేతువు అడుగు ప్రతివానికిని సాత్వీకముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండి మీ హృదయములందు క్రీస్తును ప్రభువుగా ప్రతిష్టించుకోవాలి. నిత్యత్వం గూర్చి ఎన్నో ప్రశ్నలురావచ్చు గానీ జవాబు ఒక్కటే ఒకే సత్యముంటుంది. బైబిలులో సత్యాల మాట నుండి ఒక్కొక్క సత్యాన్ని వివరించే బాధ్యత మనదే కదా! ఎప్పుడైనా క్రీస్తును నమ్మిన వారికి గానీ నమ్మని వారికి గానీ మనము చెప్పగల్గిన రెండు ముఖ్యాంశాలుంటాయి.

నీ నమ్మకమెట్లుంది? ఏది సత్యమైనవి? యీ రెండు సత్యాలు బైబిలు ఆధారంగా

వుండాలి నమ్మకాలకెప్పుడు ప్రధమస్థానమివ్వలేరు. ఆకాశము పచ్చగా ఉందంటే నమ్మలేరు. రెండు రెండ్లు నాలుగు అది సత్యము. క్రీస్తే మార్గము సత్యము జీవము యిది సరియైన నిజము.

నేను ఒకసారి గ్రూపు ఫోటోలో నిలబడ్డాను. నా ఎత్తు 6'6" గనుక ఎప్పుడూ వెనుకనే నిలబెడతారని నా స్థానము స్థిరము చేసికున్నాను. ప్రక్క స్నేహితుడు జిమ్‌తో మాటలు కలిపాను. "హిట్లరు లక్షలకొలది యూదులను దేవుని ప్రజలను చంపించాడు. అతనికి సరియైనదని తోచిందా? అని ప్రశ్నించగా అతను చాలా చిరాగ్గా నావైపు చూచాడు. ఏ రీతిగా క్రీస్తును నా సంభాషణలో యిమడ్చాలా అని ఆలోచిస్తాను. ఏది ఎట్లున్నా సంభాషణ చివరిలో క్రీస్తును గూర్చి చెప్పాలి. అదే మన ధ్యేయం. "జిమ్, నిగ్గుతేల్చే సత్యాలెప్పుడూ బైబీలులోనే దొరుకుతాయి. అది తెలిసికో" అనగానే అతని కళ్ళల్లో అంగీకారం కన్పించింది. క్రీస్తును గూర్చి మరికొన్ని సత్యాలు వివరించగలననే ధైర్యం కల్గింది. మనము నమ్మిన సత్యాలు గ్రుడ్డిగా అనుకరించడం మంచిది కాదు.

రోమా 1:9 వాక్యభాగంలో నాలుగు అంశాలున్నాయి గ్రహించాలి.

1) సృష్టి (Creation)

2) ప్రణాళిక (Design)

3) కళలు (Art)

4. క్రమము (Order)

ఒకసారి లూసియానాలో ఒక సినిమా ప్రొడ్యూసరుతో మాటల్లో పడ్డాను. అతను నన్ను ప్రశ్నించాడు. దేవుడున్నాడని నిరూపిస్తావా? ఏ ఆధారంతో ధైర్యంగా ఔనన్నావన్నాడు. యీ చొక్కా చూడు. యిదెలావచ్చింది? ఎవరో ఒకరు తయారు చేసి

వుంటారు. గడియారం చూచుట ద్వారా దానిని డిజైన్ చేసినవారు వుండి వుంటారు. అలాగే అందమైన పటము చూస్తే ఒక కళాకారుడుండాలని కదా! ఒక వ్యక్తిలో విశ్వాసాన్ని చూస్తే తప్పక ఒక సృష్టికర్త వుంటాడు. ఒక డిజైన్ ఒక కళాకారుడు వున్నాడని నమ్మినట్లే దేవుని వునికి నమ్మాలి అన్నాను. ఈ మాటలన్నీ చాలా సామాన్యంగా కన్పించవచ్చు గానీ దీనికి సకారణము తర్కము కావలసియుంటుంది. యివన్నీ నన్ను ఆలోచనలో పడేస్తుంది అన్నాడు.

రోమా 1:20 ఆయన నిత్యశక్తి, దైవత్వం జగత్తు పునాది మొదలుకొని సృజించబడిన వస్తువులను గూర్చి ఆలోచించుట వలన తేటబడుచున్నది.

కీర్తనలు 19:1 సృష్టి దేవుని గూర్చి తెలియపర్చుచున్నది. ఆకాశములు దేవుని మహిమ వివరిస్తుంది. ఒక బిల్డరుకు బిల్డింగు వుండాలి. విశ్వాసిని చేసిన సృష్టిని గమనిస్తే దేవుడున్నాడని నమ్మాలి. బైబీలు సత్యమని తప్పకనమ్ముటకాదారాలున్నాయి.

1. ప్రపంచంలో అధికంగా అమ్ముడుపోవు పుస్తకము బైబిల్.

The bible is the best selling book in the world.

ప్రతి యేటా 150 మిలియన్ల బైబీళ్ళు ప్రచురించుటకు ప్రపంచ చరిత్రలో గుర్తింపగల సత్యము. ఎందరో మహానుభావులు చరిత్రలు, రచనలు చదివినట్లయినా బైబీలు చదువరెందుకు? సత్యమార్గాన్ని అన్వేషించాలని ఆశించరెందుకు? యిదేనా బాధ.

2. బైబీలు కేవలము దేవుని భక్తులచే దేవుని ప్రేరణచే లిఖింపబడింది.

2 తిమోతి 3:16

2 పేతురు 1:21

పరిశుద్ధాత్మ ప్రేరణ ద్వారానే బైబీలు వ్రాయబడింది. ప్రభు ఎలా చెప్పుచున్నారు అని చాలా సార్లు వ్రాయబడింది. 3000 సార్లు చెప్పారని ఉంది. చాలారిత్రాత్మక సత్యాలు కూడా బైబీలు బోధలను స్పష్టంగా దృఢపర్చుచున్నాయి. చారిత్రాత్మకంగా తప్పులుంటే నిరూపించేవారు కదా!

సత్యములతో నిండినది గనుక బైబీలు సుస్థిరమైనది.

ఈ పుస్తకాలన్ని బైబీలు సత్యాలు దృఢపర్చాయి.

నేటికి 25,000 చారిత్రాత్మకంగా గుర్తులు చూపించారు. బైబీలు కాలమునాటి చిహ్నాలు నేటికీ ఎందరో యాత్రికులు చూచి తరిస్తున్నారు. ఈ ఆధారాలన్నీ ఆలోచనలకు ఆహారానందిస్తాయి.

ఎన్నో వందల ప్రవచనాలన్నీ ఒకే పుస్తకము బైబీలులో నున్నాయి. ప్రతి ప్రశ్నకు జవాబు బైబీలిస్తుంది. హిందువుల భగవద్గీతగానీ, ముస్లింల ఖురాన్ గానీ, యీ పుస్తకాలేమీ యిట్టి సత్యాలు తెల్పలేవు. చాలా సత్యాలు నెరవేరాయి గానీ రెండవ రాకడలో నెరవేరుటకు సిద్దంగా ఉన్నాయి. దేవుడు మాత్రమే భవిష్యత్తును ఎరిగినవాడు. బైబీలు ఆధారంగా పరలోకం, నరకమున్నాయి. అంతేకాదు విలువైన జీవిత సత్యాలాధారంగా పది ఆజ్ఞలు వీరి ద్వారా పశ్చాత్తాపము సిలువ ద్వారా రక్షణ, రక్షకుని అవసరత యివన్నీ బైబీలు బోధిస్తుంది. ప్రవచనాల నెరవేర్పు బైబిలు సూటిగా తెల్పుతుంది.

1. మీకా 5:2 మెస్సియ తప్పక బెత్లెహేములో జన్మిస్తాను. యెరుషలేము, అట్లాంటా న్యూయర్కు అని తెలుపలేదు. ఆ నెరవేర్పు లూకా 2:4–7లో నెరవేరింది.

2. జకర్యా 11:12 మెస్సియా 30 వెండి కాసులకు అమ్మబడి ద్రోహులకు

అప్పగించబడతారని వ్రాసారు. మత్తయి 26:15లో యూదా ఇస్కరియోతు యూదా ద్వారా నెరవేరింది.

3. కీర్తనలు 22లో మెస్సియాకు చేతులు, కాలు ప్రాంతాల్లో గాయాలు కల్గుతాయి. అని వ్రాయబడివుంది. సరిగ్గా 800 సంవత్సరాల తర్వాత మత్తయి 27:35లో నెరవేరింది. మత్తయి 24, 2తిమోతి 3 అధ్యాయాలలో నెరవేర్పుంది. ఎందరో ప్రశ్నించేదేమనగా, ఎంతో బాధ వున్న ఈ లోకంలో దేవుడున్నాడా? ప్రేమకు ఎంపిక ఉంది. తల్లి దండ్రుల నుండి ప్రేమ కోరతాము. భార్యా బర్తలు పరస్పరము ప్రేమకోరుకుంటారు. పిల్లలు ప్రేమ ఆశిస్తారు. దేవుని ప్రేమ కావాలని మనమంతా ఆశపడ్తాము. దేవుని ప్రేమ కరువైనప్పుడు చెడు ప్రబలిపోతుంది. దేవునికి విధేయత చూపనందున ప్రేమించనందున అనర్ధాలు జరుగుతున్నాయి.

పరలోకంలో పాపం లేదు గనుక మరణము లేదు. ఆదాము పాపం వల్ల మరణము వచ్చింది. ప్రేమతోనే కొన్ని సత్యాలు యితరులకు వివరించాలి. ఆఫ్రికా వంటి ప్రాంతాల్లో ప్రజలు క్రీస్తును గూర్చి వినలేదు. వారికి నరకముందా? మనమే రక్షణ పొంది ఆ ప్రాంతాలు దర్శించి రక్షణ గూర్చి చెప్పాలి.

1యోహాను 3:4 దేవుని ఆజ్ఞను అతిక్రమించినచో పాపము చేస్తాము. మరణం తప్పదు. దేవుని కృప అందరిపట్ల విస్తరించి వుంది. ఎందరో దేవుడిని తృణీకరిస్తున్నారు. వారికి క్షమలేదు. ఎవరి యిష్టాలతో వారు వుంటున్నారు. సత్యము నుండి దూరపర్చే తలంపులతో ప్రశ్నలతో దేవునికి దూరమవుతున్నారు. ఈ రోజుల్లో సంఘాలన్నీ వేషధారులైన సభ్యులతో నిండిపోయింది. ఒక షాపులో వేషధారులుండవచ్చు దాని దగ్గరకు వెళ్ళుటకెవరూ ఆటంకం చేయలేరు కదా! అవధులులేని ప్రేమ చూపు దేవుని చేరుటకు నీవు ఆశిస్తే, ఎవరూ నీకు అడ్డురారు. నోటిలో సిగిరెట్టు పెట్టుకొని సువార్త

బోధిస్తే ఎవరైనా వినగలరా? దేవుడెన్నడూ సత్యవంతుడే ఎన్నో మతాలుండవచ్చు అన్నీ స్వీకరించగలమా? సత్యమైన బైబీలును నమ్మగల్గితే క్రీస్తును అనుసరించవచ్చు. పాపవిముక్తి చేయగలవాడు క్రీస్తు అని తెలియజెప్పు బాధ్యత విశ్వాసిదేనని నేను పదే పదే జ్ఞాపకం చేస్తున్నాను. మహమ్మద్, బుద్దుడు, శివుడు, కృష్ణుడు పాపాన్ని క్షమించే అర్హత గలవారుకారు అందరినీ క్షమించి ఆయన రక్తం ద్వారా పునరుత్థాన బలం ద్వారా క్రీస్తును చేరగలము. క్రీస్తు సమాధి ఖాళీగా నేటికి ఇశ్రాయేలులో నిలిచి ఉంది. యిది నిత్య సత్యంగా నిలిచే వుంది. మనమెన్నడూ బైబీలు చదువుతూ సాక్షమిస్తూనే ఉండాలి. పరలోకంలో సాక్ష్యమిచ్చే తరుణాలు లేవు భూలోకంలోనే సాక్ష్యమివ్వాలి. మన సాక్ష్యము విస్తృతంగా కొనసాగించాలి.

# అధ్యాయము - 11

## క్రీస్తుకై సంసిద్ధత

స్పర్జన్ భక్తుడు మాటల్లో ప్రతి విశ్వాసికి గుండెల్లో సాక్ష్యమివ్వాలన్న తపన వివరించాడు.

విశ్వాసికి నిద్రరాని కన్నులుండాలి. కంటినిండా భారంతో నీరుండాలి.గుండె పగులుతుందేమోనన్న తపన ఆత్మల భారం ఉండాలి. అప్పుడే సరియైన ఆశయాలుగల తృష్ణగల విశ్వాసిగా అందరూ నిలవాలి. వారందరి గుండెల్లో మంట నిండాలి. నీ హృదయము అట్టి తపనతో పరిశుద్ధంగా నిలిచిన ఆశయంతో లబ్ డబ్ శబ్దం కావాలి. దేవుని మహిమ పర్చాలనే ఆశయంతో గుండె కొట్టుకోవాలి. ఆ దేవునిలో నున్న అవిరామంగా నిలిచిన ఆత్మలను రక్షించే కార్యదీక్ష ప్రతిక్రీస్తు అనుచరులతో నిలిచి యుండాలని దేవుని కోరిక. యీ వివరాలన్నీ వుపయోగిస్తూ గుండెల్లో రగిలే మంటకు వనరులుగా ఈ పద్దతులన్నీ కట్టెలుగా మండి మంటను పెంచాలి. ఈ ఆరని మంట చీకటిలో నున్న వారికి వెలుగు నివ్వాలి.

ఒక వేళ నీకు కనీసము 5 సంవత్సరాలు మాత్రమే జీవించే సమయముంటే ఏం

చేయగలరు?

దేశాలు తిరిగి వస్తారు. లేదా ఏదో పనులు చేయడానికి త్వరపడతారు. అందరితో మర్యాదగా మెలుగుతారు. మంచి పనులు చేయుటకు ప్రయత్నిస్తారు. పోనీ 24 గంటలలో చనిపోతామని తెలిస్తే ఏమి చేయగలరు?

నిద్రపోలేరు. తల్లిదండ్రులను ప్రియులను హత్తుకుంటారు. సమస్యలుంటే పరిష్కరిస్తారు. ఎవరినైనా ప్రేమిస్తే ప్రేమిస్తున్నామని చెప్పేస్తారు. మనస్సు చాలా ప్రశాంతంగా ఉంచుకుంటారు. అసంపూర్ణంగా నున్న పనులు చేసేస్తారు. ఒక్కరోజైనా పవిత్రంగా జీవిస్తారు. దేవుని సమయము కాలము విలువైనది మనకాలాన్ని మనము లెక్కించుట తెలిసికోవాలి. దేవునితో సరిచేసికొనే సమయం కావాలనుకోవడం తప్పు. కానీ మన హృదయాలు తెలివిగా వివేకంతో మెళుకువతో కాలం గడుపుట తెలియాలి. మనము సరిజేసికొనుటకు సమయము అవసరము లేదు. మనకే దేవుడు కావాలి.

మార్కు 16:15 మీరు వెళ్ళి సర్వలోకానికి వెళ్ళాలన్నమాటతో లేచి వెళ్ళాలి అనే అర్ధము. నీవీ లోకంలో జీవించేకాలము నిత్యత్వపు విలువ గలవిగా వుండాలి గాని తాత్కాలికమైన లాభాల్ని చూడరాదు.

మత్తయి 6:9-12 ఈ లోకంలో సంపద వెదకవద్దు. చిమ్మట కొట్టేదిగా ఉంటుంది. పరలోకనిధి కొరకు తాపత్రయపడాలి. మన హృదయమున్న చోట మన సంపదవుంటుంది. గనుక మన హృదయం ఎక్కడున్నదో పరీక్షించండి.

లూకా 6:45 మన హృదయములో వున్నదే మన నోరు మాట్లాడుతుంది. నశించే లోకం తీరును గూర్చి అందరినీ హెచ్చరించాలి. ఒక వేళ పార్టీకి ఎవరైన మనకు 50 టికెట్లు యిస్తే, సరిగ్గా 50 మంది మాత్రమే వస్తారు. ఒక టికెట్ మిగిలివుంటే ఒక పేదవ్యక్తి కిస్తే ఎంతో ఆనందంగా వస్తాడు. క్రీస్తు చేసిన పని అదే. మనకీ టిక్కెట్లు

దేవుడిచ్చారు. మన టిక్కెట్టు యితరులకివ్వాలి. నా టిక్కెట్టు పోలీసు ఆఫీసరుకు గానీ, అంబెలెన్సు డ్రైవర్‌కు గానీ ఎమర్జెన్సీ డాక్టరుకిస్తే నా దగ్గరేమీ మిగిలి వుండేది కాదు. క్రైస్తవులకు టిక్కెట్టు చేతిలో వుంటుంది. ప్రతిఫలం కూడా ఉంటుంది.

ఒక వేళ ప్రయాణం దారిలో ప్రమాదంలో నున్న వ్యక్తిని కాపాడకుండా వుండగలమా. అట్లే అగ్ని నుండి రక్షించునట్లు ప్రతి వ్యక్తి ఆత్మను రక్షించు భారం మన చేతిలో ఉంది. ఆత్మలను సంపాదించువాడు జ్ఞానము గలవాడు.

సామెతలు 11:30 అట్టి జ్ఞానంకై ప్రార్థించాలి. వేదికపై పాటపాడేవాడు తన్నుతాను మరచి వాయిస్తాడు.

ఒక నాయకుడు వేదికపై ఎంతో చక్కగా ప్రసంగిస్తాడు. గురి చూచి బ్రతకాలి. ప్రతి అణువు క్రీస్తుపై గురినిల్పి అర్పించగల్గాలి. క్రీస్తు పునరుత్థానబలము ఒక హతసాక్షి సాక్ష్యముతో నిరూపించబడుతుంది. క్రీస్తును ప్రేమించుటలో దాగిన శక్తి శ్రమను భరించే సమర్థతనిస్తుంది. వారి మరణం ద్వారా వారి జ్ఞాపకాలు నిత్యము జీవిస్తాయి. ఇతరులకు స్ఫూర్తి నిస్తాయి.

ఒక హతసాక్షి సాక్ష్యములో మాటలు నన్ను ప్రోత్సాహపర్చాయి.

“ప్రభూ, నా జీవితంలో నా రక్తాన్ని నీ కర్పిస్తాను. నన్ను నీ ప్రేమాగ్నిలో దహింపనీయి. నా జీవితం నీదే నేను దాచుకోలేను. నీ రక్తధారల ప్రవాహంలో నా రక్తం కలిసి ప్రవహించాలని అది అనేకులకు ఆదర్శ జీవితాన్ని ప్రసాదించాలని నా ఆశయం.”

మత్తయి 4:19 “నన్ను వెంబడించండి. నేను మనుష్యులను పట్టు జాలరిగా నిన్ను చేస్తానన్నారు. ఎప్పుడూ వినని నూతన సందేశాన్ని యితరులకు తాజాగా అందిస్తే

ఆనందంగా వుంటుంది. ఒకరు ఆత్మజాలరిగా లేరు అంటే దేవుని వెంబడించుట లేదన్నమాట క్రీస్తును వెంబడించుట లేదన్నమాట క్రీస్తును వెంబడించుటలో ఇర్లక్ష్యం చేస్తే. వెంబడించుటలో వెనకాడుచున్నట్లు భావము.

క్రీస్తు తన శిష్యులతో చెప్పిన మాటల్ని బట్టి వారి విశ్వాసాన్ని బహిరంగ పర్చమని చెప్పలేదుగానీ క్రీస్తు కొరకు సాక్షులుగా నుండమన్నారు. నేటి తరంలో కొందరు క్రీస్తు సేవ చేస్తున్నామని చెప్పుకుంటూ, వారి అవసరాలు కావాలని డబ్బు సేకరించుటలో ఎక్కువ కాలం గడిపేస్తున్నారు. క్రీస్తును మహిమపర్చేవారిగా లేరు. యిది బైబిలు పరంగా సమ్మతించు సేవకాదు. క్రైస్తవ జీవితంలో గొప్ప ఆధిక్యత గల అనుభవం ఒక్కటే. అదే ప్రధాన కార్యము నశించిన వారికి సువార్త బోధించుటయే. క్రీస్తు సువార్త ప్రకటించకపోతే నాకు శ్రమ. క్రీస్తు ప్రేమ నన్ను తొందర చేయుచున్నదన్న నినాదం పౌలుగారిదే కదా! పాత నిబంధన కాలంలో ఏలియా నినాదం నేడు అత్యవసర స్వరం కావాలి.

1రాజులు 18:21 "మీరెంత కాలము రెండు తలంపుల మధ్య నలిగిపోతారు? యెహోవా దేవుడైతే ఆయనను వెంబడించండి. ప్రత్యేకించుకోండి. బయలుదేవతను వెంబడిస్తే దానినే వెంబడించండి. అంటూ సవాలు చేసాడు. ప్రియ చదువరీ, యేసును వెంబడిస్తున్నావా? సైతానును వెంబడిస్తున్నావా? అందరినీ, లోకాన్ని ఉపేక్షిస్తూ క్రీస్తు సిలువను మోస్తూ క్రీస్తు అనుచరులుగా నుంటున్నారా? మనుష్యులను క్రీస్తు కొరకు పట్టే జాలరులుగా నున్నారా? నాకయితే జైలులోనున్న వారికి సేవ చేయాలని ఆశ వుండేది కొందరు విద్యార్థులతో కలిసి కొన్ని కోక్ డబ్బాలు, కరపత్రాలు తీసికొని జైలుసేవకై తరలి వెళ్ళాము. చేతి స్పర్శలో ఆప్యాయత చూపుతూ కరచాలనము చేయసాగాము. యీ అనుభవం వారిని చాలా ఆనంద పర్చింది. వారి హృదయాలన్నీ

స్పందించి మా మాటలు వినుటకు ఆసక్తిచూపారు. నాలోనున్న వారిలో ఒక విద్యార్థి చెప్పినదేమనగా “మార్క్, ఈ పరిచర్య చాలా ఆహ్లాదకరంగా ఉంది. మా విశ్వాసాన్ని సరిక్రొత్త అపరిచితులతో పంచుకొనుట, మా సాక్షము చెప్పు తరుణము గమనిస్తే, స్వంతవారికి, స్నేహితులకు చెప్పుటకంటే, యీ రీతిగా చేసే సేవ చాలా సులువుగా ఉంది” ఒక వేళ నీముందు యిద్దరి వ్యక్తులలో ఒకరు అపరిచితుడు, మరొకరు స్నేహితుడైతే, వారిలో ఒకరినే పరలోకానికి నీతో తీసికొనివెళ్ళదలిస్తే ఏం చేస్తావు? అని అడిగాను. నా స్నేహితుని వదిలేస్తానన్నాడు. సరే, అట్లే చేయి అన్నాను. ఒక్కొక్కసారి నశించిపోవు ఆత్మలే ప్రాముఖ్యంగా జాగ్రత్త వహించినవారని గ్రహించాలి. మన ఫలభరిత జీవితాన్ని బట్టి యితరులు మనలను క్రీస్తు అనుచరులుగా గుర్తిస్తారు. మన ఆత్మీయ స్థితి అగ్నివంటి పరీక్షలను బట్టి తేలుతుంది. నీకు దైవదర్శనం స్పష్టంగా కావాలి. ఎందుకంటే నీలో పట్టుదలను పెంచి నమ్మకస్తులను చేస్తుంది. నిరంతరము దేవుని వైపు చూచే ధన్యతనిస్తుంది.

మనమిచ్చే సాక్ష్యము మనము నిత్యత్వంలో విలువలను సంపాదించుకోగల్గు చున్నామని అర్థము. సంవత్సరాది నుండి అంతము వరకు మనకన్నులు దేవుని వైపు చూడాలని ఆశించడం కన్న దేవుడే మనలను చూస్తున్నాడనే వాగ్ధానం నమ్మితే చాలు. ఆ నమ్మకం వల్ల సమర్థవంతులుగా మంచి సాక్షులము కాగలము. ఎంత నమ్మకమైన సాక్షులమైతే అంతగా దేవుడు తన ప్రతిఫలాన్ని నిత్యత్వంలో దాచి కనపర్చగలరని నమ్మాలి.

# అధ్యాయము -12

## సమర్పణ జీవితము

1 రాజులు 8:59,60 “లోకమందున్న జనులందరూ యెహోవాయే దేవుడనియు, ఆయన తప్ప మరియే దేవుడు లేడని తెలిసికొందురు. మన జీవితాలను దేవునికి సమర్పించుకొనుట ద్వారా నశించు ఆత్మలపట్ల బాధ్యత అవసరమైనదని తెలిసికోగలము.

1కొరింథి 15:31 నేను దినదినము చనిపోవుచున్నాను. ప్రముఖ భక్తుడు చెప్పినట్లుగా లోపల వెలుపల పోరాటాలు బాధల్ని నిరుత్సాహాన్ని, బాధను, అసహానాన్ని, శోధనను చీకటిని, నిరాకరణను సంపూర్ణంగా సహిస్తూ, మనకోసం శ్రమించే రక్షకుని కోసం ఉపేక్షించుకొనుట ఉత్తమ అనుభవమని భావిస్తాము.

**దేవుని ప్రేమ బలవంతపర్చుట :–** కొన్నిసార్లు మనకెన్నో విశాదాలు ఎదురవుతాయి. భూకంపాలు, కారు ప్రమాదాలు యుద్ధాలు, అమెరికాలో టవర్ల ప్రమాదాలు ఈ రీతిగా విషాదంతంగా మరణించిన వారు క్రీస్తును తెలిసికోకుండా వుంటే నరకం పాలగుట దుఃఖకరము. ఒకసారి ఒక స్త్రీ కారు ప్రమాదంలో రోడ్డుమీదపడి ప్రమాదం పాలయింది. నేను సమీపంలో నుండి పరుగెత్తాను. 911 ఫోను చేసి సహాయ మందించాను. ఎందరో జనాలు పోగయ్యారు. నాకొక ఆలోచన వచ్చింది.

అపరిచితురాలు చనిపోతుందన్న బాధతో అందరూ ఒక్కసారిగా పరుగెత్తారు. మనుష్యులు చనిపోతున్నారు. రక్షణ లేకపోతే నరకానికి వెళ్ళేపరిస్థితులుంటాయని తెలిసికూడా, పరలోకం చేరే దారిలేక నిత్యాగ్నిలో బాధపడబోవుచున్నారని తెలిసి వారికి క్రీస్తును గూర్చి తెల్పి రక్షణానుభవం పొందుభాగ్యాన్ని అందించలేకపోతున్నామని గ్రహించుచున్నావా? ఏదో ఒకనాడు మరణము తప్పదు. అందుకే సమయము దొరికినప్పుడు రక్షణ గూర్చి అందరికీ తెల్పాలి.

2కొరింధి 5:14-15 దేవుని ప్రేమనన్ను బలవంతపెడ్తుంది. అదే ప్రేమ పరిశుద్ధజీవితం జీవించాలని త్వరపెడ్తుందా? అట్లయితే నీ ధైర్యాన్ని ఒప్పుకోవాలనే ఆశవుందా? దేవుని కొరకేమైనా చేయాలని నీకు దేవుని ప్రేమ తొందర చేస్తుందా?

యిర్మీయా 20:8,9 "నేను దేవుని గూర్చి ప్రకటింపనని నేనను కొంటినా? అది నా హృదయంలో అగ్నివలె మండుచు, నా ఎముకలలో మూయబడినట్లున్నది."

జాన్ వెస్లీ భక్తుడిలా అన్నాడు. నాకు 100 మంది బోధకుల నివ్వండి వారు పాపమంటే అసహ్యత కల్గినవారై దేవుడే కోరుకొనే వారిగా నుండాలి వారే స్థితిలోని వారైనా కానీ వారు నరక ద్వారాలు కదిలించేవారు కావాలి. శక్తిగల ప్రార్థనా పరులుకావాలి. వారి ప్రసంగం చేయగానే జనాలు రక్షణానుభవం పొందాలి. వారి దేవుడేమాయనని ఆలోచించి ప్రేమామయుడని, ఆపదలో ఆదుకొనువాడని గ్రహించాలి. ప్రభువు గూర్చి వివరిస్తూ, పాపము నీతి, న్యాయము, తీర్పు, నరకము గూర్చి సందేశము కావాలి. అది ప్రజల్ని సిలువయొద్దకు నడిపించి రక్షణకార్యం చేయాలి. ఆహా! ఎంత గొప్ప ప్రసంగీకుడు! అని ప్రశంశలందుకొనుట కన్న, అతను చెప్పిన రక్షకుడు ఎంత గొప్పవాడు? అని తెలిసికోవాలి ఆ దేవుని సమీపించాలి. విశ్వాసికి శ్రమలెన్నో ఎదురవుతాయి.

అపో. 14:21-22 పౌలు చెప్పినట్లు ఎన్నో శ్రమలు భరించి దేవుని రాజ్యం చేరగలరు. ఒకసారి ఒక షాపులో దేవుని గూర్చి చెప్పగా నన్ను తరిమివేసారు. ఒక అమెరికా యువకుని అవమాన పర్చారని కేసువల్ల 100,000 డాలర్లయినా ఖర్చు చేయదలచారు. కానీ క్రీస్తును అంగీకరించుట కిష్టపడలేదు. ఆ కోర్టులో నా విద్యార్థి నా కొరకు సాక్షమివ్వదలచాడు. దేవుని కృపలో కోర్టులో వ్యక్తి ఒక విశ్వాసి ఆమెతో నా పరిస్థితి వివరించాను. ఆమె నన్ను చూచి, ధైర్యంగా క్రీస్తును గూర్చి ప్రకటించు రీతిని బట్టి ఆశ్చర్యపడి ఆనందించింది. నాకా కోర్టు కేసువల్ల ఒక్క పైసాకూడా ఖర్చుకాలేదు. ఈ రీతిగా నశించు ఆత్మలపట్ల ప్రయాసపడితే దేవుని సహాయము అద్భుతరీతిగా అందగలదు.

www.christianlaw.com

సహకారం ఎల్లప్పుడు విశ్వాసులకుటుంది. యీ సంస్థ సహకారం కూడ లభించింది. ఏ స్థలాల్లో సాక్ష్యమివ్వగలమో, ఏ పరిమితిలో చేయగలమో యీ సంస్థలు హెచ్చరిస్తాయి.

2 తిమోతి 3:12 క్రీస్తుపట్ల సద్భక్తితో బ్రతుకనుద్దేశించువారికి శ్రమకల్గును. ఎందుకు హింస కల్గుతుంది? క్రీస్తును ప్రేమించాలని దృఢనిర్ణయము తీసికున్నప్పుడే కదా! దేవుని నామ ఘనతకై ప్రయాసపడితే దేవుడే శ్రద్ధవహిస్తాడు.

అపో. 18:9-10 "నీవు భయపడక మట్లాడుము మౌనముగా నుండకుము. నేను నీకు తోడైయున్నాను. నీకు హానిచేయుటకు నీ మీదికి ఎవడును రాడు. ఈ పట్టణములో నీకు బహు జనమున్నది. అన్నారు. పౌలును ప్రభువు ధైర్యపరిచారు. శ్రమలో నుండగా 91వ కీర్తన బహు ధైర్యమిస్తుంది.

ఒక స్నేహితుడు అట్లాంటాలో ప్రశ్నించాడు. "మార్క్, చర్చిలో ఆరాధన సమయంలో

క్రీస్తు పెద్దస్థానంలో నుండగా సైతాను చిన్నదిగా కన్పిస్తుంది. కానీ సాక్షమిచ్చు వేళల్లో సైతాను ఆటంకం చేస్తూ పెద్దసైజులో నిలిచి వుంటుందెందుకు? దేవుడెన్నడూ మారడు. మన ధృక్పథము మారాలి. దేవుడెన్నడూ ఉన్నత స్థానంలోనే వుంటాడు. సంగీత కచేరీలలో పార్టీలలో, వసంతవేళల్లో, అన్ని స్థలాల్లో, అన్ని సమయాల్లో దేవుడు ఉన్నతుడే, మారని వాడే. అందుకే సాక్షమిచ్చునపుడు ధైర్యంగా ఉండాలి.

యెహోషువా 1:5,9 ప్రతి విశ్వాసి దేవునిపై అచంచల విశ్వాసముంచాలి. ఊహించని రీతిలో నీకు తోడుంటాడు.

"నీవు బ్రతికే దినాల్లో ఏ మనుష్యుడు నీ ఎదుట నిలువలేక వుంటాడు. నేను మోషేకు తోడైయుండినట్లు నీకును తోడై యుందును. నిన్ను విడువను ఎడబాయను.

యెహోషువా 1:9. నిబ్బరముగా ధైర్యముగా నుండుము దిగులు పడకుము. జడియకుము నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుందును.

ప్రభువు వాగ్ధానాలు చాలా నమ్మదగినవి బహు ధైర్యం కల్గిస్తాయి.

మీరు కుడిప్రక్కగానీ ఎడమప్రక్కగానీ తిరిగినట్లయిన యిదే త్రోవ దీనిలో నడవాలని నీకు వినిపిస్తుంది. దేవుడు నీ జీవితంలో ఉన్నతాశయాలనిచ్చి ఉన్నత పిలుపుతో ఉన్నత కార్యాలు చేయుటకు నిన్ను నియమిస్తే అది పూర్తి చేయు సమర్ధత నిచ్చి సహాయపడి ముగించే బాధ్యతను ధన్యతను యిస్తారని విశ్వసించాలి. దేవుని కృప మనలో ఉంటుంది హల్లెలూయ.

# అధ్యాయము -13

మార్క్ జీవితంలో సేవలో ఎన్నో గణనీయమైన ప్రశంసలు ఎదుర్కొన్నను ఆడంబరము లేని వ్యక్తిగా నిలిచేవాడు.

“నీ మాటల్లో మ్యాజిక్ ఉంది. ఎంతో సమర్ధవంతంగా, ఆసక్తితో, తెలివిగా సరదాగా, ఆకర్షణీయంగా చెప్పు సువార్త సందేశాలలో నీ ఓర్పు నేర్పు చాలా గుర్తించగలవు. అట్టి ప్రత్యేక వరాన్ని దేవుడే నీకిచ్చారు. మంచి సందేశాలు మంచి సాక్ష్యాలు, ఉప్పు వేసినట్లు రుచి గల సంభాషణలు క్రీస్తు మన నుండి ఆశిస్తున్నారు. అట్టి అనుభవాలు నిత్యత్వపు సత్యాలనుండి జాలువారేవిగా ప్రభువు దీవెన నిండి వుంటాయి. నీ మాటలు, తలంపులు క్రియలు శక్తివంతంగా దేవుని దీవెనతో నిండునట్లు ప్రభుని ప్రార్థించి పొందుకొని సేవలో సాగిపో.

### మార్క్ చెప్పిన సాక్ష్యము!

“నేను సాక్షమిచ్చు సమయాల్లో వినేవారు నా కళ్ళల్లోకి చూడాలని ఆశిస్తారు. అలా చూసేవారే ఆసక్తిగా వినేవారని గ్రహించాలి. ఒకసారి ఒక వ్యక్తి నా ప్రశ్నకు జవాబిస్తున్నాడు గానీ ఏదో లోపం కన్పించింది. పాపం గూర్చి పది ఆజ్ఞలను గూర్చి వివరంగా చెప్పసాగాను. అతని కండ్లనిండా నీరునిండింది. పశ్చాత్తాపంతో నలిగిన

హృదయంతో నావైపు ఆసక్తితో చూచాడు. అతనితో వ్యక్తిగతంగా మాట్లాడగా అతని గతంతో దీన గాథల్ని శ్రమల్ని చెప్పుకున్నాడు. చాలా పెద్ద డ్రగ్సు నేరంలో చారిత్రాత్మకంగా దేశవ్యాప్తంగా గుర్తించే పాపం ద్వారా అరెస్టు చేయబడి. జైలుపాలయ్యాడు. అతని ముఖంలో అసహనము చూచాను. అతని మాటల్లో బాల్యంలో క్రీస్తుని ప్రేమిస్తూ చర్చికి వెళ్ళేవాడట. మనము మాట్లాడునప్పుడు ఒక మంచి క్రైస్తవునితో మాట్లాదదుచున్నట్లు భావించాలి. ప్రతిసారి ప్రత్యేక ఉద్దేశ్యముతో ప్రత్యేక వ్యక్తులను మన కందించగలరని దేవుని మీద నమ్మకంతో ఆయనను సంతృప్తి పర్చు సేవ చేయాలి.

చాలామంది నామకార్థ క్రైస్తవులుపది ఆజ్ఞలను మీరే పాపాలు చేసినవారై నిర్లక్ష జీవితం జీవిస్తూ ఉంటావు. వారిని బాదల నుండి ఆదరిస్తూ వాక్యాన్ని వివరించే భారం కల్గి ఉండాలి. ఒక వేళ వారు మంచి క్రైస్తవులైతే తమ విశ్వాసాన్ని యితరులతో పంచుకుంటున్నారో తెలిసికొని తగిన రీతిగా ప్రోత్సహించి, ఉత్సాహంతో క్రీస్తును సేవించుటలో మెళుకువలనందించాలి. నన్ను చాలామంది కలిసి ఆనందంగా అనుభవాలను పంచుకుంటారు. "మార్క్, నీవు మా మధ్య వుంటే చాలు మాకు కొండంత ధైర్యం, ఉత్సాహం ఉరకలు వేస్తుంది. ఒకసారి అన్యదేవతలు ఆరాధన స్థలములో క్రీస్తు గూర్చి సువార్త అందించాలని వెళ్ళాను. "మార్క్, యిది చాలా పాపం చేసేవారి నిలయము. మనము నిలువలేమన్నారు. ఈ స్థలంలో క్రీస్తును మహిమపర్చలేము అన్నారు. "సరే నేను వచ్చింది సాక్ష్యమివ్వాలని, ఆ ఆశయం స్థిరమైనదయితే, ఒక ప్రత్యేక ఉద్దేశముతో ధైర్యంతో నిలుస్తానని నమ్మకంతోనె వచ్చాను. అధైర్యపడను" అన్నాను.

ఒకసారి అట్లాంటా ఫిప్స్ ప్లాజా సెంటరు వెళ్ళాను. అది అతి ఖరీదైన స్థలము. చాలా డబ్బున్న వారే వస్తారు. డబ్బే దేవుడు అనే భావించేవారు ఎక్కువగా వుంటారు.

క్రిస్మస్ కాలంలో అన్ని ప్రాంతాలు చాలా రద్దీగా ఉంటాయి. నేను ఒక బెంచీపై చేరాను. 24 సంవత్సరాల వయస్సున్న వ్యక్తితో మాట కలిపాను. అతని తల్లిదండ్రులు వెనుకే నిలిచి మా మాటలన్నీ వింటున్నారు. వారు విశ్వాసులు. నా ప్రయత్నాన్ని గౌరవించారు. వారి బిడ్డకు క్రీస్తు గురించి సాక్ష్యమివ్వడంలో చాలా ఆనంద పడ్డారు. అట్టి తరుణాలు నిత్యత్వానికి చేరుటకు లాటరీ దొరికినంత సంబర పడ్డాను. మన సాక్ష్యం ద్వారా కొన్ని మిలియన్ల సొమ్ము లాటరీలో పొందినప్పుడు కల్గిన ఆనందం మిగలాలి. అదే నా ఆశయం.

కీర్తనలు 89:37 “చంద్రుడున్నంత కాలము అది నిలుచును” మింటినుండి సాక్షి నమ్మకముగా నున్నట్లు అది స్థిరపరచబడును.” చంద్రుడు నమ్మకమైన సాక్షి. సూర్యకాంతిని ప్రతిబింబిస్తాడు. మాటలు లేకయే సాక్షిగా ఉంది. నోరుండి మన మెంత సమర్ధవంతంగా సాక్షమివ్వాలి? అందుకే దినములు చెడ్డవి గనుక సమయాన్ని సద్వినియోగం చేసికోవాలి. ఒక చీకటి గుహలో ఫ్లాష్ లైట్ వెలుగు ఎంతో కాంతి నిస్తుంది. మన సాక్ష కాంతి మనము సంచరించే ప్రాంతాల్లో ఎక్కడైనా వెలుగును నింపాలి.

యోహాను 8:12 నేనే వెలుగునని క్రీస్తు తెల్పారు. నీ కాంతి ప్రసరించే స్థలం జైలుకూడా కావచ్చు. నాకు యిష్టమైన పరిచర్య జైలులో ఖైదీలను దర్శించుట 24 గంటలలో ఒక గంటమాత్రమే కాలకృత్యాలకై సమయం కేటాయిస్తారు. వారు హంతకులు, రేప్ చేసినపాపులు వారు జంతువులను బోనులో పెట్టినట్లు వుంచుతారు. వారితో సంభాషించినప్పుడు బాల్యంలో క్రీస్తువ అనుచరులే సండేస్కూలుకు వెళ్ళిన వారుంటారు. క్రమంగా సైతాను హస్తాలలో బానిసలయ్యారు. చెడు మార్గాలు ఎన్నుకొనుట వారి దుష్టమనస్సు కారణము. సైతాను బంధీలయ్యారు. యీ ఖైదీలు మంచి జీవితాన్ని జీవించాలని ఆశించినను నమ్మలేరు జుయాన్ అనే 21 సంవత్సరాల

వయసున్న వ్యక్తి కాలేజీ చదివే విద్యార్థివలె నున్నాడు. నేను ఆప్యాయంగా పలుకరించాను. "నేను నీకేమీ చెప్పాలనుకోవడం లేదు" చాలా మొండిగా జవాబిచ్చాడు. పది ఆజ్ఞలను వివరించి ప్రార్థించి వచ్చేసాను. ఆలోచించసాగాడు. యాకోబు 2వ అధ్యాయము రోమా 8వ అధ్యాయము వివరించాను. అతనేమో అర్థం చేసికోలేకపోయాడు మాఫియా గ్యాంగువారు అతనిని చంపదలిచారన్నాడు. అప్పటికే 70మది లిస్టులోనున్నారన్నాడు. వారందరి అడ్రస్సులు తీసికొని కరపత్రాలు పోస్టు చేసాను. వారు మరణించే లిస్టులో ఉన్నారు. ప్రార్థించాను. ఒక తొట్టెలో ఎరువువేసి ఎండను కల్గించి నీరు పోస్తే మొక్క వస్తుందా? విత్తనము చాలా అవసరం. ఎవరో ఒకరు విత్తాలి. దేవుడే ఆ విత్తనాన్ని పెంచాలి. నీవు సాక్ష్యమిచ్చిన వారు నీకు కృతజ్ఞత తెల్పగలరా? మనకు ఆత్మీయంగా సహాయపడిన వారికి కృతజ్ఞత తెల్పాలి.

పరలోకంలో నీకు కృతజ్ఞత తప్పక చెప్పగలవారినిగా యీలోకంలో ఎందరినో ప్రేమించి ప్రత్సోహించే సేవ చేయాలి. అది నిత్యత్వంలో విలువగల అనుభవం మనము గుర్తించుకోగల రెండు పాపాలున్నాయి. మనము తీసివేసికోగలపాపాలు. రెండవది చేయవలసిన పనులు చేయగల్గి కూడా చేయకుండ నిర్లక్ష్యం చేయుట పాపమే.

యాకోబు 4:17 కాబట్టి మేలైనది చేయనెరిగియు అలాగు చేయనివారికి పాపము కల్గుగాక"

క్రీస్తు పాపపు స్త్రీతో చెప్పినదది "ఇకను పాపము చేయకు" నీకు తెలిసిన సత్యాలు యితరులకు తెల్పాలి. ఒక ప్రసంగంలో ఒక భక్తుడు చెప్పాడు. "క్రీస్తును గూర్చి అందరూ తెలిసికొనే రీతిగా సేవచేయాలి. అందరూ మెచ్చుకొనేరీతిగా క్రీస్తు ప్రేమను తెలియజేయాలి. క్రీస్తు కొరకు బలమైన యోధునిగా మారాలి. నీముగింపు సరిగ్గా ఉండాలి.

2తిమోతి 4:7 పౌలు మాట మనము కూడా పాటించాలి.

"నా పరుగు తుదముట్టించాను. విశ్వాసం కాపాడుకున్నాను." పరలోకం చేరడానికి ఒక అడుగు దూరంలో వుంటే మేకులు దిగిన చేయి అందుకొనుటకు సిద్ధంగా ఉందని నమ్మాలి. ఏదైనా ప్రమాదానికి ముందు సౌండు అలారమ్ మ్రోగి ప్రజల్ని అప్రమత్తులను చేస్తున్నరీతిగా మనము యితరులు పశ్చాత్తాపపడి రక్షణ పొందుటకు శబ్దనాదాలు చేయాలి. యితరులు విన్నావినకపోయినా సువార్త తెల్పాలి.

అపొ. 17:6 లోకాన్ని తల్లక్రిందులు చేయువారు వీరే అన్నట్లు మనము జీవించాలి. సేవచేయుటకు నిర్ణయించుకోవాలి. నీవు ఒంటరివి కావు. సైన్య సమూహం నీలో ఉంటుంది. ధైర్యంగా సాగిపోవాలి. ఒకరోజు ఒకబ్బాయి నిరాశతో మరణించదలచానని ఒకమ్మాయికి చెప్పాడు. ఆమె నమ్మలేదు. నిజంగానే ఆ రాత్రి కాల్చుకున్నాడు. అనుకోనిరీతిగా అది పేలకపోవుట, ఆమె అతనిని చేరుట సంభవించింది. దేవునికి నాపై దయలేదని నిందించసాగాడు. ఆమె దేవుని స్తుతిస్తూ, చనిపోకుండా రక్షించగల్గింది. దేవుడే కదా! అని తెల్పింది. కొన్నిసార్లు దేవుని సంకల్పం గ్రహించలేని ఆత్మీయంగా గ్రుడ్డివారిగా వున్నామా?

ఒకసారి ఒకమ్మాయికి సువార్త తెల్పుచుండగా పరలోకంలో తెల్లని వస్త్రాలు, నీతిగల వ్యక్తులు పరిశుద్ధత చూడగలమని తెల్పాను. ఆమె రాత్రి కలలో పరలోకాన్ని చూచానని వింత కాంతిలో ఆనందంతో మెరుస్తూ వుండగా తెల్పింది. అందమైన వస్త్రాలేరంగులోనున్నాయని అడిగాను. తెల్లని వస్త్రాలే అంది. ఎంతో విశ్వాసం అభివృద్ధి కల్గి ఆనందించింది. మరొకసారి సెల్‌ఫోను అమ్మే వ్యక్తితో మాట్లాడుచూ నీవు యీ సెల్‌ఫోన్ అమ్ముటలో ట్రైనింగు తీసికున్నావా? అని ప్రశ్నించాను. నీవు అమ్మే వస్తువుకన్నా

విలువైనది నా వద్ద వుంది అతను "ఏముందండీ" అని అడుగగా బైబీలు సత్యాలే అని జవాబిచ్చాను. మరొకసారి ఆషాపు దర్శించి కొన్ని పుస్తకాలు అందించాను. కొన్నిసార్లు మైలు రమ్మంటే రెండవమైలు వెళ్ళాలి. క్రీస్తు కొరకు శ్రమపడాలి. యీ రీతిగా 2 సంవత్సరాల తర్వాత సెల్‌ఫోన్ వ్యక్తి కన్పించి ఎంతో ఆనందంగా "నేను గుర్తున్నానండీ, మీరు క్రీస్తు గూర్చి చెప్పారు. నేను మంచి విశ్వాసిగా మారానని సాక్షము తెల్పాడు. మనకు పరిచయమయిన వ్యక్తులు, మనము సాక్షము తెల్పిన వ్యక్తుల గూర్చి మరువక ప్రార్థిస్తూనే ఉండాలి.

మరొకసారి ఒకమ్మాయి కాథలిక్ మతస్తురాలితో క్రీస్తు సుబోధ తెల్పాను. గతంలో బుద్ధుని గూర్చి నా స్నేహితుడు తెల్పాడుగానీ నీవు చెప్పే క్రీస్తు విషయాలన్ని ఆసక్తికరంగా వున్నాయని విన్నది. మరొకసారి మా అమ్మనాన్నలను చూడడానికి మాయింటికి వెళ్ళాను. మాయింటి ప్రక్క చెట్లునరికే పనివారితో మాటలు కలిపాను. ఒకబ్బాయి తన సాక్షాన్ని తెల్పాడు. నేను ఫ్లొరిడాలో స్నేహితురాలితో షికారుకు వెళ్ళాను. అక్కడ సమీపంలో చర్చి కావాలని ప్రార్థించాను. సమీపంలో యిద్దరు వ్యక్తులు చర్చిని చూపించగా ప్రార్థించాను. నేను నమ్మిన దేవుడు ప్రార్థనలనాలకించువాడు అన్నాడు. నేనెంతో ఆనందించాను.

మరొకసారి హోటల్లో పనమ్మాయితో మాటలు కలిపి తన ఆత్మీయస్థితిని గ్రహించాను. "మేము న్యూయార్కులో జీవించేరోజుల్లో చాలా యిబ్బందులు పడ్డాము. మానాన్న కాథలిక్ విశ్వాసం నుండి మరలి మంచి క్రైస్తవ విశ్వాసిగా మారాడు అని తెల్పింది. నీవు యీ పనిలో చేరాక 3 సంవత్సరాలలో ఎవరైనా క్రీస్తు గూర్చి ఏమైనా చెప్పారా? అని అడిగాను. లేదని తెల్పింది. వెంటనే కొంత సొమ్ము యిచ్చి పుస్తకం కొనుక్కోమని చెప్తూ అదనంగా "టిప్ యిచ్చి ఆమెను ఆనందపర్చాను. "మార్క్, నీవు

చూపిన దయ ప్రేమ మరువలేను. తప్పక నిన్ను పరలోకంలో చూస్తాను” అంది. విశ్వాసంతో అడుగువేస్తే ఏదోస్థలంలో సాక్షమిచ్చే అవకాశాలు దేవుడేయిస్తారు. ఎవరో మనకోసం చేస్తున్న ప్రార్ధనలు ఫలిస్తాయి. మన జీవితాల్లో అవకాశాలు ప్రభువిస్తారని కూడా నా నమ్మకము. ఒకసారి యిద్దరు దంపతులు కలిసారు. వారి చేతిలో బైబిళ్ళున్నాయి. ఎవరైనా మమ్ములను ఆత్మీయంగా హెచ్చరించి చర్చికి నడిపిస్తే మంచిదని ప్రార్థిస్తున్నాము. మార్క్ గారూ, మీరు కలిసారు. ప్రభువే నడిపించారన్నారు.

కోత విస్తారంగా ఉంది. పనివారు కొద్దిమందే వున్నారు. ధైర్యంగా సత్యాన్ని ప్రకటిస్తే ఉజ్జీవంవస్తుంది. ఒకరోజు ముగ్గురు వ్యక్తులను కలిసాను క్రీస్తుగూర్చి చెప్పాలని ఆశించాను. మాటలు కలిపాను. ఒకవ్యక్తి నన్ను లిక్కరు కొనమని అడిగాడు. నేను అట్టిపని చేయలేనని గ్రహించి వారిలో యిద్దరు వెళ్ళి తెచ్చుకోదలిచారు. ఒక్కడే నాతో మిగిలాడు. నేను మాట కలిపి ప్రశ్నించాను. “నీవెప్పుడైనా పాపం చేసావా? పాపమనగా నేమి? అన్నాడు. పది ఆజ్ఞలను వ్యతిరేఖించుట పది ఆజ్ఞలను పాటించలేదు. ఎంతో మందిని చంపాను. కాలిఫోర్నియాలో ఒక గ్యాంగుతో తిరిగేవాడిని. ఒకసారి ఒక స్నేహితురాల్ని ఒకడు పేల్చాడు. ఆమె నా చేతుల్లో ఒరిగి చనిపోయింది. చాలా చావుల్ని చూచానన్నాడు. నేను మాట్లాడుచూ దేవుని గూర్చి చెప్పగా చాలా పరధ్యానంగా విన్నాడు. ఏదైనా పుస్తకము చదువుకోమని డబ్బులిచ్చాను. చాలా తృప్తితో ఆనందంతో కృతజ్ఞత తెల్పాడు. మంచి ఆలోచనలిచ్చారు గానీ రాత్రంతా ఆలోచించుకోవాలన్నాడు. దేవుని అంగీకరించుటకు ప్రయత్నిస్తానని తెల్పాడు.

ఒక్కొక్కసారి మనలను ప్రభువు అననీయలవలె మార్చి, పౌలుగా మారిన సౌలువంటి వారికి పరిచర్య చేయుటకు సిద్ధపరుస్తారని గ్రహించగలవా? నేను ఆ విద్యార్ధులకు సేవలో మేళుకువలను నేర్పుతాను. డల్లాస్ ప్రాంతంలో షాపుల్లో, కరపత్రాలు

పంచు తర్ఫీతు డల్లాస్‌లో నేర్పాను. కొందరికి భాషా జ్ఞానం వుండవచ్చు క్రీస్తుతో సన్నిహిత సంబంధము వుంటేనే సమర్ధవంతంగా సాక్ష్యమివ్వగలరు.

కీర్తనలు 31:19 “నీయందు భయభక్తులు గలవారి నిమిత్తము నీవు దాచియుంచిన మేలు చాలా గొప్పది. నరుల ఎదుట నీవు ఆశ్రయించువారి నిమిత్తము నీవు సిద్ధపరచిన మేలు ఎంతో గొప్పది” దేవుడు మనకై దాచిన మేలులు గూర్చి మనమేమి చెల్లించగలము? రక్షణ పాత్ర చేబూనీ కృతజ్ఞతలర్పించగలము.

నిత్యము క్రీస్తునే వెంబడిస్తానని నిబంధన చేసికోవాలి. క్రీస్తులోలేని వారిని, క్రీస్తు కొరకు రక్షించుటకు వారిని ప్రేమించుటకు మెళుకువలను సంపాదించుటకు క్రీస్తుతో సన్నిహిత బాంధవ్యం పెంచుకోవాలి యిదే ప్రముఖ ప్రసంగీకుడైన మార్క్, కాహిల్ (Mark Cahill) నిత్యత్వంలో నివసించే యోగ్యత ప్రతి వ్యక్తి పొందాలనే జిజ్ఞాసగల పరలోక పౌరుడు. నవయుగ సైనికుడు. అవిరాముగా కృషిచేసి చూపించగల సమర్థుడైన క్రైస్తవసాక్షి. ఆధునిక పౌలు వంటి సేవ అమెరికాలో చేస్తున్న యవ్వనస్థుడగు విశ్వాసిగా అనేకులు సాక్షమిస్తున్నారు. ప్రియ చదువరీ, నిత్యత్వానికి నీవు సంసిద్ధమా. యీ పుస్తకము ప్రయోగాత్మక మెళుకువలనందిస్తూ సంభాషణలను ఆరంభించి కొనసాగించు సామర్ధ్యాన్నిస్తుంది. సాక్ష్యానుభవాలు, ప్రశ్నలు హృదయ స్పందన నిస్తాయి. అపరిచితులతో నిత్యత్వాన్ని గూర్చి జ్ఞానాన్ని అందించు ధన్యతనిస్తాయి.

ప్రభువు చెప్పిన ఆజ్ఞను అతి శ్రద్ధతో అర్జంటుగా అందించే సువార్తగా పాటించిన ప్రముఖుడు. మార్క్‌కాహిల్ విజ్ఞాన ఆశ్చర్య చకితుల్ని చేస్తుంది అని డాక్టరు బిల్ బ్రయిట్ క్యాంపస్ క్రూసేడ్ ఫర్ క్రయిస్ ప్రశంశలందుకున్నారు.

zeal అనే జిజ్ఞాస పదానికి అర్ధమే మార్క్ మండే నిప్పు కణాలవంటి సత్యాలను

యీ పుస్తకము నింపాడు. అమెరికాలో విద్యార్థి ప్రపంచాన్ని కదిలించిన ప్రజ్ఞగల మార్క్ కాహిల్ పరిచర్యలు నిత్యత్వంలో అనేక బహుమానాల నింపుదలతో వర్ధిల్లాలని ప్రభుని ప్రార్థిద్దాము. దేవుని కృప మనందరికీ తోడై ఉండును గాక! ఆమెన్.



# తుది పలుకులు

శ్రీమతి గ్రేస్ విజయగారి పుస్తకాల లిస్టులో మరో మంచి పుస్తకం వచ్చి చేరింది.

ఈ పుస్తక రచయిత మార్క్ కాహిల్ గారు సువార్త ప్రకటించడమే తన ఊపిరిగా చేసుకున్న గొప్ప సువార్త పరిచారకుడు. ఈ పుస్తకం చదివినపుడు ఈ సేవకుని హృదయంలో సువార్త పట్ల వున్న గొప్ప ఆసక్తిని కనుగొన్నాను. ఈ పుస్తకంలో తను సువార్త ప్రకటిస్తున్న విధానాల్ను రచయిత తెలియజేసాడు. అవి మనకూ ఎంతో ఉపయోగ పడతాయి.

సువార్త ప్రకటించడం ప్రతి విశ్వాసి ప్రాధమిక కర్తవ్యం. ప్రభువు బల్ల చుట్టూ చేరి వచ్చిన ప్రతిసారి ఈ సత్యం పదే పదే గుర్తు చేయబడుతుంది. ఆయన మరణమును ప్రకటించుట నీకు నాకు దేవుడిచ్చిన బాధ్యత.

నీకు రక్షణ అవసరం, నీవు అపాయములో ఉన్నావని చెప్పుటకు ఈ పుస్తక రచయిత మార్క్ కాహిల్ ఎక్కువగా పది ఆజ్ఞలను ఉపయోగిస్తాడు. ఒక వ్యక్తి తాను పరిశుద్ధుడను కానని పాపినని గుర్తించడమే రక్షణకు మొదటి మెట్టు.

మొదట దేవుడు మానవులను తన స్వరూపంలో తన పోలిక చొప్పున చేసుకున్నాడు. అయితే దేవుని ఆజ్ఞలను అతిక్రమించి, ఆది పితరులు దేవుని దృష్టిలో పాపులు అయ్యారు. దేవుని వాక్యము అందరూ పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోతున్నారని తెలియ చేస్తుంది.

పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు ఈ లోకమునకు వచ్చాడని బైబిలు స్పష్టంగా

చెబుతోంది. మన పాపముల వెల చెల్లించడానికి క్రీస్తు సిలువలో తన పవిత్ర రక్తాన్ని కార్చాడు. ఎవరు ఆ సిలువ రక్తములో తమ పాపములు కడుగుకుంటాలో వారే పరలోకములో యుగయుగములు దేవునితో వుంటారు.

ఆయనలో ఆయన రక్తము ద్వారా మాత్రమే మన పాపాలకు క్షమాపణ కలిగింది. మన పాపాలు మనం ఒప్పుకొన్నపుడు ఆయన నమ్మతగినవాడూ, నీతిమంతుడు గనుక మన పాపాలు క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను కడిగి శుద్ధి చేస్తాడు.

మన రక్షణకోసం ఆయన చనిపోయాడని బైబిలు చెబుతోంది. ఆయన మన అతిక్రమ కోసమై గాయపడ్డాడు. మన అపరాధాల నిమిత్తమై ఆయనను నలగ్గొట్ట బడ్డాడు. మనకు సమాధానార్ధమైన శిక్ష ఆయనమీద పడింది. ఆయన పొందిన దెబ్బల వలన మనకు స్వస్థత కలిగింది. మనమందరమూ గొర్రెలవలే త్రోవ తప్పిపోయాం. యెహోవా మన అందరి అపరాధాలను ఆయనమీద మోపాడు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు పాపులకు రావలసిన శిక్ష ఆయన భరించి వారికోసం చనిపోయాడు. ఇది అద్భుతమైన సత్యం!

ఈ పుస్తకం చదివిన ప్రతి ఒక్కరూ రచయిత హృదయంలో వున్న సువార్త భారాన్ని గ్రహించి సువార్త యోధులుగా ప్రభువే మార్చును గాక! గ్రేస్ విజయ గారి కలం నుండి ఇటువంటి అధ్బుత రచనలు అనేకం రావాలని ప్రార్థిద్దాం. దైవాశీస్సులు.

**డా॥ డి. దేవసహాయం**
**ఎడిటర్, స్పందన**
**విజయవాడ.**

ఆయనలో ఆయన రక్తము ద్వారా మాత్రమే మన పాపాలకు క్షమాపణ కలిగింది. మన పాపాలు మనం ఒప్పుకొన్నపుడు ఆయన నమ్మతగినవాడూ, నీతిమంతుడు గనుక మన పాపాలు క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను కడిగి శుద్ధి చేస్తాడు.

మనుషులందరికీ శిక్ష మాత్రమే తగినది. ఎందుకంటే మనుషులందరూ పాపులు, నేరస్థులు, దోషులు. దేవుడు లోకానికి పవిత్రుడైన న్యాయమూర్తి. న్యాయం తీర్చేవాడు. పాపానికి తగిన శిక్ష దేవుడు విధించి తీరాలి. దేవుడు పాపాన్ని చూచి చూడనట్టు ఊరుకోలేడు. దేవుడు పాపాన్ని ఊరికే పోనిస్తే అప్పుడు ఆయన న్యాయశీలి అనీ పవిత్రుడు అనీ అనిపించుకోడు. దేవుడు అలాంటప్పుడు తన న్యాయమైన శాసనాలనూ చట్టాలనూ, తన ధర్మశాస్త్రాన్నీ నెరవేర్చుకున్నవాడు కాలేడు. ఈ సత్యాన్ని ముందు గ్రహించకపోతే యేసుప్రభువు ఎందుకు చనిపోవలసి వచ్చినదో మనకు బోధపడదు.

అద్భుతమైన సత్యం ఇదే! దేవుని కుమారుడు తన ప్రజల కోసం బలియాగమయ్యాడు. పాపుల స్థలంలో, పాపులకోసం, పాపులకు రావలసిన శిక్ష ఆయన అనుభవించాడు. వారికోసం చనిపోయాడు. న్యాయంగా పాపులను క్షమించడానికి ఇదే ఏకైక మార్గం.

పాపులకోసం యేసు మృతిని గురించి బైబిలు అనేక చోట్ల నొక్కి చెపుతుంది. ఈ క్రింది వచనాలు పరిశీలించండి.

“ఆయన మన అక్రమ కార్యాల కోసమే గాయపడ్డాడు. మన అపరాధాల నిమిత్తమే ఆయనను నలగ్గొట్టడం జరిగింది. మనకు శాంతి కలిగించే శిక్ష ఆయనమీద పడింది. ఆయన పొందిన దెబ్బల మూలంగా మనకు ఆరోగ్యం కలిగింది. మనమందరమూ గొర్రెలలాగా తప్పిపోయాం. మనలో ఒక్కొక్కరం సొంత త్రోవకు తొలగిపోయాం. యెహోవా మన అందరి అపరాధాలను ఆయనమీద మోపాడు.”[4]

# ఆధ్యాత్మిక జ్ఞానసంపద

ప్రభువు ప్రేరేపించగా విభిన్న విశ్వాసుల భావాలు
మాసపత్రికలలో ప్రచురించగా సేకరించిన జ్ఞానసంపద

ఎ. 1-27 పేజిలలో విషేశాలన్నీ సేకరించాను. కాపరి,
స్పందన మొదలగు మాసపత్రిక సంపాదకులకు కృతజ్ఞతలు

**బి.** 27-14 పేజీల కాంతికిరణాలు రచయిత సేకరణలోని ఆణిముత్యాలు
జాన్‌శేఖర్‌గారు నాకు అతిసన్నిహితులు, ఆత్మీయతలో వారి కాంతికిరణాల
పుస్తకంలోని కొన్ని భావాలను మీకందించుటకు సాహసం చేస్తున్నాను.
వారికి నా కృతజ్ఞతలు...
చదువరులంతా విరామ సమయంలో
యీ సంపదను స్వంతం చేసుకోగలరనే ఆకాంక్షతో సదా
మీ సేవలో
**సోదరి గ్రేస్ విజయ**

## మహా విషయాలు A.

1. నష్టాలలో మహా నష్టం ప్రాణం పోగొట్టుకోవడం...............మార్కు 8:36
2. లాభాలలో మహా లాభం క్రీస్తు దొరకడం.......................ఫిలిప్పీ 3:8
3. లక్ష్యాలలో మహా లక్ష్యం దేవుని మహిమార్థం జీవించడం...........గలతీ 2:20
4. సేవల్లో మహా సేవ యేసుకై ఆత్మలను సంపాదించడం...........మత్తయి 25:20
5. ఆనందాల్లో మహానందం రక్షణానందం..................అ.కా. 8:8
6. అపరాధాల్లో మహాపరాధం రక్షణను నిర్లక్ష్యం చేయడం..........హెబ్రీ 2:3
7. పాపాల్లో మహాపాపం క్రీస్తు రక్షకుణ్ణి విసర్జించడం.................యోహాను 16:9
8. ప్రమాదాల్లో మహాప్రమాదం పాపంతో చెలగాటం..................మత్తయి 27:4
9. వంచనలో మహావంచన వేషధారణనే ఆత్మవంచన...............మత్తయి 23:15
10. వరాల్లో మహావరం పరిశుద్ధాత్మ వరం..................అ.కా. 2:38
11. యాగాల్లో మహాయాగం స్వచ్ఛంద సజీవ యాగం.............రోమా 12:1
12. యోగాల్లో మహాయోగం సిలువయోగం....................లూకా 9:23
13. విందుల్లో మహావిందు “గొర్రెపిల్ల” పెండ్లి విందు.............ప్రకటన 20:9
14. నిరీక్షణల్లో మహా నిరీక్షణ యేసురాజు రెండవరాకడ...........ప్రకటన 1:7

– – – – –

### పరిశుద్ధ బైబిలు అంశదీపిక

### A. దేవుని హస్తం

| | | |
|---|---|---|
| 1. | అది చాపబడిన హస్తం | ద్వితి 4:34 |
| 2. | అది నిత్య హస్తం | ద్వితి 33:27 |
| 3. | అది శక్తిగల హస్తం | కీర్తనలు 98:1 |
| 4. | అది మహిమగల హస్తం | యెషయా 63:12 |
| 5. | అది విమోచించు హస్తం | నిర్గమ 6:6 |
| 6. | అది రక్షించు హస్తం | కీర్తనలు 44:3 |
| 7. | అది జయమునిచ్చు హస్తం | కీర్తనలు 98:1 |
| 8. | అది పరిపాలించు హస్తం | యెషయా 40:10 |
| 9. | అది బలపర్చు హస్తం | కీర్తనలు 89:21 |
| 10. | అది సంరక్షించు హస్తం | ద్వితి 7:19 |
| 11. | అది నాశనం చేయు హస్తం | యెషయ 30:30 |

## కిరీటములు

1. **అక్షయ కిరీటము :** ఆత్మ నిగ్రహానికి గుర్తింపు 2 కొరింథి 9:25, 26

2. **ఆనంద కిరీటము :** పరిచర్యలో నమ్మకం గలవారు 1 థెస్స 2:19, ఫిలిప్పి 4:1

3. **నీతి కిరీటము :** సాక్ష్య జీవితంలో నమ్మకంగా ఉన్నవారికి ఈ కిరీటము యివ్వబడుతుంది. "మంచి పోరాటము పోరాతిని, నా పరుగు తుదముట్టించితిని" అని సాక్ష్యం చెబుతున్నాడు పౌలు భక్తుడు. 2 తిమోతి 4:7,8

4. **మహిమ కిరీటము :** ఇది మందలను కాయుట వలన లభించే కిరీటం. "మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి (1 పేతురు 5:2-4). ప్రధాన కాపరి క్రీస్తు వచ్చినప్పుడు దొరికేది వాడబారని మహిమ కిరీటం.

5.**జీవ కిరీటము :** శోధనలలో నమ్మకంగా నిలచి ఉన్నవారికి ఈ కిరీటం లభిస్తుంది. "శోధన సహించు వాడు ధన్యుడు.... అతడు జీవకిరీటము పొందును" అంటున్నాడు భక్తయాకోబు (యాకోబు 1:12)

ప్రభువు మనుష్యులను లక్ష్యపెట్టువాడు కాదు. గొప్పవారు కాని అల్పులు కానీ, వారి వారి విశ్వాస కార్యాలను బట్టి ఆయన తీర్చి బహుమానాలిస్తాడు.

## వినయ మనస్సు

వినయ మనస్సు అనే గుణాన్ని దేవుడు చాలా విలువైనదిగా ఎంచుతాడు. తమను తాము దేవుడుగా వారెన్నడూ ఎంచుకోరు. పైగా మనుషుల్లో తాము అధములమనీ దేవుని నుండి ఎలాంటి మైలైనా పొందడానికి యోగ్యులము కామనీ అనుకొంటారు.

## ఆధ్యాత్మిక పేదరికమును కనుగొన్న భక్తులు.

1. అబ్రహాము - "ఇదిగో ధూళియు బూడిదెనై యున్నాను. ఆ ది 18:27
2. యోబు - "నేను నీచుడను యోబు 40:4
   - "నన్ను నేను అస్సహ్యించుకొనుచున్నాను" యోబు 42:6
3. దావీదు - "నేను పాపిని" కీర్తన 51:4
4. యెషయా - "అయ్యో నేను అపవిత్రమైన పెదవులు గలవాడను యెష 6:5
5. పౌలు - "నా శరీరములో మంచిదేది లేదు" రోమా 7:18
6. పౌలు - "నేను పాపులలో ప్రధానుడను" 1 తిమోతి 1:16

7. సుంకరి – "దేవా పాపినైన నన్ను కరుణించు" లూకా 18:13

వీళ్ళంతా గొప్ప వ్యక్తులు అయినా వారి భక్తి దరిద్రతను కనుగొని తగ్గించుకొన్నారు. ఒదిగిన జీవితం శ్రేష్టమైనది, దేవునికి ఇష్టమైనది. బైబిలు గ్రంథములో

1. గారడీ వాడైన సీమోను, తానెవడో ఒక గొప్పవాడనని చెప్పుకొంటూ సమరయులను విభ్రాంతి పరిచాడు. (కార్య 8:9)
2. లవదోకియ సంఘం వారు మేము ధనవంతులము, మాకేమియు కొదువలేదు అని చెప్పుకొన్నారు.... వారితో దేవుడన్నాడు
   (1) నీవు దౌర్భాగ్యుడవు
   (2) నీవు దిక్కుమాలినవాడవు
   (3) గ్రుడ్డివాడవు
   (4) దిగంబరివి

గనుక నీ మీద నేను ఉమ్మి వేయనుద్దేశించుచున్నానని దేవుడు చెప్పాడు (ప్రకటన 3:17)

ప్రియ విశ్వాసులారా ! ప్రభువు సేవకులారా ! అబ్రహాము వలే, పౌలు భక్తునివలే, యోబువలే మీరు దీన ఆత్మ కలిగినవాడవేనా?

– – – – –

## క్రీస్తు యొక్క నామములు

| | | | |
|---|---|---|---|
| 1. | కడపటి ఆదాయము | : | 1 కొరింథి 15:45 |
| 2. | సర్వశక్తి మంతుడు | : | ప్రకటన 1:8 |
| 3. | ఆమేన్ | : | ప్రకటన 3:14 |
| 4. | అల్ఫా ఓమేగా | : | ప్రకటన 1:8, 22:13 |
| 5. | ఉత్తరవాది | : | 1 యోహాను 2:1 |
| 6. | దూత | : | ఆది 48:16, నిర్గమ 23:20, 21 |
| 7. | యెహోవా దూత | : | నిర్గమ 3:2, న్యాయా 13:15–18 |
| 8. | ఆయన సన్నిధి దూత | : | యెషయా 63:9 |
| 9. | అపొస్తలుడు | : | హెబ్రీ 3:1 |
| 10. | యెహోవా బాహువు | : | యెషయా 51:9, 53:1 |
| 11. | విశ్వాసకర్తయు దానిని కొనసాగించువాడు | : | హెబ్రీ 12:2 |
| 12. | శ్రీమంతుడు | : | 1 తిమోతి 6:15 |
| 13. | దేవుని సృష్టికి ఆదియునైనవాడు | : | ప్రకటన 3:14 |
| 14. | చిగురు | : | యిర్మీయా 23:5, జెకర్యా 3:8, 6:12 |

| | | | |
|---|---|---|---|
| 15 | జీవాహారము | : | యోహాను 6:35, 48 |
| 16. | యెహోవా సేనాధిపతి | : | యెహోషువ 5:14,15 |
| 17. | రక్షణ కర్త | : | హెబ్రీ 2:10 |
| 18. | ప్రధాన కాపరి | : | 1 పేతురు 5:4 |
| 19. | దేవుని క్రీస్తు | : | లూక 9:20 |
| 20. | ఇశ్రయేలు యొక్క ఆధరణకర్త | : | లూక 2:25 |
| 21. | ముఖ్యమైన మూలరాయి | : | ఎఫెసీ 2:20, 1 పేతురు 2:6 |
| 22. | ఆజ్ఞాపించుడాడు రాజు | : | యెషయా 55:4 |
| 23. | అధిపతి | : | యెషయా 9:6 |
| 24. | ఆలోచన కర్త | : | యెషయా 2:25 |
| 25. | దావీదు | : | యిర్మియా 30:9, యెహె 2:34,23 |
| 26. | అరుణోదయం | : | లూకా 1:78 |
| 27. | విమోచకుడు | : | రోమా 11:26, 25, యెష 59:60:16, యోబు 19:20 |
| 28. | అన్యజనులకు ఇష్టుడు | : | హగ్గయి 2:7 |
| 29. | ద్వారము | : | యోహాను 10:7 |
| 30. | ఏర్పరచుకొనినవాడు | : | యెషయా 42:1 |
| 31. | ఇమ్మానుయేలు | : | యెషయా 7:14, మత్తయి 1:23 |
| 32. | నిత్యజీవము | : | యోహాను 9:16 |
| 33. | నిత్యుడగు తండ్రి | : | యెషయా 9:16 |
| 34. | నమ్మకమైన సాక్షి | : | ప్రకటన 1:5, 3:14 |
| 35. | ఆదియు అంతము | : | ప్రకటన 1:5, 2:8 |
| 36. | ఆది సంభూతుడు | : | ప్రకటన 1:5 |
| 37. | సర్వసృష్టికి ఆది సంభూతుడు | : | కొలస్సి 1:15 |
| 38. | ముందుగా పంపబడినవాడు | : | హెబ్రీ 6:20 |
| 39. | దేవుడు | : | యెషయా 40:9, యోహా 20:28 |
| 40. | నిరంతరం స్తోత్రార్హుడు | : | రోమా 9:5 |
| 41. | నా సహకారి | : | జెకర్యా 13:7 |
| 42. | యెహోవా మహిమ | : | యెషయా 40:5 |

| | | | |
|---|---|---|---|
| 43. | మంచి కాపరి | : | యెహాను 10:14 |
| 44. | ప్రధాన యాజకుడు | : | హెబ్రీ 4:14 |
| 45. | అధిపతి | : | మత్తమి 2:5 |
| 46. | సంఘమునకు శిరస్సు | : | ఎఫెస్సి 5:23, కొలస్సి 1:18 |
| 47. | సమస్తమునకు వారసుడు | : | హెబ్రీ 1:2 |
| 48. | పరిశుద్ధుడు | : | కీర్తన 16:10, అపొ॥కా 2:27,31 |
| 49. | దేవుని పరిశుద్ధుడు | : | మార్కు 1:24 |
| 50. | ఇశ్రాయేలు పరిశుద్ధ దేవుడు | : | యెషయా 41:4 |
| 51. | రక్షణ శృంగము | : | లూకా 1:69 |
| 52. | నేను నేనే | : | నిర్గమ 3:14, యోహాను 8:58 |
| 53. | యెహొవా | : | యెషయా 26:4 |
| 54. | యేసు | : | మత్తయి 1:21, 1 థెస్స 1:10 |
| 55. | ఇశ్రాయేలీయుల న్యాయాధిపతి | : | మీకా 5:1 |
| 56. | నీతి మంతుడు | : | అపొ. 7:52 |
| 57. | రాజు | : | జెకర్యా 9:9, మత్తయి 21:5 |
| 58. | ఇశ్రాయేలీయుల రాజు | : | యోహాను 1:49 |
| 59. | యూదుల రాజు | : | మత్తయి 2:12 |
| 60. | జనులకు రాజు | : | ప్రకటన 15:3 |
| 61. | రాజులకు రాజు | : | 1 తిమోతి 6:15, ప్రకటన 17:14 |
| 62. | శాసన కర్త | : | యెషయా 3:22 |
| 63. | గొఱ్ఱెపిల్ల | : | ప్రకట 5:6, 12:13, 8:21,22, 22:23 |
| 64. | దేవుని గొఱ్ఱెపిల్ల | : | యోహాను 1:29,36 |
| 65. | నాయకుడు | : | యెషయా 55:4 |
| 66. | జీవము | : | యోహా14:6, కొలస్సి 3:4,1 యోహా 1:2 |
| 67. | లోకమునకు వెలుగు | : | యోహాను 8:12 |
| 68. | యూదా గోత్రపు సింహము | : | ప్రకటన 5:5 |
| 69. | మహిమ స్వరూపియగు ప్రభువు | : | 1 కొరింథి 2:8 |
| 70. | అందరికి ప్రభువు | : | అపొ. 10:36 |

| | | | |
|---|---|---|---|
| 71. | యెహోవా మనకు నీతి | : | యిర్మీయా 23:6 |
| 72. | ప్రవక్తలఆత్మలకు దేవుడగు ప్రభువు: | | ప్రకటన 22:6 |
| 73. | సర్వాధికారి | : | ప్రకటన 15:3 |
| 74. | మధ్యవర్తి | : | 1 తిమోతి 2:5 |
| 75. | నిబంధన దూత | : | మలాకీ 3:1 |
| 76. | మెస్సయ్యా | : | దానియేలు 9:25, యోహా 1:41 |
| 77. | బలవంతుడైన దేవుడు | : | యెషయా 9:6 |
| 78. | పరాక్రమము గల యాకోబు దేవుడు | : | యెషయా 60:16 |
| 79. | వేకువ చుక్క | : | ప్రకటన 22:16 |
| 80. | నజరేయుడు | : | మత్తయి 2:23 |
| 81. | దావీదు చిగురు | : | ప్రకటన 22:16 |
| 82. | అద్వితీయుడు | : | యోహాను 1:14 |
| 83. | పస్కా పశువు | : | 1 కొరింథీ 5:7 |
| 84. | ప్రఖ్యాతి కొరకైన తోట | : | యెహెజ్కేలు 34:29 |
| 85. | జీవాదిపతి | : | అపొ. 3:15 |
| 86. | సమాధానకర్త | : | యెషయా 9:6 |
| 87. | భూపతులకు అధిపతి | : | ప్రకటన 1:5 |
| 88. | ప్రవక్త | : | లూకా 24:19, యోహాను 7:40 |
| 89. | క్రయధనము | : | 1 తిమోతి 2:6 |
| 90. | విమోచించువాడు | : | యోబు 19:25, యెషయా 59:20, 60:16 |
| 91. | పునరుత్థానము, జీవము | : | యోహాను 11:25 |
| 92. | బండ | : | 1 కొరింథి 10:4 |
| 93. | దావీదు వేరు | : | ప్రకటన 22:16 |
| 94. | యెషయి వేరు | : | యెషయా 11:10 |
| 95. | ఇశ్రాయేలను ఏలేవారు | : | మీకా 5:2 |
| 96. | రక్షకుడు | : | 2 పేతురు 2:20, 3:16 |
| 97. | సేవకుడు | : | యెషయా 42:1, 52:13 |
| 98. | ఆత్మల కాపరి మరియు అధ్యక్షులు: | | 1 పేతురు 2:25 |

| | | | |
|---|---|---|---|
| 99. | షిలోహు | : | ఆది 49:10 |
| 100. | పరమాత్ముని కుమారుడు | : | మార్కు 14:61 |
| 101. | దేవుని కుమారుడు | : | లూకా 1:35, యోహాను 1:49 |
| 102. | సర్వోన్నతుని కుమారుడు | : | లూకా 1:32 |
| 103. | దావీదు కుమారుడు | : | మత్తయి 9:27 |
| 104. | మనుష్య కుమారుడు | : | యోహాను 5:27, 6:37 |
| 105. | నక్షత్రము | : | సంఖ్యా 24:17 |
| 106. | నీతి సూర్యుడు | : | మలాకీ 4:2 |
| 107. | ప్రమాణము | : | హెబ్రీ 7:22 |
| 108. | సత్యవంతుడైన దేవుడు | : | 1 యోహాను 5:20 |
| 109. | నిజమైన వెలుగు | : | యోహాను 1:9 |
| 110. | నిజమైన ద్రాక్షవల్లి | : | యోహాను 15:1 |
| 111. | సత్యము | : | యోహాను 14:6 |
| 112. | మార్గము | : | యోహాను 14:6 |
| 113. | జ్ఞానము | : | సామెతలు 8:12 |
| 114. | సాక్షి | : | యెషయా 55:4 |
| 115. | ఆశ్చర్యకరుడు | : | యెషయా 9:6 |
| 116. | వాక్యము | : | యోహాను 1:1, 1 యోహాను 5:7 |
| 117. | దేవుని వాక్యము | : | ప్రకటన 19:13 |
| 118. | జీవ వాక్యము | : | 1 యోహాను 1:1 |

**పరిశుద్ధాత్మ యొక్క నామములు**

| | | | |
|---|---|---|---|
| 1. | సర్వశక్తుని యొక్క శ్వాసము | : | యోబు 33:4 |
| 2. | ఆదరణ కర్త | : | యోహాను 14:16,26, 15:26 |
| 3. | నిత్యుడగు ఆత్మ | : | హెబ్రీ 9:14 |
| 4. | సమ్మతిగల ఆత్మ | : | కీర్తనలు 51:12 |
| 5. | దేవుడు | : | అ.పొ. 5:3,4 |
| 6. | ఉపకారాత్మ | : | నెహెమ్యా 9:20, కీర్తన 143:10 |
| 7. | పరిశుద్ధాత్మ | : | కీర్త 51:11,లూకా11:13, ఎఫెస్సీ 4:30 |
| 8. | ప్రభువు | : | 2 థెస్స 3:5 |

| | | | |
|---|---|---|---|
| 9. | సర్వోన్నతుని శక్తి | : | లూకా 1:35 |
| 10. | ఆత్మ | : | మత్త 4:1, యోహా 3:6, 1 తిమో 4:1 |
| 11. | ప్రభువగు యెహోవా ఆత్మ | : | యెషయా 61:1 |
| 12. | యెహోవా ఆత్మ | : | యెషయా 11:2, అ.పొ. 5:9 |
| 13. | దేవుని ఆత్మ | : | ఆది 1:21, 1 కొరి 2:11, యోబు 33:4 |
| 14. | తండ్రి ఆత్మ | : | మత్తయి 10:20 |
| 15. | క్రీస్తు ఆత్మ | : | రోమా 8:9, 1 పేతురు 1:11 |
| 16. | కుమారుని ఆత్మ | : | గలతీ 4:6 |
| 17. | జీవమునిచ్చు ఆత్మ | : | రోమా 8:2, ప్రకటన 11:11 |
| 18. | కరుణనొందించు ఆత్మ | : | జకర్యా 12:10, హెబ్రీ 10:29 |
| 19. | విజ్ఞాపన ఆత్మ | : | జకర్యా 12:10 |
| 20. | ప్రవచన ఆత్మ | : | ప్రకటన 19:10 |
| 21. | దత్తపుత్రాత్మ | : | రోమా 8:15 |
| 22. | జ్ఞానము నిచ్చు ఆత్మ | : | యెషయా 11:2, ఎఫెస్సి 1:17 |
| 23. | భయభక్తులు పుట్టించు ఆత్మ | : | యెషయా 11:2 |
| 24. | బలమునకు ఆధారమగు ఆత్మ | : | యెషయా 11:2 |
| 25. | ఆలోచనకు ఆధారమగు ఆత్మ | : | యెషయా 11:2 |
| 26. | వివేకమునకు ఆధారమగు ఆత్మ | : | యెషయా 11:2 |
| 27. | యెహోవా యెడల భయభక్తులుపుట్టించు ఆత్మ | : | యెషయా 11:2 |
| 28. | సత్యస్వరూపియగు ఆత్మ | : | యోహాను 14:17, 15:26 |
| 29. | పరిశుద్ధమైన ఆత్మ | : | రోమా 1:4 |
| 30. | ప్రత్యక్షత గల ఆత్మ | : | ఎఫెస్సి 1:17 |
| 31. | తీర్పు తీర్చు ఆత్మ | : | యెషయా 4:4, 28:6 |
| 32. | దహించు ఆత్మ | : | యెషయా 4:4 |
| 33. | మహిమ స్వరూపియైన ఆత్మ | : | 1 పేతురు 4:14 |
| 34. | దేవుని ఏడాత్మలు | : | ప్రకటన 1:4 |

# "ప్రభువు ప్రార్థన"లో గల 10 అంశములు

1. "పరలోకమందున్న" : విశ్వాసము
2. "మా తండ్రీ" : దేవునితో గల సంబంధము
3. "నీ నామము పరిశుద్ధ పరచబడును గాక : ఆరాధన
4. "నీ రాజ్యము వచ్చును గాక : నిరీక్షణ
5. "నీ చిత్తము పరలోకము నందు నెరవేరుచున్నట్లు
   భూమియందు నెరవేరును గాక" : లోబడుట
6. "మా అనుదిన ఆహారము నేడు మాకు దయచేయుము" : విన్నపము
7. మా ఋణస్తులను మేము క్షమించియున్న ప్రకారము" : కనికరము
8. "మా ఋణములు క్షమించుము : పశ్చాత్తాపము
9. "మమ్మును శోధనలోనికి తేక దుష్టుని
   నుండి మమ్మును తప్పించుము" : ఆధారము
10. "నీ రాజ్యము, శక్తి, మహిమ నిరంతరము నిలుచును గా"
    : అంగీకారము

## ప్రార్థలో దాగిన ఆణిముత్యాలు B

1. క్రైస్తవుని విశ్వాస జీవితములో ఉజ్జీవము కన్పించాలంటే అవసరమైనది కేవలము ప్రార్థన, ప్రార్థన - ప్రార్థనయే. ఓర్పు, సహనము, దీనత్వము కావాలి.

2. ప్రార్థనకు పరిశుద్ధమైన సంకల్పము బలము కావాలి.

   శిష్యులు స్వస్థపర్చే వరాన్ని గాని, బోధించే వరము గాని అడుగలేదు. రహస్య ప్రార్థన నేర్పించమని అడిగారు. సుదీర్ఘ ప్రార్థన సుదీర్ఘ ఉజ్జీవాన్ని ఇస్తుంది.

3. ప్రార్థనను నిర్లక్ష్యము చేసే సోమరితనము తగదు. ప్రార్థన అనగా ఒకని స్వశక్తిపై నమ్మిక యుంచక, దేవుని శక్తియందు నమ్మిక, కన్నీరు లేని ప్రార్థన వ్యర్థముగును. ప్రార్థన లేకుండా కన్నీరు కార్చుట వ్యర్థము.

4. ప్రార్థనలోనే పుట్టేది ఒక మెరుగైన పరిచర్య. అది అద్భుతాన్ని సాధిస్తుంది. భక్తులకు ప్రార్థించుట సహజస్వభావము.

5. ప్రార్థన విశ్వాసి ఆత్మయొక్క యదార్థ తపన మరియు తృష్ణయై యున్నది. ప్రార్థన నివురుగప్పిన నిప్పు. అది శత్రువులను వణికిస్తుంది. మౌనంగా గానీ, నోటితోగాని చేసిన ప్రార్థన శక్తిగలది.

6. రాత్రంతా దేవునితో పెనుగులాడి చేసిన పట్టుదల ప్రార్థన ఉదయాన్ని ప్రశాంతంగా ఎదుర్కొను ధన్యత నిచ్చి ప్రకాశిస్తుంది. క్రైస్తవ జీవితాన్ని ప్రార్థన చేయుటకు ఎంచుకోవాలి గాని ప్రార్థనను క్రైస్తవ జీవితాన్ని చేయుటకు ఎంచుకోరాదు.

7. నిజమైన ప్రార్థన పరిశుద్ధాత్మతో ప్రార్థించుటయే.

8. ఈ తరంలో ఉజ్జీవము పొందాలంటే శక్తివంతమైన ఎడతెగని ప్రార్థనా బలము ద్వారా, విశ్వాసము ద్వారా, యదార్థమైన పవిత్ర జీవితం జీవించుట ద్వారా, మరియు దేవుని సంపూర్ణ చిత్తానికి విధేయులగుట ద్వారా లభిస్తుంది.

9. పాపపు ఆకలితో అలమటిస్తున్న ఈతరానికి అలమటిస్తున్న సంఘాలు, కుటుంబాలకు ప్రార్థన అనే ఆకలిగల వ్యక్తులు కావాలి. ప్రార్థన వ్యక్తులను మార్చగలదు.

10. యదార్థ మనస్సుతో ప్రార్థించి సేవించే భక్తులు, రాత్రి ప్రార్థనలు జరిపించే విశ్వాస యోధులు, అబద్ధ ప్రయోజనాలను గూర్చి సూటిగా హెచ్చరించి మోల్పొలిపే ప్రార్థనా వీరులు కావాలి. లేవాలి.

11. సమస్తాన్ని సరిగా గ్రహించ గల ఆత్మ ప్రార్థిస్తుంది. ప్రార్థించు ఆత్మ గ్రహించే అవగాహన నిస్తుంది.

12. నేడు వాక్యము విత్తలేని మొలకెత్తలేని బీడు భూములు బీటలు తీరియున్నాయి. పశ్చాత్తాపంతో పాపాలకై కన్నీరు కార్చేవారు కరువయ్యారు. దైవ బలిపీఠాలు ఎండిపోతున్నాయి. ఏలియా వంటి ప్రార్థనాపరులు కావాలి, తేవాలి, బండవంటి హృదయాలను బద్ధలుకొట్టగల మనుష్యులు మనకు కావాలి.

13. ఏలియా బలిపీఠాలను మండించినట్లు ఉపవాసంతో కన్నీటి ప్రార్థనలు చేసేవారుగా క్రైస్తవులంతా మారాలి. మోషేవలె విజ్ఞాపన చేసేవారు కావాలి. అబ్రహాము లోతు కొరకు బ్రతిమిలాడి ప్రార్థించే నమ్మకమైన ప్రార్థనా యోధులుగా అందరము మారాలి.

14. పాడైన స్థలాలను నలబెట్టుటకు కట్టుదము రండని ప్రోత్సహించి భారంతో ప్రార్థించే నెహెమ్యాలు ఉన్న సమాజము ఉజ్జీవము కలది. కన్నీరు లేని ప్రతి కన్ను వ్యర్థమైనదే.

15. దేవుడు వాడుకొనే విశ్వాసి ప్రార్థనా పరుడై యుంటాడు. అతను వినోదాలకు మరణించి, వ్యర్థ పోకడ ఆడంబరాలకు, క్షణ భంగురమైన సంతోషాలకు దాసులు కానేరరు. యేసు నామాన్ని ఎల్లప్పుడు మహిమపర్చబడాలని కాంక్షించగలరు. స్వంత ఘనతకు దూరంగా ఉంటాడు.

16. ప్రార్థన ఒక ఆత్మీయ అభిలాష. ఆత్మీయ వ్యాయామశాల. ప్రార్థన ఆచార సంబంధమైన అలవాటు కాదుగాని, ఆపదలో ఉపయోపడే భీమా, లాటరీ వంటిది.

17. డబ్బు, ఆస్తి, పరపతి ప్రజలను ఆత్మలో పైకెత్తవు గాని దేవుని విశ్వాసులు సంఘాలలో చేసే ప్రార్థన గొప్ప విలువగలది. వ్యక్తిగతంగా చూపగల్గిన క్రీస్తు ప్రేమ యితరులను మేల్కొల్పగల్గిన ప్రార్థనలో పొందు జీవజల ఊటలను జనింప చేస్తాయి.

18. నేటి మందిరావరణాలు సొగసుగా కన్పించవచ్చు. వాటిలో అగ్ని కావాలి. పరిశుద్ధాత్మ అగ్ని హృదయాలను దైవాసక్తిలో మండించాలి. ఎడతెగక ప్రార్థించాలని దేవుడు కోరుచున్నాడు. ఎందుకనగా అసాధ్యమైన అనుభవాలు పొందుకోవాలని ప్రార్థనా భారాన్ని ప్రార్థించుటలోనే ఇస్తాడు.

19. ప్రార్థనాసక్తి శక్తినిస్తుందని సైతానుకు తెలియును. మన జీవితాలే ప్రభువుకు వేదిక కావాలి. ప్రార్థనా అనుభవము అనేది ప్రార్థన మీద వ్రాసిన వంద వ్యాసాలకంటే అతీతమైనది. ప్రార్థించే విశ్వాసి ప్రతిచోటా సాక్షిగా నుండగలడు. అందరికీ ఆశీర్వాద సాధనంగా జీవిస్తాడు.

20. ప్రార్థనా పరునికి జ్ఞాపకశక్తి, తెలివి, దృఢ సంకల్పము, అభిలాష, ఆనందము దాగి వుంటాయి. సాక్ష్యము చెప్పు అవకాశాలు దేవుడేయిస్తాడు. అతని ప్రార్థన ఇతరుల జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. తలాంతుల ప్రదర్శనశాలగా నిలుస్తాడు. ప్రార్థన ద్వారా లభించే ఆత్మాభిషేకము నేర్చుకుంటే వచ్చేదికాదు. అది రహస్యంగా మోకాళ్ళపై దేవుని సన్నిధిలో ఆయనతో సంభాషించుట ద్వారా లభించే ఫలితము.

21. దేవుని యెదుట మోకాళ్ళూని ప్రార్థించి దేవునికి మాత్రమే భయపడగలడు గనుక ధైర్యంగా జీవిస్తాడు. దేవుని చేతిలో పరిశుద్ధ పరిచారకునిగా, బలమైన ఆయుధమైన ప్రార్థన, దైవసన్నిధి ఉండును గనుక దేవుడు అవసరమును బట్టి తగిన సమయాల్లో వాడుకొనగా దేవుని మహిమపర్చు సాధనంగా జీవిస్తాడు. అట్టి ప్రార్థనా యోధుడు వేదికపై నిలిచినపుడు ఆత్మాభిషేకము ఉంటుంది. సభికులలో హృదయ స్పందన సంచలనము కల్గి ఉంటుంది.

22. సామర్థ్యము గలవారిని దేవుడు వెదకడు గాని, అతి సామాన్యుల కొరకు బండ సందులలో నిలిచి విజ్ఞాపన చేయు ప్రార్ధనాత్మగల వారిని ఎన్నుకుంటారు. ఏలియా ప్రార్థించాడు అతని జీవితమంతా అతను ప్రార్థించెను అని తెలుపవచ్చు. మన జీవితాల్లో దాటలేనని తలంచే నదులుంటాయి. తొలగించ జాలని సొరంగాలు గల పర్వతాలుంటాయి. సామాన్యంగా ప్రార్థించే విశ్వాసి అసాధ్యాలు సుసాధ్యం చేయగలడు.

పాప కల్మషాన్ని రూపుమాపుటకు కన్నీటి ప్రార్ధన, అభిషేకించబడిన శక్తితో నిండిన బోధనల ఫలితంగా బలమైన నదీ ప్రవాహాలనుపయోగించి, కల్మషము పోవు వరకు, పరిశుభ్ర పడేవరకు ప్రవహింపనీయాలి.

విలాప 2:18 “నదీ ప్రవాహము వలె దివారాత్రము కన్నీరు పారనిమ్ము. విరామము కలుగనీయకుము.

23. ప్రార్ధనాత్మ కల్గిన ఆత్మ తీవ్రత గలవారు నరకములోనికి పోవువారిని పరలోకాన్ని చేర్చుటకు అగ్ని నుండి లాగి రక్షించగల సమర్థులుగా నుంటారు. హృదయాలను తాకి, ఆత్మీయ జ్వాలలు రగిలించే ప్రసంగీకులు కావాలి. లేవాలి. అయ్యో అని విలపించి ప్రార్థించే భారము వహించే వారికై దేవుడు కనిపెట్టుచున్నాడు. మోకాళ్ళ జీవితంలోనే ప్రార్థించే విశ్వాసలు విస్ఫోటపు శక్తితో గొప్ప కార్యాలు తలపెట్టి సాదించగలరు.

24. మోషే చేతిలోనున్న కర్రను నిలుపుటకు అహలోను హురులు కర్రను పట్టుకోలేదు. సలహాలివ్వలేదు, మౌనంగా కొండపైకి తోడుగా వెళ్ళి ప్రార్థించి అలసిన చేతులను బలపర్చుటకు నితారుగా నిలిచి కర్రను కాపాడుటకు భౌతికంగా చేతులు రెండూ యిద్దరు సపోర్టునిచ్చి నిలిచారు. ప్రార్థించేవారు అహరోను హురులుగా నుండాలి. అలా ఉండాలంటే కొన్ని లక్షణాలుండాలి.

1. *Spiritually minded* :– ఆధ్యాత్మికమైన తలంపులు గలవారై యుండాలి. హృదయ స్థితి యదార్ధత కల్గి చురుకుగా దేవుని సేవలో సహకరించే వారిగా నుండాలి. దేవుని చిత్తానికి లోబడి, వినయము కల్గి, దేవుని ప్రేమించే వారిని ప్రేమించాలి. పరిస్థితులు అధిగమించి ప్రతి సమయంలో సహాయ పడుటకు సంసిద్ధులుగా నిలవాలి.

2. *Be Counnsellers:-* ప్రార్ధనలో పోరాడేవారిగా నుండాలి గాని ఉచిత సలహాలివ్వరాదు. విమర్శించే వారిగా గాక, అలసిన చేతులను, మోకాళ్ళను బలపర్చే వారిగా నుండాలి. ప్రతి పరిస్థితి గమనించే వారిగా నుండి ఉన్న స్థితినే అంగీకరించి చేయూతనివ్వాలి.

3. *Comppassionate heart :-* ఇతరుల అవసరాలపట్ల సానుభూతి, దయ గలవారై యుండాలి. ఏకమనస్సు గలవారై యుండాలి. విబేధాలుండరాదు. ప్రతిఫలము కోరకయే సహాయము చేయాలి. అనగా షరతులు లేని ప్రేమ, స్వార్ధం లేని సేవ అందించాలి.

4. *Be Faith full :-* నమ్మకంగా భారంతో వారి సమస్యల పరిష్కారం కొరకు విజ్ఞాపనా పరులు కావాలి. ఇద్దరు ఏకీభవించి చేయు ప్రార్ధనలలో క్రీస్తు ఉంటారు. మూడు పేటల త్రాడు చాలా బలంగా కల్గినట్లు కలిసి ప్రార్ధిస్తే కలదు జయము.

25. ఇశ్రాయేలీయులు అమాలేకీయులతో చేసిన యుద్ధ సమయంలో వారి విజయానికి కారణము యెహెూషువా మిలటరీ జీనియస్‌గా నాయకత్వం కాదు, ఆర్మీ బలము కాదు. గాని కేవలము అహరోను హూరులు మోషే చేతులను బలపర్చి కర్రను దేవుని వైపు చూపుటవలనని అందరూ గ్రహించాలి. జీవిత యుద్ధాలలో జయాపజయాలకు కీలకస్థానము ప్రార్ధనా స్థలమేనని నమ్మాలి.

26. ఆత్మీయ విజయాలు పొందాలంటే ఆ సంఘ కాపరి ప్రసంగాల నేర్పు కాదు. తలాంతులు ప్రతిభకాదు, వచ్చే జనాల సంఖ్య కాదు, గాని దేవుని దృష్టిలో కేవలము ప్రార్ధనా బలమే మూలాధారము కాగలదు. బహిరంగ సాక్ష్యాల ద్వారా విజయము రాదుగాని దేవుని రాజ్య వ్యాప్తి కొరకు శ్రమించి ప్రార్ధించే విశ్వాసులు మోకాళ్ళపై గడిపిన విలువైన సమయాలు కారణం కాగలవు. అచంచల విశ్వాసంతో చేసే ప్రార్ధనలకు బహిరంగ జవాబులు, రహస్య స్థలాలలో చేసిన రహస్య కన్నీటి ప్రార్ధనలు, వాగ్ధానాలు ఆధారమే కారణము.

27. లూకా 18:1 ఆధారంగా విసుగక నిత్యము ప్రార్ధించుట అవసరమని గమనించాలి. సైతాను విశ్వాసికి నిరుత్సాహాన్ని కల్గిస్తాడు. సమస్యను పెద్దదిగా చూపించి భయాన్ని కల్గిస్తాడు. అట్టి సమయాల్లో మోషే చేతులను బలపరచిన అహరోను హూరులు మనకు అవసరం. దేవుడు మోషేను బలపర్చుటకు వారిని కొండ ఎక్కించాడు.

28. దేవుని సేవించుటకు, ఇతరులకు సహకరించుటకు మనకున్న విభిన్న తలాంతులు, సమర్ధలతో పాటు మన ప్రార్ధన అవరము అన్ని ఆశీర్వాదాలకు మూలము ప్రభువే.

క్రీస్తు నెత్సమనేలో ప్రార్థించుటకు సన్నిహితుల ప్రార్ధన కోరాడు. శిష్యులు నిద్రమత్తులయ్యారు. మెళకువగా నుండి ప్రార్థించండని పదే పదే హెచ్చరికలను విశ్వాసి పాటించాలి.

29. ప్రార్ధనా లేమి ఉజ్జీవము ఆలస్యమగుటకు ప్రధానకారణము నిర్లక్ష్య భావము. స్నేహితుల ప్రశంసలకు మురిసిపోతూ ప్రార్ధనకు సమయమివ్వనందున పాపులు అయోమయముతో, కలవరముతో, వ్యాకులతలతో, ఆత్మీయ అనాధలుగా మిగిలిపోతున్నారు.

30. ఆసక్తితో పెనుగులాడి పట్టుదలతో ప్రార్థించుటకు వెనుకంజ వేస్తూ భయంతో యేసునామములో ప్రార్థించలేక పోవుట, దేవునికి చెందవలసిన మహిమను కాక స్వంతముగా ఘనత కోరుట వల్ల ఉజ్జీవము శూన్యమగుచున్నది.

31. అయ్యో, ప్రార్థించలేక పోతే నాకుశ్రమ అనే భావంతో విలపించే వారికై దేవుడు కనిపెట్టుచున్నాడు. ఆత్మీయ జ్వాలలు రగిలించే ప్రసంగాలు చేయు దైవజనులు ప్రార్ధన ద్వారా సిద్ధపడాలి.

32. ప్రార్ధన చేయు పద్ధతులు తెలుసుకొని వాక్యమును గూర్చి జ్ఞానము గలవారుండవచ్చు గాని వాక్యమైయున్న దేవునితో ప్రార్ధన ద్వారా దైవసన్నిధి ఆశించి ఎరిగిన వారు కావాలని ప్రభువు కోరుచున్నారు.

అగ్ని, అగ్నిని రగిలించగలదు. ప్రార్ధన క్షీణించుటచే ఉజ్జీవము ఆలస్యమగును. శక్తివంతంగా ప్రార్థించే ప్రార్ధనా యోధులు సాధించిన గొప్ప విజయాలు నాటి నుండి నేటివరకు విశ్వాసముతో నిండిన కన్నీటి ప్రార్ధనలతో, పట్టుదల గలదైనందున అనేక విశ్వాసులకు మార్గదర్శకంగా నిలిచి సత్ఫలితాలనందించుచు దేవుని మహిమపర్చుట గమనించగలము.

33. క్రమము పాటించి చేసిన బలమైన ప్రార్ధనలు అగ్ని బలాన్ని ఆపివేసాయి.

**ఉదా:-** దానియేలు గ్రంథములో యువకుల సాహసం ఆదర్శంగా నిలిచాయి.

34. అరాచకత్వంతో చెలరేగిన శత్రువుల ఆగడాలను అణచివేసిన ఏలియా వంటి ప్రార్థనా పరుల ప్రార్థన బహుబలము గలదై యున్నది.
**ఉదా:–** జెజిబెల్ రాణిని అద:పాతాన్ని చూచే స్థితి కల్గించింది.

35. ప్రకృతి శక్తులను శాంతింపజేసింది.
**ఉదా:–** క్రీస్తు తుఫానులను అణిచివేసారు.

36. యుద్ధాలలో ఊరక నిలిచి చూచి విజయాలను సాధించింది.
**ఉదా:–** మోషే, యెహొూషువా, యెహోషువా జీవితాలు ఆదర్శం.

37. ఏలియా ప్రార్థన శక్తిగలది. అది విగ్రహారాధికుల నాశనమునకు కాదు, గాని దేవుని మహిమ, ఆయన శక్తిని బయలు పర్చాలనే రోషము, పట్టుదల గలది. గనుక అగ్ని కోసం ప్రార్థిస్తే దేవుడు నీళ్ళు నింపమన్నారు. అద్భుతంగా దహించి దేవుడు ఘనపర్చబడు అద్భుతము జరిగింది. నేటి ఏలియాలు ఎక్కడ? అని దేవుడు ప్రశ్నిస్తున్నారని విశ్వాసి గ్రహించాలి.

38. కన్నీటి ప్రార్థన విలువైనది. అయ్యో, నాతల జలమయమగు గాక అని యిర్మియా రోదించాడు. కన్నీటి ప్రార్థన వేదాంత కళాశాలలో బోధించరు. పరిశుద్ధాత్మ మాత్రమే ఉచ్చరింప శక్యము గాని మూల్గులతో ప్రార్థించుట నేర్పిస్తారు. ఎవరు వినలేని నిట్టూర్పులను దేవుడు వింటాడు. మన పాపాల్ని పన్నీరు చిలకరించి సరిపెట్టుకొనే సులభ పద్ధతినుపయోగించరాదు.

39. పరిశుద్ధాత్మ యొక్క అతి దివ్యమైన వస్త్రాలు ప్రార్థన అనే మగ్గంపై నేయబడతాయి. క్రీస్తు పొందిన బాధలు, నిందలు ధ్యానించే వారెదుర్కొనే శ్రమలనేది విజేయులుగా నింపబడతారు. ప్రసవ వేదన గల ప్రార్థనలు, ఆసక్తితో చేయు విజ్ఞాపనలే అద్దకము రంగులుగా మారి వింత అందాల నందిస్తాయి. అట్టి వస్త్రాలు కావాలని కోరే విశ్వాసులుగా నిలుస్తారా? నీవట్టి విశ్వాసివిగా ప్రార్థించుచున్నావా?

40. ప్రార్థన పరిస్థితులను మార్చును. అది మనుష్యులనే మార్చగలదు. ఒక క్రొవ్వొత్తి పదివేల క్రొవ్వొత్తులను వెలిగించగలదు. ప్రార్థనకు రహస్య ఆయుధము, రహస్య ప్రార్థనయే. దేవుని పవిత్ర ప్రేమతో మండే హృదయాలు, పెల్లుబికుచున్న ప్రార్థన చేయు పెదవులు. కన్నీరు నిండిన కండ్లు ప్రతి వ్యక్తికి అత్యవసరముగా నుండాలన్న గ్రహింపు కావాలి.

# క్రైస్తవ దాతృత్వం

| | | |
|---|---|---|
| 1. | పేదలకు సహాయం చేయాలి | ద్వితి 15:11 |
| 2. | పరదేశులకు సహాయం చేయాలి | లేవి 25:35 |
| 3. | శ్రమలో వున్నవారికి సహాయం చేయాలి | లూకా 10:12-18 |
| 4. | పనివారికి సహాయం చేయాలి | ద్వితి 15:12-18 |
| 5. | అందరికి సహాయం చేయాలి | గలతీ 6:10 |
| 6. | దేవుని బిడ్డలకు సహాయం చేయాలి | 2 కొరింథీ 8:1-9,12 |
| 7. | దాతృత్వం మన విశ్వాసాన్ని రుజువు చేస్తుంది | యాకోబు 2:14-16 |
| 8. | నిజ ధనాన్ని సమకూరుస్తుంది | లూకా 12:33 |
| 9. | క్రీస్తును అనుసరించుటకు సాదృశ్యం | 2 కొరింథీ 8:9 |
| 10. | దైవ రాజ్యం పెంపొందిస్తుంది | ఫిలిప్పీ 4:14-18 |
| 11. | దాతృత్వాన్ని దేవుడు జ్ఞాపకం పెట్టుకొనును | సామెతలు 3:9,10 |
| 12. | దేవుడు దాన్ని సమృద్ధిగా దీవించును | సామెతలు 11:24-27 |
| 13. | దాతృత్వం బంధకముల నుండి విడుదల ఇచ్చును | కీర్తనలు 27:25,26 |
| 14. | దాతృత్వం కలిమి అనుగ్రహించును | కీర్తనలు 112:5-9 |
| 15. | దాతృత్వం బహుమానం సమకూర్చును | మత్తయి 25:40 |
| 16. | దాతృత్వం ఇతరులను ప్రేరేపించును | 2 కొరింథీ 9:2 |

# పరిశుద్ధ బైబిలు అంశదీపిక

## A. దేవుని సహాయం

| | |
|---|---|
| 1. యుద్ధములో సహాయం | 2 దినవృత్తాంతములు 20:5-15 |
| 2. కష్టంలో సహాయం | కీర్తనలు 50:15 |
| 3. క్లిష్టపరిస్థితిలో సహాయం | లూకా 21:14-15 |
| 4. ప్రార్ధనలో సహాయం | రోమా 8:16-27 |
| 5. సాక్ష్యంలో సహాయం | 2 తిమోతి 4:17 |
| 6. నడిపింపులో సహాయం | యాకోబు 1:5-8 |

## B. దేవుని సహాయం వచ్చు మార్గము

| | | |
|---|---|---|
| 1. | విశ్వాసి ఆంతర్యం ద్వారా వస్తుంది | ఫిలిప్పీ 2:13/హెబ్రి 13:21 |
| 2. | దేవుని ద్వారా వస్తుంది | కీర్తనలు 46:4-5 |

3. క్రీస్తు ద్వారా వస్తుంది ఫిలిప్పీ 4:13
4. పరిశుద్ధాత్మ ద్వారా వస్తుంది జకర్యా 4:6
5. దేవుని వాక్యం ద్వారా వస్తుంది 1 థెస్స 2:13
6. కృప ద్వారా వస్తుంది 1 కొరింథీ 15:10
7. ప్రార్ధన ద్వారా వస్తుంది యాకోబు 5:15-18
8. నమ్మకం ద్వారా వస్తుంది కీర్తనలు 37:3-7
9. దేవుని చిత్తం ద్వారా వస్తుంది రోమా 8:28

**C. సాంగత్యం**

**విశ్వాసుల సాంగత్యాన్ని భంగపరిచేవి**

1. పాపం అ.పో. 5:1-11
2. కలహాలు అ.పో. 6:1-6
3. విబేధాలు అ.పో. 15:36-40
4. స్వార్ధం 3 యోహాను 9-11
5. ఆశ మత్తయి 18:19,20
6. తప్పులు 2 యోహాను 7-11
7. పక్షపాతం యాకోబు 2:1-5

**విశ్వాసుల సాంగత్యాన్ని బలపరిచేవి**

1. ఏక విశ్వాసం ద్వారా అ.పో. 2:42-47
2. సహాయపడుట ద్వారా గలతి 6:1-5
3. ఒకరికొకరు ప్రార్థించుట ద్వారా మత్తయి 18:19-20
4. పరస్పర అప్రమత్తత ద్వారా నెహెమ్యా 4:1-23
5. సామూహిక స్తుతి ద్వారా అ.పో. 4:23-33

**భార్యాభర్తల గురించి బైబిల్ ఏమి చెబుతుంది**

**భార్యా ఏమి చేయాలి? ఎలా ఉండాలి?**

1. భర్తకు లోబడాలి/ విధేయురాలిగా ఉండాలి. (ఎఫెసీ 5:22,24; కొలస్సీ 3:18; 1పేతురు 3:5,6)
2. భర్తని ఘనపరచాలి (1 పేతురు 3:5,6)
3. భర్తకు భయపడాలి/గౌరవించాలి (ఎఫెసీ 5:33)
4. సత్ప్రవర్తన కలిగి వుండాలి (1 పేతురు 3:1-6, తీతు 2:5)

5. ఇంటిని గూర్చి ప్రత్యేక శ్రద్ధ వుండాలి (తీతు 2:5; సామె 31:15-27)
6. జ్ఞానం, పవిత్రత కలిగిన ఇల్లాలిగా వుండాలి (తీతు 2:5; సామె 14:1)
7. నిరాడంబరమైన వస్త్రధారణ కలిగి అంతరంగ సౌందర్యం వుండాలి (1 పేతురు 3:3,4; 1 తిమోతి 2:9,10)
8. భర్తను సంతోషపరచాలి (1 కొరింథీ 7:34)
9. భర్తకు కట్టుబడి వుండాలి (1 కొరింథీ 7:39)
10. భర్తను విడిచిపెట్టకూడదు (1 కొరింథీ 7:9)
11. భర్తకు సహాయకురాలిగా వుండాలి (ఆది 2:18-20; 1 కొరింథీ 11:9)
12. అతిథి సత్కారం చేయాలి (1 తిమోతి 5:10)
13. భర్తకు మహిమగా వుండాలి (1 కొరింథీ 11:7)
14. భర్తతోనే వుండాలి (ఆది 3:12)
15. భర్తపై వాంఛ కలిగివుండాలి (ఆది 3:16)
16. భర్తతో చేసిన నిబంధనకు లోబడాలి (మలాకీ 2:14; రూతు 1:16)
17. భర్త నుండి నేర్చుకోవాలి (1కొరింథీ 14:34,35; 1తిమోతి 2:9-15)
18. పిల్లలను కనాలి (1 తిమోతి 5:14)
19. గృహ పరిపాలన చేయాలి (1 తిమోతి 5:14)
20. భర్తకు నింద రాకుండా చూడాలి (1 తిమోతి 5:14)
21. ఇతర స్త్రీలకు మాదిరిగా వుండాలి (1 తిమోతి 2:9-15)
22. అణుకువ, స్వస్థబుద్ధి కలిగివుండాలి (1 తిమోతి 2:9-15)
23. వివేకము కలిగివుండాలి (సామెతలు 11:22)
24. భర్తకు మేలుచేయాలి గానీ కీడు చేయకూడదు(సామెతలు 18:22; 31:12)
25. గయ్యాళిగా వుండకూడదు (సామెతలు 21:9,19)
26. భర్తకు తనపై నమ్మకముంచులాగా వుండాలి (సామెతలు 31:11)
27. భర్త లాభప్రాప్తికి వెలితి రాకుండా చూడాలి (సామెతలు 31:11)
28. పని చేయాలి (సామెతలు 31:13,17)
29. భోజనం సిద్ధపరచాలి (సామెతలు 31:15)
30. ద్రవ్యము కూడబెట్టాలి (సామెతలు 31:16)

31. అనుభవ పూర్వకంగా తెలుసుకోవాలి (సామెతలు 31:8)
32. భర్తను మంచి నాయకునిగా చేయాలి (సామెతలు 31:23)
33. భవిష్యత్తును గూర్చి నిర్భయముగా ఉండాలి (సామెతలు 31:25)
34. ఉపదేశకురాలిగా ఉండాలి (సామెతలు 31:26)
35. భర్తతో పొగడబడాలి (సామెతలు 31:29)
36. అందరి చేత కీర్తించబడాలి (సామెతలు 31:31)

## భర్త ఏమి చేయాలి? ఎలా ఉండాలి?

1. భార్యను ప్రేమించాలి (ఎఫెసీ 5:25)
2. భార్య బలహీనతలను గ్రహించాలి (1 పే 3:7)
3. భార్యని పోషించాలి (1తిమోతి 5:8; ఎఫెసీ 5:30)
4. భార్యకు దాంపత్య హక్కులు ఇవ్వాలి (1 కొరింథీ 7:3; ఎఫెసీ 5:31)
5. భార్యని సంరక్షించాలి (ఎఫెసీ 5:28,29)
6. భార్యకి శిరస్సుగా వుండాలి (ఆది 2:22; 1 కొరింథీ 11:3)
7. భార్యని ప్రశంసించాలి (సామెతలు 31:28)
8. భార్య కొరకు అర్పించుకోవాలి (ఎఫెసీ 5:27)
9. భార్యను సంతోషపెట్టాలి (సామెతలు 5:18; ప్రసంగి 9:9; ద్వితీ 24:5;1 కొరింథీ 7:33)
10. భార్యని సన్మానించాలి/గౌరవించాలి (1 పేతురు 3:7)
11. భార్య ప్రేమలో పరవశించాలి (సామెత 5:19)
12. భార్యతో మృదువుగా మాట్లాడాలి (పరమ 2:10-14; హోషేయ 2:14)
13. మంచి పరిపాలకుడుగా వుండాలి (ఆది 4:16)
14. భార్యకు నేర్పించాలి (1 కొరింథీ 14:34,35)
15. భార్య వలన విశ్వాసఘాతకులుగా మారకూడదు (మలాకీ 2:14,15)
16. భార్యతో ఏకశరీరమవ్వాలి/హత్తుకోవాలి (ఎఫెసీ 5:31)
17. భార్య కొరకు ప్రార్థన చేయాలి (లూకా 1:13)
18. భార్య పట్ల కటువుగా వుండకూడదు (కొలస్సీ 3:19)

# సూక్తులు - హితోక్తులు - మహితోక్తులు

1. మనము చేయగలిగినది మనము చేసినప్పుడు మనము చేయలేనిది దేవుడు చేస్తాడు.
2. దేవుని సన్నిది మనకు పెన్నిధి. అది ఆదరణ నిస్తుంది.
3. పరీక్షలు బాధతో కూడిన మబ్బులుగా కన్పిస్తాయి గాని అదే దీవెన జల్లులను కురిపిస్తాయి.
4. మరణమనేది కాలములో చివరి ఘట్టమైనను, నిత్యత్వంలో అది ప్రారంభం మొదటి అధ్యాయము.
5. యేసుతో ఏకాంతముగా గడిపే వ్యక్తికి ఒంటరితనము తెలియదు. ఇమ్మానుయేలుగా తోడుంటాడు.
6. దేవుడు ఒక వ్యక్తిని ముక్కలుగా నలుగగొట్టి విరగ్గొడితేనే గానీ ఏ గొప్ప పనికీ వాడుకొనలేడు.
7. ఒక మంచి మాదిరి మంచి సలహా కన్నా ఎక్కువ విలువైనది.
8. క్రీస్తు నందు విశ్వాసమే పరలోక స్థానానికి నిర్భయము నిస్తుంది.
9. అపాయము నీకెంత దగ్గరగా ఉన్నప్పటికీ నీ దేవుడు నీకు మరింత సమీపంగా ఉన్నాడని ఎన్నడూ మరువరాదు.
10. వేయి ప్రసంగాల కంటే మాదిరి ఎక్కువ శక్తిగలది.
11. భక్తి అనేది భవిష్యత్తుకు చెందింది కాదు. వర్తమానానికి సంబంధించింది.
12. నీతి అంటే నిష్కళంకమైన దైవభక్తి. అది ఆధ్యాత్మిక సంపద.
13. దేవుడు ఒక మనిషిని ఎన్నుకున్నప్పుడు అతన్ని తుఫానులో నిలబెడతాడు.
14. నీ చింతలు దేవుని హస్తాలలో ఉంచినప్పుడు తన శాంతిని మన హృదయాలలో ఉంచుతాడు.
15. క్రీస్తును వెంబడించే వారు ఇతరులను సరైన మార్గంలో నడిపిస్తారు.
16. శ్రమలు విశ్వాసికి కనబడని ఆశీర్వాదాలు.
17. అపజయం, కాలు జారినంత మాత్రాలన రాదు. మెదడు బోల్తా కొట్టిందన్న మాట.
18. విశ్వాస జీవితం అంటే ఫలితాలు పాటింపక పోవడం కాదు, అడ్డంకులు అధిగమించడం.
19. నీకు లేని బలహీనతలు యితరులలో కొండంతగా అగపడతాయి.
20. రేపు అనే రోజు తీరికి లేకుండా పనిచేద్దామనుకుంటాడు సోమరి.

21. పుట్టినపుడు తల ముందొస్తుంది. చనిపోయినపుడు కాళ్ళు ముందు వెళ్తాయి. తతిమ్మా కాలమంతా కాళ్ళు కింద వుండాలి. తల పైకి వుండాలి.
22. పడవకి తెరచాప ఎంత బరువో, పిట్టకి రెక్క ఎంత బరువో, విశ్వాసికి సిలువ అంతే బరువు.
23. ముసలి తనంలో పిల్లలు ఎంతో ఆదరణ, త్వరగా ముసలి వారవడానికి కారణం కూడా వారే !
24. దేవుడొకణ్ణి లోతు నీళ్ళలోనికి తీసుకెళ్ళడం అతణ్ణి ముంచెయ్యడానికి కాదు; ఈత నేర్పించడానికి.
25. ఎప్పుడూ సత్యం చెప్పేవానికి ఓ సుఖం ఉంది. చెప్పిందల్లా జ్ఞాపకం చెట్టుకోనక్కరలేదు.
26. నీ పనిని దీవించమని దేవుణ్ణి ప్రార్థించు. ఆ పని కూడా ఆయన్నే చేసి పెట్టమని ఎప్పుడూ అడగొద్దు.
27. తిన్నని బాటపై ఎవరు తప్పిపోలేరు.
28. దేవుడు కోరేది ఆత్మ సంబంధమైన ఫలాలే గాని మతసంబంధమైన పిక్కులు కావు.
29. నిష్కపటమైన మనసాక్షికన్నా హాయిగా నిద్రబుచ్చగల మంచి మందు లేదు.
30. పోగొట్టుకొన్న సౌశీల్యాన్ని తిరిగి సంపాదించడం కన్నా, ఉన్న సౌశీల్యాన్ని కాపాడుకోవడం తేలిక.
31. మనలో చాలా మందిమి అనుమానాల్ని నమ్ముతాం, నమ్మకాల్ని అనుమానిస్తాం.
32. మేకులతో గుచ్చబడిన యేసు హస్తాలు ప్రేమపూరితమైన దేవుని హృదయాన్ని బయలు పరుస్తాయి.
33. ప్రేమ క్రైస్తవ విశ్వాసి గుర్తింపు పత్రము.
34. నీవు దేవుని ప్రేమించుచున్నావనుటకు ఒక నిదర్శనము నీ పొరుగువాని యందు ప్రేమ చూపుటయే.
35. తమ తోడి సహోదరులతో వైరమాడే క్రైస్తవులు తమ పరలోకపు తండ్రితో సమాధానముగా ఉండలేరు.
36. దేవుడు మనలో ప్రతి ఒక్కరిని ఈ ప్రపంచంలో ప్రేమించుటకు మనమొక్కరమే ఉన్నట్లు ప్రేమిస్తాడు.
37. దేవుని కొరకు మండే హృదయం కన్నా ఈ లోకంలో బలీయమైన ఆయుధం మరొకటి లేదు.

38. నీవు క్రీస్తు న్యాయపీఠం ఎదుట నిలిచినప్పుడు ఏ విధంగా జీవించియుంటే బాగుండేదని నీవు తలుస్తావో ఆ విధంగా ప్రతి నిమిషము జీవించు.
39. దేవునితో నడిచే వ్యక్తి లోకంలో అడుగులు కలిపి నడువలేడు.
40. విధి నిర్వహణ మన వంతు. ఫలితాలు దేవుని వంతు.
41. సాఫల్యానికి చతుస్సూత్రాలు : 1. ఏ కార్యాన్నయినా ఫలాపేక్షతో నిర్దేశించుకొనుము. 2. ప్రార్ధనా పూర్వకంగా సిద్ధపడుము. 3. ప్రయత్నపూర్వకంగా పూనుకొమ్ము. 4. పట్టుదలతో సాధింపుము.
42. తప్పుచేయుటే విచారకరం, చేసిన తప్పును సమర్థించుకోవడం అవమానకరం.
43. సౌశీల్యమునకు ప్రత్యామ్నాయములేదు. అవసరమైతే మేధస్సునైనా కొనవచ్చేనేమో కాని శీలాన్ని మాత్రం కాదు.
44. ఒకడు తన పనికోసం పొందే అసలైన బహుమతి అతని జీతం కాదు; దాని వలన అతడు పొందిన పరివర్తనయే నిజమైన ప్రతిఫలము.
45. నీ అనుభూతులలో ఆనందరకరమైన వాటినే యితరులతో పంచుకో. హితవు గాని అనుభూతుల్ని నీలోదాచుకో. వీలైతే వాటిని వదులుకో.
46. క్షమాపణ అంటే తప్పుచేసిన వానిని మన్నించి, చేసిన తప్పును మరచిపోవుట. దేవునితో సత్సంబంధాలు కలవానికి మనుష్యులతో కూడా సన్నిహిత సంబంధాలు వుంటాయి.
47. శ్రమలు మనల్ని నాశనం చేయవచ్చు లేక బాగు చేయవచ్చు గాని నిర్ణయం మనది.
48. ప్రతికూల పరిస్థితులే సత్యమును తెలుసుకొనుటకు మొదటి మార్గం.
49. సమస్యలను అంగీకరించడమే వాటిని జయించుటకు మొదటి మెట్టు.
50. నైతిక విలువలు పోగొట్టుకుంటే, మనలో క్రీస్తు స్వారూప్యమే తొలగిపోతుంది.
51. ఆశయాలను నిచ్చెనను ఎక్కుటకు ప్రతి ఒక్కరు ప్రతి దినం కొంత సమయం ఆలోచించాలి.
52. అసాధ్యములన్నవి నీవు చేపట్టనంతవరకు దేవుని వనరులు తెలుసుకోలేవు !
53. తాబేలును గమనించండి. అది మెడ బయట పెట్టినప్పుడే అడుగు ముందుకు వేయగలదు.
54. మనం ఎంత పైకి ఎక్కినా సంతృప్తి దొరకదు ! శాశ్వతమైన సంతృప్తి దేవునిలోనే దొరుకుతుంది.

55. గొప్పవారి ఘనతను, దాన్ని సాధించుటకు వారు అవలంభించిన పద్ధతులను బట్టే గుర్తించాలి.
56. కోపాన్ని అదుపులో పెట్టుకోనివాడు, సంరక్షణలేని పట్టణం లాంటివాడు.
57. అగ్ని నీళ్ళతో ఆర్పివేయబడినట్లు, కోపాన్ని ఒక చల్లని మాటతో ఆర్పివేయవచ్చు !
58. విషమించిన పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా వుంటేనే, నీ కోపాన్ని చూపించు !
59. బాణాలు శరీరాన్ని దూసుకొన్నట్లు, కఠిన మాటలు మనస్సును దూసుకొంటాయి.
60. నీ ప్రత్యుత్తరాన్ని ఆలస్యం చేయడమే, కోపానికి అన్నిటికన్నా గొప్ప పరిష్కారం !
61. చింత రేపటి దు:ఖాన్ని తొలగించదు. ఈ రోజు శక్తిని మింగివేస్తుంది !
62. దేవుని వాక్యంలోని మాధుర్యాన్ని చవిగొన్న వానికి ఈ లోక భోగాలు మహా చేదు అనిపిస్తాయి.
63. లోకమంతటినీ యేసు దగ్గరికి తేలేము గాని లోకులందరి యొద్దకు యేసుని తీసుకొని వెళ్ళగలము.
64. హృదయ పూర్వకంగా కాని మాటలతో చేసిన ప్రార్ధన కన్నా మాటలు లేని హృదయంతో చేసిన ప్రార్ధన ఫలదాయకమౌతుంది.
65. అనేక ప్రసంగ వేదికల నుండి నేడు వెలువడే ప్రసంగాలు వినడం అంటే సాతానుకు యెంతో సరదా.
66. నీ అనుమానాలు పోవాలంటే ముందు నీ పాపాలు విడిచిపెట్టు.
67. నాస్తికుని తర్కంలో నిరీక్షణ లేదు. వేషధారి నిరీక్షణకు కారణం లేదు. క్రైస్తవ విశ్వాసి విజ్ఞానంలో నిరీక్షణ వుంది. అతని నిరీక్షణకు కారణం వుంది.
68. సుఖమనేది చుట్టములాగా వచ్చి, సంరక్షకుని లాగ నటించి చివరికి మనల్ని బానిసలుగా చేసేసుకుంటుంది.
69. ఒకడు దేవుడి నుండి ఎంత దూరంగా పారిపోతాడో సాతానుకు అంత దగ్గర్లో వుంటాడు.
70. నీ జీవితాన్ని వెల్గుతూవున్న దీపంలాగ నీవు వుంచగల్గితే, అందరికీ వెలుగు ప్రసరించేలాగా దాన్ని యెక్కడ వుంచాలో దేవుడికి తెలుసు.
71. స్వార్ధపరమైన క్రైస్తవ సంఘం అనే చవిటినేలపై వసంతకాలంలో సహితం పరిశుద్ధాత్మ కృపావరాలనే పువ్వులు యెప్పుడూ పూయవు.

72. కోపంతో ఎగిరినవాడు భయంకరంగా క్రిందపడతాడు !
73. కోపిష్టి గ్రహింపు వచ్చాక తనపైనే కోపగించుకొంటాడు !
74. మౌనమే కోపానికి మంచి జవాబు !
75. కోపంతో పడకకు వెళ్ళేవాడు సైతానును ప్రక్కన పడుకోపెట్టుకొంటాడు !
76. దేవుడు, బైబిలు లేకుండా లోకాన్ని పరిపాలించడం అసాధ్యం !
77. బైబిలు పఠించడం అంటే ఆత్మలో బలపడి, విశ్వాసంలో నూతనపర్చబడ్డం !
78. నిన్ను గూర్చి గొప్ప చెప్పుకోవాలంటే, నిన్ను గూర్చి ఎన్నడు గొప్ప చెప్పుకోకు !
79. నీ కోర్కెలకన్నా దేవుని చిత్తము ఎక్కువ ప్రాముఖ్యమైనదని నీవు అంగీకరించినచో శాంతి అంటే యేంటో నీకు తెలుస్తుంది.
80. పాపములో పశ్చాత్తాపము పుట్టదు, ప్రార్ధన బ్రతుకదు, దేవుని వాక్యం తరించదు.
81. దేవుడు ప్రార్ధనను ఆదేశింపజేస్తాడు, ఆలకిస్తాడు, అనుగ్రహిస్తాడు. మోకరించటమే మన పని.
82. దేవుడనుగ్రహించు ఐశ్వర్యం, ఔదార్యంలో ప్రవహింపకపోతే ముష్టి బ్రతుకుతో ముగిస్తుంది.
83. లోకాన్ని వెంటబెట్టుకొని జీవించేవాడు క్రీస్తును అంటిపెట్టుకొని జీవించలేడు.
84. అసలు సౌందర్యం ఆంతర్యంలో వుంటుంది. బయట కనబడేది అప్పుతెచ్చుకున్న అందం.
85. క్రీస్తు అనుగ్రహించు రక్షణ అంటే నరకం తప్పించుకోవడం కాదు, పరలోకాన్ని యిక్కడే అనుభవించడం.
86. ఆధ్యాత్మిక క్రమశిక్షణ లేనివారు కళ్లెం లేని గుర్రము ఒక్కటే.
87. అలవాటు దారం లాంటిది. దానితో పేనిన తాడును తెంపడం దాదాపు అసాధ్యం.
88. విద్యలన్నీ అడుగునుండి నేర్వడమే మంచిది – ఈత తప్ప
89. ప్రార్ధన అంటే దేవునికి పనులు బెతలాయించడం కాదు.
90. జ్ఞానమును వెదకుట పురుషలక్షణం, అనుగ్రహించుట దేవుని కృప.
91. ప్రార్ధన, పవిత్ర జీవితము విడదీయలేని జంట. ప్రార్ధనలో ఏదెను తోట తాళపు చెవి లభిస్తుంది. పరిశుద్ధత అలవడుతుంది.
92. ప్రార్ధనలో నీతి సూర్యుడు ఆరోగ్యమునుగ్రహించు రెక్కలతో ప్రార్ధనా పరుని జీవితంలో ప్రకాశించును.

93. ప్రభువు నేర్పిన ప్రార్ధన, ప్రార్ధనల్లో ఆణిముత్యం.
94. జీవితంలో "నిన్నటి రోజులన్నీ" రేపటి రోజులకు తల్లులు.
95. స్వార్ధం కోసమే బ్రతకడం బహు దయనీయం. చివరకు రక్షణార్ధమైనా సరే.
96. దేవడు శ్రమలు పంపేది మనలను పడకొట్టడానికి కాదు గాని ఫలింపజేయడానికే!
97. సిలువను యీడ్చుకొని వెళ్ళడం కన్నా మోసుకొని వెళ్ళడం సుళువు.
98. తుపాకి కన్నా నోటితో చాలా మందిని సంహరిస్తాం.
99. క్రీస్తును అనుసరించని క్రైస్తవుడంటే సాతానుకు బహుప్రియం.
100. చేతనైనంత మట్టుకు బైబిలును జ్ఞానంతో అర్ధం చేసుకో; మిగిలిన వాటిని విశ్వాసంతో అంగీకరించు.
101. చాలామంది మద్దెల లాంటివారు. ఎక్కువ శబ్ధం చేయగలరు గాని లోన అంతా ఖాళీయే !
102 యేసుక్రీస్తు ఆధిపత్యంలో ఉండడమే నిజమైన స్వేచ్ఛ!
103 మనం ఎంతకాలం జీవించామన్నది కాదు. ఎంత సారవంతంగా జీవించామన్నదే ప్రాముఖ్యం!
104. దేవుడు ప్రతికూల తుఫానుల్లో నుండి, ఆశీర్వాద జల్లులు కురిపిస్తాడు.
105. మన ప్రార్ధనలు వినుటకు దేవుడు ఎప్పుడు అలసిపోడు.
106. సంతృప్తి అను భూమిలో నిజమైన సంతోషం ప్రజ్వరిల్లుతుంది.
107. మనం దేవుని హస్తాన్ని చూడలేని సమయాల్లో, ఆయన హృదయాన్ని నమ్ముకోవచ్చు.
108. ప్రార్ధనలో కృతజ్ఞత వ్యక్తం చేసినప్పుడు, హృదయ భారం తొలగిపోతుంది.
109. విశ్వాసం ప్రారంభమయిన మరుక్షణమే చింత అంతం అవుతుంది.
110. కోపాన్ని జయించినవాడు, గొప్ప శత్రువును జయించిన వాడవుతాడు.
111. బైబిలు గ్రంథకర్తను నమ్మినపుడే, మనం బైబిలును నమ్మగలం!
112. సైతాను వాడే ఆయుధాల్లో నిరుత్సాహం ఎంతో శక్తివంతమైనది.
113. మనం క్రీస్తుతో ఎంత సమయం గడుపుతామో, అంత మట్టుకు ఆయనలాగా తయారవుతాం.
114. మన జీవితాలు దేవుని బహుమానం. వాటిని తిరిగి దేవునికి బహుమానాలుగా అర్పిద్దాం.
115. ధనమే సమస్తం అనుకునేవానికంటే పేదవాడు మరొకడు వుండడు!
116. దేవునితో సమాధానంగా వున్నవారే, మంచి సమాధానకర్తలుగా పనిచేయగలరు!

117. దేవడు పరిశుద్ధ బైబిలు లేకుండా లోకాన్ని న్యాయంగా పరిపాలించడం అసాధ్యం!
118. ప్రపంచంలో అతి శ్రేష్టంగా వున్నది, ఎప్పటికి వుండే పుస్తకమే క్రొత్త నిబంధన!
119. బైబిలు చదవడం అనగా విశ్వాసంతో నూతన పరచబడి, ఆత్మలో బలపడడం!
120. పిల్లలు మనల్ని సరిదిద్దకమునుపే, మనం వారిని సరిదిద్దడం మంచిది!
121. అన్నిటికన్నా ఎక్కువ విలువ క్రీస్తుకు ఇవ్వకపోతే, అసలు ఆయనకు విలువే ఇవ్వనట్టు!
122. ఒక రత్నం రుద్దబడకుండా ఎలా మెరవదో, అలాగే శ్రమలు లేకుండా మనిషి తేజరిల్లడు.
123. దేవుడు తన బిడ్డల్ని శ్రమలో, కొలిమిలో వేసినపుడు ఆ మరుక్షణమే దానిలోకి ఆయన కూడా దూకుతాడు.
124. శ్రమలన్నీ తొలగిపోవాలని అడగకు అవి తొలగిపోయిన మరుక్షణమే జీవితం కూడా ముగుస్తుంది.
125. దేవునితో సహవాసం చేసేవాడు దేవుడు తనతో రాని స్థలానికి వెళ్ళలేడు. దేవునితో పంచుకోలేని ఆనందాన్ని అపేక్షించలేడు.
126. అపజయం పొందుతామేమో అనే భయమే ఓటమికి మాతృ గర్భం.
127. నిన్న అన్నది మళ్ళీ యెప్పుడూ రాదు. రేపు అనేది ఎప్పుడూ కనబడదు. ఏం చెయ్యాలన్నా మనకున్నదల్లా నేడే.
128. శోధనలంటే సాతానును ఓడించడానికి దేవుడిచ్చే అవకాశాలు. అందుకే యేసును పరిశుద్ధాత్మ అరణ్యంలోనికి తీసుకొని వెళ్ళాడు.
129. జీవితంలో దేవుడనుగ్రహించే గొప్ప ఆశీర్వాదాల చేరువనే సాతాను దుకాణాలు వుంటాయి. జాగ్రత్త!
130. బుద్ధిమంతులు యితరుల పొరబాటులను చూచి జీవిత పాఠాలు నేర్చుకుంటారు. బుద్ధిహీనులు తమ పొరబాటుల వల్ల కూడా యేమీ నేర్చుకోలేరు.
131. ఇంకా క్రీస్తుకొరకు యేం చెయ్యగలను అని వెదకులాడే వానిని వెదక్కుంటూ దేవుని దీవెనలు ఇంకా వస్తూంటాయి.
132. యేసు ప్రభువు నిన్నే నీ కోసం చనిపోయినాడన్నట్లు యీ ఉదయమే మరణాన్ని జయించి ఆరోహణుడై వెళ్ళినాడన్నట్లు రేపే మళ్ళీ వచ్చేస్తున్నాడన్నట్లు జీవింపుము. జయ జీవితం అంటే యిదే.
133. పాపపు ఫలాలు వద్దనుకుంటే నీవు సాతాను పండ్లతోటకు దూరంగా ఉండాలి.
134. మన చింతలు ఆయనమీద వేయడం మన పని. వాటిని తీసుకొని భరించడం

ఆయన పని.

135. దేవుని వనరులు మన సమస్యలకంటే ఎంతో ఉన్నతమైనవి.

136. ఒక తండ్రి తన పిల్లలకు వదిలివేళ్ళే స్వాస్థ్యము క్రైస్తవ మాదిరి జీవితం.

137. దేవుడు మనకొక పరిచర్యను అప్పగించినప్పుడు దానిని నెరవేర్చుటకు అవసరమైన వనరులు ఆయన ఇస్తాడు.

138. రక్షణ నిశ్చయత నీవు ఎరిగిన విషయం మీద కాదుగాని నీవు ఎవరిని ఎరుగుదువో అనే దానిపైన ఆధారపడి ఉంటుంది.

139. దేవుని చిత్తానికి సంపూర్ణంగా సమర్పించుకున్న వ్యక్తి ద్వారా దేవుడెంత గొప్ప కార్యాలు చేయగలడో లోకం ఇంకా చూడవలసి ఉంది.

140. క్రీస్తులేని జీవితం తప్ప ఆశారహితమైన జీవితం మరియొకటి ఉండదు.

141. మన మాటలు వినిన దానికన్నా ప్రజలు మన బాటలు గమనిస్తారు.

142. కోటీశ్వరుల సంపదకంటే, పవిత్రుల పేదరికం వల్లే మానవలోకం యెక్కువ మేలు పొందింది.

143. యే కలహంలోనైనా సాధారణంగా తప్పు చేసిన వాడే ఎక్కువ కోపాన్ని ప్రకటిస్తాడు.

144. ముఖస్తుతి కోసం ఉబలాట పడేవానికి సబబైన సలహా చెవికెక్కదు.

145. నక్షత్రాలు ఎప్పుడూ ప్రకాశిస్తూనే ఉంటాయి గాని చీకటి పడిందాకా కన్పించవు. దేవుడు మనకనుగ్రహించే ఆశీర్వాదాల సంగతి కూడా యింతే

146. జీవిత సాశనానికి రెండే కారణాలున్నాయి. మొదటిది ఎవరిమాటా పాటించక పోవడం. రెండోది ఎవరు ఏమి చెప్పినా అలా చెయ్యడం.

147. అవివేకులకు వృద్ధాప్యం శీతాకాలం లాంటిది. జ్ఞానులకది కోతకాలం.

148. గువ్వలు, పావురాలు నోరు విప్పకుండా పాడతాయి. అందుకే కాబోలు వాటి పాటలు మూలిగినట్లుంటాయి. విశ్వాసుల్లో కూడా కొందరి పాటలు యిలాగే వుంటాయి.

149. ఒక వ్యక్తి యెలాంటివాడో తెలుసుకోవాలంటే మరియొకని గూర్చి అతన్ని అడిగిచూడు.

150. నూతన జన్మనుండి యెరూషలేముకు పోయే మార్గము సుదీర్ఘము.

151. ఒకడు అన్వేషించే విషయాల్లోనే అతని నిజరూపం కనబడుతుంది.

152. కనబడ్డ ప్రతి గడియారాన్ని బట్టి తన గడియారం దిద్దుకొనేవానికి కాలం కలిసిరాదు.

153. విజయానికి పోయే బాట యెప్పుడూ నిర్మింపబడుతూనే వుంటుంది.

154. అన్నింటి ఖరీదు యెరిగి దేని విలువను గ్రహింపనివాడు దౌర్భాగ్యుడు.

155. రక్షణ క్రైస్తవుని ప్రారంభమే కాని, ముగింపు కాదు.
156. అసూయ విషపు పాదువంటిది. అది మొలిచే తావులో ప్రేమ చచ్చిపోతుంది.
157. పేదరికము సిగ్గుపడ నక్కరలేని శ్రమానుభవము.
158. లోకంలో నిబ్బరంగా నిలబడాలంటే దైవ సన్నిధిలో మోకరించాలి!
159. ఒక ప్రసంగం పొడవుకన్నా దాని లోతు శ్రోతలకు మేలుచేస్తుంది.
160. కాలము, ప్రకృతి, సహనము ముగ్గురు మహావైద్యులు.
161. ఆయనకు లోబడడానికే దేవుడు మనల్ని పిలిచాడు. ఆయనకు సలహాలు యివ్వడానికి కాదు.
162. నీకు నీవే ఉపయోగంగా ఉండాలంటే నీ జ్ఞానం ఉపయోగించు. ఇతరులు నీకు ఉపయోగంగా ఉండాలంటే నీ హృదయాన్ని ఉపయోగించు.
163. మన తప్పులను సమర్థించుకోకుండా వుండగలిగితే, వాటి నుండి మనం ఎంతో నేర్చుకోగలం.
164. నోరు మూసుకోవడం అన్న అవకాశాన్ని ఎప్పుడు పోగొట్టుకోకు.
165. ఇతరులను విమర్శించేందుకు నీ వ్రేలు చూపక, వారికి సహాయం చేయడం కోసం నీ చేయి చాచివుంచు.
166. నిజమైన శిష్యరికం అన్న నిఘంటువులో 'వెనుకంజ వేయడం' అన్న మాటేలేదు.
167. ఒక సమస్యను పరిష్కరించుకోవలసి వచ్చినపుడు దేవునిపై భారం వేసి ముందుకు సాగాలి.
168. పరలోక ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని తన ఇహలోక లక్ష్యాలను మలచుకొనేవాడే తెలివైన వాడు.
169. బైబిలు మనకు అనుదిన ఆహారంగా ఉండాలన్నదే దేవుని ఉద్దేశ్యం. ఎప్పుడో పండగ పబ్బాలకి పనికివచ్చే పాయసంలాగా ఉండాలని కాదు.
170. క్రీస్తుకు బానిసలమై (విధేయులమై) ఉండడంలోనే అసలైన స్వాతంత్ర్యం వర్ధిల్లుతుంది.
171. ఒక వ్యక్తిని శృతిమించి ఖండించుట కంటే, మితి మీరి క్షమించడం సిలువ నీతి!
172. దేవుని ప్రేమించకుండా ఆయనకు కానుకలు యివ్వొచ్చుగాని, కానుకలు అర్పించకుండా ఆయన్ని ప్రేమించలేము !
173. రక్షణను గురించి ఉపన్యసించుటకంటే, వ్రాయుటకంటే, పాడుటకంటే, బ్రతుకులో దానిని ప్రదర్శించుటే సిసలైన సువార్త సేవ.

## సూక్తి

ఈ బాధావలయ ప్రపంచంలో, నీవిచ్చే సంతోషం ఒక గిఫ్ట్ !
ఈ బీద ప్రపంచంలో, నీ చిరునవ్వు సంపద ఒక గిఫ్ట్ !
ఈ ద్వేషపూరిత ప్రపంచంలో, నీ ప్రేమ ఒక గిఫ్ట్ !
ఈ నిరాశా లోకంలో, నీ నమ్మకమే ఒక గిఫ్ట్!
భయపడే వారికి, నీ స్పర్శ ఒక గిఫ్ట్!
పై గిఫ్ట్‌లన్నీ ఖరీదు లేనివని తెలుసుకోవడమే భగవంతుడు నీకిచ్చిన పెద్ద గిఫ్ట్!

1. నిరాశావాది గులాబీకి క్రింద ముల్లు ఉన్నందుకు విచారిస్తాడు,
   పైన లేనందుకు ఆశావాది ఆనందిస్తాడు.

## ఎంత ఘోరం!

డాక్టర్ దగ్గరకు ఒక పాత రోగి వచ్చి దీనంగా కూర్చున్నాడు. ఆ రోగిని చూసి ఆ డాక్టర్‌గారు దీనంగా ఇలా అన్నాడు.

డాక్టర్ : "చూడయ్యా, నేను నీకు మొదటగా చెడ్డవార్త చెప్పమంటావా? దుర్వార్త చెప్పమంటావా?"
రోగి : "రెండింటిలో ఏదైతేనేం, ఏదో ఒకటి చెప్పండి."
డాక్టర్ : (జాలిగా) "నువ్వు 24 గంటలు మాత్రమే బ్రతుకుతావ్!"
రోగి : (అదిరిపడి) "ఆ...... ఇంతకన్నా దుర్వార్త ఇంకేముంటుంది"
(గొల్లుమన్నాడు)
డాక్టర్ : "ఆ దుర్వార్త ఏమిటంటే .... ఈ విషయం నేను నిన్న చెప్పడం మర్చిపోయాను"
రోగి : 'ఆ........హ్"

**దుర్వార్త చెప్పకపోవడమే ఇంత ఘోరమైతే,**
**మరి సువార్త చెప్పకపోవడం మరి ఇంకెంత ఘోరం!**

**'ఆత్మ విమర్శ'** – మనలో మనం చూసుకునేది.
**'వ్యక్తిత్వం'** – మనలో బయటివారు చూసేది.
**'గౌరవం'** – అవతలివారు మనకిచ్చేది.

**వీటన్నిటికీ పునాది "గుణం" మనలో ఉన్నది. – ఠాగూర్**

## మూఢభక్తి

ఒకావిడ చేతులు జోడించి కన్నులు మూసుకొని మేరీమాతను ప్రార్థించసాగింది. దానిని ప్రార్థన అని కూడా చెప్పడానికి లేదు. "నాకు అది కావాలి, ఇది కావాలి" అని

దేవునికి తన జాబితాల పట్టాను సమర్పిస్తున్నట్లే ఉంది. ప్రఖ్యాత చిత్రకారుడైన మైకెలాంజిలో ఆ స్త్రీని గేలిచేయడానికి చాటున నిల్చుని "నేను జీజస్ ని మాట్లాడుతున్నాను. భక్తురాలా, నీ భక్తికి మెచ్చితిని, నీకేమి కావాలో కోరుకో" అన్నాడు. అప్పుడామె "ఊరుకోండి జీజస్, నేను మీ అమ్మతో మాట్లాడుతున్నాను. మధ్యలో అడ్డురాకండి" అన్నదట. ప్రార్థన చేశామంటే చేశాము అనేదానికి ఈ జరిగిన కథే గొప్ప ఉదాహరణ. ఏకాగ్రత లేని ప్రార్థన నీటి ఊటలా భ్రమింపజేసే ఎండమావిలాంటిది..... ఫలితం...

### ఆశించడం కన్నా... అర్పించుకోవడం మిన్న

ఊరి బాట వెంబడి ఇంటింటికి బిచ్చమెత్తుతూ బయలురేరాను. మిరుమిట్లు గొలిపే స్వప్నంవలె దూరంగా నీ బంగారు రథం కనిపించింది. ఈ రాజాధిరాజెవరా అని ఆశ్చర్యపడ్డాను.

నా ఆశలు అతిశయించాను. నా దరిద్రం తీసిపోయిందనుకున్నాను. అడక్కుండానే భిక్షం పెడతారీ, దుమ్ములో అన్నివైపులా ధనం వెదజల్లుతారనీ ఎదురుచూస్తూ నిలుచున్నాను.

నేనున్న చోటనే నీ రథం ఆగింది. నీ చూపు నాపైన నిలిచింది. చిరునవ్వుతో రథం దిగివచ్చి నన్ను సమీపించావు. ఇంకేం, ఈనాటికి నా భాగ్యం పండిందనుకున్నాను. నువ్వు తటాలున నీ కుడిచెయ్యి చాచి, "నాకేమిస్తావు?" అని అడిగావు.

యాచకుడి నుంచి యాచించడానికి చెయ్యి చాచే నా ప్రభువు పరిహాసాన్ని ఏమనను? గాభరాపడి, ఏమీ తోచక నా జోలి నుంచి ఓ మరీ చిన్న వడ్లగింజను మెల్లగా తీసి నీకిచ్చాను. రాత్రి ఇంటికి పోయి నేలమీద నా సంచిని దులిపినప్పుడు, మరీ చిన్నదైన ఓ బంగారు గింజ వడ్లకుప్పలో కనబడింది.

అప్పుడు నా ఆశ్చర్యం ఏమని చెప్పను? దీనంగా ఏడ్చాను. నా సర్వస్వమూ నీకర్పించుకునే బుద్ధి నాకు కలిగింది కాదే అని!

## ఇవి మీ ప్రశ్నలా?

### అయితే ఇవిగో బైబిలు జవాబులు

| | |
|---|---|
| **దేవుడున్నాడా?** | – ఆది 1:1; కీర్తన 19:1; యోహాను 1:1 |
| **నా గురించి ఆయనకు అంతా తెలుసా?** | – హెబ్రీ 4:13; లూకా 18:15 |
| **నేను పాపినా?** | – రోమా 3:23; 3:11 |
| **దేవుడు పాపానికి శిక్ష విధిస్తాడా** | – రోమా 6:23; హెబ్రీ 3:11 |

**నేను నశించిపోతానా?** – 2 పేతురు 3:9; యోహాను 3:16

**నేను దేవునికి లెక్క అప్పగించాలా?** – రోమా 14:12; 2:1-5

**నేను ఎలా తప్పించుకోగలను?** – అపొ.కా. 16:31; యోహాను 3:16

**దేవుడా నాకు పరిణితిని ప్రసాదించు**

చేసిన చిన్న తప్పు ఒప్పుకుంటూ
నా కుమారుడు నా దగ్గర చెంపలేసుకున్నాడు
"ఇంకెప్పుడూ ఇలా చెయ్యను
నన్ను నీలా పరిపూర్ణుడిని చెయ్యి" అని
ఆ రాత్రి నేను దేవుడిని వేడుకున్నాను
"నా కొడుకులా నన్ను
నిజాయితీపరుడ్ని చెయ్యి" అని.

**ఎక్కువ బ్రతుకకు – చావు రావచ్చు**

"ఎక్కువ చూడకు – గ్రుడ్డివాడివి కావొచ్చు
ఎక్కువ చదవకు – పిచ్చివాడివి కావొచ్చు
ఎక్కువ నడవకు – పడిపోవచ్చు
ఎక్కువ పనిచెయ్యకు – అలసట రావొచ్చు"
ఇలా అనుకొనే నిరాశవాది ఇదికూడా అనుకుంటాడు.
"ఎక్కువ బ్రతుకకు – చావు రావొచ్చు."

**నేను పరలోక ప్రార్థన చేయగలనా?**

నేనొక సంకుచిత పెట్టెలో జీవిస్తూ నా స్వంత వారికై పరలోకంలో ప్రత్యేక స్థానం కేటాయించబడింది అని నేను తలస్తే "మా" అని నేను చెప్పలేను.

నా అనుదిన జీవితంలో నా సంబంధ బాంధవ్యాన్ని చూపకపోతే "తండ్రి" అని నేను అనలేను.

భూ సంబంధమైన వాటితో ఆక్రమించబడి పరలోకంలో ఏ ధనం కూర్చుకోకపోతే "పరలోకమందున్న" అని అనలేను.

నేనాయన నామమున పిలువబడి పరిశుద్ధంగా లేకపోతే "నీ నామము పరిశుద్ధ పరచబడును గాక" అని నేననలేను.

నేను సణుగుతూ ఆయన చిత్తానికి అవిధేయుడనై ప్రశ్నిస్తూంటూ "నీ చిత్తము జరుగును గాక" అని పలుకలేను.

ఇక్కడ ఆయన సేవకై అంకితం చేసుకోవటానికి సిద్ధపడకపోతే "పరలోకంలో నెరవేర్చునట్లు భూమిపై నెరవేరును గాక" అని అనలేను.

నా గత అనుభవంపై జీవిస్తుంటే "మా అనుదిన ఆహారము నేడు మాకు దయచేయుము" అని నేననలేను.

నా హృదయంలో ఎవరికైనా వ్యతిరేకంగా ద్వేషం దాచుకుంటే "మా ఋణస్తులను మేము క్షమించినట్లు మా ఋణములను క్షమించుము" అని ఉచ్ఛరించలేను.

నేనొక శోధింపబడు స్థలములో ఉద్దేశపూర్వకంగా ఉంటూ "శోధనలోనికి పోనియ్యక" అని అనలేను.

ప్రార్ధనాయుధములతో ఆత్మీయ పోరాటము పోరాడుటకు నేను సిద్ధపడని యెడల "కీడు నుండి తప్పించుము" అని నేననలేను.

మనుష్యులు ఏమి అనుకుంటారో అని నేను భయపడిన యెడల "శక్తి నీది" అని అనలేను.

నా కొరకే నేను మహిమ వెదకినచో "మహిమ నీది" అని నేననలేను.

కాలముతో పరిమితమైనవిగా నా భావములుంటే "నిరంతరము నీవైయున్నవి" అని పలుకలేను.

యథార్ధముగా ఈ ప్రార్ధనకు సమస్తము వెచ్చించాలి అని ఎరిగి పరిస్థితులైమైనా అని నేను జోడించకపోతే "ఆమెన్" అంటూ ముగింపలేను.

## సంతోషం కూడా శ్రమ నుండే మొలకెత్తుతుంది.

మనలో చాలా మందికి ఊటీ పరిచయమే. అక్కడకు వెళ్ళిన ప్రతి ఒక్కరికి ఒక బోర్డు స్వాగతిస్తుంది. అది ఇలా ఉంటుంది.

"మీరు ఇంత అందమైన ప్రకృతిని కొండల మీద పచ్చగా పరచుకున్న చెట్లనీ చూడగలుగుతున్నారంటే దానికి కారణం జోసఫ్ థామస్".

ఈ జోసఫ్ థామస్ అనే వ్యక్తి ఒకప్పుడు నీలగిరి కొండల నిండా దాదాపు పదివేల మొక్కలను ఒక్కడే నాటాడట. ఇరవై సం॥ల తర్వాత అవన్నీ వృక్షాలై ప్రస్తుతం మనం చూస్తున్న ఊటీగా మారిందట.

ఆ రోజుల్లో అందరూ అతడిని మ్యాడ్ థామస్ అనేవారట. అతడు మ్యాడ్ థామస్ నిజమే. చెట్లకు నీళ్ళు పెడుతూ అతడు చుట్టు ప్రక్కల వాళ్ళకు క్రీస్తు సువార్తను

సమయం దొరికినప్పుడల్లా ప్రకటించేవాడట. ఇప్పుడు ఊటీ అందమైన ప్రాంతమే కాదనేదెవరు. ఐతే ప్రతి దానికి వెల చెల్లించాలి మరి....

## సాతాను సూక్తి

### "కంగారు పడకు – తొందరలేదు"!

సాతాను తన శిష్యుల్ని పిలిచి "లోకం అంతా మన "పాపం పార్టీకే" వచ్చే మార్గం ఆలోచించండి అని చెప్పింది.

అప్పుడు ఒకడు, "నన్ను పంపించు. నేను వెళ్ళి దేవుడు లేడు అని చెప్తా" అన్నాడు. అది విని "నువ్వు ఎంత చెప్పినా వాళ్ళు నమ్మరు, దేవుడు వున్నాడని వారికి ముందే తెలుసు" అంది సాతాను.మరొకడు లేచి, "నన్ను పంపించు. నేను వెళ్ళి నరకం లేదని చెప్తా!" అన్నాడు. సాతాను "లాభం లేదు ఇప్పటికే చాలా మంది వారికి వారే నరకాన్ని తయారు చేసుకున్నారు. అది వున్నదని వారికి తెలుసు అన్నది.

అప్పుడు మూడోవాడు లేచి "నన్ను పంపించు నేను వెళ్ళి "కంగారు పడొద్దు – తొందరలేదు" అని చెప్తా"! అన్నాడు.

ఇది దయ్యానికి చాలా నచ్చి శెభాష్! వెళ్ళు అంది. అంతే ఆ రోజు నుండి ఈ రోజు వరకూ అది తన బాస్ ఆజ్ఞ పాటిస్తూనే ఉంది.

అందుకే రక్షణ పొందాలంటే నిర్లక్ష్యం చేస్తున్నారా? నేస్తమా! నేడే రక్షణ దినము. యేసును చేరుటకు త్వరపడు.

## ప్రార్థన శక్తి (లిబియాలో)

దేవుడు లేడు దయ్యము లేదు అంటూ నాస్తికవాదాన్ని నరనరాల జీర్ణించుకున్న దేశం లిబియా. ఈ దేశపు అధినేత కర్నల్ గడాఫి క్రైస్తవ్యం ఆ దేశంలో వుండకూడదు అనే రీతిలో దేవుని సంఘానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన ఒక నాయకుడు. బహిరంగ ప్రదేశాల్లో ప్రార్ధన చేసుకునే అవకాశం లేక దేవుని బిడ్డలు తల్లడిల్లి పోయేవారు. అమెరికా కూడా ఈ వ్యక్తిని ఏమీ చేయలేకపోయింది. దేవుని బిడ్డలు పట్టుదలగా ప్రార్ధనలు చేయటం మొదలు పెట్టారు. వారు చేసిన ప్రార్ధనలు ఏ స్థాయికి వెళ్ళాయంటే ఇప్పుడు ఆ దేశంలో బైబిలు చూడగానే ప్రజలు ఎంతో గౌరవభావంతో దానిని స్వీకరిస్తారు. కన్నీటి ప్రార్ధన ఆ దేశపు పరిస్థితిని తలక్రిందులు చేసింది. ఆ దేశపు అధినేత మనసును దేవుడు మార్చాడు. ఇప్పుడు క్రైస్తవ అనకూల దేశంగా ప్రపంచ పటంలో పరిగణించబడుతుంది.

# కృతజ్ఞత

అతను అమెరికా సైన్యంలో పనిచేస్తున్న పెద్ద అధికారి. ఎన్నో పదవులను నిర్వహించిన అతనికి ఎన్నో పతాకాలు వచ్చాయి. నడి సముద్రంలో నిలిచిన అమెరికా యుద్ధనౌక నుండి యుద్ధ విమానంలో బయలుదేరాడు. వియత్నాంపై యుద్ధం చేస్తున్న సమయంలో శత్రువర్గం వైపు నుండి ఒక గుండు వచ్చి ఆయన ఎక్కిన విమానాన్ని తలక్రిందులు చేసాగింది. ప్రాణం రక్షించుకోవడానికి పారాచూట్‌తో క్రిందకు దిగి బ్రతికి బయటపడ్డాడు.

ఇది జరిగిన రెండు సంవత్సరాల తరువాత ఆ అధికారి తన భార్యతో హొటల్‌కు వచ్చాడు. ఇంతలో అపరిచిత ఒక వ్యక్తి వచ్చి "బాగున్నారా" అని అడిగాడు. బాగున్నానన్నాడు. అదికారి ఇంతకీ మీరెవరని ప్రశ్నించాడు. ఆ అపరిచిత వ్యక్తి ఇలా చెప్పాడు,. "నేను సైన్యంలో పనిచేసే సామాన్య ఉద్యోగిని. ఉండేళ్ళ క్రిందట శత్రువులు మీ విమానాన్ని ధ్వంసం చేశారు. ఆ రోజు ఎప్పటి మాదిరే మీ విమానంలో పారాచూట్ సరిగ్గా ఉందో లేదో అని పరీక్ష చేస్తున్న నాకు అది పాతదై చినిగిపోయి ఉండటం వల్ల దాని స్థానంలో క్రొత్త పారాచూట్ పెట్టాను". అన్నాడు అపరిచితుడు.

శరీరం కంపిస్తుంటే ఆ అధికారి అతణ్ణి కౌగిలించుకొని "ధన్యవాదాలు" అన్నాడు. ఆ అధికారి పేరు జార్జి వాషింగ్ టన్. ప్రఖ్యాత అమెరికన్ మాజీ అధ్యక్షుడు.

# నవ్వుతో ప్రారంభిద్దాం...

ప్రతిరోజూ అర్ధరాత్రి పన్నెండు గంటలకి ఒక దేవదూత మరుసటి రోజు తాలూకు తెల్ల కాగితాన్ని మనకిచ్చి వెళ్ళిపోతుంది. "...మిత్రమా ఇరవై నాలుగు గంటల జీవిత పరిమాళాన్ని దీనికి అద్దు! రేపు మళ్ళీ వస్తాను" అంటూ చిరునవ్వుతో సాగిపోతుంది. మనిషిగా పుట్టినందుకు మరే జంతువుకూ లేనంత అదృష్టం మనకున్నందుకూ, దాన్ని ఆస్వాదించాలని ఆ దేవదూత ఉద్దేశ్యం.

మరి మనేమేం చేస్తాం? నిస్పృహ కలాన్ని చిరాకు ఇంకులో ముంచి ఆ కాగితం మీద పిచ్చిగీతలు గీస్తాం! చిరునవ్వు పరిమళాలు అటక మీదకు తోసేసి కోప ద్వేషాలిన కాగితానికి అద్దుతాం. బాధల కవరులో దాన్నిపెట్టి మరుసటి రోజు ఆ దేవదూతకి అందించడానికి సిద్ధంగా ఉంటాం! పాపం ఆ దేవదూత అలసిపోదు. ప్రతిరోజు ఆశగా వస్తూనే ఉంటుంది. కాగితాన్ని ఇస్తూనే ఉంటుంది. కలలు తెస్తూనే ఉంటుంది.

ఒక ఆనందాన్ని స్పృశించే అనుభవాన్ని అద్ది, చిరునవ్వు పెదవులతో ఆ కాగితాన్ని అంటించి ఇచ్చినపుడు సంతోషిస్తుంది.

అలాంటి దినాలు ఎందుకు తగ్గిపోతున్నాయో కారణాలు వెతుక్కోవడం మన బాధ్యత! సంతోషం పావురం లాంటిది. పట్టుకోవాలని పరుగెడ్తే పారిపోతుంది. నీ పని నీవు ఏకాగ్రతతో చేసుకుపోతుంటే వాలి వాచ్చి నీ ప్రక్కన కూర్చుంటుంది. బాధలో ఉన్నప్పుడు కూడా నవ్వు. విషాదపూరితమైన నవ్వు, అసలు నవ్వునే పూర్తిగా మర్చిపోవడం కన్నా బావుంటుంది. తన బాధలకి, తన కుటుంబాన్నీ, ప్రధాన మంత్రిని వేలెత్తి చూపేవాడు ఎన్నటికీ సుఖపడలేడు. మనం ఎప్పుడూ ఎందుకు నవ్వుతూ ఉండాలంటే, అది ఏడుపుకన్నా బావుంటుంది కాబట్టి. నవ్వినప్పుడు మొహం అమాయకంగా కనపడుతుంది. కాబట్టి! 'సంతోషం' తన చూపుడు వేలుతో బుగ్గని నొక్కినప్పుడు ఏర్పడే సొట్టని చూడటం కోసమే దేవుడు మనిషికి చిరునవ్వుని ఇచ్చివుంటాడు. అది జంతువుల్లో లభ్యం కాని వరం. అందుకే జంతువులకి గెలుపులుండవు.

## పరిశుద్ధ పద విలాసం

### ఏడ్చుటకు, నవ్వుటకు, దు:ఖించుటకు, నాట్య మాడుటకు.... (ప్రసంగి 3:4)

### మెడికల్ సైన్ అభివృద్ధి యొక్క కథా కమామిషు

ఒక రోగి డాక్టరు గారి దగ్గరకు వచ్చి, డాక్టరుగారు నాకు చెవి బాగా నొప్పి చేసింది. దయచేసి నయం చేయండి అంటూ వచ్చాడు. దశాబ్ధాల వెంట శతాబ్ధాలు చరిత్రలో కనుమరుగవుతున్నాయి. క్రీ.పూ. నుండి క్రీ.శ. దాకా డాక్టర్లు చిన్న చెవి నిమిత్తం తమ దగ్గరకు వచ్చిన రోగిని ఎలా సముదాయిస్తారు. చమత్కార శైలిలో వివరిస్తాను. ఇదంతా ఆహ్లాదంలో అంతర్లీనంగా దాగివుంటే ఆధ్యాత్మిక అంకురానికే అనే విషయాన్ని మాత్రం మరువకండి.

1. **క్రీ.పూ. 2000లో :** ఇదిగో ఈ చెట్టు వేరుని నమిలి మింగు. నీ చెవి నొప్పికి ఇది సాటిలేని సహాయకారి.

2. **క్రీ.పూ. 1000లో :** ఆ చెట్టు వేరు విషపూరితమైనది, ఈ ప్రార్ధనను పఠించు నొప్పి పటాపంచలౌతుంది.

3. **క్రీ.శ. 1850 :** పిచ్చోడా ఆ ప్రార్ధన మనిషి కల్పించుకున్న మానసిక భ్రాంతి. మెట్ట వేదాంతం. ఇదిగో ఈ ఔషధ సిరప్‌ను త్రాగు మరుక్షణం నెప్పిలేదు. నొప్పిలేదు అంటూ ఆనందంతో గంతులు వేస్తావు.

4. **క్రీ.శ. 1940 :** ఇదిగో చూడండి మాష్టారు ఆ సిరప్ విషపూరితమైన పాము నూనె నుండి తయారు చేయబడింది. వద్దు దాన్ని మర్చిపో. ఇదిగో ఈ మాత్ర వేసుకో.

5. **క్రీ.శ. 1985 :** మిస్టర్ మాత్రలకు చింతకాయలు రాలే రోజులు ఏనాడో పోయాయి. నీ చెవి నెప్పి పోవటానికి అత్యంత అధునాతనమైన, ఆరోగ్యవంతమైన ఈ యాంటీబయాటిక్ ఔషధాన్ని వేసుకో. క్షణాల మీద బాధను అధిగమించు – ఆనందించు.

6. **క్రీ.శ. 2000 :** ఒరేయ్ పిచ్చోడా, కృత్రిమ కల్పిత యాంటీబయాటిక్‌ల వల్ల ప్రయోజనం శూన్యం. ఏదైనా – ఏవైనా – ఎన్నొచ్చినా ప్రకృతి ప్రసాదించిన ఔషధాలకు మించినది మరేదీ లేదు. అనుభవంతో చెప్తున్నాను. ఇదిగో ఈ వనమూలికలను సేవించు సుదీర్ఘంగా జీవించు. దీర్ఘాయుష్మాన్ భవ.

## టిట్ బిట్స్

1. ప్రతి రోజూ కనీసం ముగ్గురిని అభినందించు....... ఆనందించు
2. సంవత్సరమంతటిలో ఒక్కసారైనా సూర్యోదయాన్ని గమనించు.
3. ఇతరుల పుట్టినరోజులు గుర్తుపెట్టుకో........
4. కరచాలనం చేసేటప్పుడు గుండెను కట్టిపడేసే విధంగా గట్టిగా – ఆప్యాయత ఉట్టిపడేలా గట్టి కరచాలన మివ్వు.
5. ఎదుటి వారి కళ్ళల్లోకి కళ్ళుపెట్టి చూస్తూ మాట్లాడు.
6. ఒకటికి పదిసార్లు కృతజ్ఞతాభి వందనాలు చెప్పు.
7. దయచేసి అంటూ పలుమార్లు పలుకు – అది యెదుటి వారి హృదయాలపై అమృతం చిలుకుతుంది.
8. ఎదుటి వారిని పలకరించటానికి ముందుండు.
9. నీ ఆదాయపు రాబడిని బట్టి జీవించడం నేర్చుకో.
10. చౌకైన కార్లలో తిరుగు, కాని నీ కున్నంతలో మంచి యింటిని స్వంతం చేసుకో.
11. నువ్వు అంతకు ముదెప్పుడు చదవక పోయినా పేరు గల పుస్తకాలనే కొను.
12. నిన్ను నువ్వు క్షమించుకోవటం తర్వాత యితరులను క్షమించటం నేర్చుకో.
13. ఎవ్వరినీ బాధపెట్టని ముచ్చటగా నవ్వించే మూడు మంచి మాటలు నేర్చుకో.
14. ఉన్నత స్థాయికి చేరావని అనుకొన్న తర్వాత మాత్రమే ఉన్నతిని కోరుకో.
15. ఏదో ఒక తరగతిలో విద్యార్థివై యుండు.
16. నిన్ను నువ్వు ఎలా గౌరవింపబడాలని కోరుకుంటున్నావో అలానే ఎదుటి వారిని గౌరవించు.

17. నీ పుట్టిన రోజు నాడు ఒక చెట్టునాటు.
18. క్రొత్త స్నేహితుల్ని కలుపుకో కాని పాత వారిని ప్రేమపాత్రంగా మార్చుకో.
19. విజృంభించే మానసిక స్థితికి గట్టిఆ సంకెళ్ళు వేసుకో.
20. కాయకష్టపు గుర్తులతో ప్రచారం చేసే రైతుల నుండే కూరగాయలను కొను.
21. ప్రతికూల పరిస్థితులలో సైతం ఉత్తమమైన దానినే సాధించు.
22. చాచిన చేతిని నిరుత్సాహ పరచవద్దు.
23. నీ బిడ్డలు నీ పక్షపాతం లేని బుద్ధిని, వారి పట్ల నీ శ్రద్ధను, నీ వ్యక్తిత్వ సారూప్యాన్ని వారి జీవితాంతం జ్ఞాపకం చేసుకొనే విధంగా జీవించు.
24. తప్పులను నిర్మొహమాటంగా ఒప్పుకో.
25. నీ పాలి భాగస్థుని సంతోషపెట్టు (ఎట్టి పరిస్థితుల్లోనైనా)
26. వాహనాల రద్దీలో ఇరుక్కొన్నప్పుడు నీ వెనుక వారిని ముందుకు పోనీ.
27. శ్రేష్టమైన దానినే కోరుకో. దానికి మూల్యాన్ని చెల్లించడానికి సిద్ధంగా వుండు.
28. ధైర్యంగా ఉండు. నీవు ధైర్యస్థుడవు కాకపోయినప్పటికి ధైర్యంగా వున్నట్లు నటించు. ఎవరు భేదాన్ని గుర్తించరు.
29. ఎప్పుడూ మంచి ఆరోగ్యమే ఉంటుందని మిడిసిపడకు.
30. మత్తుపదార్థాలతో ఆటలాడవద్దు. అవి అలవాటైన వారితో కూడా పొత్తు పెట్టుకోవద్దు.
31. నీవు ఆర్థికంగా స్థితి మంతుడవే కావచ్చు. కాని నీ పిల్లలను వారి కారు భీమాకు కావలసిన డబ్బును వారే సంపాదించి చెల్లింప నివ్వు.
32. నీ జీవిత భాగస్వామిని జాగ్రత్తగా యెంచుకో. ఈ ఒక్క నిర్ణయం మీదే నీ జీవితంలోని 90 శాతం ఆనందంకాని, దు:ఖం గాని ఆధారపడి ఉంటాయి.
33. గొప్ప ఆలోచనలే ఆలోచించు కాని తక్కువ ఆనందాల్నే మనసులోకి అనుమతించు.
34. ఎవ్వరినీ ఎప్పుడూ, ఏ రీతిగానైనా మోసగించవద్దు.
35. ఎక్కువగా నవ్వుతూ ఉండు. అది పెద్ద ఖరీదు కూడా ఉండదు. కానీ దాని విలువ అనుకోని సందర్భాలలో కోట్ల డాలర్లను తెచ్చి పెడుతుంది. ఇది చరిత్ర చెప్తున్న సత్యం.
36. నాస్తికత్వాన్ని నీ జీవితంలో ఏ కోశానా ప్రదర్శింపకు. బైబిల్‌ను ఇటు మొదలు

అటు వరకు (మొదటి నుండి చివరి వరకు) చదవటానికి సంవత్సరానికి ఒక నెల కేటాయించు.

37. జాగ్రత్తగా విను. అదృష్టం ఒక్కసారే సున్నితంగా తలుపు తడుతుంది. దురదృష్టం మాత్రం తరచుగా వీరబాదుడు బాదుతూనే ఉంటుంది.

38. మీ పిల్లల ఏకాంతాన్ని గౌరవించు. వారి గదుల్లోకి వెళ్ళేముందు తలుపు తట్టి మరీ వెళ్ళు.

39. వస్తువుల కొరకు ప్రార్థించకు, జ్ఞానం కొరకు, ధైర్యం కొరకు ప్రార్థించు.
40. ఆలోచనలో గట్టిగా ఉండు, కాని హృదయంలో మెత్తగా ఉండు.
41. సహజంగా జీవించు, కృత్రిమత్వాన్ని నీ జీవిత పరిధిలోకి రానివ్వకు.
42. దానధర్మాల కొరకు నీ ఆదాయంలో ఒక ఐదు శాతాన్ని కేటాయించు.
43. నీ సమస్యలతో ఇతరులను ఇబ్బంది పెట్టవద్దు.
44. జరిగిన తప్పులకై దు:ఖిస్తూ కాలాన్ని వ్యర్థపరచుకోకు, వాటి నుండి పాఠాలు నేర్చుకో.... ముందుకు సాగిపో.

45. కోపం నుండి దూరంగా ఉండు, అది ఎంతో దు:ఖానికి హేతువు.

## వైరాగ్యమా ...... కాదూ వేదాంతం!

వేల సంవత్సరాలుగా రకరకాల సిద్ధాంతాలతో, మరెన్నో ప్రతిపాదనలతో ముందుకు దూసుకుపోతుంది మన మానవజాతి. ఒకరు చెప్పింది మరొకరు ఖండిస్తారు. ఒకరు కాదంది మరొకరు ఔనంటారు. ఒకరు నిజమన్నది, మరొకరు తప్పు అంటూ తూర్పారపడతారు.

ఏది నమ్మాలో ఏది నమ్మకూడదో, ఏది వాస్తవమో ఏది అవాస్తవమో తేల్చుకోలేని అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది మన మానవజాతి. ప్రపంచ వేదాంత దోరణలను ఒక్కసారి మనం ఆలోచిస్తే **ఎంతో వింతైన మిస్టరీ యీ మానవ హిస్టరీ..........**

1. తొలి గ్రీకు తత్వవేత్త థలీస్
2. భావవాద పితామహుడు పితాగరస్
3. నిరంతర పరివర్తన వాది హెరాక్లిటస్
4. పౌరభౌతిక తాత్వికుడు పార్మెనిడీస్
5. బహు సత్తావాదులు : ఎంపిడోక్లిస్, అనగ్జాగరస్

6. డెమొక్రటిసీ అణువాదం
7. సోఫిస్టుల వాద బ్రహ్మోపాసన
8. సోక్రటీస్ ఉజ్వల జీవిత గాథ
9. స్వాప్నిక సామ్రాట్టు, ఆదర్శవాది ప్లేటో
10. సజీవ విజ్ఞాన సర్వస్వం అరిస్టాటిల్
11. అపరచార్వాకుడు ఎపిక్యురస్
12. స్థిత ప్రజ్ఞులైన స్టాయిక్ తాత్వికులు
13. ఆధునిక యుగవైతాళికుడు బేకన్
14. హాబ్స్ ఊహించిన (ప్రా) కృతయుగం
15. తర్కం ద్వారా దేవుడిని నిరూపించిన దెకార్త్
16. ఉదాత్త జీవితం గడిపిన స్పినోజా
17. జగమంతా శక్తి స్వరూపంగా దర్శించిన లైబ్నిజ
18. అనుభూతి వాది జాన్‌లాక్
19. "జగమే మాయ" బిషప్ బెర్క్లీ
20. అతని కంటే ఘనుడు డేవిడ్ హ్యూమ్
21. రొమాంటిక్ వాద ప్రవక్త రూసో
22. వోల్టేరు రగిలించిన భావ విప్లవజ్వాల
23. కాంట్ తార్కిక విప్లవం
24. జటిలత్వానికి పరాకాష్ట హెగెల్
25. నిరాశావాది షోపెన్ హూవర్
26. జిగీషావాది నీషే
27. అస్తిత్వవాద పితామహుడు కీర్కేగార్డ్
28. కమ్యూనిస్ట్ ప్రవక్త కార్ల్ మార్క్స్
29. ప్రాగ్మాటిజం ప్రవక్త విలియం జేమ్స్
30. చైతన్య స్రవంతివాది బెర్గసన్
31. అస్తిత్వవాది జీన్‌పాల్ సార్త్ర

## దేవుడు ఏమి చేయగలడు

ఆయన చేయలేనిదంటూ ఏమీ లేదు. అనుమానమా! ఐతే చదవండి. ఏమి లేకపోయినా ఏదైనా సాధించగలననే ఆత్మవిశ్వాసం... ఏదైనా సాధించాలనే పట్టుదల ఉంటే నీవు కాళ్ళు కదపలేక ప్రపంచం దగ్గరకు వెళ్ళలేక పోయినా ప్రపంచమే నీ కాళ్ళ దగ్గరకు వస్తుంది. అని నిరూపించిన మహాశాస్త్రవేత్త స్టీఫెన్ విలియం హాకింగ్.

1963లో 21 ఏళ్ళ వయస్సులో మెట్లమీద నుంచి జారిపడి పోయిన స్టీఫెన్ విలియం హాకింగ్‌కి ప్రమాదం వలన మోటార్ న్యూరాన్ వ్యాధివచ్చి నరాలు చచ్చుబడిపోయాయి. మరో రెండు మూడు సం॥ర లకు మించి బ్రతకడని చెప్పారు. ఇప్పుడు హాకింగ్ వయస్సు 72 సం॥లు. ఐన్‌స్టీన్ తర్వాత అంతటి శాస్త్రవేత్తగా పేరుపొందిన హాకింగ్ బిగ్ బ్యాంగ్ థియరీ కాలసిద్ధాంతం క్రొత్త ఆవిష్కరణాలుగా నిలిచాయి.

## తీపి జ్ఞాపకాలు (Sweet Memories)

**సుఖం :–** శాంతి సౌఖ్యాన్నిస్తుంది. సౌఖ్యం స్వాతిశయాన్నిస్తుంది. స్వాతిశయం వాదనను పెంచుతుంది. వాదన పేదరికాన్నిస్తుంది. పేదరికం ప్రశాంతతను ప్రసాదిస్తుంది.

**(అజ్ఞాత ఆంగ్లకవి కవిత ఆధారంగా)**

**దిక్కులేని సమాధి :–** నా ఒక్కదాని సమాధే దిక్కులేని దౌతుందేమో, భావాల కందని ఆనందాల్లో భాషకందని కన్నీళ్ళలో జీవితాన్ని కరిగించేసాను. పలుకరించే వారులేని నేను నా పుట్టిన దినాన్నుంచీ ఒంటరిని. పుట్టినప్పట్నించీ, దు:ఖమూ, సంతోషమూ రెండింటినీ వ్యక్తం చెయ్యని నేను ప్రేమించే ప్రాణికై అలమటిస్తూ, బావురుమన్న రోజులెన్నో! అవన్నీ భావోద్వేగపు పరవళ్ళే.... ఎంతో జాగ్రత్తగా వాటి దారిమళ్ళింపచేశాను. ఇది ఎప్పటిమాటో! రోజులిలా గడిచాయంటే నాకే నమ్మకం కుదరదు.

యవ్వనపు ఆశలు కరిగిపోయి కలల హరివిల్లు విరిగిపోయాక నశ్వర శరీరాల్లో ఉదయించని సత్యాన్ని అనుభవం నాకు నేర్పింది. నీతిలేని బానిసలుగా చైతన్యహరితులుగా మానవజాతిని ఈసడించుకోవడం కంటే స్వీయచిత్తాన్ని శోధించి, నీతి భ్రష్టతను అక్కడే కనుగొని ఆశ్చర్యపోవడమే ఘోరం. **– ప్రాఫెట్**

**పోరాటం :–** నేను కేవలం జీవితం కోసమే పోరాడుతాననుకోను. జీవితం పోరాడి గెలుచుకోవాల్సినంత గొప్పది కాకపోవచ్చు. నేను భార్యకోసం సదా పోరాటం సాగించలేను. ఆవిడ పోరాడి గెలుచుకోదగ్గ వ్యక్తి కాకపోవచ్చు.

పిల్లలకోసం, తోటివారి కోసం పోరాడి రక్తం చిందించటానికి కూడా నేనిష్టపడకపోవచ్చు.... ధనం కోసం మానవుడు పోరాటం సాగిస్తాడు. నేను దానికోసం కూడా పోరాడకపోవచ్చు. కానీ ఒక్కదాని కోసం మాత్రం శక్తివంచన లేకుండా నిరంతర పోరాటం సాగిస్తూ ఓడిపోతున్నాను. ఆ ఒక్కటీ – నా మనశ్శాంతి! **– పీలే**

**సుఖ దు:ఖాలు :–** "దు:ఖంలో కన్నీటి ఊటలయ్యే నీ నేత్రాల నుండే ఆనంద బాష్పాలు రాలుతుంటాయ్. ఆవేదన అన్నది ఎంత ఆనందంగా చెక్కబడితే, నీ జీవన హర్మ్యం అంత రమ్యంగా మలచబడుతుంది. కుమ్మరి కొలిమిలో కాలిన పాత్రలోనే సుధామధువు నింపబడుతుంది.

ఆనందంతో నోటమాట రానప్పుడు నీ హృదయాకాశాన్ని పరికించిచూడు. బాధల మేఘాలతో కప్పబడిన భావాల నక్షత్రాలు అక్కడే ఉంటాయి. కొద్దిమంది, ఆనందం ఆవేదన కంటే గొప్పదంటారు. ఆవేదనే ఆనందం కన్నా గొప్పదంటారు మరికొందరు. సుఖదు:ఖాలు విడదీయలేనివి, ఒకటి నీ సాన్నిధ్యంలో ఉంటే మరొకటి నీ పక్కనే నిదురిస్తూంటుంది.**– ఆంతోని రాబిన్స్**

## ఎంత చిత్రం

**"నీ చేతి పనియైన, నీ ఆకాశములను, నీవు కలుగజేసిన చంద్ర, నక్షత్రములను నేను చూడగా నీవు మనిషిని జ్ఞాపకము చేసుకొనుటకు వాడేపాటివాడు. నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?" (కీర్తనలు 8:34)**

| | | |
|---|---|---|
| పచ్చపచ్చగా | – | పచ్చిక మొలవడం |
| ఆవురావురని | – | ఆవులు మెయ్యడం |
| తెల్లతెల్లని | – | పాలుఇవ్వడం |
| ఎగిరెగిరి | – | లేగలు కుడవడం |
| ఎంత చిత్రం! | – | పండిపండి పండురాలడం |
| చిన్నచిన్నగా | – | మొలక రావడం |
| రోజురోజుకూ | – | పెద్దదవ్వడం |
| పెరిగి పెరిగి | – | ఆకాశాన్నంటడం |
| ఎంత చిత్రం! | – | రివ్వురివ్వుమని |
| పావురాళ్ళు ఎగరడం | – | చెమకు చెమకుమని |
| చేపలు ఈదడం | – | జరజరా |
| పాములు పాకడం | – | చెంగుచెంగున |

| | | |
|---|---|---|
| జింకలు ఉరకడం | – | ఎంత చిత్రం! |
| కోన కోనలలో | – | వెలుగు నిండడం |
| కొద్ది కొద్దిగా | – | చీకట్లు ముసరడం |
| మిణుకు మిణుకు మని | – | తారకలు మెరవడం |
| భళ్ళు భళ్ళున | – | తెల్లవారడం |
| ఎంత చిత్రం! | – | మెల్ల మెల్లగా |
| మేఘాలు కమ్మడం | – | ఫెళ్ళు ఫెళ్ళుమని |
| ఉరుములు ఉరమడం | – | తళుకు తళుకుమని |
| మెరుపులు మెరవడం | – | భోరు భోరున |
| వర్షాలు కురవడం | – | ఎంత చిత్రం! |
| క్షణం క్షణం | – | ఊపిరి పీల్చడం |
| గుబుకు గుబుకు | – | మని గుండె ఆడడం |
| కండ కండల్లో | – | రక్తం మసలడం |
| బుడుగు బుడుగుమని | – | భావాల్లో మునగడం |
| ఎంత చిత్రం! | – | ఈ విచిత్రం........!!! |

# ఆధ్యాత్మిక

# ముత్యాల

# సరాలు

## రచయిత

## శ్రీమతి గ్రేస్ విజయ

# ఆధ్యాత్మిక ముత్యాల సరాలు

1 దేవుడు మనకిచ్చిన జీవతాన్ని గురి కల్గి జీవించాలి. ఆ గురికై ఏకాగ్రతలో కృషి చేయాలి తగిన జ్ఞానవాహన కల్గి పట్టుదలతో కృషించి గమ్యం చేరాలంటే ఆత్మ స్థైర్యంతో దైవ వాక్య ధ్యానంతో ప్రార్థనతో సాగాలి.

2 అతి సామాన్యుడినేనని తగ్గింపుతో జీవిస్తూ నన్ను బలపర్చు దేవుని సహకారంతో సమస్తము చేయగలననే ధైర్యంతో రోజు జీవించాలి. దేనికి పనికిరాను అనే ఆత్మన్యూనతా భావాల్ని దరి చేయనీయరాదు. నాకంత తెలుసు అనే అహంకారము పనికిరాదు. దేవుని ముందు తగ్గించుకొని మోకరిల్లి ప్రార్థించువారికి నిజమైన శాంతి సమాధానము ఆశీర్వాదము మెండుగా లభించును వారు ధన్యులు కాగలరు.

3దేవుడు + నీవు + కెరీర్ = విజయము

దేవుడు + ప్రార్థన = శక్తి

దేవుడు + కుటుంబం = సంతోషము

మనుష్యులను ఆశ్రయించాలి వారిని పొగడుచు అవసరాలకై ఆశ్రయించి మోసపోవుట కన్న దేవునినే సదా సుత్తించి ఆశ్రయించుటయే ధన్యత

4 ప్రతి వాని జీవితంలో యవ్వనకాలములో సమయము శక్తి వుండిన డబ్బు అందరికీ అందుబాబాటులో నుండకపోవచ్చు. మధ్య వయసులో డబ్బు శక్తి లభించినను అనుభవించే సమయముండదు. వృద్దాప్యంలో డబ్బు సమయం ఉంటాయి గాని ఒంట్లో ఓపిక గాని శక్తి గాని వుండవు. అందుకై అని సమయాలలో దేవునిని ఎల్లపుడు స్మరిస్తూ అయన చిత్తమును బట్టీ లోబడి జీవించుట కర్తవ్యము నిన్ను విడువను ఎడబాయననే వాగ్ధానము నమ్మి జీవించాలి.

5 జీవితంలో గొడవలు సమస్యలు ఎదుర్కనుట తప్పదు. ఒక అడుగు వెనక్కు తగ్గితే అన్ని బంధాలు నిలబడతాయి నీటి అలలు పైపైకి వచ్చినపుడు తల వంచితే ప్రాణము నిలబడుతుంది. ప్రాణము ఉన్నంత వరకే మట్టి మన కాళ్ళ క్రింద ఉంటుంది. ప్రాణము పోయాక మట్టి మన శరీరంపై ఉంటుంది. సంపాదించిన డబ్బు, కీర్తి ఏది నీవెంట రాదు క్రీస్తు కొరకు జీవించి ఆత్మలను సంపాదించిన విలువ మిగిలి పోతుందని తెలిసి తెలివిగా జీవించాలి?

6 సముద్రములో నీరు ఎంత వున్నను బిందెడు మంచి నీటికే విలువ ఎక్కువ ఇహ లోక సంపదలెన్ని ఉనన్ను మనలో నున్న మంచికే విలువ ఎక్కువ. మన జీవితాన్ని దేవుడు అరచేతిలో చెక్కుకొని భద్రపరిచాడని నమ్మాలి వృద్ధాప్యం వరకు కనుపాపగా కునుకక నిద్ర పోక కాపాడే దేవున్ని సదా నమ్మలి.

7 చిరునవ్వు చాల విలువైనది ఎంత క్లిష్టమైన సమస్యలనైనా పరిష్కరించగల తాళపు చెవివలె తెరచు సమర్ధతగలది గనుక చిరునవ్వు చెరగనీయ రాదు. స్వార్ధము విడనాడి, సుఙుగు గొఙుగులకు దూరంగా జీవిస్తూ యితరులపై అపవాదనలు వేస్తూ నేరారోపణ చేయకుండా గర్వముకు దూరంగా కోపము చిరాకులకు అతీతంగా వ్యర్ధ సంభాషణలతో కాలయాపన చేయరాదు. సమయమును సద్వినియోగము చేస్తూ బుద్ధిమంతులుగా ప్రవర్తించుట ప్రతి వ్యక్తి కర్తవ్యంగా ఎంచాలి?

8. ఆత్మీయ సహవాస బంధము అనేది అందమైన పుస్తకము వంటిది. అనుకోని రీతిగా సంభవించే పొరపాట్లు దానిలో ఒక పేజీ మాత్రమే. ఒక్క పేజీ పాడయిందని మొత్తము పుస్తకాన్ని చింపివేయరాదు. బంధాలన్నీ బలమైనవి విలువయినవని తెలుసుకో.

9. జీవితంలో ఎవరిని అకారణంగా ద్వేషించరాదు. ఎవరిపై అసూయపడ రాదు. అసూయపడేవారిని బట్టి ఆలోచిస్తే వారికంటే మనలోనే మంచిని

సహించలేక మన స్థాయికి చేరుకోలేక అసూయపడుచున్నారని త్వరలో గ్రహించగలవు. కొన్ని విమర్శలు మన మేలుకేనని గ్రహించగలము. విమర్శల ద్వారా మనలోని చిన్న చిన్నలోపాలు సరిచేసికోగల సదవకాశాలు ఇస్తుంది.

10. బురదలోని పద్మం మనకు గొప్ప జీవిత పాఠాలను నేర్పిస్తుంది. ఆ పద్మం ఉనికి లోపల బురద అయినను అది అంటనీయక పవిత్రంగా తన ఉనికిని కాపాడు కొనుటలో జాగ్రత్తగా పడినట్లే ఇహలోక మాలిన్యం అంటకుండ క్రైస్తవుడు పవిత్రతను కాపాడుకోవాలి.

11. సినిమాలో సంగీతం దర్శకత్వం చేస్తున్న కీరవాణి క్రీస్తును ప్రశంచించాడు ఎదుటి వ్యక్తిని రక్షించడానికి తన ప్రాణాన్నీ పెట్టిన దేవున్ని ఎక్కడా చూడలేదు యేసే రక్షకుడు అన్నాడు.

బి) రాంగోపాలవర్మ అనే వ్యక్తి చెప్పినదేమనగా దేవుళ్ళందరిలో గొప్ప దేవుడు యేసుక్రీస్తు మాత్రమె.

సి) ఫ్రెంచీ చరిత్ర కారుని మాటల్లో యేసుక్రీస్తు లేకుండా చరిత్రకు అర్థం లేదు.

డి) స్వామి వివేకానంద గొప్ప వాక్కులలో ఒక వేళ నేను యేసుక్రీస్తు కాలంలో పాలస్తీనాలో వుంటే నాగుండెల్లో ప్రవహించేరక్తంతో యేసు పాదాలను కడిగే వాడిని.

12. కెప్టన్ అనే గణిత శాస్త్రజ్ఞుడు నాకు దేవునిపట్ల అపారమైన విశ్వాసముంది. అన్ని విజయాలకు మార్గదర్శి ఆ క్రీస్తు మాత్రమె.

మిఖాయేలు గొర్భచివ్ ఈ ప్రపంచంలో మొదటి సామ్యవాది క్రీస్తును తెలిసికొని నేను సాటి మనిషిలో యేసును చూడగలను అన్నాడు.

13. మథర్ థెరిస్సా కూడా ప్రతి పేదవానిలో క్రీస్తునే చూడగల్గింది అందుకే ఆకలి గల వారికి రోగులకు సేవచేయగల్గింది. అందరిలో కన్పించే యేసునే అధికంగా ప్రేమించుట వల్లనే కుష్ట రోగి పుండ్లు కడిగింది. మరణాన్ని చేరుకున్న

వారికి ప్రేమను పంచింది.

14. సర్ ఐజక్ న్యూటన్ గారు బైబీలునుమించిన ప్రామాణిక గ్రంథం ఏ శాస్త్రాలలో లేదు అని అన్నాడు.

ఫేలిక్స్‌బ్రూక్ దైవత్వంలోని కృపకు మానవత్వంలోని గొప్పతనానికి మారు పేరే యేసుక్రీస్తు

15. థామస్ జపుర్ సన్ చెప్పినది ఏమనగా యేసు క్రీస్తు చేప్పిన మాటలు ఉన్నవి ఉన్నట్లుగా బోధించి వుంటే ఈ ప్రపంచమంతా క్రైస్తవులయ్యేవారు

ఆల్బర్ట్ గారు తెలిసికున్న సత్యము బైబీలు ఒక మహ జ్ఞాన గని దాన్ని ప్రతి రోజు చదివి ధ్యానించాలి. కీర్తనలలో దివారాత్రం వాక్యం ధ్యానించువాడు ధన్యుడు.

16. మనము పుట్టినపుడు మనల్ని ఎవరు వచ్చి చూచారో తెలియదు. మనము మరణించాక మనల్ని ఎవరు వచ్చి చూస్తారో తెలియదు. కాబట్టి బ్రతికి వున్నపుడే మనలో నున్నవారిని మనస్సారా ప్రేమించాలి. ఆప్యాయత అనురాగాలను పంచాలి. మనం మరణించాక కూడా జీవించే రీతిగా మానవత్వాన్ని చాటండి.

17. ఒక భక్తుడు వద్దు వద్దు అన్న మాటలు

ప్రార్థన చేయకుండా రోజును ప్రారంభించ వద్దు.
వాక్యం చదవకుండా బయటకు వెళ్లవద్దు.
తెలియని వారితో సంప్రతింపులు వద్దు
దేవుని సన్నధికి ఆలస్యంగా వెళ్ళవద్దు
దేవుని సన్నిధిలో నిర్లక్ష్యంగా వుండవద్దు
దేవునికి యిచ్చుటలో పిసినారిగా, లోబిగా వుండవద్దు
బీదలను కరుణించుట మానవద్దు
తల్లి దండ్రులను ఎదురించవద్దు
అన్యాచారాలు చేయవద్దు,      పాపం చేయవద్దు

యేసును నమ్మకుండా జీవితం ముగించవద్దు

18. నీకు నిజమైన శాంతి లభించాలంటే నీ జీవిత పరిస్థితులను చక్కబెట్టుట కాదుగాని, నీన్ను నీవు ఏమయివున్నావో గ్రహించుకోవాలి. అంతరంగంలో ఆత్మీయత ఆధ్యాత్మికత నిండుగా నిలుపుకుంటే అది కాపాడుకోగల్గితే, అది నీ ముఖంలో కాంతిని కనపరుస్తుంది.

19. ఏ ఒక్క క్రొవ్వొత్తి స్వంతంగా వెలుగలేదు. దానికి అగ్గిపుల్ల కాంతికావాలి ప్రతి వ్యక్తి జీవించాలంటే ఆధ్యాత్మికత తప్పక అవసరము. అపుడే సమర్ధవంతంగా ప్రకాశవంతంగా జీవించగలడు బయట ప్రపంచములో ఏమి సంభవిస్తుందో తెలిసి కోనప్పటికి అంతరాత్మలో ఏమి జరుగు చున్నదో ప్రతి వ్యక్తి మనసాక్షికి బాగా తెలుస్తుంది.

20. ప్రతి అందమైన అనుభవం పొందాలంటే దాని వెనుక దాటి వచ్చిన బాధపూరిత అనుభవం దాగి వుంటుంది. అది బాషకు అతీతమైనది కలలద్వారా లోతైన భావాల దార్వా, పెనవేసికున్న దివ్యానుభావాలే గొప్ప మార్పును తేగలవు.

21. దేవుడు నీకేమి కావాలో యిస్తాడు గాని నీవు ఏమి కోరుకుంటావో అది యివ్వడు. నీకవసరమైన వ్యక్తులను నీకందిస్తాడు. వారు నీకు సహాయం చేయగలరు. నిన్ను గాయపర్చి నీకు జీవిత సత్యాలు నేర్పిస్తారు. నీవేమి చేస్తే జీవీతం సార్థకం కాగాలదో అదే స్థితి నీకిచ్చి దీవించే సంకల్పంగలవాడు.

22. దేవునికి మన బలహీనతలన్నీ సమర్పించగా ఆయన అపార శక్తిని అందిస్తాడు. సంతోషకరమైన జీవితమిస్తాడు. కాని మన గమ్యం లోకంలో వస్తువులపై వ్యక్తులపై కాక దేవునిపై గురి నిల్పాలి.

23. నిన్న అనుభవాలనుండి నేర్చుకోవాలి వాస్తవంలో జీవించాలి. రేపటి కోసం సదా నిరీక్షించాలి. అదే అసలైన సమర్థవంతంగా జీవించుట సంతోషం మనేది ఆధ్యాత్మికానుభవం ప్రతి నిమిషము ప్రేమలో, కృపలో, కృతజ్ఞతతో కొనసాగిపోవాలి. మన తలంపులన్నీ మాటలు, మాటలన్నీ క్రియలు, క్రియలన్నీ

అలవాట్లుగా అలవాట్లన్నీ క్యారెక్టరుగా, క్యారెక్టర్ మన జీవితగమ్యం కాగలవు.
24. పావురాలవలె నిష్కల్మంగా ఉండాలి పాములవలె వివేకంగా ఉండాలని బైబీలు బోధిస్తుంది. ఆర్థికంగా అవగాహన లేక అమాయకంగా జీవిస్తే కుబేరులు సహితం వీధిపాలవుతారు చట్టలను తెలిసికోవాలి. నేరము కాకుండా చూచుకోవాలి. జీవితంలో ప్రేమ దేవుడిచ్చిన వరము ఆశాభావంతో ధనాత్మక తలంపులో ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలి.
25. చాల హడావీడిగా జీవించే జీవితంలో ప్రార్ధనా జీవతం క్లిష్టమైనది కేవలము ప్రార్ధనా జీవితమే బిజీ జీవితాన్ని సులభతరం చేయగలదు చాల సార్లు గొప్ప విశ్వాసం లభించాలంటే గొప్ప పోరాటాలుండాలి. గొప్ప సాక్ష్యాలన్నీ గొప్ప పరీక్షల నెదుర్కునట ద్వారా లభిస్తాయి. గొప్ప క్లిష్టపరిస్థితులను ఎదుర్కొనుట ద్వారా గొప్ప విజయాలందుకోగలము దేవుడే మనకు నిత్య వెలుగుగా చీకటిలో చిరుకాంతిగా నుంటే ఎల్లపుడూ దుఖం దినాలన్ని సమాప్తమగునని దృఢంగా నమ్మాలి.
26. దేవుని నమ్మితే దేనికి భయపడరాదు. దేవుడు వెలుగైయున్నాడు గనుక మనము అన్నీ చూడగలము. ఆయనే మన మనసైతే ఆయనద్వారా అన్నీ ఆలోచించగలము దేవుడు ప్రేమ అయివున్నడు గనుక నేను అందరికీ క్షమించగలను. ఆయన శక్తి బలమైయున్నడు గనుక నేను సదా నమ్ముతాను. ఆయనే నా జీవితాధారం అని ప్రతి క్రైస్తవుడూ నమ్మాలి అలాగు జీవించాలి
27. చిన్న కాంతి కిరణము ఎన్నోచీకటి నీడల్ని తరిమి వేస్తుంది. దేవుడు కొన్ని సార్లు ముంచుటకు కాదు మనల్ని కడిగి పరిశుద్దుల్ని చేయుటకే అందుకే సదా ప్రార్థించి దేవునికి సన్నిహితులము కావాలి. ప్రార్థన దేవునితో సంభాషించేది. ఎందుకంటే దేవుడు ప్రేమిస్తున్నాడు నమ్ముటను బట్టి ప్రార్థించుటకు యిష్టత కల్గుతుంది. ఆధ్యాత్మికత క్రియారూపం ఉండాలంటే దాని పూర్తి గమ్యం ప్రేమ ప్రభావమే జగమంతా దేవుని ప్రేమతోనె నిండిందని

నమ్మలి.

28. జీవితంలో గమనిస్తే మానవత్వం  అనెది మాత్రమె కులముల కతీతమైనది ఒకే మతముంది. అదే ప్రేమ మతం అందరికీ ఒకే భాష ఉంది. అదే మనసు తోనె మాట్లాడగలదు.  మనసున్న మనిషికే తెలుస్తుంది.

29. జీవితంలో చాల ఓర్పు కావాలి. మంచి స్థాయికి చేరాలంటే క్లిష్టమైన స్థితులన్నీ ఓర్పుతోదాటాలి మనము మనలో శక్తిని నమ్మకోవాలి  దేవుడు శక్తి నందించేవాడని  ఆయనను  ఆశ్రయించాలి.

30. సమర్థత అంటే ఏమి చేయగలమో అది నమ్మడము గాని, మన మనోనిబ్బరము అంతర్వాణి మాత్రమె మనము చేయగల పనిని నిర్దేశిస్తుంది. విజయము వరిస్తుంది సామాన్య పనులను యిష్టంతో చేసిసాధించాలి జీవితంలో ఎదుర్కొనే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని సాధిస్తేనే విజయము లభిస్తుంది. ప్రతి ఉదయం లేవగానే జీవించుచున్నది ఎందుకో ఆలోచించాలి ఊపిరి ఉందని సంతోషిస్తూ, ఆలోచించుట, ఆనందించుట, ప్రేమించుట వరమని తలంచాలి.

31. మంచి సత్ప్రవర్తనగల వ్యక్తి విలువ సంపదనకన్నా, డబ్బుకన్నా, ఘనత కన్నా గొప్పది. జీవితంలో అన్నీ అనుభవాలు విలువైనవే మంచివి మంచికానివి మన మనస్సును మృదయాన్ని సరిగ్గ తీర్చిదిద్దు సమర్థతనిస్తాయి.

32. ఆశావాది ఎల్లప్పుడు మంచి అవకాశాలకై కష్టాల్లో కూడా నిరీక్షణతోనె జీవిస్తాడు. నిరాశావాది ప్రతి అవకాశంలో నిరూత్సాహంగానే ఉంటాడు. మన మనోవైఖరిని బట్టి నిర్ణయాలుంటాయి. మంచి నిర్ణయాలను నిర్ణయించుకోవాలి.

33. నజ రేతులో ఒక నిరు పేద కుటుంబములో పుట్టిన యేసు అనే వ్యక్తి ఈ చరిత్రలోనె తిరుగులేని అధిపతిగా మారుట ఆశ్చర్యం కల్గిస్తుంది అని ఇంగ్లాండు చరిత్ర కారుడు వేల్స్ తేల్పారు.

34. దేవుడు మన కిచ్చిన ఉత్తమ బహుమతి 66 పుస్తకాలు కల్గిన పరిశుద్ధ

గ్రంథము. అది దేవునికి మనిషికి మధ్య అనుసంధానముగా నిలుస్తుంది తరతరాలుగా జీవితాల్ని మార్చు శక్తిగలది. భవిష్యత్తులో నిత్య జీవం గూర్చి సవివరంగా తెల్పగల్గిన గొప్ప గ్రంథము.

35. ఒక గొప్ప రాజుగానున్న వ్యక్తి నేను అసలైన రాజునుకాను, ఈ ప్రపంచానికి అసలైన రారాజు యేసు క్రీస్తు మాత్రమె అన్నాడు జాంబియా అధ్యక్షుడు ప్రెడ్రిక్ చెప్పినది యేసుక్రీస్తు లోకంలో రాజ్యాలకు చట్టాలకు వ్యతిరెకికాదు. కేవలము ఈ లోకాలకు రాజ్యాలకు మించిన దేవుని రాజ్యమున్నదని తెల్పాడు. అందరికీ ఉచిత రక్షణ నిత్య జీవాన్ని ప్రసాదించేది యేసే అని నమ్మలి.

36. సోక్రటీసు జీవితము అందరికీ సహనానికి మారు పేరుగా గుర్తిండి పోయినను ఒక పండితునిగానె మరణించాడు. అయితే యేసుక్రీస్తు దేవునిగానె మరణించాడు తిరిగి లేచి సజీవునిగా నున్నాడు

ఈ లోకంలో ధన బలము కంటె దైవ బలము గొప్పది,
భుజ బలంకంటె బుద్ధిబలం గొప్పది
అతిశయం కంటె అణుకువ గొప్పది
వీరత్వం కంటె వినయము గొప్పది
అభిమానం కంటె ఆత్మీయత గొప్పది
ఆవేశం కంటె ఆలోచన గొప్పది
పరిచర్య కంటె ప్రవర్తన గొప్పది
భూలోకం కంటె పరలోకం గొప్పది
అన్నినామముల కంటె యేసు నామమే గొప్పది.

37. ప్రతి క్రైస్తవుడు భూదిగంతాలలో క్రీస్తుకు సాక్షిగా ఉండాలని క్రీస్తు తెల్పారు బైబిలు పట్టుకొని సువార్త బోధించు వారి పాదాలు సుందరములని తెల్పారు. ఏది పాపమో కాదో సూటిగా చెప్పాలి. మారు మనస్సు లేని ప్రార్థన సేవ వ్యర్థము వేసే కానుకలు, పాడేపాటలు వ్యర్థము చేస్తున్న ఆచారాలన్నీ

పరలోకంలో ప్రవేశం కల్గించవు. నమ్మి బాప్తీస్మం పొంది నిత్య జీవమునకు అర్హులుగా సేవ చేయలి. క్రీస్తుకు సాక్షులై జీవించాలి.

38. పరిశుద్ధ గ్రంధాన్ని పఠించుటలో కొన్ని నియమాలు పాటించుట మంచిది.

యిష్టపూర్వకంగా చదవాలి, అది రక్షకుని మాట.

భయభక్తులలో చదవాలి అది సర్వ శక్తుని మాట.

ధ్యానపూర్వకంగా చదవాలి అది గొప్ప దేవుని చరిత్ర

ప్రతి దినము చదవాలి అది జీవాహరము

ప్రార్ధనా పూర్వకంగా చదవాలి అది పరిశుద్దాత్మ సహాయంతో

వ్రాయబడిన గొప్పనిధి

బైబీలును భక్తితో చేతిలో పట్టుకోని చదవాలి. మన చెవులతో వినాలి, విని విశ్వసించినచో గొప్ప దీవెన లభిస్తుంది.

39. యేసు పేరులోని ప్రత్యేకత

Joy ఆనందము దాగి ఉంటుంది

Excitement ప్రత్యేక భావోద్రేకముంటుంది

Satisfaction సంతృప్తినిస్తుంది

Understanding ప్రతి వ్యక్తిని అర్థం చేసుకొనుట

Salvation రక్షణ మహిమ గలదు

యేసునామంలో రక్షణ భద్రత వస్తాయి

40. క్రీస్తులో కొన్ని వాగ్ధానాలు నమ్మదగినవి

మీతో వుంటానని దేవుడు అభయమిచ్చారు యెషయా 43.1

కీర్తన 32.8 నిన్ను కనిపెట్టిచూస్తానన్నారు

దేవుడే వాగ్ధానములన్నీ యిచ్చువాడు నెరవెర్చువాడు. ఉత్తమ క్రైస్తవులుగా జీవించాలంటే ఉప్పుగా రుచికరంగా జీవించాలని హెచ్చరించారు. ఉప్పు లేని సమయాల్లో దానివిలువ తెలుస్తుంది. ఉప్పు వేస్తే అది గొప్ప రుచినిస్తుంది.

మన సంభాషణలన్ని ఉప్పు వేసినట్లుండాలని ప్రభువు తెల్పారు.
41. దేవుని స్వరూపంలోకి సృష్టించబడినందున ప్రతి వ్యక్తిలో వింతైన విలువలు, అందాల్ని మంచి మనస్సును గుర్తించుట ఆవశ్యకము ఈ భావం ఎలా ఉంటుందంటే, అందమైన తోటలో పిల్లగాలుల మధ్య వికసించిన పుష్పాలను చూచి పోందే ఆనందంవలె వుంటుందని మనస్సు గ్రహిస్తుంది.
42. మన జీవితంలో ఎదుర్కనే వ్యక్తులలో వెలుగు కన్పించగలదు. వారి గూర్చి ఎన్నడు చెడు మాట్లడరాదు. మానవత్వము మీద నమ్మకాన్ని పోగొట్టుకోరాదు. సముద్రపు నీటిలో కొంత భాగము మురికిగా నున్న నేమి సముద్రమంతా శుభ్రమైన మంచి నీరుగానె ఉందని నమ్మలి.
43. మనకు పూర్తిగా క్షమించుట  అవసరము ఆ అనుభవం ద్వారా దేవుడు నిన్ను గౌరవించి మరింత బలమైన విశ్వాసంగా నిన్ను తీర్చిదిద్ద గలరు. మన ఉత్తమ వ్యక్తిత్యము రెండు విషయాలపై ఆధారపడి వుంటుంది. మానసిక స్థితితో పాటు మనము సమయాన్ని సద్వినియోగం చేయుపద్దతి.
44. మత్తయి15.18 హృదయంలో దాగి వున్న సత్యాలన్నీ నోరు మాట్లడుతుంది. నారింజకాయ పిండితే నారింజ రసమే వస్తుంది. ఆపిల్ రసం రాదు అట్లేనే మనలో కోపం, భయం, అసూయ అసహనం తెలియకుండగానె అసంకల్పితంగా బయటకు వస్తాయి. క్రీస్తూ ప్రేమ హృదయం దాచుకున్న వారికి ప్రేమ, దయ, క్షమకరుణ బయటకు వస్తాయి. ప్రతి రోజు మన హృదయం మెట్లుందో ఒకసారి చూచుకోవాలి మనము వినేవన్నీ కూడా నమ్మరాదు. సత్యం కంటె అబద్ధం త్వరగా ప్రబలుతుంది మన తలంపులను మాటలను గూర్చి జాగ్రత్త వహించుట క్రైస్తవ విశ్వాసి కర్తవ్యము.
45. జీవితంలో ఎవరికైన ఎపుడైన యివ్వగల్గిన బహుమతి సమయము, అదే గొప్ప ధననిధి సమయము.

అందుకే శ్రమలలో నిజాయితిగా వర్తించాలి.

ఐశ్వర్యం అధికమయినపుడు వినయంతో సామాన్యంగా జీవించాలి.

అధికారంలో ఉన్నపుడు అతి సౌమ్యంగా సున్నితంగా వ్యవహరించాలి.

కోపము వచ్చినపుడు మౌనంగా వుండాలి.

ఈ నియమాలు పాటిస్తే జీవితంలో విజేతలు కాగలము.

46. తల్లులను గూర్చిన అమూల్యమగు తలంపులు లెక్కించ లేనివి.

Millian things she gives us

లెక్కించ లేని వేలాది అనుభవాలిచ్చును

only that she is growing old

రోజు రోజునకు వయస్సు పెరుగుచునె ఉంటుంది.

the tears she shed to save us

ఎంతో కన్నీరు కార్చి పెంచుతుంది

heart of purest gold

బంగారము వంటి హృదయముగలది

eyes with long sight shining

తల్లి కండ్లు దూర దృష్టిగలవి మాత్రము కాదు కాంతి గలవి

right and right she will always be

ఆమె ఏది చేసినా మంచి ఎల్లపుడు చేయగలదు

47. తల్లి అనగా అధికముగా జీతము అందుకొనగల బాధ్యతగల ఉద్యోగి అనవచ్చును ఆమె జీవితము స్వచ్ఛమైన ప్రేమ గలది. ఆమె ఉత్తమ ప్రవర్తనతో అందరినీ ప్రేమించగలదు. అందరి అవసరాలు గమనించగలదు. తల్లిని మించిన ప్రేమ ఏదీ ఉండదు.

48. ఒక ఆకు రాలుతూ చెప్పింది ఈ జీవితం శాశ్వతంకాదని

ఒక పువ్వు వికసిస్తూ చెప్పింది జీవించే ఒక్క రోజైనా గౌరవంగా జీవించమని

ఒక వృక్షము చల్లగా చెప్పింది, తను కష్టాలలో ఉన్న ఇతరులకు సుఖాన్ని

యివ్వమని.

ఒక హృదయము నవ్వుతూ చెప్పింది

అందరి హృదయంలో మంచి స్థానాన్ని సంపాదించమని

G Great గొప్ప స్థితిని ప్రభువిచ్చారు

R rewarding ప్రతి ఫలమిస్తారు

A Agree అన్నిశ్రమలూ అంగీకరించగలగడం

C Creative సృజనాత్మక శక్తి గల సమర్థత ఉంది

E Encouraging ఇతరులను ప్రోత్సహించే మంచివుంది

V victorious విజయవంతమైన

I instructive క్రియాత్మకంగా సమయస్ఫూర్తితో

J Jubiliant వేడుక చేసికోనునట్లు

A adventure సాహసోపేతంగా

Y yes ఔనని జీవించుచుండుట

G Good మంచి

A Avidude మనోవైఖిరితో

N Nice చక్కగా

T Transfermative అర్దం చేసికోనలగల

A active చురుకైన జీవితంగలది.

48. దేవుని నామాన్ని సదా స్మరించాలి. ప్రతి భాధ, ఒత్తిడి తొలిగించేది ఆయన నామమే దేవుని నామములు గొప్ప శక్తి, నిర్భయాన్నిచ్చే ప్రశాంతత, నెమ్మది యేసునామంలోనె వుంటుంది.

49. ధనవంతుడు సముద్రం లాంటివాడు ఆ నీరు దాహం తీర్చేది కాదు సంస్కారవంతుడు, దైవభక్తి గలవాడు మంచి నీటి బావివంటివాడు. ఊరందరికీ

మంచి నీటి బావివలె ఉపయోగ పడగలడు. సముద్రంలో ఎంత నీరున్నా బిందెడు మంచి నీటికే విలువ. నీ దగ్గర ధనమెంతవున్నా మంచితనానికే విలువ ఎక్కువ.

50. ఎవరైతే నీ నవ్వు వెనుక వున్న బాధను గుర్తిస్తాడో, ఎవరైతే నీ కోపం వెనుక నున్న ప్రేమను గుర్తిస్తాడో, ఎవరైతే నీ వెనుకనున్న అర్థాన్ని గుర్తిస్తాడో అతడే మంచి సహవిశ్వాసి, స్నేహితుడు మనము బాధ పడితే ఓదార్చేవాళ్లు కొందరుంటారు. ఎపుడు బాధపడతామో ఎదురుచుచేవారు కొందరు ఉంటారు మన ఆనందము దు:ఖము వారిదిగా భావించి ఆదరించేవారే నిజవిశ్వాసులు స్నేహితులు.

51. సైన్సులో ప్రాముఖ్యమైన పదాలు

1. నీరు – యేసునే జీవ జలపు ఊటనన్నారు
2. గాలి – నేనునీ ఊపిరినైయున్న నన్నారు. జీవము ఊదిన దేవుడు
3. ఆహారము – జీవాహరము నేనే అనుదినాహరమిస్తానన్నరు
4. వెలుగు –నేను లోకానికి వెలుగైయున్ననని క్రీస్తు చెప్పారు. మనల్ని కూడా వెలుగుగా ఉండమన్నారు.

52. యేది మేలు బైబీలులో వ్యక్తులు

జీవితంలో ఏదిమేలో తెలిసి కొనుట అవసరము.

సమూయేలు యవ్వన కాలమున ఏలీ కుమారుల వలె పాపము చేయుట కంటే తల్లి వలె ప్రార్థన చేయుటయే మేలు.

పారిపోయి చెరసాలలో పడుట యేమేలు ఎందుకనగా యేసేపు పాపము చేసి పరస్త్రీని సంతోషపెట్టుట మేలు కాదని తలంచాడు,

మోషే ఫరోకుమార్తె కుమారుడనిపించుకొని అల్పకాల పాపభోగము అనుభవించుట కంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుటయే మేలు

షద్రక్ మేషెక్ అబెద్నెగోలు విగ్రహనికి మ్రొక్కి పదవిని ప్రాణాన్ని కాపాడుట

కంటె అగ్ని గుండము మేలని తలంచారు.

దానియేలు జీవితంలో పారసీక రాజు కొరకు ప్రార్థించి ప్రాణము కాపాడు కొనుట కంటె దేవునికి ప్రార్థించి సింహాల గుహలో మరణించుట మేలని తలంచాడు.

దావీదు జీవితంలో దేవుడు అభిషేకించిన వ్యక్తిని చంపి రాజు కావడం కంటె తరుమబడి అరణ్యమునకు పారిపోవుట మేలు అని తలంచి శ్రమ అనుభవించాడు.

పౌలయితే ఉన్న స్థితిలో అసంతృప్తి చెందుట కంటే ఏ స్థితిలోనున్నను ఆస్థితిలో సంతృప్తి చెందుట ఎంచుకున్నాడు

చదువు, ఉద్యోగము, అందము, ఆస్తిని సంపాదించుకొని పాపములో జీవించి పాపములోనే చనిపోయి పాతేళమునకు వెళ్లుటకంటె యేసుక్రీస్తును సంపాదించుకొని పాప క్షమాపణ పొంది పరలోకము చేరుటయే మేలని ప్రతి వ్యక్తి గ్రహించి క్రీస్తును ఆశ్రయించాలి.

53. యితరులను విమర్శించుట కంటె అర్థం చేసికోవాలి ప్రోత్సహించాలి తీర్పు తీర్చుటకు త్వరపడరాదు. దేనికైనా కనిపెట్టుకంటె ముందుగనె దేనినైనా ఆరంభించి సఫలం చేసికోవాలి.

54. కొన్ని బైబీలు సత్యాలు

ఎవరు చెప్పారు నీవు పడివున్న చోటే వుంటావని

మోషే తన జీవితకాలమంతా నదిలోనే ఉండి పోయాడా

యోసేపు తన జీవిత కాలముతా గోతిలోనె ఉండి పోయాడా

షడ్రక్ మేషక్ అబెద్నెగోలు తమ జీవితకాలమంతా అగ్నిలోనె ఉండిపోయారా

దానియేలు తన జీవితకాలమంతా సింహాల బోనులోనె ఉండిపోయాడా

ఎస్తెరు తన జీవిత కాలమంతా బానిసగానె ఉండిపోయిందా

హన్నా తన జీవితకాలమంతా గొడ్రాలుగానె వుండి పోయిందా

అబ్రహాము తన జీవిత కాలమంతా పిల్లలు లేని వాడిగా ఉండిపోయాడా

బర్తిమయి తన జీవితకాలమంతా గ్రుడ్డివాడిగా వుండిపోయాడా

లాజరు తన జీవితకాలమంతా సమాధిలోనె ఉండిపోయాడా

యాయీరు కుమార్తె తన జీవితకాలమంతా చనిపోయిన స్థితిలో ఉండి పోయిందా

యేసుక్రీస్తు ప్రభువు ఎప్పటికీ నమాధిలోనె ఉండిపోయాడా

అదే విధంగా నువ్వు కూడా నీవున్నచోటునునె ఉండిపోవు, మిగిలిపోవు. దేవుడు నీకిచ్చిన వాగ్ధానం మరిచిపోరాదు. నీకష్ట స్థితిలో నిరుత్సాహంలో కృంగిపోక నిరీక్షణ విశ్వాసంతో జీవించు.

55. దేవుడెపుడు సరియైన కారణాల కొరకు నీ జీవితంలో సరిగా సమకూర్చ గలడని విశ్వాసించు చాలా సార్లు జీవితంలో దారులన్నీ మూసుకొని పోయాయని తలస్తాము. అవన్నీ తాళంచే బంధించ బడివుండవు. నీవు తలుపు తట్టుదువని నిరీక్షిస్తూనె వుంటాయి. ధైర్యంతో నిరాశ వదలి తలుపుతట్టాలి.

56. ఒక మనిషి మరో మనిషికి సూటవడు

నీవు స్లోగా వుంటే పాతకాలపువాడంటారు

ఫాస్ట్‌గా వుంటే మరీ స్పీడు మనిషంటారు

ఆత్మ విశ్వాసం ప్రదర్శిస్తే అహంకారమని

బాధ పడితే పిరికి వాడవని అంటారు

ఖర్చు పెడితే ఆడంభరమని అంటారు

అనుమానిస్తే ఎవరినీ నమ్మడు అంటారు

నమ్మితే అమాయకుడంటారు

మంచిగా ఉంటే చేతకానివాడంటారు

ఆవేదనతో అరిస్తే చేతకాని వాడంటారు

యిారీతిగా అపార్థం చేసి కొనేవారే ఎక్కువ అందుకై స్థిరులుగా జీవిస్తూ యితరుల

అభిప్రాయాలు పట్టించుకోరాదు దైవవాక్య ధ్యానం, పార్థన సహవాసము పరిశద్ధాత్మ కన్నీటి ప్రార్థనలు ప్రాధ్యాన్యతగా జీవిస్తే దైర్యంగా జీవించగలవు

57. జీవిత సత్యాలు కనువిప్పు కల్గిస్తాయి

కాలికి తగిలే ఎదురుదెబ్బలు నడక నేర్పిస్తాయి, అయితే మనస్సుకు గాయమైతే బ్రతకడం నేర్పిస్తాయి

పిలిచే హృదయం కన్నా తలిచే హృదయం గొప్పది. పిలుస్తూన్న హృదయంలో ఏదో అవసరముందనిపిస్తుంది. తలచుకొనే హృదయంలో నిండుగా అభిమాన ముంటుంది మంచి చేసిన వ్యక్తులను, మనకు కావలసిన వ్యక్తులను నిత్యం జ్ఞాపకం చేసుకుంటాము

58. ఒక సమర్థతగల ధైర్యవంతుడైతే జీవితం ఎలా నిర్దేశించుకొని విజయ వంతంగా నడిపించుకోవాలో తెలిసికొని సాగిపోగలడు. కంటినిండా నీరుంచుకొని కూడా, కళ్లల్లో కన్నీ రెందుకు గుండెల్లో గుబులెందుకు యేసే నీరక్షణ, యేసేనిరీక్షణ అని హాయిగా తన మనస్సుతో పాడుకొని తన కన్నీరు తానే తుడుచుకొని నిబ్బరంగా జీవించడానికి అలవాటు పడగలడు. కన్నీటిలోయలో కష్టాలలో కీర్తించిపాడగలడు. చిరు నవ్వుతో నేను బాగున్నానని చెప్పగలడు.

59. ప్రతి రోజూ నిరీక్షణతోనె జీవించాలి ఏదో ఒక మంచి జరుగుతుందనే ఆశ మనిషికి ధైర్యాన్ని స్ఫూర్తిని సమర్థతనిస్తుంది. మరణము జననము దేవుని హస్తాల్లోనె ఉంటాయి. దానికి సరియైన సమయము నిర్ణయించుట దేవుని వశంలోనె ఉంటాయి. మన జీవిత ఘట్టాలు చదువు పూర్తి చేసికోని ఉద్యోగం పొందుట వివాహము అన్ని సందర్భాలు సమయమును బట్టి నెరవేరు తాయిగాని దేవుని చిత్తము తెలిసికొని జీవితాన్ని ఎదుర్కొనుట చాల అత్యవసము. దానికి దైవచింతన, వాక్యం, ప్రార్థన, సహవాసము, సహకరిస్తా యని నమ్మాలి.

60. మన పుట్టుకను బట్టి ఎక్కువ ఆనందించేది మన తల్లిదండ్రులయితే, పురిటినొప్పులు భరించాక బిడ్డను చూచి తల్లి ఆనందిస్తుంది. పెరిగేకొలది బిడ్డ తప్పలుడుగులు, వచ్చీరాని మాటలు వింటూ తండ్రి సంతోషిస్తాడు. సరిగా బ్రతికి నపుడు ప్రగతి సాధిస్తూ మంచిని పెంచి చేస్తూ పోతే సమాజము అభినందించి ప్రశంసిస్తూంది. మరణించాక మన వారు జ్ఞాపకముంచు కొనేరీతగ గొప్పగా జీవించాలి.

61. ఆవేశలు, కోపాలు అనుబంధాలను దూరము చేస్తే మంచిమాట, చిరునవ్వు సహనము, ఓర్పు బంధాలను బలపరుస్తాయి. ధనవంతుడు సముద్రము లాంటివాడు. ఎవరికీ దాహము తీర్చతదు గాని సంస్కారం గలవాడు మంచినీటి బావివంటివాడు ఊరందలికీ మంచి నీరుసదా ఊరే బావిలాటివాడు. ఊరందరికీ ఉపయోగపడగలడు. సముద్రంలో ఎంత నీరువున్నా బిందెడంత మంచి నీటికే విలువ. నీ దగ్గర ధనమెంతున్నా మంచి తనానికే విలువ ఎక్కువ

62. జీవితంలో తల్లిదండ్రులను, బందువులను దేవుడే నిర్ణయించి శాశ్వతంగా వారినే బహుమతిగా యిస్తాడు. జీవించినంత కాలములో ఎందరో వ్యక్తులతో పరిచయాలు కల్గుతాయి కొందరు కలుస్తారు కొందరు దూరమవుతారు. కారణము అర్థము కాదు. అందుకే జీవించుచున్న కాలంలోనె మనష్యుల జ్ఞాపకాలెన్నో చిన్న గుండెలో పదిలంగా దాగి వుంటాయి మంచిని పెంచాలి, సహృదయం కల్గి వుండాలి, చెడు మాట్లాడకు చెడువినకు, చెడు చూడరాదు. ఇదే మంచి జీవితము.

63. మనకు జీవితంలో చేసే చెడు లేదా మంచి ఎప్పటికపుడు తెలియచెప్పేది జయాపజయాలు. జయము పొందుటకు జ్ఞానవివేకాలతో పాటు కష్టపడాలి. సోమరితనంతో జీవించక కలలు కంటూ కూర్చోరాదు. చాల చిన్న పనైనా సవ్యంగా చేస్తే మంచి ఫలితం లభిస్తుంది. దైవభక్తి జ్ఞానమునకు మూలమని

తెలిసికొని విజేతగా జీవించాలి.

64. నయనానందం క్షణికము హృదయానందం శాశ్వతం.

మంచి పనికి మించిన ప్రార్థన లేదు

మానవత్వానికి మించిన సంపదలేదు

మనిషికి మరణము వుంటుంది గాని మంచితనానికి మరణముండదు

నిశబ్దము ఫలము – ప్రార్థన

ప్రార్థన ఫలము – విశ్వాసము

విశ్వాసము ఫలము – ప్రేమ

ప్రేమ ఫలము – సేవ

సేవ ఫలము – శాంతి

65. స్వశక్తితో సాధిస్తేనె నిజమైన విజయము యితరులపై ఆధారపడి పని చేస్తే నిందించుకోవలసి వస్తుంది. దేవుడు సదా మానవుని గూర్చి చింతిస్తాడు ఆయన కను దృష్టి యదార్ధవంతులను బలపరుస్తుంది గనుక సదా నమ్మాలి.

66. శాంతి శక్తి అనే శక్తితో విజయం వరిస్తుంది ఓడిపోయానని ఆగి పోరాదు. సాధించాలి. జ్ఞానం అనేది సంపాదిస్తే వచ్చేది కాదు మనలో నున్న అజ్ఞానాన్ని వదలాది యేసుక్రీస్తును ఆశ్రయింస్తే జ్ఞానము లభిస్తుంది. మారు మనస్సు అనుభవంతో క్రొత్త జీవితం లభిస్తుంది.

67. భార్యతో జీవితం మెమొరీకార్డువంటిది

భార్యతో జీవితం ఎ.టి.ఎం కార్డు వలె సాగుతుంది.

పిల్లలు ఐడెంటిటీ కార్డు వంటివారు

తల్లి రీచార్జి కార్డు వంటిది

తండ్రి పాన్ కార్డు లాంటివాడు

మంచి స్నేహం క్రైస్తవ నహవాసము ఆధార్ కార్డువంటిది

బ్రతికినంత కాలము తీపిగుర్తులుపంచుకోవాలి.

# ఆత్మానందం కల్గించే పూలు నేర్పు సత్యాలు

## పూలవాజు - పువ్వుల ప్రత్యేకత



"మదర్స్ డే" అమెరికాలో ప్రత్యేకత గలది. తల్లులను గౌరవించే రీతులెన్నో ఆహ్లాదకరమైనవి. గొప్ప చరిత్ర ఉంది. తల్లులకు మరియు తాము ప్రేమించే వ్యక్తులకు పూలగుత్తి నందించి ఆనందపర్చుట పరిపాటి. యీ పూవులతో దాగిన సౌరభంతో పాటు అవి నేర్పే జీవితసత్యాలను గూర్చి కాలనీ, టామీ, గ్రైయిల్ అనే సృజనాత్మక తలాంతు గల వ్యక్తుల భావాల సంపుటి నిండిన ఆహ్లాదాన్ని పంచుతుంది. థాయిలాండ్‌లో ప్రింటు గావించబడిన పుస్తక పుటల్లో అందాలు తరచి చూడండి.

ఎ) **<u>అది ఒక వేడుక సమయం :</u>** ఒక పెద్దవిందు ఏర్పాటయిన రోజు రావాలంటే కొంత శ్రమించాలి. ప్రేమను చూపుటలో ఒకభాగంగా నిలిచేదే రంగుల పూలగుత్తి. మొదటిగా తోటలో సరియైన పూలు ఎన్నుకోవాలి. పూలమధ్య పచ్చని ఆకులు యిమడ్చాలి. ఏ స్థలంలో ఉంచాలో చూడాలి. సరియైన ఎత్తులోనే నియంత్రించాలి. యీ అమరిక నీకు ప్రియమైన స్నేహితులను గాని, నీకుటుంబీకులకు గాని, నీ తోటి ఉద్యోగులను గానీ, తాజాపూల అందంతో అలరింపజేయుటలో ఆనందముంటుంది. యిదేరీతిగా వివిధరకాల వ్యక్తుల కలయికలో దేవుని స్తుతించి ఆరాధించుటలో కూడా ఆనందము ఉందని గ్రహించాలి. ఒక తోటలో ఏ పూలు కావాలో ఏ మొక్కను ఏ స్థలంలో పెంచాలో తోటిమాలికి సరిగా తెలుస్తుంది.



అది తోటమాలికి ప్రతి మొక్క పట్ల వుండే పూలపై గల మమకారాన్ని సూచిస్తుంది. దేవుని దృష్టిలో మన ఉనికి కుటుంబాల్లో గానీ, సంఘంలో గాని నియంత్రించుటలో ఆయన హస్తక్రియ స్పష్టంగా కనిపిస్తుంది.

ఒక కుటుంబంలో 4వ కుమార్తెగా నిన్ను పుట్టించి, ప్రత్యేక

తలాంతులు, విద్యాభ్యాసమునిస్తే అది దేవుడు నిర్ణయించిన అనుభవంగా అంగీకరించాలి. ***ఫిలిప్పీ 1:6 : "మీలో సత్క్రియనారంభించిన వాడు చివరి వరకు కొనసాగిస్తారని నమ్మాలి."***

బి. ***A Choice Location దేవుని ఎన్నికలో నియమించిన స్థానము : నీవు నన్ను కలుగ జేసిన విధము చూడగా భయమును, ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి." అందుకు కృతజ్ఞత ఉందని దావీదు తెల్పాడు.***

ఏ స్థలంలో నిన్ను దేవుడు వుంచారో అక్కడే వికసించాలి. అది పరిపూర్ణంగా సంపూర్ణతలో అందాల్ని విరజిమ్మాలి. నన్నో మూలనే నాటారు. సూర్యకాంతికి దూరంగా వున్నానే" అంటూ మొక్క విసుక్కోదు. ఏ మొక్కకు ఎంత మట్టి కావాలో తోటమాలికి తెలుసు. ఏ వాతావరణం సరిపడుతుందో గమనిస్తాడు. ఒక దేశంలో పెరిగేది క్లిష్టమవుతుంది. ఆపిల్ చెట్లు ఇండియాలో దక్షిణ ప్రాంతంలో అరుదుగా పండుతాయి. జగత్తు పునాది వేయబడక ముందే మనలను గూర్చి దేవుడు ఆలోచించాడని నమ్మాలి. తన తోట అనే సృష్టిలో మనమే ప్రాంతంలో, ఎవరింట్లో జన్మించాలో దేవుడే నిర్ణయించారు కదా! విభిన్న మనస్సులతో తలాంతులతో ఒక కుటుంబంలో ఉంటూ జీవించుట ఆశ్చర్యకరమైన అనుభవమే కదా! ఏ విద్యాభ్యాసం అవసరమో, ఏ కలుపు మొక్కలు వంటి చేదు అనుభవాలను దూరపర్చాలో, ఇలాటి కత్తెర అనే క్రమశిక్షణ ద్వారా చెట్టును కత్తిరించాలో, ఏపుగా చెట్టు ఎదుగుటకు శ్రద్ధ వహించాలో తోటమలైన దేవునికి మొక్కనైన నిన్ను నన్ను పోషించుట తెలుసు. నీ స్థలము



మరొక్కరు తీసుకొని ప్రత్యేకంగా నీ జీవితం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని గ్రహించావా? దేవునికి మన ప్రతి ఆలోచన, మనము పలికే ప్రతిమాట, క్రియ గ్రహించు నేర్పు ఉంది. "నీవు బహుగా ఫలించాలని, సమృద్ధిగా ఫలించాలని, ఆరోగ్యంగా ఆనందంగా ఎప్పుడూ సంతోషంగా శాంతితో జీవించాలనే తపన వల్ల నిన్ను సరిచేస్తూ నడిపిస్తూ గాడాంధకారపు లోయల్లో కూడా ఏ భయాలు తాకనీయని రీతిలో

కృపాక్షేమాలనిస్తూ మేపరిగా వేపరిగా నడిపించుట గుర్తించగలవా? తగిన కృతజ్ఞతతో ఆయనను వెంబడిస్తూ జీవితయాత్రను సుఖమయం చేసుకోవలని ప్రయత్నిస్తున్నావా?

"ప్రభూ, నీవు సామాన్యము కాని అద్భుత దేవుడవు. నీవు ఏ స్థితిలో ఎక్కడ నన్ను నాటి సంరక్షిస్తున్నావో, అక్కడ విసుక్కోని రీతిగా జీవించే ధన్యత నిచ్చి వికసించి పుష్పించు కృపనీయండి. ఆమెన్.

సి. *మొక్కనాటుటకైన సిద్ధపాటు : ఎఫె : 3:7-18* ***"మీరు దేవుని సంపూర్ణతతో పూర్ణులగునట్లు ప్రేమయందు వేరుపారి స్థిరపడి సమస్త పరిశుద్ధులతో కూడా దాని పొడవు, వెడల్పు, లోతు ఎత్తు, ఎంతో గ్రహించుటకును జ్ఞాపకమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలుసుకొనుటకు శక్తిగల వారు కావలెనని ప్రార్థించుచున్నాను. ఒక మొక్క చక్కగా పెరగాలంటే బలమైన ఎరువు కావాలి. ఆ మొక్క వ్రేళ్ళన్నీ నీటిని స్వీకరించి లోతుగ నిలచి మొక్కను జీవింపచేయాలి. కలుపు మొక్కలకు దూరంగా, రాతినేల కానిదిగా ఉండాలి.***

మత్తయి 13 : 1-3, మార్కు 4:1-12, లూకా 8:4-8: విత్తువా, ఉపమానంలో నేలలో రకాలున్నాయి. ముళ్ళున్న స్థలము, రాతినేల, సరియైనవి కావు. విత్తనాలు విత్తిననూ ఫలితముండదు. దేవుని వాక్యం మన హృదయమనే నేలపై ఏ స్థితిలో ఫలిస్తూ నిలుస్తుందో తెలియజెప్పారు. మంచి సుతిమెత్తని నేలపై పడిన విత్తనమే ఏపుగా ఫలించగలదు. నీ జీవితంలో సరిగా ఫలించే స్థితి లేనందు వల్ల, నిన్ను ఆటంకపర్చే, నీ శాంతిని ఆనందాన్ని దొంగిలించే అనుభవాలున్నాయా ఆలోచించగలవా? ఏ దురాలోచనలు దుష్టక్రియులు నిన్ను ఆనంద జీవితానికి ఆటంకాలనిస్తున్నాయెూ గ్రహించి ఆ కలుపుమొక్కల్ని తొలగించుకో. క్రీస్తు జీవ జలాల్ని నీకందించి, రాతినేలను సాగుచేసి, రాళ్ళను ఏరిపారవేసి, కలుపుమొక్కల్ని పీకేసి, మొక్కను సరిగ్గా పెంచినట్లు, నీలో గొప్ప అనుభవం



రావాలని క్రీస్తు సిలువలో ప్రాణం పెట్టిన ప్రేమను తలంచుకో. నూతనంగా తాజాగా అనుదినము క్రీస్తు వాత్సల్యము నూతనంగా పుద్తుందని గ్రహించు. "ప్రభువైన క్రీస్తూ, నీ పరిశుద్ధమైన పరిచర్య నాపట్ల జరిగించండి. జీవజలాల నీటలో నన్ను ముంచి నాలో రాళ్ళను కలుపుమొక్కలనే చెడును తొలగించి మంచి మొక్కగా పుష్పించే ధన్యతనిచ్చి నా మొక్క పుష్పించిన పుష్పాల్ని లోకం చూచి ఆనందించే కృపలో నా క్రియలు సత్ఫలితాలనిచ్చు ధన్యతనియ్యండి. నీవే మంచి కుమ్మరివి. నేను, నీ చేతిలో మట్టిని, గనుక కరిగించి, విరిగించి, రూపొనరించి, నిండించి, నీవుపయోగించే పొంగిపొరలే పాత్రగా మలచండి." ఆమెన్.



డి. **నిలకడగా నిలిచి పుష్పించుట :** హెబ్రీ 10 : 23-24 "వాగ్దానము చేసినవాడు నమ్మదగిన వాడు గనుక మన నిరీక్షణ విషయమై మన ఎన్నుకొనినది నిశ్చలముగా పట్టుకొందము."

తోటమాలి తోటను పెంచు సమయంలో ఎవరూ గుర్తించలేరు. ఆ తోటలో మొక్కలు అందమైన పూలనందించగా చూచి ఆనందిస్తారు. ఆ మొక్కలు ఎంత ఎత్తులో పెరగాలో, క్రిందికి వాలిపోతున్నాయేమో సూర్యరశ్మి సరిపోతుందా? సీతాకోకచిలుకలు, తేనెటీగలు ఆకర్షించే స్థలంలో నున్నాయా, యివన్నీ ఆలోచిస్తారని నీవు గ్రహించావా?

నీవు ఎంచుకున్న స్నేహితులు ఎట్టివారో, నీవు ఫలించడానికి సహకరిస్తున్నారా? నీ మంచి స్నేహితులతో నీ అభివృద్ధిని పెంచురీతిగా నీకు అనుమతిస్తున్నారా? నీ పెరుగుదలకు అభివృద్ధికి నిన్ను ఆటంకపర్చే స్నేహితులున్నారా? నీకు మంచి సహకారాన్నిస్తూ, ప్రోత్సహిస్తూ, ఆహ్లాదాన్నిస్తూ, నీవు చెప్పుకొనే గోడంతా ఓర్పుగా వింటూ, నిన్ను సంరక్షిస్తూ, ప్రేమిస్తున్నారా లేదా చెడు ప్రభావాన్ని కల్గించి, ఆత్మీయంగా రోగాల్నందించి అభివృద్ధి ఆపివేసే ఆటంకాల్ని కల్గించి బాధిస్తున్నారా? **హెబ్రీ *10:24* : ప్రేమ**



***చూపుటకు సత్కార్యము చేయుటకు ఒకరికొకరు పురికొల్పుకోవలెనని" ఆలోచించాలని పౌలు నేర్పించుచున్నారు.***

"ప్రభువైన యేసూ, నేను నా స్నేహితులకు ప్రోత్సాహాన్ని, ఆనందాన్ని పంచు వ్యక్తిగా మార్చండి." ఆమెన్.

ఇ. ***సున్నితంగా పెంచుట : మత్తయి 6:33-34 : "మీరు ఆయన రాజ్యాన్ని నీతికి వెదకండి. అప్పుడన్నియు మీకనుగ్రహింపబడును. రేపటిని గూర్చి చింతింపకుడి. ఏనాటి కీడు ఆనాటికి చాలును."***

తోటమాలి ఎండవేళల్లో తన మొక్కల్ని ఎట్లు సంరక్షించాలో ఎరిగినవాడై జాగ్రత్తలు తీసుకోగలడు. తనకు ఏ మొక్కకు ఎట్టి ఎరువు కావాలో, ఎంత నీరు కావాలో తెలుసు.

వ్రేళ్లు లోతుగా పాతుకున్నాయా లేదా? గుల్లగా వేళ్ళుండి పక్కనే కలుపు మొక్క దాని బలాన్ని గుంజుకుంటూ ఆ మొక్కను బలహీనపరుస్తుందని గమనిస్తూ మెల్లగా కలుపుమొక్కను పెరికివేసి అతిశ్రద్ధతో ఎరుపువేసి నీరుపెట్టి బలంగా ఏపుగా పెరిగే పరిస్థితి కలిగిస్తాడు. నిరుత్సాహాలు, స్నేహితుల చెడు సలహాలు, సహవాసం నిన్ను ఆత్మీయంగా కృంగదీస్తే దేవుడు గమనించి, చీడపురుగుల్ని నశింపజేసిన తోటమాలివలె నీవు ఎదుర్కొనే శ్రమలు నిన్ను బెదిరించే సమయాల్లో, నీ శాంతిని దొంగిలించే వేళల్లో, నీకు కావలసిన ఆత్మీయ సంపదను ఏదోరీతిగా నీకందించునట్లు ప్రయాసపడుట నీవెరుగుదువా?



నీలో అట్టి గుర్తింపునిచ్చి నీ బలహీనతలు సుళువుగా చిక్కులు పెట్టు పాపాలు గ్రహించి వాటిని ఒప్పుకొని వాక్యపు వెలుగులో వినయంతో విశ్వాసంతో సరిచేసుకొని నీ విశ్వాసం వికసింప జేయుటకు ప్రయత్నిస్తారు. తెలుసుకో. తండ్రీ, నీ సూర్యకాంతి నాపై ప్రసరింపజేయండి. నీ ప్రేమలో నేను ఫలించి తరించు కృపనీయండి." ఆమెన్.

ఎఫ్. **క్రీస్తు ప్రేమను నోటితో ఒప్పుకొనుట :** ఎఫె : 4 : 7-12 : వివిధ కృపావరాల నిచ్చారు. తాజాగా వాజులో అమర్చిన అందమైన పూలు నవ్వలేవు గానీ మౌనంగా మాట్లాడగలవు. హృదయాన్ని స్పర్శిస్తాయి. ప్రేమను వ్యక్తం చేస్తాయి. ప్రేమికుల పువ్వులందించి ప్రేమ వ్యక్తము చేయుట పరిపాటి. ఆస్పత్రిలో రోగులకు పూవులందించుట పుట్టిన రోజుల్లో అభిమానంతో పూలనిచ్చుట వాడుకయే. ఆపూవులను వికసింపజేయుటకు ఆ తోటమాలి శ్రమను గూర్చి ఎన్నడైనా ఆలోచిస్తున్నామా? పూలు పుష్పింపజేసే తోటమాలి తన పంటను యితరులతో పంచుకుంటున్నారు. వింత అందాల్ని ఆనందాన్ని తనవారికి వెదజల్లుతున్నారు. వికసింపజేస్తున్నారు. కూరగాయలు పండించే తోటమాలి ఆహారాన్ని ఆరోగ్యాన్ని యితరులకు అందించే ప్రేమగలవాడై యుంటాడు. అట్లే మనపట్ల అపార ప్రేమతో తోటమాలి వలె, దేవుడు శ్రమించగలడని గ్రహించామా? తన కృషితో సుందరమైన చేతిపని ద్వారా ఫలితాన్ని నీ ద్వారా యితరులు ఆనందపడాలని కోరుకుంటున్నారు. కొన్నిసార్లు కొమ్మల్ని కత్తిరిస్తూ, స్థలం మార్పు చేస్తూ సమృద్ధిగా ఫలించి యితరులకు నీ ద్వారా ఆహ్లాదాన్నివ్వాలని కృషి చేయుట గుర్తించు. ఎడతెగక నీరు పెడ్తూ, అణిచిపెట్టే కలుపు ఏరేస్తున్న చెట్లు నిన్ను బాధించు వారి బారి నుండి తప్పిస్తూ సంరక్షించుట ఎరుగుదువా? అంతేకాదు. ఆయన చూపే ప్రేమను నీవు సరిగా గుర్తించాలని తపిస్తున్నట్లు గ్రహించావా? నిస్సిస్థితిలో నిల్పుటకు దేవునికి ఒక ప్రత్యేక ఉద్దేశ్యముంది. వాజులోని పూలు ఆనందాన్ని పంచే పని కల్గియున్నట్లుగా, నీ ఉనికి ద్వారా నీ ప్రేమ ద్వారా, నీ క్రియలు, మాటలు, నీ సంపూర్ణ



జీవిత విధానం ద్వారా క్రీస్తుప్రేమను యితరులకందించాలని యితరుల హృదయాలను రంజిల్లునట్లు కృప చూపాలని ఆశిస్తున్నారు. కొన్నిసార్లు నీ మాటలు కాదు. నీవు జీవించే జీవితమే యితరులలో ప్రభావాన్ని తేగలదు. "ప్రభూ, నీవు కోరినట్లు జీవించే ధన్యత నీయండి." ఆమెన్.

జి. **కృతజ్ఞతాభావంగల తోటలో :** సామెత 17:17, గలతి 5:13 – స్నేహితులనే పూలగుత్తి. స్నేహితుడు అన్ని సమయాల్లో ప్రేమిస్తాడు. ప్రేమ కల్గిన వారై ఒకరికొకరు దాసులై యుండుడి."

ఒక పూలవాజులో విభిన్నపూల అందాలున్నట్లు నీకున్న స్నేహితుల విభిన్న మనస్తత్వాలు, వారికున్న తలాంతులు వారి అందాలు విభిన్నంగానే వున్నప్పటికీ అవన్నీ కలసి ఒకే అందాల్ని అందిస్తాయి. ప్రతి స్నేహితుడు యిచ్చే ఆనందం వినూత్నమైనదే. అట్టి ప్రేమనందించే దేవుడు అభినందనీయుడే. గులాబీ : గులాబీ అందాన్ని



గమనించావా? అది మొగ్గగానున్నపుడు గమనిస్తే వాటి రేకులన్నీ అతుక్కొని బంధంతో నిలిచియుంటాయి. క్రమంగా విచ్చుకొనిత దొంతరలుగా పూరేకులు విడిగా కల్పిస్తాయి. దానికొక కేంద్రస్థానముండి దాని చుట్టురేకులన్నీ గుండ్రంగా అందంగా అమరిపోతాయి. కొన్నిసార్లు మొగ్గగా న్నున పూవులో కేంద్రాన్ని గుర్తించని రీతిగా నీకు అర్ధంగాని మనస్సుగా నీ స్నేహితులున్నారా? కొంతకాలానికి వికసించిన పూవు వలె దాని కేంద్రము వునికి, చుట్టూ రేకుల అందాన్ని స్పష్టంగా చూడగల్గినట్లుగా నీవు సరిగా గ్రహించగలవు.

**లిల్లీ : ఎన్నడైనా తెల్లని అందమైన లిల్లీ పూవును గమనించావా? లోయలో అందాలన్నీ అందించే లిల్లీ పూవు, కష్టాలలో నిలిచే అను భావాన్ని సూచిస్తుంది.**

రోమా : 5 : 3-5 : శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను

కల్గిస్తుంది. శ్రమలో అతిశయించాలి అని నేర్పుతుంది. లిల్లీ పుష్పం మనకు నేర్పిస్తుంది. నీలిరంగులో నున్న మర్చిపోవద్దు అనే పూవుల్ని చూచావా? ఎవరైనా మనలో ఉండి దూరంగా జీవించడానికి వెళ్లిపోవునపుడు గుడ్‌బై చెప్పునట్లు యీ పూలు జ్ఞాపకం చేస్తాయి. కొన్నిసార్లు ప్రియమైన వారికి శాశ్వతంగా దూరమయిపోతాము. ఆయన చేసిన ఉపకారములనెన్నడో మర్చిపోగానే సత్యాన్ని యీ పూలు బోధిస్తాయి. ప్రభూ, గులాబీ, లిల్లీ, నీలిరంగు పూలు వంటి స్నేహితులను నాకిచ్చినందుకై వందనాలు." ఆమెన్.



హెచ్. ***మంచి ఉపకారాలనందించే పూలగుత్తి :*** నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. కీర్తనలు : 103 : 1-2 ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము." ఒకరోజు తోటలో వివిధ రంగులతోనున్న అందమైన గులాబీలను దర్శించగా ఉషోదయంతో మారాయి. బిందువుల స్పర్శతో సువాసనలనందించే గులాబీల ఉనికి దేవుని మెల్లని స్వరాన్ని వినిపింపజేస్తుందని భక్తులు తెల్పారు. ఒక్కొక్క రంగుతోనున్న గులాబీపూవు ఒక్కొక్క ప్రత్యేక ఉపకారాన్ని వివరిస్తుంది. ఆత్మ ఫలాలన్నీ కలబోసి ఎంతో ఫలితాన్ని అందించిన రీతిగా మన సమాజంలో నున్న సోదరీ సహోదరుల సాహచర్యం వింత అనుభూతుల్ని ఆనందాన్నందిస్తాయి.

ఐ. ***ఎర్రగులాబీ :*** యిది ప్రేమను కనపరుస్తుంది. ఆత్మఫలాలలో ప్రప్రథమమైనది ప్రేమే. ఆత్మీయ జీవితాన్ని పెంచే అనేక సంఘ కాపరులు నమ్మకమైన ప్రేమను, సేవను కనపర్చి ఆశీర్వాదాన్నందిస్తారు. ప్రతివారం క్రమం తప్పక అందించే బోధలో క్రీస్తు రక్తము ఎట్టిదైనదైన మన పాపాలన్ని పరిహరిస్తుందనియు అవధులు లేని ప్రేమత్యాగం మన ప్రతి మలినాల్ని తొలగించేదని తెలియపరుస్తుంది.

జె. **గులాబిరంగులోనున్న గులాబి :** గులాబిరంగు కృపను వింత సోయగాన్ని తెలియజేస్తుంది. నీపట్ల దయతోను, మన్ననతోను మర్యాదనిస్తూ ఆప్యాయత చూపే నీ సన్నిహిత స్నేహితులను సూచిస్తుంది. వీళ్ళంతా నిన్ను ఆశీర్వదిస్తూ ప్రోత్సహిస్తూ నీ వ్యక్తిత్వానికి రూపమిస్తారు. ఆదరంగా ఆహ్వానించే మనస్సుతో ప్రేమిస్తారని పింక్ గులాబీలు తెల్పుతాయి.



కె. ***తెల్లని గులాబీలు :*** పవిత్రతను, గౌరవాన్ని సూచించేవిగా నిలుస్తాయి. “నేను దేశమును పాడు చేయకుండునట్లు, ప్రాకారమును దిట్టపరుచుటకు బద్దలైన సందులలో నిలుచుటకు తగిన వారికై వెదకినట్లు వ్రాయబడింది. అలా వెదికితే దొరికే విజ్ఞాపనా ప్రార్ధనలు చేయువారే తెల్లగులాబీలు వారి ప్రార్ధనలు. లోతైన ఆత్మీయత గలవి. అవి నమ్మకాలతో వినయంతో మన అవసరాలను ప్రభువు చెంత నుంచి ప్రార్ధనా సహకారాన్నందిస్తారు.

యల్. ***నారింజరంగులోనున్న గులాబీలు (ఆరంజ్ రోజెస్) :*** యీ గులాబీల ఉనికి ఆసక్తిని అందించేవిగా వుంటాయి. సంఘంలోనున్న యవ్వనస్తులను, పిన్నలను ఆప్యాయంగా చేర్చుకొని, వారికై క్రీస్తు శ్రమపట్ల తపనకు ఆసక్తిని పెంచేవారిని సూచించేవి. యీ నారింజరంగు గులాబీలే. వీరు సువార్త ప్రకటన పట్ల ఆతృత కల్గి క్రీస్తును సేవిస్తారు. “ప్రభువైన యేసూ, నా సంఘంలో వివిధ రంగాల్లో సేవించే వ్యక్తులను బట్టి నీకు కృతజ్ఞతలు వారు మాకు ఎంతగానో ఆశీర్వాదకరంగా నున్నారు. వారిని బట్టి ఎంతగానో స్తుతిస్తూ నిన్ను ఘనపరుస్తున్నాను. ఆమెన్.

ఎమ్. ***స్తుతి అనే పూలగుత్తి :*** సైన్యముల కధిపతియగు యెహోవా నీ నివాసములు ఎంత రమ్యములు!

దేవుడు తన హస్తాలతో సృజనాత్మకంగా నున్న సృష్టిలో అందమైన పువ్వుల పట్ల తీసుకున్న ప్రత్యేక అందాలకై స్తుతించి కృతజ్ఞత తెల్పుచున్నామా? అదే

మన ఆరాధనకు యోగ్యమైన వనరులు. ఒక్కసారిగా ఆలోచిస్తే యీ కృతజ్ఞత, దేవుని ఆరాధించుటకు ఆలంబనమవుతుంది.

ప్రముఖ కళాకారులకు, సంగీత ప్రియులకు వాళ్ల వూపిరిలోనే సౌందర్యాన్ని ఆస్వాదించగలరు. యీ సౌందర్యాలన్నీ బయటపడిన తర్వాత మన తోటివారు గుర్తించి ప్రత్యేకంగా స్తుతించుటకు ప్రోత్సహించబడతారు. 2 కొరింథి 2 : 14 క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసన కనపరచును. ఆయన యందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సాహముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము.

దేవుని గూర్చిన జ్ఞానం యింపైన సువాసనగ అన్ని ప్రాంతాలకు విస్తరించగలదు. అందుకే గొప్ప రచయితలు, కళాకారుల రచనలు శిల్పాలు పటాలు, బైబిలులోని ప్రముఖుల చరిత్రలు, పటాలు వ్యాఖ్యానాలన్నీ గ్రంథాలయాలు, మ్యూజియాలు నిండిపోయి వుంటాయి. వేదికలపై సంగీతగానాలు చేసే గాయకులు కోకొల్లలు.

సృష్టి అంతా దేవుని స్తుతిస్తుంది. భూమి, ఆకాశము దేవుని మహిమ మౌనంగా చాటుతుంది. సముద్రమా, అగాధ జలములారా అందరూ స్తుతించాలి అని దావీదు పల్కాడు. యివన్నీ మన హృదయాలను స్పందించి సృష్టిని తిలకిస్తూ సృష్టికర్తని ఆరాధించే ధన్యతనిస్తాయి. సృష్టి అందాలు మన దేవుని ముందర సాష్టాంగపడి స్తుతించు భాగ్యం కల్గిస్తాయి. ప్రభువా, మా జీవిత గమనంలో నీవు సృష్టిలో దాచిన నిధివంటి సౌందర్యాలన్నీ మాకు ప్రత్యేక బహుమతిగా అందించినందుకై నిండు కృతజ్ఞతలు. అవి మాకు వినోదాన్నిస్తాయి. నీవందించే సృష్టిలో సృజనాత్మక అందాల పట్ల సరియైన అవగాహన కల్గించండి. మా మనోభావాలకు మాటలివ్వండి. మా నోటితో యితరులకు తెల్పిన వివరాలను బట్టి మాతో పాటు వాటి విలువలను గ్రహించి ఆనందించే ధన్యతనివ్వండి. ఆమెన్.

**ఎన్. అపురూపమైన అమూల్య జ్ఞాపకాలు నిచ్చేదే పూలగుత్తి.**

**యెషయా:** గడ్డి ఎండిపోవును. దాని పువ్వు వాడిపోవును. మన దేవుని వాక్యము నిత్యము నిలుచును.

పూలగుత్తులు మదర్స్‌డే సందర్భంలో ప్రత్యేకత సంతరించుకుంటాయి. ప్రతివ్యక్తి పువ్వుల గుత్తి వాడుటలో జ్ఞాపకాలు కల్గి ఉంటారు. పెండ్లి కుమార్తె చేతిలో పట్టుకొనే పూలగుత్తిలో అందమైన పూలుంటాయి. వాలంటైన్ రోజు ప్రేమికులు ఒకరికొకరు పూలు అందించుకొని ప్రేమ కనపర్చగలరు. క్రొత్త సంవత్సరం రోజు పూలగుత్తిలు మార్చుకొనుట అందరి అలవాటు. క్రొత్తగా పెండ్లయిన వధూవరుల ప్రేమ సంకేతాలు పుష్పగుచ్ఛాలే. ఆస్పత్రిలో రోగులను



దర్శించే సమయాల్లో గెట్ వెల్‌సూన్, త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాననే మాటతో పాటు పూలుంటాయి. సాధారణంగా సమాధిపై పూలుంచి ప్రేమను వ్యక్తం చేస్తారు. సమాధిపెట్టెపై లోపల పూలుంచుతారు. దేవుడు నేర్పించే పాఠాలన్నీ చాలా విలువైనవి. సాధారణంగా గడ్డి వాడిపోతుంది. పూలరేకులు వాడిపోతాయి. ఈ భూమిపై కొద్దిరోజులే జీవిస్తాము. మన జీవితాలను దేవుడు స్పర్శించినచో ప్రతి అనుభవంలో దేవుడు మనకు మనోబలాన్నిచ్చి, ఆదరించి దేవుని సజీవవాక్యం మనలను సంరక్షిస్తారు. ప్రభువా, అనుదినం క్షణం నీ సన్నిధి నాతో రావాలి. నాతో నిలచియుండి బాధలు అధికమైనపుడు, నిరాశతో కృంగినపుడు నీ ఉనికిని భరించే కృపనీయండి. నా బలహీనతలు క్షమించండి. నీ చిత్తస్వరూపంలోకి నన్ను మలచండి. ప్రతి అనుదినానుభవాల్లో నా దివ్య వాక్యభావాలన్నీ నా గుండెలో పదిలపర్చండి. ఆమెన్.

ఒ. **మనల్ని సంరక్షించే పూలగుత్తి :** మత్త : 6 : 28 యేసు మీరు ఎందుకు చింతిస్తున్నారు? లిల్లీ అనే అమ్మాయికి డాన్సు సమయంలో పువ్వులు సమకూర్చుకున్నారు గానీ ధరించే బట్టలు క్రొత్తవి కోనే సొమ్ములేని పేదవారు. దేవుడే చూచుకుంటాడని తల్లీబిడ్డ ప్రార్థించుకున్నారు. అద్దం ముందు చాలాసార్లు డాన్సు ప్రాక్టీసు చేసుకొంది. అమ్మా, నా స్నేహితురాలు డ్రెస్సును సైజు చేసుకొని కట్టుకుంటే నాకు సరిపోతుంది. అని ఆ డ్రస్సు సర్దుకొని అందంగా డాన్సు చేయగా అందరూ మెచ్చుకొన్నారు. వారు దేవుని స్తుతించారు. దేవుడు పువ్వులను

ద్రస్సును సమకూర్చినందుకు స్తుతించారు. ప్రభువా, అన్ని చింతలు బాపి సేదదీర్చు నీకే స్తుతి. ఆమెన్.

పి. **శాంతినిచ్చే పూలగుత్తి. క్షమనిచ్చే పూలగుత్తి. రోమా 18 : 13 :** మీరు పరిశుద్ధాత్మను పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారై విశ్వాసం ద్వారా సమస్త ఆనందంలో, సమాధానంలో ప్రభువు మనలను నింపుతారని పౌలు తెల్పారు.



పూలగుత్తిలో పచ్చని ఆకులు అమర్చినట్లు మన ఆనందానికి యిహలోకంలో సుఖాలు, ఆనందాలు కూడ సమకూర్చి, మనపట్ల ప్రత్యేక శ్రద్ధ కల్గి వుండి దేవుని స్తుతించుట మన ఆశయము. మన నేతృత్వంలో స్థిరపడుటకు అందమైనగుత్తిలో పచ్చని అలంకరణనే ఆత్మల అందాలను యిమిడ్చిపెడ్తారు. యీ అందాలు పొందాలంటే మనలో క్షమ అనే లక్షణముండాలి. ఒక వింతైన పచ్చని ఆకులు ఔషధంగా పనిచేస్తాయి. యారో అంటారు. అది రక్తప్రవాహాన్ని అరికడ్తుంది. క్షమాగుణం కూడా కృంగుదలను, పగ, ద్వేషాన్ని అరికట్టగలదు.

పగ, ద్వేషం మానవులకు సహజంగా ప్రవర్తించే లక్షణము, ఇష్టపడే గుణం. యేసు మనల్ని క్షమించమని కోరుచున్నారు. క్షమించాలని క్రీస్తు నేర్పిన పరలోక ప్రార్ధనలు ప్రస్తావించారు. అదంత సులభమైన ప్రక్రియ కాదు. విడాకులు, అబద్ధాలు, ద్రోహం చేయడం, యితరుల్ని బాధించడం యివన్నీ అతి క్లిష్టమైన అనుభవాలలో క్షమ యిప్పించడమే సకారణాలు.

క్రీస్తు సిలువలో క్షమ నేర్పారు. బాధలో, రక్తం కారే వేళలో మరణ సమయంలో వీరేమి చేస్తున్నారో వీరికి తెలీదు. క్షమించమని దేవుని మాట క్రీస్తు గొప్ప మనస్సుకు గుర్తు.

క్యు. **దేవుని మహిమను మనోహరంగా ప్రదర్శించే మహిమ పూలగుత్తి.** యెష : 64:8 : కుమ్మరి దేవుడే. మనం ఆయన చేతిలో మట్టివంటి వారము. దేవుని ప్రత్యేక అమరికలో పూలగుత్తి వాజులో అమర్చిన పూలకంటే ఉన్నతమైన ఉద్దేశము మన పట్ల కల్గియున్నారు.

దేవుని మహిమను కనపర్చే చిన్న చిన్న పనుల ద్వారా యితరులు క్రీస్తు వైపుకు ఆకర్షింపబడుటకై ప్రభువు పిలుస్తున్నారు. క్షమించుట ద్వారా గొప్ప శాంతి లభిస్తుంది. క్రీస్తు మా పాపాలు క్షమించుట అనేది పరిపూర్ణమైన నిర్మలమైన ప్రేమగల బహుమానమే. పాపభారం తొలగించగల్గేది ఆయన కృపను దయను పొందేది మనలో అనంత శాంతినిచ్చేది కేవలము ఆయన క్షమయే. పూలగుత్తిలో అమర్చిన ఔషధ విలువలున్న పచ్చని ఆకులు అందమైన పూలను తాకి వింత శోభనిచ్చినట్లు మనలోనున్న సుందరమైన సుగుణాలతోపాటు క్షమాపణ అనే యారో ఆకులు తాకిన గుత్తితో అందంగా అమర్చిన క్రీస్తు కళాత్మక సృజనాత్మక సమర్థతల ప్రశంసనీయాలు. ప్రభూ, నీ వందించు క్షమ, ప్రశాంతత గలది, లోతైనది, హృదయాన్ని ఆనందంతో పులకింపజేసేది. అందుకై నీ సిలువ చెంతకు నన్ను చేర్చు. ఆమెన్.

**ఆర్.** **ఓర్పు అనే పూలగుత్తి : యాకోబు 8 : 7 :** ప్రభువచ్చు పర్యంతము ఓర్పుతో నిరీక్షించాలని పౌలు తెల్పారు.

తీరిగ్గా కూర్చుని, కనిపెట్టి ప్రశాంతంగా దేవుడిచ్చే జవాబుకై ఎదురుచూడాలి. చెల్లించవలసిన బిల్లులున్నాయా? ఆరోగ్యం గురించి కనిపెట్టాలా? క్రీస్తు నవ్వుల గుత్తిలో ఐరిష్ ఆకులు పూలగుత్తితో మిళితం చేస్తారు. అవి చాల పొడుగ్గా ఉండే ఆకులు, దాని వ్రేళ్ళు, ఆకులు కోసే కొలదీ క్రొత్తగా మరెన్నో ఆకులు నిచ్చి ఫలిస్తుంది, ఎదుగుతుంది. మౌనంగా అధికఫలితాలనిచ్చే యీ ఆకులవలె మనలో కనిపెట్టే సుగుణాన్ని క్రీస్తు అలవర్చగలరు. ప్రతిదినం మన పట్ల ఓర్పుతో నిరీక్షిస్తూనే ఉన్నారు. పదే పదే పాపాలు చేస్తూనే ఉన్నాము.



**తిమోతి 1 : 16 :** క్రీస్తు తన పూర్ణమైన దీర్ఘశాంతమును ప్రధానపాపినైన నాయందు కనపరుచునట్లు నేను కనికరింపబడితినని పౌలు భక్తుడే

ఒప్పుకోగలిగాడు. అవధులు లేని దీర్ఘశాంతాన్ని కనపరుస్తూ వెదకువారికి దొరికేరీతిగా కనిపెడ్తున్నారు. ఎన్ని బంధాలు విచ్ఛిణ్ణమగుటకు కారణం ఓర్పులోపంవలననే దేవుడు తనకాలంలో తన పద్ధతిలో సమస్యలు సాధించుటలో నేర్పుగలవాడు. గానీ మనము కోరిన సమయంలో జవాబురానపుడు ఓర్పు నశించి అసహనముతో నుండగా ఓర్పుతోమనకు విలువైన పాఠాలు నేర్పిస్తారు. దేవుడు ఆయన మహిమ కొరకు, మన మంచి కొరకే కొన్ని ఆలస్యాలు అనుమతిస్తారు.

యస్. **ఐరిష్ ఆకులు వలె మనలో ఓర్పును చేర్చి వింత అందాలతో పూలగుత్తిని అమర్చగలరు.** ఓర్పు కల్గియుండుటకు ప్రత్యేక కారణాలు తెలియజేస్తారు. నిత్య రాజ్యవారసుల్ని చేయుటకు రోజులు, నెలలు, సంవత్సరాలు లేదా ఎంతోకాలము, నమ్మకంతో నిరీక్షించు ఓర్పును మెల్లగా నేర్పిస్తారు. ప్రభువైన



రక్షకా, మీరు ఓర్పు కల్గియుండాలని నేర్పించుటకు ఎన్నో లక్షణాలను నాకిచ్చారు. నాకు నీ ఆనందాన్ని పట్టుదలతో కనిపెట్టు సుగుణాన్ని, నీపై దృఢ నమ్మకాన్ని కల్గించండి. నేను జీవితంలో ఎదుర్కొనే అనేక సవాళ్ళను సమర్ధతతో సమర్థించుకొనే ప్రజ్ఞను నాలో ఓర్పు ద్వారా ప్రదర్శించు ధన్యతనీయండి. ఆమెన్.

టి. **ఆనందమిచ్చే పూలగుత్తి : రోమా 15 : 13** విశ్వాసం ద్వారా సమస్తానందంతో, సమాధానంతో నింపుగాక. "పామ్ ఫ్రాండ్స్" అనే ఆకులు క్రీస్తు యెరూషలేము ప్రవేశాన్ని జ్ఞాపకం చేస్తాయి. పూలగుత్తిని నిటారుగా బలంగా నింపుటకు

యీ పచ్చని కొమ్మ సహకరిస్తుంది. మన సంతోషం నిలకడగా బలంగా నిలుపుటకు క్రీస్తు బలంగా నిలుస్తారు. ఆ బలమైన కొమ్మవలె క్రీస్తు ప్రేమతో సత్సంబంధాలు మనకు ఆత్మీయ శక్తినిస్తాయి. పాపభయాల్ని పారద్రోలి, అవమానల్ని దూరపర్చి ప్రతి దినము ధైర్యంగ జీవించే ధన్యతిస్తారు. మరలా చెపుతాను. ఆనందించండి అని పౌలు అన్నట్లు దేవుని సాన్నిహిత్యమెల్లపుడూ ఆనందమే నిత్యానందమే. పెల్లుబికే ఉత్సాహము ఆనందం మనలో ఉప్పొంగుతుంది. మనలో నున్న ఆనందంను, తలాంతులను అందుకొన్న బహుమానాలన గూర్చి యితరులతో పంచుకోగలము. మనలో గల ఆనందాన్ని దాచుకోలేముగా. ప్రదర్శించగల్గునట్లు నిలువున నిలిచిన పచ్చని కొమ్మ సహకరిస్తుంది. క్రీస్తు మనలో నిలిచి, జీవితంలో ఎదుర్కొనే బాధల్ని మరచి ప్రతి అడుగులో ఆనందం విరజిమ్మే అనుభవాలు నిలుపుతారు. ఏ సమస్యలైనా నిజమైన ఆనందాన్ని హరింపజేయలేవు. ఈ ఆనందం నిత్యత్వం చేరుటకు నిరీక్షణనిస్తుంది. ప్రభువా, సంతోషమనే పామ్ కొమ్మను విశ్వాసమనే నీటిలో ముంచి నీ హృదయాన్ని నింపుకో. నా హృదయం హోసన్నా అని గొంతెత్తి పాడనీ ప్రభూ.



**యు.** <u>**ప్రేమ అనే పూలగుత్తి : యోహాను : 14:19 :**</u> క్రీస్తే మొదట మనలను ప్రేమించెను. గనుక మనము ప్రేమించుచున్నాము. తోటలో ఐవీ అనే మెలికలు తిరిగిన అందమైన పచ్చ తీగలు. పూలగుత్తికి వింత అందాలనందిస్తాయి. సుతిమెత్తని ఐవీ ఆకువలె క్రీస్తు ప్రేమ పూలగుత్తిని తాకినట్లు తాకుతుంది. నిత్యత్వమిచ్చే దేవుని ప్రేమ మన మధ్య నిరంతరముంటుంది. బైబిలులో క్రీస్తే ప్రేమని తెల్పుతుంది. మంచికి ప్రేమకు మరోపేరు క్రీస్తే. పరిపూర్ణ ప్రేమతో మన మధ్య నివసించి ప్రాణం పెట్టి ప్రేమ నందించారు. అయోగ్యులమైన మనల్ని ప్రేమించే అపురూప ప్రేమమయుడు క్రీస్తే. క్రీస్తు ప్రేమ మనల్ని తాకుతుంది. అది మననుండి యతరులకు

ప్రవహిస్తుంది. అవి ప్రతి వ్యక్తిని ప్రభావితం చేస్తుంది. నిన్ను దేవుడు అమర్చే పూలవాజుగా ఊహించుకో. దానిలో ఆయన ప్రేమంతా నింపాడని గ్రహించు. పరమ కుమ్మరి చేతిలో తయారైన వాజువు నీవైతే, అవసరము మేరకు తగిన పరిమాణంతో సుందరమైన ఆకృతి అందాలతో రూపొందించే దేవుని ప్రేమ అభినందనీయాలు.

దేవుని ఆశీర్వాదాలన్నీ అందించే పూలవాజుగా నున్నామా? మన జీవితాలు శాశ్వతమైన ప్రత్యేకత సంతరించుకోవాలి. ఎందుకంటే మన తదనంతరము మన తర్వాత తరం మంచిని అనుకరించాలి. నీవు చూపించే ప్రేమ, నీవింతైన సుగుణాల ప్రభావాన్ని నీతో పనిచేయువారు స్నేహితులు ప్రభావితమవుతారు. నీవు చూపిన క్షమా స్వభావము నీ పట్ల దేవుని వాత్సల్యాన్ని గూర్చి సాక్ష్యమిచ్చే తీరు నీలో క్రీస్తు ప్రేమను కనుగొనగలరు. యీ రీతి అనుభవాల్లో దేవుని మహిమ పర్చుట అయితే. పరమ కుమ్మరియైన ప్రభువు నిన్ను గూర్చి ఆనందిస్తారు. ప్రభువైన క్రీస్తూ, నీ సౌందర్యాన్ని ప్రేమను నా జీవితం ద్వారా ప్రతిబింబించే రీతిగ నా జీవితం నీకు మహిమను, నాకానందాన్ని కల్గించే రీతిగా తీర్చిదిద్దండి. ఆమెన్.

vi. **జీవ జలాలకు నిలయమైన పూలగుత్తి.** యోహాను 7 : 32 : దాహము గొన్నవారిని క్రీస్తు జీవ జలాలనిచ్చుటకై ఆహ్వానిస్తున్నారు. పూలగుత్తిని పూలవాజులో అమర్చునపుడు వాటి అంచులను అందంగా సమంగా కత్తిరించి నీటిలో వాటినుంచినపుడు పూలు చాలా తాజాగా నిలుస్తాయి. ఏ కొంచెము నీరు తగ్గినా, లేదా నీరు తాజాగా మార్చుటకలక్ష్యము చేసిననూ పూలలో అందము కొరతగా ఉంటుంది. నీటిలో ఉండిన పూలకు సొగసుంటుంది. జీవజలాల తోటగా మనలను మార్చుటకు క్రీస్తు సంకల్పమై



యున్నది. మన ఆత్మల తపనకు దాహాన్ని తీర్చే జీవజలాలందించ గలవాడు క్రీస్తే. లోకాశకు తపించేవారు పాపమునకు బానిలసలయిపోతారు. శరీరేచ్ఛలకు యిష్టత చూపి దేహాన్ని మలినం చేసుకుంటారు. మన నిత్యావసరాలనన్నింటిని తీర్చగల సమర్థుడు, కర్త ప్రభువే. నీ ఆత్మతో నన్ను నింపు. నీవిచ్చు జీవజలాలు నాకు నిరక్షణ శాంతి, స్వస్థత, శక్తి నిచ్చు కృప నీయండి. నేను నీ జీవజలాల నందుకొని జీవాన్ని ఆహ్వానించి తాజాగా నీకొరకు సాక్షిగా జీవించే ధన్యత నీయండి. ఆమెన్.

డబ్ల్యు. **ఆశీర్వాదకరంగా వుండుటకై సుందరాకారాన్ని కల్గిన పూలగుత్తి.** అది దేవుని చూచి ఆనందిస్తుంది. **ఆది 12:2** నిన్ను నేను ఆశీర్వదిస్తాను. ఆశీర్వాదకరంగా నిలుస్తావని అబ్రహామునకు దేవుడు వాగ్ధానమిచ్చాడు. "ఒకగదిలో అందమైన పూలు గుత్తి వాజులో అందంగా అమర్చి గది మధ్యలో బల్లపై నిలిపినపుడు ఆ గది అంతా అందంలో నిలిచి ఆహ్లాదాన్నిస్తుంది. అది దేవుని సృష్టిని అనే సంతోషం వెలిబుచ్చుతుందని మౌనంగా మాట్లాడినట్లుంటుంది. పూల గూర్చి తోటమాలి వల్లించుటలో ప్రత్యేక ఆనందాన్ని కల్గియుంటాడు. మొక్కలను చూచి వికసించబోవు అందాలకొరకు నిరీక్షించుటలో ఆనందిస్తాడు.



యెషయా : 35 : 1-2 : ప్రభువా అందమైన పూలు అందాల్ని విరజిమ్మి ఆనందాన్నందించు రీతిగా నాకు నీలో ఆనందించే ధన్యత నీయండి. నీవు నాపై చూపుచున్న ప్రత్యేక శ్రద్ధను బట్టి ప్రేమను అందించే క్షమను బట్టి నీలో నిత్యం ఆనందించగలను. ఆ పూలు సర్వసృష్టి నీకు కృతజ్ఞతకల్గి నిన్ను మహిమపర్చినట్లు నేను నిన్ను కీర్తించి మహిమపర్చగలను. ఆమెన్.

ఎక్స్. **కృప నిండిన ఆకృతి గల పూలగుత్తి :** దీర్ఘరోగంతో నున్న వారికి చేతికందించే అందమైన పూలగుత్తి దేవుడు మౌనంగా నా కృప నీకు చాలునని మాట్లాడిన భావం కల్గిస్తుంది. మన ప్రేమను యితరులకందించుటకు మాటలకు బదులుగా

సహకరిస్తాయి.  మనల్ని ప్రేమతో నింపి, యితరుల ప్రేమతో నింపబడుటకు సహకారాన్నిస్తాయి. ప్రేమకార్యాలు, కృపతో నిండిన మాటలు, ప్రోత్సాహాన్నిచ్చే గుసగుసలు యివన్నీ మనమందించే పూలగుత్తిలో యిమిడి వుంటాయి. ప్రభూ, ప్రతి దినమూ యితరుల భారాన్ని తగ్గించుటకు నా వంతు కృషి చేయు ధన్యతనీయండి. ఆమెన్.

వై. **వివిధ తలాంతులను తలపించే విభిన్న పూలు గల పూలగుత్తి :** కీర్తన 33 : 1 : సహోదరులు ఐక్యత కల్గి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం. పూలగుత్తి ఆశీర్వాదాన్ని సూచిస్తుంది.  విభిన్న తలాంతులు, సమర్ధతలు విజ్ఞాననిధులు నింపుటను గ్రహింపు కల్గిస్తుంది.  అన్నీ పూలు కలబోసి నీలో యిమిడ్చిన వింతైన సమర్ధతలన్నీ యితరులను రంజింప చేయుటలో నీ పాత్ర నిర్వహణకై దేవుడు కనిపెట్టుచున్నాడని గ్రహింపుతో జీవించుట మన కర్తవ్యము. మన ఉనికి సంఘంలో, గృహాలలో, సమాజములో ఆహ్లాదాన్నిస్తుందని గ్రహిస్తే మరెక్కువగా తలాంతులను ప్రయాణిస్తూ భలే నమ్మకమైన మంచిదాసుడా అను అభినందనలు స్వీకరించే ధన్యత పొందగలము.  ప్రభూ, మీరు నాకిచ్చిన ప్రత్యేక తలాంతులను సమర్ధవంతంగా దృఢనిశ్చయముతో వినయంతో యితరుల సహాయార్ధము సక్రమంగా వినియోగించే కృపనీయండి.  ఆమెన్.

జడ్. **ప్రశంసలనందుకోగల పూలగుత్తి :** మత్త 25 : 23 ప్రభువు కోరిన అందాలనందించే పూలగుత్తి. జీవితము, భళా నమ్మకమైన మంచి దాసుడా దాసులారా అని మన్ననలను పొందగలడు.  పూలగుత్తి వాజులో నుంచి ప్రత్యేకంగా నిర్దేశించిన స్థలములో నుంచాలి.  క్రిందిస్థలంలో నుంచితే గురియైన అందాలనందించవు. సాధారణంగా సమాజములో లోకస్తులు ఆత్మీయులైన ప్రేమ, శాంతి, సంతోషము, ఓర్పు వంటి మంచి మాటపట్ల చిన్నచూపు కల్గియుండి, పాతకాలపు భావాలుగా తీసి పారేస్తారు. పరిశుద్ధాత్మ ప్రక్రియలో నీతోనుండే మంచి లక్షణాలు ఎత్తైన స్థలంలో అందంగా అమర్చిన పూలగుత్తివలె దేవుని ప్రత్యేక ప్రేమ



భద్రత లేకున్న స్థలంలో నిలపాలి. విశ్వానందాన్ని పొందుపర్చాలి. దేవుడే సంరక్షించాలి. అదే యితరులకు ఆనందాన్నివ్వాలి. దేవుని ప్రశంసల్ని పొందాలి. పరిశుద్ధాత్మ ప్రభువా, నాలోని విశ్వాసము స్థిరంగా నిలవాలి. ఏ రీతిగా నిన్ను మహిమపర్చాలో, నీవు నాలో ఉంచిన మంచిని ఎలా పెంచాలో నేర్పించు నా సమర్థతలన్నీ యితరులకే నినియోగించే ధన్యతనీయండి ఆమెన్.

**కీర్తనలు : సదా కృతజ్ఞతతో సృజించే హృదయాన్ని సూచించే పూలగుత్తి. కీర్తనలు 111 : 1, 116 : 1-2.** యితరులలో తలాంతులను గుర్తించుట అభినందించుట అవసరము.

1 పేతురు 4 : 10 : ప్రత్యేక తలాంతులుగల సన్నిహితులను బట్టి స్తుతించాలని తెలిసికోవాలి. పూలగుత్తినందించే వ్యక్తుల మీద యోచనలను బట్టి కృతజ్ఞత కల్గి ఉండాలి. అట్టి మనస్సునిచ్చిన దేవుని ఘనపర్చాలి. పెద్దవారి సలహాలు సంప్రతించుట పాటించాలి. యితరుల భారాలు గ్రహించి వారిని ఉత్తేజపర్చే రీతిగా కార్యక్రమములు నిర్ణయించుకోవాలి. నిన్ను ప్రేమించే వారిని గుర్తించి తిరిగి ప్రేమించడానికి అందించే పూలగుత్తితో ప్రత్యేక అర్థాలు తెలియజేయాలి. వారిపట్ల అభిప్రాయాన్ని మనస్సు విప్పి తెల్పాలి. గులాబీ తప్పక చెప్పగలదు. “నేను నిన్ను ప్రేమిస్తున్నాను.” దానిలోని ముళ్ళు నీపై కోపంగా ఉన్నానని చెప్పగలవు. నీవు ఏది కోరుకోగల భావాన్ని అందించావో గమనించుకో. గులాబీ సువాసన అందరినీ ఆకర్షిస్తుంది. యితరుల ఉనికి అట్టి సువాసనల్ని విరజిమ్ముతుంది. వారి తలంపులు, నిజాయితీ ప్రేమమయంగా, వారి మాటలు సుగంధాన్ని పంచుతాయి. శాంతికి నిలయంగా వుంటాయి. దైవవిజ్ఞానం వారి మృదుమధుర సంభాషణల ద్వారా అలరిస్తుంది. ప్రభువు మొదటిగా ప్రేమిస్తున్నారు గాన నేను ఆ ప్రేమను అందించడానికి యిష్టపడుతున్నాను.” అని తెల్పాలి. ఆదరణనిచ్చే ఆ సువాసనా మాధుర్యమనే ప్రేమ సన్నిధి నిన్ను పరమానందభరితుల్ని చేస్తుంది. నీవు క్రీస్తుతో అతిసన్నిహితంగా జీవించిన వ్యక్తి వైతే అట్టి ఆకర్షణ కల్గి యుంటావు. అందుకే నీవే కావాలని కోరుకొనే వ్యక్తివి కాగలవు. నీవు ధరించే వస్త్రాలు నీ సౌందర్యం సమసిపోతాయి. నీ క్రియలు నీ వెంట వస్తాయి. నీవెంత క్షమగల జీవితాన్ని జీవించావో, ఎంత

సున్నితంగా, నొప్పించని రీతిలో సంభాషించే నేర్పు కల్గియున్నావో, ఎందరి కన్నీళ్ళు తుడిచావో, ఎందరికి నీ చేతులతో చల్లని పరిచర్యానుభవాలనందించావో, పొరుగువానికి సహాయునివలె ప్రేమించి రెండవ మైలు కలిసి నడిచావో, ఏ రీతిగా శ్రమల్లో యితరులను ఆదుకొని నిన్నువలె ప్రేమించావో అట్టి ఆంతర్య సౌందర్యం గల నీ వ్యక్తిత్వము తరతరాలుగా ఈ లోకంలో మంచి పేరుతో జీవిస్తూనే వుంటావు. అనంతమైన నిత్యజీవానికి వారసుడవై ప్రభుని వెల్గులో సదా జీవిస్తూ స్తుతిస్తూనే యుగయుగాలు ప్రభువుతో వుంటావు. **కీర్తన : 139 : 13-16** నా పరుగు తుదముట్టించాను. గురియొద్దకే పరుగెత్తుచున్నాను. నీతికిరీటం నాకై వేచియుంది. ప్రభువు కౌగిలి నాకై కనిపెడ్తుంది అని పౌలుతో చెప్పగలమా? అట్టి ధన్యత మారుమనస్సు అనుభవముందా? క్రీస్తు రక్తము సూచించే ఎర్రగులాబీ సౌరభం వంటి జీవితం నీకుందా? క్రీస్తు రక్తం నిన్ను శుద్ధి చేసిందా? గొప్ప ఆనందం సుగంధం అందించే సాక్షి జీవితముందా? అందమైన పూలగుత్తి వలె వింత సోయగాల్ని విరజిమ్ముచూ ప్రభువు మహిమతో జీవించాలని నా ప్రార్ధన. ఆమెన్.



# ఆత్మీయ వరాలు - ఐక్యత

ఐక్యతలో ఆత్మీయ వరాలు పనిచేస్తాయి (1 కొరింథీ 12:9-12). అపొస్తలుల జీవితాల్లో వారంతా పెంతుకొస్తు పండుగ రోజు ఆత్మీయ అనే తాకిడిచే ప్రభావింతం కావడంవల్ల ధైర్యాన్ని పొందారు. ఏకమనస్సు అనగా ఐక్యత కలిగియున్నారు. ఎడతెగక ప్రార్థించగలిగారు. ప్రార్థన, వాక్యము రొట్టెవిరచుట సహవాసం యొక్క రుచిని ఎరిగినవారయ్యారు. విశ్వాసి యుద్ధోపకరణాలైన, ప్రార్థన, వాక్యము, కన్నీరు, పరిశుద్ధాత్మ అను నాలుగు ఆయుధాలను ప్రయోగించారు.

ఆత్మ కార్యాలు ప్రబలమై గొప్ప శక్తిని పొంది, అద్భుత వరాల నింపుదలతో గొప్ప చైతన్యాన్ని చూపించి లోకాన్ని తల్లక్రిందులు చేయు క్రీస్తు అనుచరుడని పిలువబడ్డారు. నేటి తరంలో యువతలో సంఘాలలో సమైక్యత లోపంవల్ల ఆత్మదీపాలని నూనెలేని, బుద్ధిలేని కన్యకల వలె ఆరిపోవు స్థితి ఆపాదించుకుంటున్నారు.

## పౌలు హెచ్చరికలను స్వీకరించాలి:

ఆత్మను ఆర్పకుడి. కృపారములను ఎన్నటికి నిర్లక్షము చేయరాదు. పౌలు హెచ్చరించుటనుబట్టి కృపావరాలు నానా విధాలుగానీ ఆత్మ ఒక్కడే, ప్రభువు ఒక్కడే. వీటిని జరిగించువాడు ఒక్కడే.

ఆత్మ ప్రత్యక్షత ద్వారా 1) బుద్ధివాక్యము, 2) జ్ఞానవాక్యము, 3) ఆత్మ వలననే విశ్వాసము కలుగును అని వ్రాయబడి ఉంది. ఈ మూడు వరాలు తొమ్మిది వరాలతో ప్రప్రథమంగా ప్రత్యేక వరాలు ప్రత్యక్షత ద్వారా కలిగినవి. క్రొత్త నిబంధనలో క్రీస్తు శిష్యులు పౌలుతోపాటు పాత నిబంధనలో మోషే, ఏలీయా, ఎలీషా ఇంకా ఎందరో ప్రవక్తలు వారి అనుభవాలయీ ప్రదర్శన గమనించగలము.

ఇవి రెండవ విభాగములో ఆత్మీయ వరాలు మూడు 4) ఆత్మ వరాలలో ఆత్మ వలననే స్వస్థపర్చు వరము, 5) అద్భుతములు చేయు శక్తి, 6) ప్రవచన వరము దేవుని

దివ్యశక్తి సంపదతో పనిచేస్తాం. మూడవ విభాగముగా ఉన్న ఆత్మీయ వరాలన్నీ ప్రేరణ ద్వారా వెలువడును.

ఆత్మీయ ప్రేరణ: 7) ఆత్మల వివేచన, 8) నానావిధ భాషలు మాటలాడు శక్తి, 9). భాషల అర్థము చెప్పుశక్తి అనుగ్రహింపబడ్డాయి. ఈ తొమ్మిది ఆత్మీయ వరాలన్నీ నడిపించబడేది అద్భుత ఆత్మీయాభిషేకఫలము తన చిత్తము చొప్పున ప్రతి వానిని పంచి కార్యసిద్ధి కలుగ జేయుచున్నాడు.

బిల్లీగ్రాహంగారు మొదట మారుమూలల్లో గుడిసెలో నమ్మకంగా సేవ చేసేవాడు. పేద సేవకునికి కూడా ప్రభువు ఈ కృపావరాలిస్తున్నాడు. కొందరి సేవకులు మిలియన్ల డాలర్ల ఖర్చుతో సేవ జరుగుటలో దేవుని హస్తముంది. అదే హస్తము ద్వారా ఇద్దరు ముగ్గురు కూడి ప్రార్థించు స్థలంలో, లేదా 50 మంది సభ్యులు గల సంఘంలో దేవుని మహిమపర్చపడు రీతి దేవుని దృష్టిలో సమానమే. ప్రతి ఒక్కరికి విశ్వాస పరిమాణ ం చొప్పున క్రీస్తు అందించు కృపావరాలు తలాంతులను ప్రజ్వలింపజేయుట విశ్వాసి విధి.

దేవుడు తన అమృత హస్తాలతో తన తోటలో ఏ మూల నాటబడగలమో ఆ స్థలంలో ఫలించుట మన విధి. క్రీస్తుతో అంటుకట్టబడి ఫలించాలని క్రీస్తు కోరిక. ఆకు వాడక తన కాలమందు ఫలించు చెట్టువలె మన జీవితాలు అనేకులకు నీడనిస్తూ ఏటేటా పన్నెండు కాపులు కాయువారంగా దివారాత్రం వాక్యాన్ని ధ్యానిస్తూ ఫలించాలి. ఆత్మీయ వరాలు వీటి వివరాలన్నీ కార్టరు అనే భక్తుడు తెలుపుటనుబట్టి అతని జత పనివాడను సమ్‌రాల్‌గారు పుస్తక రూపంలో ఈ లోతైన మర్మాలను వివరించాడు. అనేక జనసమూహాలు కవాతు చేస్తూ నిత్యనరకము వైపు మార్చింగ్ చేస్తూ నశించుపోవుటను చూపించి, వీరికి పరలోక మర్మాలు బోధించి అనేకులు నిత్యరాజ్యం చేరునట్లు ఆత్మల భారం ఇచ్చారు. అద్భుత రీతిగా క్రీస్తు దర్శించి, స్వరంతో మాట్లాడి సందేశాలనిచ్చి వీరి సేవలో గొప్ప అద్భుతాలను దేవుడే జరిగించి మహిమ పొందారు.

అబ్రాహాము జీవితంలో పిలుపు, మోషేను నాయకునిగా తర్ఫీదునిచ్చిన వైనం, పౌలు, పేతురు జీవితాల్లో ఆత్మీయ నడిపింపులో అనేకులను క్రీస్తు రాజ్యవారసులని చేయు సువార్త సేవలో విజయాలన్నీ నేడు ఈతరంలో తను ఎన్నుకున్న కొందరి ప్రత్యేక భక్తుల ద్వారా ప్రత్యక్షతలెన్నో బయలుపరిచి, ఆత్మలను బలపరిచి సేవను జరిగించుట గమనిస్తున్నాము. నిన్న నేడు రేపు ఒకే రీతిగా ఉండు దేవుడు అనేక విశ్వాసులకు జ్ఞానవరాన్ని వివేకాన్ని ప్రవచనాన్ని అద్భుతాలు, సూచక క్రియలు చేయు సమర్థత, సైతాను శక్తులపై జయము ఈ అసాధారణానుభవాలన్నీ సామాన్యులచే చేయిస్తూ క్రీస్తు మహిమార్థం గొప్ప సాక్షి సమూహంగా నిలుపుట గమనార్హం. ఈ గొప్ప వ్యక్తుల అనుభవాలన్నీ ఆచరణ యోగ్యాలుగా ప్రతి విశ్వాసి ఆత్మ దీపాలని తాజా అభిషేకమనే నూనెతో వెలిగించుకొని నిరంతరం ప్రజ్వలిల్లాలి.

## పరిశుద్ధాత్మ తత్త్వము ఉనికి

బైబిలులో మొదటి మాటలో దేవుని ఆత్మ అల్లాలాడుచుండెను. చీకటిమయంగా ఉండగా వెలుగు కమ్మని ఆజ్ఞాపించగా వెలుగు కలిగింది (ఆది 1:1). ఈ ఆత్మ ఉనికి క్రీస్తుకు పూర్వము 4000 సంవత్సరములకుపైగా ఉండి క్రీస్తు పునరుద్ధానం తర్వాత ఆదరణకర్తగా అందించిన పరిశుద్ధాత్మ శక్తి అందరినీ సర్వసత్యంలోకి నడిపిస్తుంది. క్రీస్తు చెప్పినది ఏమనగా “నాకంటె గొప్ప కారాయలు చేస్తారు. చూస్తారు” (యోహాను 14:12). మన సమస్యలు జవాబులు అవసరాలు ఎరిగిన దేవుని ఆధీనంలో ఉన్నామని స్పష్టంగా గ్రహించాలి. సర్వాంతర్యామియైన పరిశుద్ధాత్ముడు శూన్యం నుండి సృష్టిని చేసి, ఆత్మ ఉనికిలో ఆయన వాక్కు ద్వారా అంతా మంచిదైనట్లు చూచాడు.

దావీదు విలువైన భావాలలో ఒకటిగా “నీ సన్నిధి నుండి ఎక్కడికి పోగలను?” (కీర్తన 139:7). నిజమే, దేవుని దృష్టి సంవత్సరాదినుండి అంతము వరకు ప్రతి జీవిని గమనించగల సమర్థత గలది. ఏ వ్యక్తియును తప్పించుకొనలేరు. “దేవుని ఆత్మ నరునితో ఎల్లపుడు వాదించదు” (ఆది 6:3). “అంత్య దినములలో నేను మనుష్యులందరి మీద

నా ఆత్మను కుమ్మరించెదను ప్రవచనాలు, దర్శనాలు, కలలు పొందుతారు. మహత్కార్యాలు చూచక క్రియలు జరుగుతాయి. ప్రభువు నామమున ప్రార్థన చేయువారందరూ రక్షింపబతారు (అపో.కా. 2:17-19).

నేడు మన వినికిడిలో ఇవన్నీయూ సర్వసాధ్యమయితే, ఈ ఆత్మల పరిచర్యకు ప్రభువు సదా బాధ్యత వహిస్తున్నాడు. మనలో శరీరధారులంతా మగవారు, ఆడవారు, యవ్వనస్సులు, నాగరితకగలవారు, అన్ని విభిన్న భాషలు మాటలాడు వారు హీన జాతివారు, గొప్ప జాతి కులంలో వారు అధిక విజ్ఞాన సంపన్నులు, పామరులు వీరందరికీ ఆత్మ పొందు అర్హతను దేవుడిచ్చాడు. అదే ఆత్మ కుమ్మరింపు అందిరికీ అందుబాటులో ఉన్నదన్న సత్యము అందరూ తప్పక గ్రహించాలి. ఈ పుస్తక రచయిత, తన ఆత్మీయానుభవాలు పొందినన స్థలములోనే నమ్మకంగా తన పరిచర్యను దిగ్విజయంగా కొనసాగించారు.

"సత్యస్వరూపియైన ఆత్మవచ్చినపుడు సరిగా బోధించి సంభవించు సంగతులను మీకు తెలియజేయును (యోహాను 16:13). పరిశుద్ధాత్మ సమర్థవంతమైన పరిచారకుడు. "దేవుడు, నానావిధములైన కృపవిషయమై మంచి గృహ నిర్వాహకులై యుండి, ఒకొక్కడు కృపావరము పొదినకొలది యొకని కొకడు ఉపచారము చేయుడి (1 పేతురు 4:10). ఇందువలన క్రీస్తుద్వారా మహిమ పర్చబడాలి. క్రీస్తు బయలుపర్చు సత్యాలు అందరిలో దాచుకొనక పంచుకోవాలి. గోతులు త్రవ్వి విషయాన్ని దాచిపెట్టుపని కేవలము సైతాను క్రియ. ఇలపుచ్చు కొనుటకన్నా ఇచ్చుట ధన్యము అనే భావం రచయిత ఆశిస్తున్నారు. మనం నేర్చుకున్న సత్యాలు ఇతరులకు నేర్పాలి. ఈ సత్యాలు లోతైన మర్మాలు గ్రహించిన వ్యక్తి బలమైన స్థిరమైన విశ్వాసిగా నిలుస్తాడు.

పౌలు ఆదర్శం మన లక్ష్యం కావాలి "ఆయనే మమ్మును క్రొత్త నిబందనను అనగా అక్షరమునకు కాదుగానీ ఆత్మకే పరిచారకులమగుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు (1 కొరింథీ 3:6). ఈ ఆత్మల గూర్చిన భావలను సత్యాలను

గ్రహించాలి. జీవమిచ్చి జీవింపజేయు ఆత్మీయ జీవితము విస్ఫోటమంతటి శక్తి గలదై ప్రతి వ్యక్తిని ప్రభావితం చేసి, ఉజ్జీవపరిచి దేవుని సన్నిధి, గ్రహించు సమర్థతనీయాలని రచయిత ఆకాంక్ష.

మేడగది అనుభవంతో శిష్యులు పొందిన అగ్ని బాప్తీస్మము సమయంలో ప్రప్రథమంగా అన్యభాషలను "పరలోక భాష అంటారు" లేదా అది ప్రార్థనా భాష అనవచ్చు. సంపూర్ణ సువార్త సంఘాలు, పెంతుకొస్తు సంఘాలు ఈ అభ్యాసములో యోహాను తెలిపిన మాట లద్వారా "నేను నీటితో బాప్తీసమ్మమిచ్చినను క్రీస్తు పరిశుద్ధాత్మతో మీకు బాప్తీస్మమిస్తాడని" సూటిగా తెలిపిన మాటలు అనుకరిస్తారు. ఈ పరిశుద్ధాత్మాభిషేకమునకు నిర్థిష్ట సమయము స్థలమునకు పరిమితం చేయుట అసాధ్యము. అది ఏదేని సంఘ ఆవరణములోగానీ, ఆడిటోరియంగానీ హాలు, రోడ్డు, ఫ్యాక్టరీ ఏదైనా, ఏచోటైనా క్రీస్తు ఆత్మ కర్యాలు జరుగుట నిత్యము సత్యము.

అపో.కా. 2 అధ్యాయము తర్వాత పేతురు ధైర్యముగా బోధించుట ఆరంభించి, "సహోదరులారా, మేము ఏమిచేతుము?" "మీరు మారుమనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి. అప్పుడు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు." ఈ అనుభవము నీకుందా చదువరీ. బాప్తీస్మ అనుభవంతో పాటు పరిశుద్ధాత్మ వరాలు ఫలాలు అందుకున్నారా? ఉచితముగా లభించి ఈ గొప్ప అనుభవం కోసం క్రీస్తు పాదాల చెంత కనిపెట్టు అనుభవాన్ని నేడే ఆశించు సోదరా, సోదరీ, నేడే శుభదినం.

## ఈ ఆత్మీయ వరాలు ఎవరికి పరిమితము?

"మన పిల్లలకు, దూరస్తులకు దేవుడు తనయొద్దకు పిలిచిన వారందంరికీ చెందుతుంది (అపో.కా. 2:39) అని తెలిసికోవాలి. ఆయన పిలుపునందుకున్న వారి కర్తవ్యమేమనగా.....

1. పాప పశ్చాత్తాపము వలననే క్రీస్తు రక్తధారలచే విమోచన కలిగి పరిశుద్ధుడ గుటను గూర్చిన సత్యమును నమ్ముట.

2. నమ్మి బాప్తీస్మము పొందుట ఇమ్మానుయేలు రక్తపు ఊటలో హిమముకంటె తెల్లగా కడుగు క్రీస్తును చేరి పరిశుద్ధాత్మకై వేచియుండాలి.

3. పరిశుద్ధాత్మ అనువరము పొందుట క్రీస్తు ఇచ్చు ఆత్మాభిషేకము అనే గొప్ప అనుభవం రక్షణ పొందిన విశ్వాసికి ముద్రగా ఉన్నది. క్రీస్తు ఉనికి, ఆయన అద్భుత శక్తికి సాక్షులముగా, ధైర్యముగా నిలుస్తాము.

"నా ఆత్మను సర్వ శరీరులపై" కుమ్మరిస్తాను (యోవేలు 2:28,29). దర్శనాలు, కలలు అన్ని వయస్సులవారికి ఈ అద్భుతానుభవం లభిస్తుందని యోవేలు ప్రవచనం నేడు నెరవేర్పు చూస్తున్నాము.

## ఆత్మీయ వరాలు పొందుట - గుర్తులు

1. దైవ వాక్యంపై అత్యధిక ప్రేమ కలిగి ఉంటారు. గతంలో ఆచారంగా, అలవాటుగా వాక్యం గబగబా కంగారుగా చదివేవారుగా ఉండేవారు. గానీ ఆత్మాభిషేకము అందుకున్న వ్యక్తి దుప్పి నీటివాగుల కొరకు గల తృష్ణతో వాక్యాన్ని స్వీకరిస్తూ, ఘుంటెతేనె ధారలకంటే రుచిగా మధురంగా భావిస్తూ దివారాత్రులు ధ్యానిస్తూ ఆనందిస్తారు. చారిత్రాత్మకంగా నేర్చుకున్న సత్యాలన్నీ సజీవమై జీవాహారముగా స్వీకరించి తృప్తిని పొందుతారు. లోకవార్తలకన్నా క్రీస్తు సువార్త ఆత్మకు ఇంపుగా ఉంటుంది. గత జీవితంనుండి $360^0$ తిరిగిన మార్పు జీవితంలో కనిపిస్తుంది.

2. గృహ నిర్వాహకత్వంలో సమర్థులుగా ఉంటారు. సమాజంలో సేవ చేయుటకు, స్వంత స్థలంలో, స్వకీయుల మధ్య సాక్షిగా ఉండుటకు సంసిద్ధంగా ఉంటారు. దాతృత్వ స్వభావాన్ని కలిగియుంటారు. దేవుని ఆశీర్వాదాన్ని పొందువారని గ్రహింపు కలిగి ఉంట ారు.

# పరిశుద్ధాత్మ వరాలు గుర్తించుట

ఇంగ్లీషు పదాలలో దీనిని గూర్చి కెరిస్మా అంటారు. ఇది ప్రప్రంచవ్యాప్తంగా గుర్తించగల ఉజ్జీవము గూర్చిన పదము. ఈ పరిచర్య మానవ శక్తికి పరిమితమైనది కాదుగానీ, ఆధ్యాత్మిక శక్తి గలది. త్రిత్వంలో మూడవ వ్యక్తి పరిశుద్ధాత్మ గనుక, అసాధారణ సమామర్థ్యమును అనంతమైన శక్తిని ఒక సామాన్యుడు పొందగలడని సూచిస్తుంది. అదే పరిశుద్ధాత్మ వరం పొందుటకు గుర్తు. ఇది గుర్తించుటకు వీలుగా ఉండు పరిశుద్ధ వరము. ఈ శక్తిని బందించుట ఎవరితరమూ కాదు (మత్తయి 16:18). కేరిస్మా యుద్ధోపకరణ ాలు సైతాను దుర్గములను పడగొట్టు శక్తిగలవి. ఇవే మనకు గొడ్డలి, తుపాకీ, కత్తి, బాణమువలె వివిధ సమస్యలలో ప్రయోగిస్తూ విజేతలము కాగలము.

ఈ వరాలు సామాన్యమైనవి కావు. అది విస్ఫోటన శక్తితో ప్రమాదకరమైనవి. దీనిని పరిశుద్ధతగల విశ్వాసులు అందుకునే గొప్ప వరము. అట్టివారు యేసు క్రీస్తు తమకు ప్రసాదించిన శక్తికి వీరాభిమానాన్ని కలిగిఉంటారు. వీరికందించబడిన శక్తి అపారము. దీనిని బట్టి విశ్వాసులు దేవునిని కృతజ్ఞతతో ఆరాధిస్తారు "ప్రభూ, నీవిచ్చిన ప్రత్యేక జ్ఞానమునకై వందనాలు సరియైన పద్ధతిలో ఈ వరాలను వాడుకొని దన్యతను కృపను మాకీయండి. ఈ వరాలన్నీ సక్రమముగా సద్వినియోగం పర్చుకొంటూ, సంరక్షించుకొను ధన్యతనీయండి ఆమెన్.

సమ్రాల్‌గారి దృక్పధంలో పరిశుద్ధాత్మను గూర్చి తెలసికొని ఊరకుండుట కన్నను, వాటిని పొందుకొని ఉపయోగించుకొని క్రీస్తుకు బలమైన సాక్షులుగా నిలవాలి. అదే దేవుని సంకల్పము. దేవునికిష్టమైన పనినిబట్టి ఆనందిస్తారు. ఈ వరాలు పొంది, మనుష్యులతో ప్రత్యేకించుకొని జీవించాలని క్రీస్తు కోరిక కాదుగానీ అందిరితో ప్రేమలో మెలుగుచూ ఆ వరాల సువాసనను వారు గ్రహించునట్లు మంచి జీవితాన్ని జీవించాలి.

ఈ వరాలు కేకుపై పూతవలె అంలంకరణకై ప్రయోగించుట కాదు గానీ బలమైన రీతిలో యుద్ధోపకరనాలు ప్రయోగించి ఫలితాలు పొందాలి. జారెడు కూర్చీలో కాలయాపన

చేస్తూ కూర్చొని, కునుకుతూ నిత్యత్వం చేరాలని అని ఆశిస్తే కుదిరే పనికాదు. ఎక్కడ ప్రజలుంటారో అక్కడే ఈ వరాలన్నీ వాడాలి. అది రోడ్డుపైన, హైవే, గదిలో, సమాజంలో బజారుల్లో, కుటుంబాల్లో, ఎక్కడైనా తప్పదు. ప్రభువు మెల్లని స్వరాన్ని వినాలి, లోబడాలి ప్రయోగించాలి.

క్రీస్తు సేవలో గదరసీనులో దయ్యము పట్టినవాని దయనీయమైన స్థితిని ఎదుర్కొని అతనిని స్వస్థపర్చాడు (లూకా 8:26-36). క్రియాత్మకంగా పనిచేయు వ్యక్తిగా ఉండాలి. వచ్చి కబుర్లన్నీ కట్టిపెట్టాలి. ప్రతి వ్యక్తి దృఢనిశ్చయత కలిగి ఉండాలి. "నా జీవితంలో ఈ యుద్ధోపకరనాలన్నీ ప్రయోగించి దగిన కృషి ద్వారా క్రీస్తు కొరకు గొప్ప కార్యాలు చేయగలనని పట్టుదల కావాలి." ఈ నిర్ణయమే నేటి సంఘానికి నిరీక్షణ నిస్తుంది. ప్రపంచం కోరుకొనే ఉన్నతమైన ప్రగతి ఈ ఆత్మీయవరాల ఉన్నత ప్రయోగం నిజక్రైస్తవుల నిజాయితీ మీదను వారి సమర్పణగల విశ్వాస జీవితంపై ఆధారపడి సమర్పణగల విశ్వాస జీవితంపై ఆధారపడి యుంటుంది. మనము నిత్యము సేవించే క్రీస్తు మృతుడు కాదు. సజీవుడై యున్నాడు. నిన్న, నేడు ఏకరీతిగా ఉండువాడు. నిత్యుడగు క్రీస్తు నిత్యము మన హృదయాల్లో జీవిస్తూ ఆపదలలో సహాయకులై యుండి నిరంతరము నడిపించు సమర్థుడు.

## పరిశుద్ధాత్మకు పునాదిరాళ్ళు ప్రేమ, ఐక్యత

ఒక శరీరములో ఒక ముక్కు, ఒక చెవి మాత్రమే ఉండవు. అనేక అవయవాలన్నీ తగిన క్రమంలో అమరి ఉంటాయి. అట్లే ఆత్మకు పవిత్ర ప్రేమ, ఐక్యత, మరికొన్ని వరాలు కలిసియుండి పనిచేస్తాయి. 1 కొరింథీ 12,13,14 అధ్యాయాలన్నీ క్రీస్తు ప్రత్యేక వరాలను గూర్చి ప్రేమగూర్చి అవి పనిచేయు ప్రాముఖ్యత స్పష్టీకరించిన పౌలు జ్ఞానాత్మ వివేకాత్మలో నింపబడిన గొప్ప విశ్వాసి.

ఆత్మ ఒక్కటే కృపావరాలు వేర్వేరు. అవి ఐక్యత కలిగి ఉండాలి (1 కొరింథీ 12:1-4). ఇందు ఆత్మమూలముగా విభజింపబడిన తొమ్మిది వరాలు మూడు భాగాలుగా

విభజించగలము. ప్రత్యక్షత, శక్తి, ప్రేరణ, లేదా ప్రేరేపణ

ఈ వరాలు శరీరములో భాగాలుగా పనిచేసినట్లు నిన్ను వ్యాపారస్తునిగా పనిచేయగోరితే అట్లే చేయాలి. ఇంటిలో గృహిణిగా నిలిపితే స్తోత్రము చెప్పుకుంటూ నమ్మకంగా చేయాలి. బోధకునిగా ఉంచితే కష్టపడి పనిచేయాలి. ఎక్కడ నాటితే, అక్కడే నిలిచి ఫలించాలి. తోటలో నాటిన మల్లిచెట్టు ముందు స్థలంలో నాటిన గులాబీ స్థానం కావాలంటే కుదరదు. మారు మూలల్లో నిలిచిన మల్లె పూల సువాసన తప్పక వ్యాపిస్తుంది. అందరినీ ఆకర్షిస్తుంది. అందుకే దేవుడు ఏమి ఇస్తే అదే ఇష్టంగా పుచ్చుకోవాలి. అలాగే దేవుని ప్రత్యేక చిత్తములో క్రీస్తు అవయవాలుగా నిన్ను చెవిగా ఉండమంటే ముక్కుగా ఉంటానని అరిస్తే కుదరదు. చెవిగా ఉండి మంచి విషయాలు వినుటకు వేగిరపడాలి.

శరీరములో వివాదము లేక అవయవములు ఒక దానినొకటి ఏకముగా పరామర్శించులాగున దేవుడు తక్కువ దానికే ఘనత కలుగజేసి శరీరము అమర్చి యున్నాడు (1 కొరింథీ 12:19-26). శరీరములో ఒక అవయవము బాధపడితే శరీరమంతా బాధ అనుభవిస్తుంది. ఒక భాగము ఘనతకు ఎన్నుకొనబడితే శరీరమంతా ఘనపర్చబడుతుంది. ఆత్మ వరాలను ఆశించాలని స్పష్టంగా ఉంది (1 కొరింథీ 12:31). ఇవి యాదృచ్ఛికంగా పొందే వరాలు కాదు. అయి ఇష్టంగా కోరుకుంటేనే లభించే వారాలే. ఇవన్నీ ప్రధమ సోపాన పునాదిరాయి ఐక్యతలో భావాలు.

1 కొరింథీ 13 – పౌలు ఒక అధ్యాయమంతా ప్రేమ గూర్చి వివరించారు. అంతేకాదు. దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. ప్రేమలేనిచో వట్టివాడనే అన్నాడు. ప్రేమ లేకపోతే ఈ వరాలు పొందలేము. స్వార్థము అసూయలో ఈ వరాలు పెంపొందించుకోలేము. ఎంత ఆస్థిపరుడైన, గొప్ప ఉన్నత స్థితి కలిగిననూ, ప్రేమలేనిచో వట్టివారమే. ఆత్మీయవరాలతో చచ్చిన వ్యక్తులను బ్రతికించు సమర్థత కలిగిననూ ప్రేమ లేనిచో సమస్తము వ్యర్థము. ప్రేమ దీర్ఘశాంతం గలది. అసూయ లేనిది. స్వప్రయోజనము లేనిదైన ప్రేమ గొప్పది. నేను బదులు నీవు అని కోరుకుంటుంది. విశ్వాసము నిరీక్షణ ప్రేమ, వీటిలో ప్రేమ

శ్రేష్ఠమైనది.

## యుద్ధోపకరణములు :

గొప్ప విస్పటమైన శక్తి సంపద ఎందుగలదు? భూమిలో దాగిన నూనె గనులా? బొగ్గుగనులా? కానేకాదు. అంతర్గతంగా దాగిన శక్తి యేసుక్రీస్తు సంఘం లోనే ఉంది. నేటి సంఘాలు ఈ యుద్ధోపకరణాలన్నీ సరియైన స్థితిలో వినియోగించుకోవడం లేదు. సరియైన స్థితిలో వీటిని ప్రయోగించి క్రీస్తు సాక్షులుగా నిలవాలి. అదే క్రీస్తు ఆశయము. క్రీస్తు చేసిన అద్భుత కార్యాలన్నీ ఈ తొమ్మిది వరాల నిండైన పరిచర్య ఫలితమే.

యేసు మాటలని నమ్మకలిగితే, ఆయన చేసిన కార్యాలకంటే గొప్ప కార్యాలు చేస్తారని వాగ్దానమిచ్చారు (యోహాను 14:12). భూలోకంలో క్రీస్తు చేసినసేవ దేవుని సంపూర్ణ చిత్తానికి ఆధారంగా నడిపించబడింది. పరిశుద్ధాత్మ శక్తి సంపదతో సూచించబడింది. ఈ కృపావరాలన్నీ ఎవరికో ప్రత్యేక వ్యక్తుల కోసం సిద్ధపర్చ బడినవి కావు. అవి కేవలము మన అందరికొరకే.

## ప్రార్థన :

ఓ ప్రభూవైన సంఘమా, దేవుని ఆత్మీయ వరాలను నిండుగా పొందుకో. దేవుని రాజ్యాన్ని ఎదుర్కొనే దురాత్మ సమూహంతో యుద్ధము చేయడానికి సర్వనాశనము చేయు ప్రయత్నంలో నడుముకట్టుకొని ఎదుర్కొవాలి. రాజుల రాజు, ప్రభువులకు ప్రభువు మహాత్మ్యముతో త్వరలో రానైయున్నాడు. ప్రతి దినము ప్రతి ఒక్కరు విజయాలను చూడాలి. అపజయముండదు జయం మనదే. జెకర్యా 4:6 సనాతనా చారలను ఎదుర్కోవాలి. శక్తిచేకాదు, బలముచేకాదు కేవలము ఆత్మచే సర్వం జరుగుతుంది. కొద్ది మందిలో దేవుడు గొప్ప యుద్ధాలు చేయగలడు. గిద్యోను 300 మంది సైన్యంతో వేల మందిని ఎదుర్కొన్నాడు. దేవునికి కావలసింది సంఖ్య కాదు. కొద్దిమందైనా, నిజాయితీ భావంతో అంకితమైన నిర్ణయంతో పూర్తిగా వారిని దేవునికి సమర్పించుకున్న వారిని ప్రభువు

పరిచర్యకు ఆహ్వానిస్తున్నాడు.

మనం నేడు ప్రవచనాల నెరవేర్పు కాలంలో ఉన్నాము. మన యుద్ధోపకరణాలు సామాన్యమైనవి కావు. సైతాను దుర్గాలను ఛేదించగల శక్తి గలది. మనలను జయ శీలురులుగా విజయపరంపరతో అన్ని బంధాలనుండి విముక్తులను చేసి ఆత్మీయంగా నడిపించి దేవుని చిత్తాన్ని దిగ్విజయంగా నెరవేర్చు విజేతలుగా నిలుచుటకు ఎన్నుకున్నారు. దానిని నీవు నేను సిద్ధమేనా?

## సంఘానికి దేవుడిచ్చేవరాలు

ఆత్మీయ వరాలన్నీ సంపాదించుకొనేవి కాదు, అవి దేవుడిచ్చు బహుమానాలు. అవి వినయంతో స్వీకరించాలి లేదా వాటిని కోల్పోతాము (1 యోహాను 5:7). తండ్రి కుమార పరిశుద్ధాత్మ తిత్వంలో ఏకత్వముంది. మానవునిలో కూడా త్రిత్వముంది. మనస్సు, శరీరము, ఆత్మ. మానవునిలో దేవుడిచ్చిన ఈ సంపదను క్రీస్తు రాకడ వరకు నిందారహితముగా నిలుపుకోవాలి (1 థెస్స 5:23). శాంతి ప్రధాతయగు దేవుని కోరిక. అంతేకాదు, పరిపూర్ణులుగా సంపూర్ణ సమర్థతలో శక్తిమంతులుగా నిలుపుటకు శక్తినిచ్చువాడు దేవుడే.

### వరాల ప్రత్యక్షత :

పౌలు తెలిపిన తొమ్మిది వరాలలో మూడు విభాగాలలో ప్రథమ విభాగములో 1) బుద్ధివాక్యము, 2) జ్ఞానవాక్యము, 3) ఆత్మల వివేచన వరం.

పేతురు క్రీస్తును ప్రేమిస్తున్నానని తెలిపాడు. ఒక సందర్భములో 'నేనెవరిని ప్రజలు చెప్పుకుంటున్నాడు?' అని అడుగగా, ప్రభూ, నీవు సజీవుడవైన దేవుని కుమారుడవు. వెంటనే క్రీస్తు, దేవుడే ఈ నిజాన్ని నీకు బయలుపరచాడని తెలిపాడు.

అద్భుత శక్తివరాలు :

రెండవ శాఖకు చెందిన ఆత్మీయవరాలు:

1. విశ్వాసము

2. స్వస్థపర్చు వరము

3. అద్భుతములు చేయు వరము

## ప్రవచన వరము

ఈ మూడు వరాలు సహజంగా పొందలేనివి. ఇవి దేవుని నుండి అద్భుతంగా అపారశక్తి సంపన్నతతో లభించేవి. ఈ వరాలు గొలుసు వంటివి. ఒక్కొక్క లింకుతో అతుకబడినవి. మీ ఆత్మీయవరాలు అసాధ్యమైనవి గానీ సుసాధ్యము చేయు సమర్థత గలవి.

మూడవ విభాగంలో ప్రేరణ ద్వారా లభించు వరాలు:

1. ప్రవచనము

2. నానావిధ భాషల వరము

3. అన్యభాషలకు అర్థము చెప్పు వరము

ప్రేరణ ద్వారా లభించు ఆత్మీయవరాలు కేవలము సంఘమునకు పరిమితము. హెచ్చరించుటకు, బుద్ధిచెప్పుటకు, ఆదరించుటకు యోగ్యమైన వరాలు. ఏడు దీపముల మధ్య ఏడు ఆత్మల మధ్య సంచరించరిస్తున్న క్రీస్తును (ప్రకటన 4:5) గూర్చి మూడు బైబిలు వాక్యాలు ప్రాముఖ్యత తెలిపిన రీతిగా యెరుషలేము దేవాలయంలో నిత్యము వెలుగే ఏడు దీపాలవలె తొమ్మిది వరాలు దీపాలవలె అందరిలో ప్రజ్వలిల్లాలని దేవుని ఆకాంక్ష. ఏదైనా అద్భుతాన్ని పొందుకుంటే అది ఆత్మవరంలో అద్భుతము చేయువరం వల్లా? విశ్వాసంవల్లా? ఏరీతిగా జరిగిననూ స్వస్థత మాత్రము క్రీస్తు ద్వారా లభిస్తుందనేది

నిత్యసత్యము.

బుద్ధ జ్ఞానవాక్యాల వ్యత్యాసము, నిర్వచనము :

1. బుద్ధవాక్యమనే ఈ వరము భవిష్యత్తు తెలుపుటకు ఈ మర్మము ప్రవచనాత్మకంగా పనిచేస్తుంది. పాత నిబంధనలలో అనేక ప్రవర్తలను దేవుడు అభిషేకించి ఇచ్చిన వరాలలో గొప్ప కార్యాలు చేసిచూపారు.

2. జ్ఞాన వాక్యము కూడా దేవునిచే అందించబడిన వరమే. బుద్ధివాక్యమునకు, జ్ఞానవాక్యమునకు తేడా ఉంది. ఉనికిలో ఉన్న సంఘటనలను ఆధారముగా తెలుపు ఆత్మవరము జ్ఞానవాక్యమగును. బుద్ధి వాక్యాము కేవలము జరుగని భవిష్యత్తును గూర్చి తెలుపుతుంది. దానియేలు రాబోవు రోజులను గూర్చి తెలిపాడు. పర్షియన్లు, గ్రీకు, రోమను రాజ్యాల స్థితిని తెలిపాడు.

3. ఆత్మల వివేచన వరం ద్వారా మానవశక్తిని అసాధ్యమైన లక్షణాలను చెప్పగలుగు సమర్థత కేవలము ఒక వ్యక్తి సత్యము చెప్పుచున్నాడా అసత్యము చెప్పుచున్నాడా వివేచన కలదు. అననీయ సప్పీరలు పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా మాట్లాడిన అబద్ధాన్ని దైవసేవకుడు గుర్తించగలుగుట.

4. విశ్వాసమేది గొప్పవరము. శతాధిపతి క్రీస్తు స్వస్థత నివ్వగలడని నమ్ముట అది వరమే. అద్భుతములు చేయు ఆత్మవరము దైవిక శక్తిచే ఆత్మీయవరము. సంసోనుకు ఆయుధము లేకుండా సింహాన్ని చంపగల అతీత శక్తి ఊహకందనిదే. ఇది అద్భుత వరము. ఒక వ్యాధిని గూర్చి ప్రార్థించి స్వస్థత జరిగించుట ఎన్నో వ్యాధులు, ఎన్నో పద్ధతులు.

5. అద్భుతములు చేయుశక్తి బహువచనముగా వ్రాయబడింది. అన్ని భాషలలో మాట లాడు వరము.

6. ఒక్కొక్కసారి ప్రసంగీకుడు నేర్చుకొనని అర్థముకాని భాషలో మాటలాడుట సంభవించవచ్చు. దేవుడతనికందించిన పరలోక భాషయే. ఒక్కొక్కసారి ఆ భాషను మరొక

వ్యక్తి మరొక భాషలో మార్చి చెప్పగలుగుట అపోస్తలుల కార్యాలు 2వ అధ్యాయములో పెంతెకొస్తు పండుగనాడు జరిగిన అద్భుతమే.

7. ప్రవచనము చెప్పు భక్తుల వాక్కుల నెరవేర్పు నేడు స్పష్టముగా గుర్తించగలము. ఈ వరాలన్నీ సంఘము ఆత్మీయ అభివృద్ధికై హెచ్చరిక పొందుటకు ఆదరించబడుటకేనని పౌలు స్పష్టీకరించాడు. తొమ్మిది వరాలను మూడు విభాగాలుగా తీసికొనగా,

1. బుద్ధివాక్యము
2. జ్ఞాన వాక్యము
3. విశ్వాసము ఆత్మీయ ప్రత్యక్షతలు
4. స్వస్థపర్చు వరము
5. అద్భుతము చేయుశక్తి
6. ప్రవచనము, ఈ మూడు ఆత్మలు శక్తివరాలు
7. ఆత్మల వివేచన
8. నానా విధభాషల వరము
9. భాషలకర్థము చెప్పు వరము ఈ చివరిమూడు వరాలు ఆత్మీయ ప్రేరణ ద్వారా సాధ్యమగునవియే.

**బుద్ధి వాక్యము :** మానవ ఊహలకతీతంగా, అసాధ్యమైన రీతిలో మనస్సుకందని, చెవులు వినని, కళ్ళు చూడని విషయాలను గ్రహించే వివేకం దేవుడందించే వరమే. దైవిక జ్ఞానముతో దైవచిత్తాన్ని అసాధారణ భావాలతో తెల్పేది బుద్ధి వాక్యము. దైవికంగా దేవునినుండి సంఘానికి విశ్వాసికి పరిశుద్ధాత్మ ద్వారా అందించబడుతుంది. బుద్ధి వాక్యం వాస్తవంలో కాక, భవిష్యత్తులో జరగబోవు అనుభవాలు తెలియజేస్తుంది. దేవుని జ్ఞానము మర్మమైనట్లుగా బోధించుచున్నాము. ఈ జ్ఞానము మరుగైయుండెను (1 కొరింథీ 2:7). జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు తన మహిమ నిమిత్తము నియమించెను.

కృపావరములలో శ్రేష్ఠమైన వాటిని ఆసక్తితో ఆపేక్షించుడి (1 కొరింథీ 12:31).

అపొస్తులులలో వివరముగా చూడగలము పాత నిబంధన ప్రవక్తలతో ఈ బుద్ధివాక్యము గూర్చిన ప్రత్యక్షత, నోవహు, యెహెజ్కేలు, దానియేలు, దావీదు, యోవేలు, యెషయా. . . వీరందరికీ ఒకే విధమైన ఆత్మీయ వరము కలిగి అది నేటితరానికి స్ఫూర్తి నిస్తుంది. క్రీస్తు నిన్న నేడు రేపు ఒకే రీతిగా ఉండువాడు, అనువాడనగు దేవుడే.

## 1. నోవహు జీవితంలో బుద్ధివాక్య వివరణ :

నోవహుకు దేవుడు, రాబోవు ప్రళయం గూర్చి హెచ్చరించి అందరినీ హెచ్చరించమన్నాడు (ఆది 6:12,13). చెడుగా జీవించే వారిని గూర్చి బాధపడ్డాడు. సర్వనాశనం చేయాలని తలంచాడు. నోవహు దేవుని మాటలన్నీ అక్షరాలా నమ్మాడు. అది నమ్మకంగా జరిగింది. 120 సంవత్సరాల తర్వాత ఈ బుద్ధి వాక్యానికి నెరవేర్పుగా జీవమొచ్చింది.

## 2 .దానియేలు పట్ల బుద్ధి వాక్యము :

దేవుడు దానియేలు ప్రార్థనాత్మ, దైవభక్తిని బట్టి ఎన్నో దర్శనాలు దేవుడు చూపించాడు. పర్ష్యా, గ్రీకు, రోమను రాజ్యాల స్థితిని తెలిపాడు. అనేక జంతువులను దర్శనంలో చూచాడు. ఈ దర్శనాలన్నీ విపరీతంగా వివరించగల ప్రతిభను విజ్ఞానాన్ని దేవుని ద్వారా పొంది దేవుని బహుప్రియమైన బిడ్డగా పేరుపొందాడు.

## 3. యెహెజ్కేలు జీవితంలో బుద్ధి వాక్యము :

దైవ ఆత్మద్వారా కొత్త అనుభవాలకు దర్శనాలకు కొనిపోబడ్డాడు. ఆత్మీయ విషయాలు వివరించాడు. 37-39 అధ్యాయాలలో దక్షిణ దిశనుండి సైన్యం వస్తుంది. గోడలు లేని గ్రామము గూర్చి క్రూర జంతువులనుగూర్చి, శత్రువులను గూర్చి, ఆత్మ నింపుదల ఎముకలలోగల శబ్దమువచ్చు అనుభవం, చీలమండలమునుండి పైకి నీరు నింపుట అనగా సమృద్ధిగల ఆత్మీయ వర్షం గూర్చి రాబోవు దినాలలో జరుగు సంఘటనలు నిగూఢంగా

మర్మంగా వివరించి వ్రాసాడు.

**4. దావీదు :** గొప్పరాజైనను గొప్ప కీర్తనలు వ్రాసాడు. కాపరిగా దేవుడు కృపాక్షేమాలు వెన్నంటి వస్తాయన్నాడు. మెస్సీయ రాకను గూర్చి మరణం గూర్చి, అన్యజనుల రక్షణ గూర్చి 2, 22 అధ్యాయాలలో వివరించాడు. బుద్ధివాక్యం అనే వరము సమృద్ధిగా గలవాడు భవిషత్తు గూర్చి చాలా వచనాలు వివరించాడు.

**5. యోవేలు :** చిన్న ప్రవక్త అయినను అంత్యదినాల్లో అద్భుతాల వివరణ అద్భుతంగా తెలిపాడు. పరిశుద్ధాత్మ కుమ్మరింపు, రాకడ సూచనల నెరవేర్పు నేడు మన వినికిడిలో నెరవేర్పు చూడగలము. అపోస్తలుల కార్యములో వృద్ధులు, యవ్వనస్థులు, పసివారికి కలుగు దర్శనాలు సూచక క్రియలు, మహాత్యములన్నీ ఆత్మద్వారా సంభవిస్తాయని స్పష్టంగా వ్రాసారు.

**6. యెషయా :** ఈ ప్రవక్త తెలిపిన వివరాలు అద్భుతమైనవి. క్రీస్తు నామాలగూర్చి వివరించారు. యెషయా 53 క్రీస్తు మరణాన్ని గూర్చి సవివరంగా వివరించారు. మెస్సీయ స్వభావాన్ని వర్ణించారు. ఆయన పొందిన దెబ్బలచే మనకు స్వస్థత కల్గునని తెలిపారు. స్వస్థత పొందు ధన్యతకి ఇదే పునాది వాక్యము.

## క్రొత్త నిబంధనలో బుద్ధివాక్యము

క్రీస్తు తన సందేశాలలో యెరూషలేము దేవాలయము పడగొట్టబడుతుందని స్పష్టంగా తెలిపారు. కొన్ని రాకడ గుర్తులు జరుగుచున్నాయి. కొన్ని జరగబోవు చున్నాయి. పౌలు, పేతురు వ్రాసిన పత్రికలలో చాలా విలువైన సంగతులు రాబోవు రాకడ గూర్చి తెలిపారు. రాబోవు సంఘటనలగూర్చి హెచ్చరించారు (అపో.కా. 23:11). "ధైర్యముగా ఉండుము. యెరూషలేములో ధైర్యముగా సాక్షమిచ్చినట్లు రోమాలో సాక్షమివ్వాలి" అని తెలిపారు. ఇది బుద్ధివాక్యమను ఆత్మీయవరమే.

(యోసేపు జీవితంలో కలల ద్వారా అతని సంపూర్ణ జీవితాన్ని తెలిపి గొప్ప

నాయకుడు గాగలడని బాల్యంలో చూపించారు. సోదరులంతా నమస్కరించగల రన్నాడు. అది సంపూర్తిగా నెరవేరింది)

ప్రకటన గ్రంథములో ఆత్మవశుడై భవిష్యత్తులో రెండవ రాకడలో మహిమతో క్రీస్తు రాకను గూర్చిన వివరాలెన్నో ఎవరూ గ్రహించలేని మర్మాలతో ప్రపంచము నమ్మి ఎదురుచూస్తూ నిరీక్షణగల బుద్ధి వాక్య వరంతో పరవశుడైన యోహాను రచనలు గొప్ప ఆత్మీయ వరప్రసాదమే. ఏడు ఆత్మ, ఏడు దీపాల మధ్య సంచరించు గొప్ప దేవుని ఉనికి బయలుపర్చుటకు మానవశక్తి ఏమాత్రము చాలదు. దేవుని ప్రత్యక్షతతో కూడిన గొప్పవరమే. పౌలు మధ్యాకాశమునకు కొనిపోబడిన అనుభవాలన్నీ వ్రాసాడు.

నేడు ఎందరో భక్తులకు దర్శనాల ద్వారా విలువైన సత్యాలు బోధిస్తూ క్రైస్తవేతరులు అనేకులు ప్రభువు చెంత చేరుట గమనార్హము. ప్రవచించువాడు సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయును. హెచ్చరిక, ఆదరణ ఇచ్చును (1 కొరింథీ 14:3). బుద్ధివాక్యములో స్పష్టంగా భవిషత్తు విషయములను చూచి వివరించగల జ్ఞానము చాలా గొప్పది. నేటి విశ్వాసులలో ఫుల్ గాస్పెల్ చర్చివారు, అసెంబ్లీస్ ఆఫ్ గాడ్, పెంతెకొస్తు సంఘాలలో అన్య భాషల అనుభవాలు, ప్రవచనాలు, అర్థము చెప్పుట, స్వస్థతా ప్రార్థనలలో సూచక క్రియలు, అద్భుతాలు చూస్తున్నాము. ఈ బుద్ధివాక్యము సంఘము అభివృద్ధికి మూలము, ప్రయోజనకము.

### జ్ఞానవాక్యము ఆత్మీయ ప్రత్యక్షత గలది :

మానవ జ్ఞానము ఒక సత్యాన్ని బట్టి, వాస్తవాన్ని బట్టి నిలుస్తుంది. ఈ జ్ఞానము ఒక వరము. గత అనుభవంలో సంఘటనలు, జరుగుచున్న సంఘటనలను సరిగా గ్రహించి చెప్పగల్గు వరము జ్ఞాన వాక్యము.

### పాత నిబంధనలో ప్రవక్తల పట్ల నెరవేరిన జ్ఞానవాక్య వివరము

**ఏలీయా :** గొప్ప సవాలును ఎదుర్కొని దేవుని మహిమ పరిచిన గొప్ప భక్తుడు.

కర్మేలు అనుభవములో అబద్ధ ప్రవక్తలను హతమార్చిన వాడై నేనొక్కడినే మిగిలానని తెలుపుకున్నాడు. దేవుడు అతని భావం గ్రహించాడు. యెహోవా కనుదృష్టి లోకమంతా సంచారము చేస్తుంది అనుటకు ఈ సాక్షము చాలు (1 రాజులు 19:14). "బయలు దేవతకు మోకాళ్ళూనక నోటితో వాని ముద్దుపెట్టు కొనకయు నుండి యేడు వేలమంది నాకు ఇంకను మగిలియుందురు. దేవునికి ఏడు వేలమంది పేర్లు అడ్రస్సులు, వారి సమర్థతలను గూర్చి సవివరంగా తెలుసు. నిజానికి తెలియని విషయాలను అద్భుతముగా ఉన్నది ఉన్నట్లు తెలియజేయుటయే జ్ఞానవాక్యము.

## ఆత్మీయ వరము ప్రత్యక్షత

**ఎలీషా :** ఏలీయాను అనుసరించి రెట్టింపు అభిషేకాన్ని కోరుకొని రెట్టింపు అద్భుతాలు చేయకలిగిన ఎలీషా గొప్ప సాక్షాన్ని చూడగలము. తన శిష్యుడైన గెహజీ మనస్సులో యోజన, ఆచరణను వివరంగా గ్రహించాడు. దేవుడిచ్చిన జ్ఞానాత్మతో గ్రహించగలిగాడు. నామాను కుష్టురోగం నుండి స్వస్థత పొందుటకు ఎలీషా పొందిన అద్భుతవరమే ఆధారము. గెహెజీ ప్రతిఫలంగా నామాను అందించు బహుమతులు ఆశించాడు. నయమాను మనస్సు మారి, ఇక ఎన్నటికీ ఎలీషా నమ్మిన దేవుడే తన దేవుడని నమ్మి, అన్యదేవతలను ఆరాధించనని శపధము చేసాడు. "నీవు నీ ఇంటికి వెళ్ళు. నాకేమీ వద్దు" అని ఎలీషా తెలిపాడు. నయమాను రథాన్ని వెంబడించిన గెహెజీ కోరిన వస్తువులను పొందాడు. ఎలీషాతో ఏమీ చెప్పలేదు. ఎంతగొప్ప విశ్వాసులకైనా, నేత్రాశ, శరీరాశ, అనే శోధనలు వెంబడిస్తాయి. సైతాను మన బలహీనతల ఆధారం చేసికొని హవ్వను పడగొట్టినట్లు పాపములోకి దించి పతనములోకి చివరకు పాతాళ వారసులని చేస్తుంది.

ఓ విశ్వాసీ జాగ్రత్తగా జీవించు. జ్ఞానాత్మ పూర్ణుడైన ఎలీషా "ఓ.....గెహజీ నా మనస్సు నీతో కూడా రాలేదా? నీవు చేసింది నేను గ్రహించలేనా? అని తెలిపాడు. "ద్రవ్యమును, వస్త్రములు, ఒలీవ చెట్లుతోడలు సంపాదించుటకు సమయమా" నిజమే చదువరీ, మందిరము పడియుండి అంధుడవై నీవుండీ, సరంచీ గృహములలో సంతోషించే

సమయమా?సర్వమునూ ప్రభుకిచ్చి సాక్షిగా మార్గంలో చేర్చి నిత్యజీవ వారసులగుటకు సాధనంబెవరు? నీవు నేనే కదా! యోచించు ఆహారము కానిదాని కొరకు రూకలు వ్యయము చేస్తున్నామా? జీవజల ఊట చెంత సంతృప్తి పడుటకు పరుగిడి రమ్మని రండీ రండీ యేసుని యొద్దకు రమ్మనుచున్నాడనే నినాదాలని చేసేవారిగా ఉన్నామా?

మరొక సందర్భంలో ఎలీషాతో జ్ఞానవాక్యాన్ని వాడారు. సిరియా రాజు ఆశ్చర్యపడురీతిగా దేవుడే ఇశ్రాయేలు ప్రజలను రక్షించువాడని వారిపక్షంగా ప్రవక్తకు దేవుడే ప్రతి వివరము బోధించు సమర్ధుడని స్పష్టంగా సాక్షమిచ్చారు. శత్రుసైన్యాలు దాగిన స్థలము వివరాలలో ఉత్తర దిశ అని కూడా తెలిపారు. తన ప్రజలను కాపాడుకొనుటకు దేవుని ప్రేమ వాత్సల్యత కూర్పు ఎంత స్పష్టంగా భక్తుల ద్వారా ఆశ్చర్యము కలిగించునదియే. గర్భంలో పిండముగా ఉంచిన దేవుడు, ఎముకలను ఎదుగజేయు దేవుడు తలాంతులిచ్చి వాడుకొన సమర్థుడు.

**సమూయేలు జీవితంలో జ్ఞానాత్మ వివరము :** సమూయేలు పుట్టుక, ఆయన పరిచర్య గొప్ప ప్రార్ధనాత్మతో నిండినది (1 సమూయేలు 10:22). ఆయన జీవితంలో ఆసక్తికరమైన ఘట్టాలున్నాయి. మాకు రాజు కావాలని ఇశ్రాయేలీయు లంతా ప్రవక్తను కోరారు. దేవుడు ప్రజల కోరిక మన్నించి సౌలును నిర్ణయించారు. అయితే సౌలు రాజుగా అభిషేకం చేయు సమయములో భయంతో దాక్కున్నాడు. ఇష్టత లేదు. అయితే దేవుడే సమూయేలుకు సౌలు దాగిన స్థలము జ్ఞానాత్మ ద్వారా చూపించాడు. ఆ సందర్భంలో యెహోవా "ఇదిగో అతడు సామానులలో దాగియున్నాడు" అని చూపించారు. సౌలు గాడిదలను పోగొట్టుకున్న సందర్భంలో సమూయేలుకు దేవుడు జ్ఞానాత్మనిచ్చినందున ఆ స్థలము చూపించాడు.

దేవునికి అసాధ్యమైనదేమైన కలదా? దేవుడు మనుష్యులకై దాచిపెట్టిన మేలు కంటికి కనబడదు, మానవ హృదయమునకు గోచరము కాదు. అబ్రహామునకు కోడలిని నిర్ణయించుటకు ఎలియాజరు వెళ్ళగా ఒంటెలకు నీళ్ళు తనకు నీళ్ళిచ్చిన యువతి సరియైన

కోడలిగా యజానికి నిర్ణయించగలననే భావము జ్ఞానాత్మ ద్వారా గ్రహించినాడు కదా!

## క్రొత్త నిబంధనలో జ్ఞానవాక్యమను వరము ప్రత్యక్షత

క్రీస్తు జీవితమే అద్భుతాలు, ఆత్మీయవరాల సంపుటి. ప్రతి సంఘటన ఆశ్చర్యకరమైనవే. ఎన్ని వివరాలు సేకరించగలమో తెలుపుటకు ఈ జ్ఞానం చాలదు. కొన్ని అనుభవాల ద్వారా ధ్యానించగలము. క్రీస్తు సమరయ స్త్రీతో సంభాషించగా గొప్ప సత్యాలెన్నో సాధారణ మాటల్లో నింపి వివరించారు. అదే సువార్త బోధలో రహస్యం. దారిలో వ్యక్తులలో సంభాషణలో ఆత్మీయ సత్యాలను బోధిస్తూ ఒక ఊరిని రక్షించే సమర్థులముగా భూదిగంతాలలో సాక్షులై యుండాలి. కనిపెట్టాలి. శక్తిపొందాలి. ఇదే క్రీస్తు ఆశయము.

ఎవ్వరూ సందడి లేని సమయంలో ఆ స్త్రీ అవసరతనైన నీటిని బట్టి జీవజలాలని అందించు కిటుకు తెలిపారు. ఆమె క్రీస్తును ప్రవక్తగా ఆయన తనను గూర్చి తన పాతరోత జీవితంలో 5 మంది భర్తలతో అసభ్య జీవిత వివరాలు జ్ఞానాత్మతో తెలిపిన రీతి ఆశ్చర్యపర్చగా ఊరివారితో, రండి, నేను చేసినదంతా చెప్పగలిగిన వ్యక్తిని చూచండి. అది ఒప్పుకోలు, నమ్మిక, ఆరాధన సూచిస్తుంది. క్రీస్తు చేసిన అద్భుతం ఆ స్త్రీ రక్షింపబడు గొప్ప సూచక క్రియ.

**పేతురు, కోర్నెలీ జీవితంలో జ్ఞానాత్మ :** ఆత్మ వరాల స్పష్టీకరణ జ్ఞానాత్మ ప్రయోగము వీరి జీవితంలో సుస్పష్టము. ఒక సందర్భములో “ముగ్గురు వ్యక్తులు నీ కొరకు పెదకుతూ వస్తారు. కైసరియ నుండి వస్తారు. పంపిన వారిపేరు కొర్నెలీ, స్థలము వివరించారు. యొప్పి నుండి దక్షిణముగా కొన్నిమైళ్ళ దూరంలో ఉన్నారు. అప్పట్లో పేతురు నివసించు స్థలము యొప్పెకాగా, కొర్నెలీ కైసరియాలో ఉన్నాడు. కొర్నెలీ ప్రార్థించు సమయంలో దేవుని మాట విన్నాడు.

“కొర్నెలీ, యొప్పెలో పేతురున్నాడు. అతను చర్మకారుడైన సీమోను వద్ద ఉన్నాడు. వారింట్లో అతిథిగా ఉన్నాడు. సత్యసువార్త తెలుపుటకు అతనిని నీయొద్దకు ఆహ్వానించు

అని చెప్పాడు. నిజమే, నేడు నిన్ను నన్ను టీవీ ప్రసారాలు కంప్యూటర్లు, ఉజ్జీవ సభలు, మంచి సాక్షాలు గల పుస్తకాలు ఇవన్నీ సత్యసువార్త ప్రకటించు సాధనాలతో దేవుడు వీటిని ఉపయోగించి, ఆత్మీయంగా బలపడాలి. విశ్వాసీ, విభిన్న ప్రాంతాల్లో ఉన్ననూ, వాక్యము నీముందుంది. స్వీకరిస్తున్నామా?ఆత్మీయబలాన్ని పొందుతున్నామా?

సరిగ్గా ముగ్గురు వ్యక్తులు వస్తారని పేతురు నమ్మాడు. ఇరువురికి దేవుడే బయలుపర్చిన విషయాలు నమ్మారు. అన్యజనుడైన  కొర్నెలీని బట్టి ప్రథమ విశ్వాసిగా అనేకులు క్రీస్తును వెంబడించుటకు మార్గదర్శకుడయ్యాడు. క్రీస్తు సువార్తకు హృదయాలు తెరచాడు. జ్ఞానవాక్య ప్రభావం అందరికీ బయలు పర్చపడి, దేవుని ఘనపర్చారు. ఈ జ్ఞాన వాక్య పరిచర్య మూడు వివిధ రంగాలలో పనిచేస్తూ దైవికమైన రీతిగా, దురాత్మలు గల ప్రాంతంలో సహజరీతిగా కూడా పనిచేస్తుంది. మనుష్యుల వ్యక్తిత్వాన్ని బట్టి ఈ వరాలలో విభేదాలురావు. వివేచనా వరంగల ఆత్మీయ అనుభవంతో మంచిగా మనిషిని ప్రభావితం చేస్తుంది. ఈ ఆత్మీయ వరాలలో పంచేంద్రియాల ఉనికి ఏమాత్రం ఆట ంకము కానేరాదు. ఆలోచించుట, వినుట, చూచుట ఆ వాసన చూచుట, రుచి చూచుట సహజంగా చేయుకార్యాలైనను ఆధునిక పరికరాల ద్వారా (టెలిస్కోపు) నక్షత్రాలు చూస్తూ మైక్రోస్కోపు ద్వారా చిన్నవి పెద్దవిగా చూడగలము.

## 3. ఆత్మల వివేచన (ఆత్మీయవరం)

ఇది సంఘాలలో గననీయమైన ప్రేరణను తెస్తుంది. తప్పుడు బోధలనుండి భద్రతను కలిగిస్తుంది. అబద్ధాలనే అవాస్తవిక పరిస్థితుల నుండి తప్పిస్తుంది. పురుషులను, స్త్రీలను అంకిత భావంతో దైవ పరిచర్య చేయుటకు సంఘంలో ఎన్నుకొనుటకు సహకరిస్తుంది. ఈ వరం వివరణ :

గారడీ సీమోను జీవితంలో ఒక రోజు పేతురు యోహానులు ప్రసంగించు వేళలో వారిని కలిసికోగలిగాడు. ఆత్మ శక్తివరాలతో పేతురు యోహానులు సూచకక్రియలు అద్భుతాలతో పాటు తలపై చేతులుంచి ప్రార్థించగా అద్భుతంగా పరిశుద్ధాత్మాభిషేకాన్ని

పొందుట సీమోను చూచి, ఆ వరం కావాలని ఆశపడ్డాడు. తనలో ఆలోచించాడు "నేను ఈ ఆత్మను పొందుకోగలిగితే గొప్ప వ్యక్తిని కాగలను డబ్బులిచ్చి పొందగలనేమో ప్రయత్నిస్తాను" అని మనస్సులోనే తలంచి కనిపెట్టుచున్నాడు. ఆత్మ వివేచన ద్వారా క్రీస్తు శిష్యులైన పేతురు యోహానులు సీమోను తలంపులన్నీ గ్రహించేసారు (అపొ.కా. 8:18,19).

"నీవు ఘోర దుష్టత్వములో దుర్నీతి బంధకములో ఉన్నట్లు కనబడుచున్నది. పరిశుద్ధాత్ముడు ఆత్మకార్యాలు ఎట్లు చేయాలో బయలు పర్చకపోతే ఎవరికీ ఏమీ అర్థముకాదు. దేవుడు ఉచితముగా అందించేశక్తికి డబ్బుతో విలువకట్టుట అసాధ్యము. పౌలు జీవితంలో కూడా ఇట్టి అనుభవమే ఎదురైంది, పరిశుద్ధాత్మ ప్రేరణతో ఎదుర్కొన్నాడు.

మరొక సందర్భంలో గారడీవాడైన బర్‌యేసు అనే యూదుడు పౌలు బర్నాబా నుండి వాక్యం వినగోరాడు. పౌలు అతని హృదయంలో దుష్టకోరికను పసిగట్టి ఆత్మ వివేచనా వరంతో గద్దించాడు. "సమస్త కపటముతోను, సమస్త దుర్మార్గముతోను నిండినవాడా, అపవాదికుమారుడా సమస్త నీతికి విరోధీ, ప్రభువులెన్నని మార్గములు చెడగొట్టుటమానవా? (అపొ.కా. 13:6-12). ఆధునికయుగంలో భక్తిగలవారమైనట్లు నటిస్తూ, శక్తిని ఆశ్రయించని అబద్ధపు మోసపు సేవచేయు ధనాశగల సేవకులు అలలవలె లేస్తున్నారని గ్రహించాలంటే విశ్వాసికీ వరం పొందుట ఆవశ్యకము మంచి వ్యక్తులవలె నటిస్తూ తోడేలు గొర్రె చర్మము కప్పినట్లు జీవించువారిని గుర్తిం, ధైర్యముగా వారి బలహీనతలను ఖండించు శక్తి దేవుని సేవకులకుకావాలి. అపొ.కా 5:1-15 – అననీయ, సప్పీర దర్శించు సంఘములో బర్నబా అనే భక్తుడున్నాడు. అతడు తన ఆస్థి అంతా దేవునికే ఇచ్చాడు. అతనికి అపోస్తలులు, హెచ్చరిక పుత్రుడు లేదా ఆదరణ పుత్రుడని పేరుపెట్టారు. ఓ హృదయంతో కానుక ఇస్తామో అది తెలిసిపోతుంది. దుర్మార్గత ఉంటే అదే పట్టిస్తుంది.

నీ పాపము నిన్ను పట్టుకొనును (సంఖ్యా 32:23). పేతురు అననియాను మూడు పద్ధతులలో ప్రశ్నించిననూ తొణకకుండా తన కానుకగా తెచ్చింది దాచుకున్నానని చెప్పక అబద్ధంగా "అంతా ఇంతే" అన్నాడు. పరిశుద్ధాత్మకు విరోధముగా అబద్ధమాడినందుకు వెంటనే అందరి సమక్షణంలో మరణము సంభవించింది. భార్య కూడా అబద్ధంలో ఏకీభవించగా ఆమె కూడా మరణించింది. పేతురునకున్న ఆత్మల వివేచనను బట్టియే స్పష్టంగా పేతురు గ్రహించాడు. ఒకసారి దైవజనుడైన సమ్‌రాల్ ఒక బుధవారము ప్రార్థనా సమావేశంలో ఒక స్త్రీ సమీపించింది. ఆమె చాలా అందంగా ఉంది. "నేను సువార్తికురాలని ఈ సంఘంలో ఉజ్జీవ సభలు చేయాలని దేవుడు తెలిపాడు. ఈ రాత్రికే ఉజ్జీవము ఆరంభం కానున్నది. మిమ్ములను దీవించుటకు ప్రసంగించుటకు విచ్చేసానని తెలిపింది. ఆమె మాట లన్నీ చాలా గంబీర వాతారణం కలిగించాయి. అదే ఆడిటోరియంలో తలవంచుకొని ఉన్న ఒక స్త్రీలేచి, అకస్మాత్తుగా ఆత్మాభిషేకంతో ప్రవచనాత్మకంగా చెప్పసాగింది.

"నీవు అబద్దము చెపుతున్నావు నీవు వచ్చింది సెయింట్ లూయిస్ మిస్సోరి నుండ ిగాని అబద్ధమాడావు. నీవు పెండ్లి భర్తతో కాకా వేరే వ్యక్తితో జీవిస్తున్నావు నీవు చందా డబ్బులకాశపడి మోసంతో వచ్చావు. నీ పాపస్థితి గూర్చి పశ్చాత్తాపపడక పోతే, వెంటే ఇదే బిల్డింగులో నీకు మరణం తప్పదు. జాగ్రత్త. ఇది యెహోవా దేవుని ప్రత్యక్షత వల్ల నేనుగ్రహించానని తెలిసికో" అని చెప్పింది.

ఒక్కసారిగా సంఘస్తులంతా అప్రమత్తతతో ఆశ్చర్య చకితులయ్యారు. అందరిలో దేవుని భయం ఆయన సన్నిధి ఆవరించింది. మోకాళ్ళపై నిలిచి ప్రార్థించారు. అందరూ తలెత్తి ఆమెను గమనించగా హటాత్తుగాలేచి పారిపోయింది. దేవుని ఆత్మ వివేచన గలది గనుక అపరాధిని గుర్తించగలిగారు. మరొక సందర్భంలో సమ్‌రాల్‌గారు జావాలో ఉండగా ఒకస్త్రీ చొక్కా పట్టిలాగి "నీలో నల్లని దూత ఉంది. నాలో తెల్లని దూత ఉంది" అని పలికింది. ఆయన ఆత్మపూర్ణుడై పెదవులు కదిపాడు, "ఓ స్త్రీ నీలో నల్లని దూతుంది. నాలో తెల్లని దూతుంది. యేసు నామంలో బయటకు రమ్మని ఆజ్ఞాపిస్తున్నాను" 'అని

అరిచాడు ఆ క్షణంలో గాజుకళ్ళవంటి కళావిహీనమైన కళ్ళల్లో కాంతి కనిపించి ప్రసన్నంగా మారింది.

గత 15 సంవత్సరాలుగా సైతాను శక్తులచే పీడించబడుతుంది. ఆత్మ వివేచన ద్వారా దురాత్మలను గుర్తించే జ్ఞానము దేవుడే తన భక్తులకు సమయోచితముగా అందిస్తారు. కొందరు మంచి విశ్వాసులవలె కనబడుచూ, దురాత్మలను కలిగివుంటారు. మామూలు సమయాల్లో గుర్తించలేరు. ఆత్మ ద్వారానే ఈ పనులన్నీ సాధ్యము. రెవరెండు కార్టరుగారి అభిప్రాయముతో ఆత్మలను వివేచించు వరము దానికి తగిన విశ్వాసము పరిశుద్ధాత్మ ద్వారా జరుగుతుంది. ఈ ఆత్మీయ వరము స్పష్టంగా ప్రజ్వలిల్లి పనిచేయు ప్రపంచములోనికి విశ్వాసి వెళ్ళగలడు. ఈ లోతైన అనుభవం వల్ల దేవుని పునరుద్ధాన శక్తితో పరిశుద్ధాత్మ కృమ్మరింపు, నడిపింపును స్పష్టంగా గ్రహించగలడు.

సైతాను శక్తులను, అంధకార సమూహాలను గుర్తించగలదు. దేవుని పరిచారాకులైన దూతల ఉనికిని గుర్తించగలడు. ఈ అపురూప అనుభవాలన్ని దేవుడు ప్రతి విశ్వాసికి కూడా ఇవ్వగలడు. మనము అందుబాటులో ఉండాలి. పవిత్రతతో పరిశుద్ధాత్మను కోరాలి.

**పరిశుద్ధాత్మ వరాలలో రెండవ శాఖ :**

4. విశ్వాసము
5. స్వస్థపర్చుట
6. అద్భుతములు చేయు శక్తి

## 4. విశ్వాసము

ప్రతి వ్యక్తిలోగల సామాన్య విశ్వాసము విశ్వాసవరమునకు తారతమ్యము గలదు. దేవుడు ప్రతివ్యక్తికి విశ్వాస పరిమాణం చొప్పున దేవుడు అందించేదానికి, వరము రూపములో అందించు భాగ్యమునకు తేడా ఉంది.

**సాధారణ విశ్వాసము :** వ్యవసాయదారుడు తన పనిలో విత్తనాలు విత్తుటద్వారా పంట కోసం కనిపెట్టుకుంటాడు. జాలరి విశ్వాసంతో వల విసిరి చేపలకై నిరీక్షిస్తాడు. రోగి, డాక్టరు బాగుచేస్తాడని విశ్వాసంతో వేచియుంటాడు.

**రక్షించే విశ్వాసము :** ఎవరైనా క్రీస్తును విశ్వసిస్తే అతను నూతన వ్యక్తి. సువార్త వినుట ద్వారా విశ్వాసం కలుగుతుంది. అతను నమ్ముతాడు. అంగీకరిస్తాడు. హృదయచైతన్యం కలిగి దేవుని బిడ్డగా మారతాడు. క్రీస్తురక్తంలో విమోచింపబడిన ప్రతి వ్యక్తి ఈ విశ్వాసం కలిగి యుంటాడు. సిలువలో క్రీస్తు ప్రక్కన నిలిచిన దొంగ రక్షణ పొందుట, రక్షించే విశ్వాసంనకు గుర్తు (లూకా 23:42,43). విశ్వాస వరం అందుకోగల సమయం లేదు. పౌలు, సీలలను చెరసాలలో నుంచినపుడు అతడు ఉపయోగించినది రక్షించే విశ్వాసము. రక్షణ పొందుటకు నేనేమి చేయాలి అని అడుగగా "క్రీస్తు నందు విశ్వాసముంచుము" నీవు, నీ ఇంటివారు రక్షింపబడతారని తెలిపారు. ఎవరైనా రోగిగా ఉన్నపుడు విశ్వాసముతో ప్రార్థించేది విశ్వాసం. "ప్రభువా, నీవు పొందిన గాయములచే నాకు స్వస్థత కలుగుతుంది. ఆ తర్వాత స్వస్థత స్వీకరించి, కృతజ్ఞతలో మరింత భక్తితో స్తుతిస్తాడు.

**విశ్వాస వరము :** ఒక వ్యక్తితో, ఒక వ్యక్తిద్వారా ఈ విశ్వాసం పనిచేస్తుంది. ఇది మానవ శక్తి కాదు. దైవికశక్తితో అసాధారణ విషయాలను చూడగల్గు విశ్వాసము దేవుడిచ్చు ప్రత్యేక వరం. అసాధారణమైన పరిధిలో పనిచేయగల విశ్వాసము ఒక గొప్ప వరం. విశ్వాసవరము పని చేయు స్థలములో దైవిక వనరులు, భద్రత కలిగి యుంటుంది. అది ఎట్లు  పనిచేసినా అది స్వతంత్రతతో చేస్తుంది. విశ్వాసం నీ ప్రమేయమేమీ లేకుండా పనిచేస్తుంది. దేవుడే మనకొరకు దానిని దాచగలడు. అది మహిమకరంగా అద్భుతంగా నీ పక్షంగా క్రీస్తు ద్వారా జరిగిస్తారు.

అద్భుతమైన గంభీర వాక్యాలు తుఫానును గూర్చి చెప్పగా అది వెంటనే నిమ్మళమాయెను. క్రీస్తు ఏమి క్రియ చేయలేదు. ఒక్క మాట చాలు. అది విశ్వాస

సహితమై గొప్ప కార్యాలు సాధించగలదు. అసలు సృష్టి చేయబడింది. ఒక్క మాటతోనే కద! ఎందరో క్రైస్తవులు క్రీస్తు త్రాగిన జీవపు వూటలోనిది త్రాగుతున్నామని నమ్మలేరు. క్రీస్తులో ప్రవహించు ఆ దివ్య శక్తి క్రీస్తులో క్రీస్తు జీవితాన్ని ఆరంభించిన ప్రతి విశ్వాసికి లభిస్తుందన్న సత్యం గ్రహించలేనివారిగా ఉన్నారు. చాలా మంది క్రైస్తవుల అభిప్రాయంలో ప్రత్యేక వరాన్ని ప్రత్యే వ్యక్తులు, మోషే, అపొస్తలుడైన పౌలు మాత్రమే పొందాడు. సామాన్యులకది అసాధ్యమే. సమ్‌రాల్‌గారు గొప్ప విశ్వాసి. వారి జీవితంలో అదే అభిషేకము, శక్తి, బలము, సమర్థత బుద్ధి వాక్యము జ్ఞానవాక్యము క్రీస్తుతో పనిచేసినట్లు నూతన జీవితంలో జరుగుట గ్రహించి ఆశ్చర్యంతో దేవుని స్తుతించారు. నాకంటె గొప్ప కార్యాలు చేస్తారన్న వాక్యము పరిశుద్ధాత్మ వరాలు పొందుటతో నెరవేరుట సాధ్యము. క్రీస్తు చెప్పినట్లు నాకంటే గొప్ప కార్యాలు చేస్తారన్నమాట సత్యమై నెరవేరుచుండుట విశేషము. విశ్వాస వరములో, అసాధ్యమైనవి సాధ్యమగుట. ఇది దేవుని చేతిలో పని మాత్రమేనని ప్రతి వ్యక్తి గ్రహించాలి.

**అవధులులేని విశ్వాసం :** అసాధ్యమైన అనుభవాలు దేవుడు మానవులకు కనిపించునట్లు చేయుటకు ఏకైక మార్గము క్రీస్తే. మనుష్యులు ఏమాత్రం కానేరరు. "మనలను ప్రేమించినవారనిద్వారా వీటన్నిటిలో అత్యధిక విజయమును పొందుచున్నాము." మనము క్రీస్తులో విజేతలము కావలెనంటే అనగా ఒకరిపై పై స్థానములో నుండి మరొకరిని క్రిందస్థానములో ఉంచుట. మనము విధేయత చూపుట ఆయన చిత్తానికి తలయొగ్గినపుడే దేవుడు మన పక్షంగా యుద్ధము చేసి మనకు ఆనందాన్నిచ్చి, విజయమిచ్చి, మన పక్షంగా పనిచేస్తాడు. అందువలన సోమరులుగా ఉండాలని కాదుగానీ, క్రీస్తు అభిషేకాన్ని పొంది, క్రీస్తు నామాన్ని స్మరించి, శక్తితో మనము కనిపెట్టాలి. నాకీపని అసాధ్యమని పిరికితనంతో ఆలోచిస్తే అది సత్ఫలితాలనివ్వదు. అందుకే బైబిలు పఠనము, ధ్యానించుట అత్యవసరము వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.

## విశ్వాసముగల పాత నిబంధనలో విశ్వాసులు, వరాలు

**1. మోషే :** మోషే ఫరో భవనాల్నీ వదలి గొర్రెల కాపరిగా నిలచి దేవుని ఆజ్ఞను పాటించి ఇశ్రాయేలీయులను విడిపించుటకు చేతి కర్రను ఆయుధముగా గ్రహించాడు. గొర్రెల కాపరి చేతికర్ర పాముగా మారింది అదే. ఫరోరాజు దివాణంలో పాములను సృష్టించారు. ఆ పాములన్నీ మోషే చేతికర్ర వాటిని మ్రింగింది. మోషే మౌనంగా చేతులు కట్టుకొని నిలిచి అద్భుతంగా దేవుడు చేస్తున్న కార్యాలన్నీ వీక్షించసాగాడు (నిర్గమ 7:10-13). పరిశీలకునిగానున్నాడు. దేవుడే మోషె పక్షంగా జోక్యం చేసికున్నాడు ఇది అద్భుతము. చిటికిన వ్రేలుకూడా ప్రయోగించకయే ఎన్నో అద్భుతాలను దేవుడు చూపాడు. ఫరో ఈ అద్భుతాలకు సాక్షిగా నిలచాడు.

## 2. ఏలీయా విశ్వాసము :

ఏలీయా గొప్ప సవాళ్ళు ఎదుర్కోగల వీరసాహసం విశ్వాసము వలననే. బయలు దేవత ఆరాధికుల మధ్య గొప్ప సవాలు చేసి, గొప్ప విజయాన్ని సాధించి, అనేక అబద్ధ ప్రవక్తలను సంహరించి యెజెబెలు రాణికి భయపడి కెరీతు వాగువద్ద ఆకలిగొన్న ఏలీయాకు దేవుడే కాకులకు ఆజ్ఞాపించి, ఆహారమునందించిన అద్భుతము గొప్పది. విశ్వాసముద్వారా పోషింపబడ్డాడు. దొంగ కాకులని పేరున్న పక్షులు ఆహారమందించుట ఆశ్చర్యమే. ఏమీ ప్రయాస పడని ఏలీయా అన్నీ పొందాడు. "ప్రభువా, నా అవసరతలు నెరవేర్చినందుకై వందనాలు" అని వినయంగా తెలిపాడు.

ఆ ప్రాంతంలో ఏలీయా నిలిచిన చోట నీటివాగు ఎండి పోయింది. అతన్ని పోషించుటకు సారెపతు విధవరాలి చెంతకు పంపాడు. అది దేవుని ప్రణాళికయే (1 రాజులు 17:9,12). సారెపతు విధవరాలి దీన పరిస్థితిలో విశ్వాసం కోల్పోరాదని ప్రవక్త హెచ్చరించాడు. మొదటి అప్పాన్ని కోరాడు. అట్లే దేవునికి, ఆయన సేవకు ప్రథమ స్థానాన్ని ఇవ్వవలసినదని అప్పుడే మన అవసరతలన్నీ ప్రభువు తీర్చగలడని, నీ పిండి పిసుకు తొట్టి దీవించబడుతుందని తెలిపాడు. అదే విశ్వాస వరప్రయోగము. ప్రవక్త, విధవరాలు ఇద్దరూ విశ్వాస వరం గలవారే.

**3. ఎలీషా :** ఏలీయా విశ్వాస జీవితాన్ని అభిషేకాన్ని రెట్టింపు ఆపేక్షించిన ఏలీషా జీవితంలో గొప్ప అనుచరుడిగా విశ్వాసవరాన్ని అందుకున్నాడు. ఒకసారి ఎలిషా శిష్యులు ఇంటి నిర్మాణమునకై దూలములకై చెట్టు నరుకుటకు వెళ్తూ ప్రవక్తను రమ్మని కోరాడు. అక్కడ గొడ్డలి నీటిలో జారిపోగా, ఏ స్థలంలో పడిందని అడిగి చెట్టుకొమ్మ వేయగా ఇనుప వస్తువు తేలుట అద్భుతము. విశ్వాస సహిత ప్రార్ధన అసాధ్యాలను సుసాధ్యము చేయగల సమర్ధత గలది. ఎలీషా జీవితంలో అనేక అద్భుతాలు విశ్వాస వరంతోపాటు జ్ఞాన వాక్యము బుద్ధివాక్య ప్రయోగం గమనించగలము (2 రాజులు 2-13).

**4. దానియేలు నందుగల గొప్ప విశ్వాసవరం :** విశ్వాసవరం సమృద్ధిగా గల దానియేలు గొప్ప ప్రార్ధనాపరుడు. ప్రత్యేక వ్యక్తిత్వం గలవాడు. బబులోను ప్రాంతానికి ఇశ్రాయేలీయులనుండి చెరపట్టబడిన యువకుడు, అందగాడు, తెలివైనవాడై మంచి తర్ఫీదుపొంది బబులోను రాజ్యంలో ప్రముఖిడిగా నిలిచాడు. అతని ప్రగతి చూచి, తీవ్రంగా అసూయతో నిండినవారైన కొందరు అది దేవుని వరమే. దావీదు ముమ్మారు రోజులో ప్రార్థించేవాడు. బబులోను రాజును మాత్రమే పూజించాలని దానియేలుకు వ్యతిరేకంగా శాసనం తెప్పించారు. దానియేలు విశ్వాసం దృఢమైనందున బెదరగ దేవునికి ప్రార్థించాడు. కిటికి ద్వారాలు ధైర్యంగా తెరిరి శత్రువులు చూచిననూ భయపడక విశ్వాసంలో దేవుని సేవించాడు. రాజుకు మాత్రం దానియేలు జ్ఞానము అతని విశ్వాసం, పూర్తిగా నచ్చింది. దానియేలను అతను నమ్మిక దేవుడు రక్షిస్తాడని నమ్మకంతో ప్రశ్నించాడు. నిత్యము నీవు సేవించు దేవుడు నిన్ను రక్షించగల్గెనా? (దానియేలు 6:16). రాజు నమ్మకపోతే, దానియేలు చనిపోయాడని తలంచి, ఎముకలు చూచేవాడే. దూతలను దేవుడే ఆజ్ఞాపించాడని దానియేలు తెలిపాడు. అది విశ్వాస వర ఫలితము (దానియేలు 6:22).

**5. ముగ్గురు హెబ్రీ బాలుర విశ్వాస వరం :** భయమునకు వ్యతిరేకమయిన విశ్వాసవరమే హెబ్రీ బాలుర ప్రదర్శన. ఈ విశ్వాసము నిర్మలమైన ప్రశాంతత,

షడ్రక్, మేషక్, అబెద్నెగో అనే ముగ్గురు బాలురు రాజు ప్రతిమ మ్రొక్కనందున అగ్ని గుండములో వేయబడ్డారు. అది ఏడు రెట్లు వేడి మంటగా పెంటూరు. అసలు ముగ్గురుని అగ్ని గుండంలో వేస్తే నాల్గవ వ్యక్తిని అందరూ చూచారు. ఆవ్యక్తి దేవుని కుమారుని పోలియున్నాడు. దేవుడే వారిమధ్య నడిచినట్లుంది. వారి వెంట్రుకలకు వాసన అంటలేదు. చైతన్యవంతమైన విశ్వాసం అసాధారణ విశ్వాసము. (దానియేలు 3:19,20). మనుష్యుల నమ్మకాన్ని బట్టి ఈ విశ్వాస వరం పనిచేస్తుంది.

## సమ్‌రాల్ విశ్వాసం సాక్షము

సమ్‌రాల్ భక్తుని యవ్వనంలో సేవకై బయలు దేరినాటికి అతని వద్ద సొమ్ములేదు. కొన్ని నాణాలు మాత్రమే ఉన్నాయి. సేవకై పిలిచాడు దేవుడు అదే చాలనుకున్నాడు. ఆ తర్వాత 3 రోజుల తర్వాత సేన్ ఫ్రాన్సికోలో ఆయనను మిషనరీగా నియమించారు. ఓడలో ప్రవేశించక పూర్వము ఒక పెద్ద చర్చిలో వాక్యం చెప్పారు. చందా ఏమీ రాలేదు. దేవుడే దిక్కుగా తలంచాడు. “చూడండి పాస్టరుగారూ? మీ వద్ద డబ్బులేమీ లేవు ఎలా బ్రతుకుతారు? “నాదగ్గర విశ్వాసమనే వరముంది. నా సమాధిపై లెస్టర్ సహోరాల్ యేసును నమ్మినందుకు ఆకలితో చనిపోయాడు” ఇలా వ్రాయించగలరా?” “నేనలా చేయలేనండి” అన్నాడు. అలాగయితే నేను కూడా దేవునికి అవమానం ఎన్నడూ తేను. అద్భుతంగా సమయోచిత సమయాన్ని దేవుడందించగా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ఆ తర్వాత ప్రపంచమంతా ప్రయాణించాడు.

సైబీరియా, రష్యా వంటి దేశాలు ప్రయాణించవలసి వస్తే సొమ్ము ముందుగా చెల్లించవలసి వచ్చేది. ఒకసారి టిబెట్ వెళ్ళవలసి వచ్చినపుడు గాడిద వెనుక మూడు నెలలు కూర్చుని ప్రయాణించాడు. తర్జుమా చేయు వ్యక్తి వంటవాడు, కొన్ని జంతువులతో ఓపిగ్గా ప్రయాణించేవాడు. ప్రయాణానికి సరిపడ్డా సొమ్ము ఉండేది కాదు. ఒకే ఒక స్త్రీ చైనా స్త్రీ ఒక గొప్ప జనరల్ గారి భార్య ఈ భక్తుని అవసరాలన్నీ తీర్చుటకు ముందుకువచ్చింది. అది విశ్వాసం ద్వారా జీవించే ఆత్మీయ వరంగా ఆయన జీవితాన్ని సాహసాల యాత్రగా

దైవసేవ కొనసాగించాడు.

## హోవర్డ్ కార్టర్‌గారి స్వీయసాక్షము

విశ్వాస వరము : కార్టరుగారు మంచి విశ్వాసి. విదేశాలు తిరిగి సేవ చేసేవారు. ఒకసారి ఇంగ్లాండులో సేవలో నుండగా ఒక సంఘం నిర్మించాలని ప్లానులో ఉండేవాడు అ డబ్బు 60 రోజుల్లో కట్టాలని నోటీసువచ్చింది. అది బైబిలుస్కూలు ప్రెసిడెంట ్గా ఉండేవాడు. ఆ సంస్థలో బైబిలు స్టడీ చేయు విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు. తినుటకు ఆహారం కొనుటకు సొమ్ములేదు. కార్టరుగారు విశ్వాస వరంగల విశ్వాసి గనుక "విద్యార్థులారా, భయపడకండి. రేపటి వరకు డబ్బు అవసరములేదు. రేపే పూర్తిగా అవసరాలు తీరుటకు దేవుడే జోక్యము కలిగించుకోగలడు. లండనులో పోస్టు తనకీ చేసుకొనే సమయము రాత్రి 9 గంటల సమయములో మెయిల్ బాక్స్ చేరాడు. పెద్ద కవరు లభించింది. అప్రయత్నంగా చేతికి తీసికున్న కవరు రేపు విప్పవచ్చులే అని తలంచాడు.

కంపెనీకి సంస్థ వివరాలు తెలుపు పోస్టు గోధుమరంగు కవరు వస్తూ ఉంటుంది. దేవుని ఆత్మ ప్రేరణతో మెల్లని స్వరం విన్నాడు. వెళ్ళి కవరు తీసిచూడు. వెంటనే కవరు తెరచి చూచాడు. "అత్యద్భుతంగా, కొన్ని పౌన్లు నోట్లున్నాయి. బ్యాంకు నుండి నూతనంగా తెచ్చి తీసినట్లున్నాయి. సరిగ్గా వారందరూ చర్చి కొనుగోలు చేయుటకు అవసరమగు సొమ్ము. పంపిన వారి పేరు, అడ్రస్ లేవు. అనామకుని అద్భుత బహుమతి. విశ్వాస వరంగల కార్టరు ప్రశాంతంగా ఆ రాత్రి నిద్రపోయారు. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్ సమయంలో ఈ ఆశీర్వాదం గూర్చి తెలిపారు. ఆ కవరు వారి కందించారు. వారంతా దేవుని స్తుతించారు. నాకీసంగతి రెండు నెలల క్రితమే తెలుసు. దేవుడు తప్పక సహాయము చేస్తాడని నమ్మాను. నాకు కావలసిన సొమ్ము చేరవలసినది. ఆ రోజు 11 గంటల ఉదయకాలమే. రెండవ అనుభవంగా డార్టరుగారు ప్రపంచ యుద్ధ సమయంలో ఖైదీగా సన్నని సెల్‌లో ఉంటారు. కదలలేని స్థితిలో ఉండేవారు.

పైకప్పు నీరు కారేది. చిన్న విషయాలకు కూడా ప్రార్థించేవాడు. "ప్రభువా ఆ నీరు కారుడ దయతో ఆపండి" ప్రభువు జవాబుగా నేను ఆపను, నీవే ఆపు అన్నారు. ఏరీతిగా ఆపాలి ప్రభువా? ఆ పరిస్థితిలో మాట్లాడు, ఆ సందర్భంలో దేవునితో సమస్యల గూర్చి ఎట్లు మాట్లాడాలో స్పష్టంగా తెలియదు. అపుడే దేవుని అపార శక్తి అర్థము కాసాగింది. రెండు ఇనుపచువ్వల మధ్య గదిలో మంచముపై పరుండి ధారగా పైనుండి నీరు కారుచుండగా "తక్షణము దారి మరలి మరొక వైపుకు నీరు ప్రవహించుగాక" అన్నాడు. ఇక యుద్ధం ముగిసేవరకు నీరు కారలేదు. ఇది దేవుని పట్ల విశ్వాసవరం. ఈ విస్ఫోటన శక్తిని విజ్ఞాపన ప్రార్థనలో గొప్ప జవాబు పొందాడు. చాలా నిరాడంబరంగా జీవించిన విశ్వాస వరంగల గొప్ప విశ్వాసి.

## 5. స్వస్థత వరము

**స్మిత్ విల్లింగ్‌వర్త్ :** ఈ ప్రత్యేక ఆత్మీయ వరముగల విశ్వాసి సమ్‌రాల్‌గారి సన్నిహితుడు. చాలా కొద్ది సంవత్సరాలు జీవించినను గొప్ప పేరుపొందిన భక్తుడు. స్మిత్ విగ్గిల్‌వర్త్‌గారు, అతని భార్య రక్షణా సైన్యము సంఘ సభ్యురాలు. వృత్తిపరంగా కంసారి. ఇనుప పనిముట్లు చేసేవారు. స్థానిక సంఘంలో దైవసేవ చేసేవారు. స్వచ్ఛంగా స్వేచ్ఛగా మాట్లాడుటకు చేతనయ్యేదికాదు. కీర్తన పుస్తకాలు పంచుట, చందా పట్టుట వంటి చిన్న పనులు చేయగా భార్య ప్రసంగం చేసేది. స్మిత్ హృదయంలో అంచంచల భక్తి విశ్వాసాలు మెండుగా నిండుగా ఉండేవి. అతని ప్రార్థన ఎంతో ఫలభరితంగా సత్ఫలితాలనిచ్చేది.

వీది అంచంచల విశ్వాసంలో వింతకార్యాలు జరిగేవి ఒక రోజు పనిచేసి ఇంటిలో ప్రవేశింపగానే ద్వారము వద్ద అతని భార్య చనిపోయినట్లు వార్త తెలిసింది. అప్పటికి రెండు గంటల క్రితమే ఆమె చనిపోయి ఉంది. వెంటనే ఆమెను చేరుకున్నాడు. ఆమెను చూచాడు "అరె, ఆమె చనిపోలేదు" అంటూ ఆమెను సమీపించుటకు ముందు చేతిలో సంచి క్రిందకు జారవిడిచి, ఆమెను పెట్టబడిన మంచము చేరి, ఆ శవాన్ని లేపి గోడపై ఆనించి నిలబెట్టి అదిమిపెట్టాడు. ఆమె పేరు పెట్టిపిలిచి, నేను నేడు ఆజ్ఞాపిస్తున్నాను. తక్షణము

నీవు సజీవంగా నాదగ్గరకు నీవు రావాలి. ఇలా చెప్తూ చేయి చాచి వెనక్కుతగ్గి ఆమెలో చనలంకై విశ్వాసంతో కనిపెట్టాడు గొప్ప అద్భుతము! ఆమెలో దైవశక్తి ఆవరించింది. తక్షణము చైతన్యం కలిగింది. బ్రతికి కదిలింది. ఆయన చేతుల్లో ఇమిడింది. ఆ తర్వాత ఆమె చాలా రోజులు జీవించింది హల్లెలూయా...

విశ్వాస వరంతోపాటు స్వస్థత వరము నిండుగా నిండిన ఆత్మనింపుదల గల విశ్వాసి మూర్ఛగల వ్యక్తులను బాగుచేయు ప్రత్యేక స్వస్థతా వరాన్ని పొందాడు. మూర్ఛరోగులను అతని యొద్దకు తెచ్చినపుడు దేవుని ఆత్మలో ఉజ్జీవము కలుగుతుందని గ్రహించేవాడు. చాలా అద్భుత స్వస్థతలతో పాటు చనిపోయిన వారిని బ్రతికించు ప్రత్యేక అద్భుతాలు వీరి సేవాఫలితాలు. ఆయన ప్రార్థనా సమావేశంలోవేదిక మీదనుండగా రోగులను గమనిస్తూ ప్రసంగం చేయుట వదలి నేరుగా రోగులను సమీపించి దైవాత్మ ప్రేరణలో వ్యాధులను యేసు నామంలో గద్దించేవాడు. స్వస్థతపడగానే వేదికను చేరి తిరిగి ప్రసంగాలని కొనసాగించుట ఆశ్చర్యపరిచేది. అతని ప్రార్థన నీతిమంతుని ప్రార్థన. బహు బలము కలదియై యుండును. చలోక్తులతో, హాస్యపూరిత కబుర్లతో ఆహ్లాదకరంగా దైవసేవ చేసేవాడు స్వస్థతా వరము చాలా ప్రత్యేకమైనది. అనేక రీతులుగా, అనేక సందర్భాల్లో పనిచేస్తుంది.

యెషయా 53:5 పౌలు తన శరీరంపై 39 దెబ్బలు పొందాడు. ఆయన పొందిన దెబ్బలచే మనకు స్వస్థత లభిస్తుంది. క్రీస్తుకు వ్యాధిగ్రస్తుల బాధలు అవసరాలు బాగా తెలుసు. మత్తయి 17:21 సైతాను బంధాలలో వ్యక్తులను యేసు నామంలో ఉపవాసంతో ప్రార్థించి నీళ్ళల్లో దూకే కుర్రవాడిని రక్షించినట్లు రక్షించగలరు. క్రీస్తు స్వస్థతలో ఎన్నడూ అద్భుతమైన జయముగలవిగా నిలిచేవి. 2 తిమోతి 4:20 పౌలు స్నేహితుడు ఎత్రోఫిస్ రోగి అయ్యాడు. పేతురు అత్త జ్వరాన్ని క్రీస్తు గద్దించాడు. అందరికీ అన్ని వరాలు అందుబాటులో ఉండవు. నేటి యుగంలో ఒరల్ రాబర్ట్‌గారు వంటి భక్తులు జాన్ అలెగ్జాండరు చికాగోలో 1900 సంవత్సరంలో పేరు పొందిన విశ్వాసి. 6000 ఎకరాల

స్థలము ఉత్తర చికాగోలో పొందారు. సియోను పురాన్ని స్థాపించారు. 10,000 మంది స్థానికులతో ఎలియా ఎలీషా వంటి భక్తుడనని ఆయన సేవను బట్టి దేవుని మహిమను దొంగిలించాడు. స్వనీతి ఆవరించింది. ఆతని అనుచరులే తిరగబడ్డారు. విషాదపరిస్థితుల్లో 1907లో మరణించాడు. కృపావరాలు ప్రజ్వరిల్లుచేయు భక్తులలో వినయ విధేయతలు చాలా అవసరము. తన్నుతాను తగ్గించుకొనువాడు చాలాహెచ్చింపబడతారు.

**2. స్టీవెన్ జెఫరీ :** స్టీవెన్‌గారు యేసునామంలో ఎందరో కీళ్ళవాత రోగులను స్వస్థపర్చారు. హోవర్టు కర్టరుగారి మీటింగులకు విచ్చేసాడు. గొప్ప అద్భుతాలు స్వయంగా చూచారు. కీళ్ళవాతంలో జారెడు కుర్చీలలో అసహనంతో కూర్చున్న వారిలో ముఖాలు కనిపించనంతగా కృంగిపోయి ఉండేవట. పరిశుద్ధాత్మతో నిండిన స్టీవెన్‌గారు నవ్వడం మొదలు పెట్టారట, ఆ తర్వాత ప్రార్థించిన వెంటనే రోగులు ఎగిరి లేచి పరుగెత్తేవారట. కృపావరాలు బాగా పనిచేసేయట ఎందరో గొప్ప బహుమతులందించేవారట ఆయన చాలా ధనవంతుడయ్యాడు. ఆయనను ఆఫ్రికా సేవకై ఆహ్వానించారట "మహాజనులారా, ప్రపంచమంతా నా కాళ్ళ క్రిందఉంది" అన్నాడట. సైతాను పనిచేసింది. ఆ ప్రాంతంలో వారంతా వ్యాధిగ్రస్తులయ్యారట. సమ్‌రాల్‌గారు ఇంగ్లాండు దర్శించగా ఈ భక్తుని దర్శించారట. దయనీయమైన స్థితిలో జారెడు కుర్చీలో తలవాల్చి కాళ్ళువంకరలు పోయిన స్టీవెన్‌గారిని చూచి బాధపడ్డారట. ఆయన బలహీన స్థితి చూచి, చాలా వంగి ఆయనతో మాట్లాడవలసి వచ్చింది. అతని జీవితంలో అజ్ఞానిగా మాట్లాడి భయంకర శాపాన్ని పొందాడు. దేవుని శిక్ష భరించ వలసి వచ్చింది. ఓ విశ్వాసీ, సేవకుడా, జాగ్రత్తగా ఉండాలిసుమా!

**3. ఫ్రెడ్ స్క్వైర్ :** ఫ్రెడ్‌గారు స్టీవెన్‌గారికి పాటలలో సహకరించిన భక్తుడు. ఆయనకు పరిశుద్ధాత్మాభిషేకముంది. అతని పరిచర్యలో గ్రుడ్డివారు చూపు పొందేవారు. ఆతని మీటింగులో 400 పైగా స్వస్థత పొందారు. స్వస్థ పొందిన వారినిబట్టి చాలా ఆనందపడేవారు. ఇంత గొప్ప సాక్ష్యాన్ని గర్వంద్వారా పోగొట్టుకున్నారని బాధపడ్డారు.

**5. జాక్ కోయి :** జాక్‌కోయి గారు మరొక విశ్వాసి. 1950లో జాక్ పెంతుకొస్తు సంఘసేవకుడు దైవిక స్వస్థతలు జరిపేవాడు. ఒకరోజు సమ్‌రాల్ గారు ఆ మీటింగులకు వెళ్ళారు. న్యూయార్క్ ఒక టెంటులో జరిగింది. 10 వేలకు పైగా జనాలు పోగయ్యారు. మంచాలు, జారెడు కుర్చీలనుండి ప్రజలు లేచి స్వస్థత పొందారు. కానీ 1956లో హోట్ స్ప్రింగ్‌లో తన్నుతాను ఘనపర్చుకున్నందున సైతాను బలంగా పనిచేసింది. 1956 సంవత్సరంలో పోలియో వాత పడ్డాడు. 1957 సంవత్సరంలో చనిపోయాడు. గోర్డా లిండ్సే అనే ప్రార్థనాపరుని వద్ద దీనంగా ఒప్పుకున్నారట. అతనిని దేవుడు సేవనుండి తొలగిస్తున్నానని చెప్పాడట

**6. విలియమ్ బ్రన్‌హోము :** చాలా అద్భుత స్వస్థతలు, పుస్తకాలు రచించిన ప్రజ్ఞ గలవారు. ఈ కృపావరాల శక్తి మాత్రమే కాక ఆత్మల వివేచనా వరం అతి సమర్థవంతంగా నిర్వహించేవాడు. పరిశుద్ధాత్మ గొప్పగా వాడుకొను రీతిని బట్టి కృపా వరాల సమృద్ధి గలవారు తగ్గింపుతో వినయంగా ఉండుట అసాధ్యమే. నిస్వార్థంగా నిందారహితంగా నిలుచుట కష్టతరమైన అనుభవమే. 1963 సంవత్సరంలో ఒక ప్రసంగములో ప్రకటన 11లో సాక్షులలో నేను ఒకరిగా దేవుడు ఏర్పరచాడని గొప్పలు చెప్పుకున్నాడు 1965లో అరిజోనలో క్రాస్ కంట్రీ నుండి ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురై కోమాలో నిలచి చివరకు ఒక క్రిస్మస్ సాయంత్రము మరణించాడు. అతని వీరాభమానులంతా తిరిగి బ్రతుకుతాడని కనిపెట్టి నిరాశ పాలయ్యారు.

ఈ కొందరి భక్తులు నూనె ఉన్నంతకాలమే వెలుగునిచ్చి ఆరిపోయారు. స్వార్థము, ధనాశ, అతిశయమును బట్టి సైతాను క్రిందికి పడద్రోయబడిన దూతవలె ఈ భక్తిగల విశ్వాసులంతా అంతములో దుఃఖకరమైన ముగింపు పొందారు. ప్రభువును అంతమువరకు వెంబడించి ఘనపరుచుట విశ్వాసి కర్తవ్యము ప్రియులారా, మీరు విశ్వసించు అతి పరిశుద్ధమైనదానిమీద మిమ్మును మీరు కట్టుకొనుచు పరిశుద్ధాత్మతో ప్రార్థన చేయుచు, నిత్య జీవార్థమైన మన ప్రభువగు యేసు క్రీస్తు కనికరముకొరకు కనిపెట్టుచు, దేవుని

ప్రేమలో నిలుచునట్లు కాచుకొని యుండాలి. తొట్రిల్లకుండా కాపాడి తన మహిమ యెదుట ఆనందముతో మిమ్మును నిర్దోశముగా నిలువబెట్టునట్లు ప్రవర్తించాలి.

## స్వస్థత పొందుటకు కొన్ని మార్గాలు

1. అతి శ్రేష్టమైన పద్ధతి ఏదనగా స్వస్థత కోరువారు ఎవరికి వారే ప్రార్థించుకోవాలి.

2. ఎవరైనా వ్యాధిగ్రస్తులైతే స్వకీయులెవరైనా ప్రార్థించుట అవసరము. లక్షలాది వ్యక్తులకు కేవలము తల్లిదండ్రుల ప్రార్థన ఫలితముగా గొప్ప అనుభవాలు పొందారు. అట్టి అనుభవ జ్ఞానముగల కుటుంబాలు తమకై ప్రార్థించుట మాత్రమే కాక ఈ పరిసర ప్రాంతములోని వారికై ప్రార్థించుట పరిపాటి

3. కొందరి భక్తులకు ప్రత్యేక వ్యాధులకై ప్రార్థించి జవాబు పొందుట గమనించ గలము.

## 6. అద్భుత కార్యములు చేయుశక్తి

మానవుని సహజశక్తిచే అద్భుతములు చేయలేదుగాని, దేవుడందించు శక్తిగల వరముచే మాత్రమే చేయగలడు. అసాధారణ క్రియలనే అద్భుతము అంటారు. మహిమ దేహముతో ఉన్నపుడు ఇవన్నీ సహజముగా జరుగునట్లు కనిపిస్తాయి. క్రీస్తు పరిచర్యలో ఎన్నో అద్భుతాలు చేసాడు. క్రీస్తు ఒక సందర్భములో అంజూరపు చెట్టు గూర్చి తెలుపుచూ శాపం పెట్టారు. శిష్యులు ఆ చెట్టు నశించుట చూచి ఆశ్చర్యపడ్డారు (మార్కు 11:12–14). క్రీస్తు దృష్టిలో అదిచాలా అల్పవిషయము. శిష్యులకయితే అది అద్భుతము. సాధారణ జీవితములో ఒక్క నోటిమాటచేత చెట్టుఎండి పోవుట అసాధ్యమైన విషయమే. అద్భుత కార్యమునకు గ్రీకు భాషలో డునామస్ అంటారు. డునామస్ డైనమైట్ అనే పదము వచ్చింది. నిస్ఫోటన శక్తిగలది. ఎనర్జీమా అనే పదమునుండి ఎనర్జీ (శక్తి) అనే పదము వచ్చింది. డునామస్ అను పదము శక్తి అనే పదము నుండి ఆవిర్భవించింది.

క్రీస్తు "మీరు శక్తి పొందెదరు. సాక్షులుగా ఉంటారు" అన్నాడు (అపొ.కా. 1:18).

శక్తి అనే మాటని విస్ఫోట శక్తి, బాంబు ప్రేలినపుడు ఉద్భవించు శక్తి. ఈ శక్తి విశ్వాస వరం వలె బహిర్గతమవుతుంది. మన ప్రమేయము లేకనే ఈ శక్తిగల వరాన్ని దేవుడే మన పక్షంగా చేసి చూపిస్తాడు.

దేవుడే మహిమకరంగా ప్రయోజనాత్మకంగా ప్రయోగాత్మకంగా ఈ వరాన్ని పనిచేయిస్తాడు. ఆ స్థితిలో ఊరక నిలచియుండి చూస్తూ ఈ అత్యద్భుతాన్ని నిలిచి చూడడమే ప్రతి వ్యక్తి కర్తవ్యము. మన ద్వారా దేవుడే పని జరిగిస్తాడు. శక్తి, బలముగల సేవ చేయుటకే క్రీస్తు మనలను శక్తితో నింపుచున్నాడు. అది సహజంగా మనలో లేదు అది అద్భుత శక్తి సంపద మన మనస్సులో, చేతుల్లో, కాళ్ళల్లో వింత శక్తిని ఆపాదించు అద్భుత క్రియ క్రీస్తు వలననే. అది ప్రత్యేక అద్భుత కార్యములు చేయు కృపావరములలో ఒకటియై యున్నది.

## అద్భుతము చేయు శక్తి

### 1 .బిలాము జీవితానుభవం - మూగ జంతువు మాట్లాడుట :

మూగజీవి గాడిద మాట్లాడుట అసహజమే. కాని నమ్మలేని నిజము. దేవునికి శత్రువుగానున్న వారికి ప్రసన్నులగుటకు వారికి విరోధముగా ప్రవచించాలని తీర్మానించిన బిలాము జీవితంలో దేవుడు గాడిదతో మాట్లాడించాడు. బిలాము జీవితం సరిచేసాడు. సంఖ్య 22:21-30 దేవుని దూత దర్శించుట, బిలాము చూడలేని దృశ్యాన్ని దేవదూతను గాడిద చూడగలిగింది. గాడిద దారితొలగి నిలచింది. అప్పుడు బిలాము గాడిదను కొట్టాడు. గాడిద మాటలు చాలా వింతగా ఉన్నాయి. "నన్ను కొట్టుచున్నావెందుకు? నేనేమి చేసాను? అని ప్రశ్నించగా" నీవునన్ను ఎగతాళి చేసావు. కత్తినా చేతిలో ఉంటే చంపి పడేసేవాడినే" అన్నాడు. ఎంతో కాలముగా నమ్మకంగా సేవలు చేస్తున్న నేను ఎన్నడైనా ఈరీతిగా చేసానా?" దేవుడే బిలాము కన్నులు తెరిచాడు. ఆత్మీయ కన్నులు తెరవబడితేనే సత్యం గ్రహించగలము. గాడిద బిలామును రక్షించిందని గ్రహించాడు. గాడిద అడ్డపడగా కత్తి దెబ్బనుండి తప్పించుకోగలిగాడు. పశ్చాత్తాపంతో బిలామ చెప్పాడు (సంఖ్యా 22

అధ్యాయం)

"దేవుడు శపించనపుడు నేనెట్లు శపించగలము? దేవునికి వ్యతిరేకముగా మాట్లాడనన్నాడు. దేవునికి చివరకు గొప్ప బహుమానాలని తిరస్కరించాడు. అది అద్భుత అనుభవమే.

**2. ఏలీయా :** ఏలీయా ఆత్మ పూర్ణుడై తనపై ఉన్న దుప్పటితో నీటిని కొట్టగా ఏలియా ఎలీషా ఇద్దరూ నడిదాటి ఆరిన నేలను నడిచారు (2 రాజులు 2:8). ఇద్దరి ప్రవక్తలు అద్ధరికి దాటివెళ్ళుటకు సాధారణ వస్తువులైన దుప్పటి విశ్వాసానికి ప్రతినిధిగా నిలచింది. ఇది అద్భుత కార్యమే. ఏలీయా, ఎలీషాలు ఎన్నో అద్భుత కార్యాలు చేసారు.

**3. దావీదు :** దేవుడే దావీదు పక్షంగా ఉండి శత్రువైన గొల్యాతును ఒక్క రాయితో కొట్టి చంపగలిగిన అద్భుతము, అసాధారణమైనది. దావీదు చెప్పు సాక్ష్యం ఏమనగా తన గొర్రెలను సంహరించడానికి ఎదురైన సింహాలని, ఎలుగుబంటిని తన చేతులతో చంపిన శక్తి దావీదులోనున్న సహజ శక్తికాదుగానీ అద్భుత కార్యములు చేయుశక్తియే (1 సమూయేలు 17:34,35). ఈ ధైర్యంతో ఫిలిష్తీయులను ఎదుర్కొన్నాడు. దానియేలు జీవితంలో దేవుడే జోక్యము చేసికొని సింహాల నోరు మూయించాడు. దూత సింహపు నోరు మూయించింది.

**4. సంసోను :** సంసోను పుట్టుక అసాధారణమైన శక్తిగలది. తల్లిదండ్రులకు దేవుడే నజీవుడై జీవించాలని నియమాలన్నీ బోధించాడు. చచ్చిన మాంసం తినరాదు. మద్యం త్రాగరాదు, తలపై కత్తిపెట్టరాదు, దావీదు వలె సింహాలు ఎదురైతే చంపాడు. చివరకు దేవుని శక్తిని పొంది అసహాయస్థితిలో రెండు స్థంభాలను ఉపయోగించి దేవాలయాన్ని కూలగొట్టి శత్రువులను చంపాడు. కండలు పెంచుకోవడంకాదు. విశ్వాసి గుండెబలం పెంచుకోవాలి. లేనిచో బరువుగల అనుభవాలని మోయలేము. మనమే ఇతరులకు బరువైపోతాము.

**5. యేసు చేసిన అద్భుతకార్యాలు అనేకములు :** కానాను విందులో అద్భుతము క్రీస్తు చేసిన అద్భుతాలలో ప్రప్రథమైనది. సృష్టిధర్మాలు అద్భుతంగా మారాయి. దాచబడిన నీరు క్రొత్తగా నూతన రూపంలో చైతన్యం చేందిందియో (యోహాను 2:1-11). 5 రొట్టెలు 2 చేపలు ఆశీర్వదించి అనేకులకు పంచిన అద్భుతము. 5000 వేల పురుషులు లెక్క చెప్పారు. స్త్రీలు పిల్లలెందరో ఉన్నారు. ప్రతిసారి రొట్టె విరువబడినపుడు సంఖ్య పెరుగుట అద్భుతమే. స్వల్ప వస్తువునే అభివృద్ధి చేసారు. 12 గంపలు మిగిల్చారు. అందరూ ఆశ్చర్యపడ్డారు (మత్తయి 14 అధ్యాయం). కార్యాలు మీరు పరిశుద్ధాత్మ శక్తితో చేస్తారని వాగ్ధానం ఇచ్చిన మన రక్షకుడు ప్రతి వ్యక్తిని ఆత్మాభిషేకమిచ్చి అద్భుతములు చేయువారిగా మార్చుటకు సిద్ధంగా ఉన్నారు (యోహాను 14:12).

## ప్రేరణచే నిలిచే కృపావరాలు

7. ప్రవచనము

8. భాషలు మాట్లాడుట

9. భాషలకు అర్ధము తెలుపుట

ఈ మూడు వరాలు సంఘము అభివృద్ధికే వాడబడాలి. ఈ మూడు విధాలుగా ప్రయోగాన్నిచ్చే వరాలు క్షేమాభివృద్ధికై, హెచ్చరించుటకు, ఆదరించుటకు దేవుని చిత్తమైయున్నది. దేవుని చిత్తంలో ప్రతి వ్యక్తి ఆత్మీయంగా బలవంతులై పరిణతగల క్రైస్తవులుగా ఆత్మీమయాభివృద్ధి చెందాలి (1 కొరింథీ 14:3). సంఘము సజీవంగా శక్తివంతంగానిలవాలని దేవుని నిత్య సంకల్పము.

## 7. ప్రవచన వరము

ప్రవచనము అన పదము కొరింథీ పత్రికలో 22 సార్లు ప్రయోగించారు. ప్రవచనములో ప్రత్యేకత ఏది? సోది చెప్పురీతిగా ప్రవచనము ఉండరాదు. ఈ వరాన్ని అందమైన మూడు విభాగాలుగా ౘదిద్దారు. క్షేమాభివృద్ధి, హెచ్చరిక, ఆదరణ 9 వరాలలో

మొదటి రెండు వరాలు ప్రత్యక్షణద్వారా, శక్తితో నిండినవి. చివరి మూడు దైవప్రేరణ చే విభిన్నమైనవి.

పరిచర్య వరాలు ఐదు ఉన్నాయి (ఎఫెసీ 4:8-12). వీటిలో ప్రథమమైనది ప్రవచనము "క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకు పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులుగాను ఉపదేశకులగాను నియమించెను. ఈ వరము ప్రవక్త కార్య నిర్వహణలో ప్రాముఖ్యత వహిస్తుంది. ఫిలిప్పు 4 మంది కుమార్తెలు ప్రసంగించినవారే వారు పూర్తిగా ప్రవక్తలుకారు. భవిష్యత్తు చెప్పువారు కారుగాని సంఘానికి ఉపకారులుగా ఉన్నారు (అపో.కా. 21:9). ప్రవచన వరము భవిష్యత్తును తెలియచేయదుగానీ, ప్రవక్త ద్వారా భవిష్యత్తు గూర్చి వివరణ వస్తుంది. ప్రవచన వరము ప్రసంగించుటకు కాదు. సహజంగా ప్రసంగీకుని నుండి వాక్య పరిచర్య లభిస్తుంది. ప్రవచనమనేది పరిశుద్ధాత్మ ద్వారా అసాధారణ పరిస్థితుల్లో మాట్లాడేది. ప్రసంగము ప్రేరేపించబడుతుంది. అభిషేకింపబడుట జరుగుతుంది. అసాధారణమైనదికాదు. ప్రవచనము అసాధారణమైనది. అది దేవుడందించే ఆత్మీయ ధన నిధి. అది ఎల్లప్పుడూ ప్రోత్సహించేదిగా నిలుస్తుంది.

అది విమర్శ చేయుటకు ప్రయోగించబడదు. ఒకరి భిన్న అభిప్రాయాలు వివరించడానికి కాదు. అభిషేకముతో కూడినదై ఒకరిలోనున్న బలహీనతలన్నీ సవరించుకోగలిగి రాకడ సమయంలో దేవుని ఎదుర్కొనుటకు సిద్ధపరచునది. నిరాశ నిస్పృహనుండి లేవనెత్తుతుంది. నులివెచ్చని స్థితినుండి మేల్కొలుపుతుంది. సరియైన ఆత్మీయ స్థితిని పునరుద్ధరిస్తుంది.

**ప్రవచనము క్షేమాభివృద్ధిని కలిగించును :** క్షేమాభివృద్ధిని కలిగించుట అనగా నిర్మించుట. క్రీస్తు సంఘాన్ని నిర్మిస్తుంది. ఆత్మీయంగా బలహీనులైన వారిని నిలబెట్టుతుంది. భయాలను పారద్రోలుతుంది. పరిశుద్ధాత్మ ద్వారా ఎందరో విశ్వాసులను అవిశ్వాసులను ఆత్మీయ పరిపక్వతలోనికి నడిపిస్తుంది. పౌలు భాషలలో మాట్లాడుటకు

ప్రోత్సహిస్తున్నాడంటే అది క్షేమాభివృద్ధికొరకే (1 కొరింథీ 14:18).

### హెచ్చరిక :

ఇది కేవలము ప్రోత్సహించుట సంఘము అంచలంచెలుగా ప్రోత్సహించ బడాలనేది ముఖ్యలక్ష్యము. సంఘము సంపూర్ణ సమర్పణ కలిగి లోకాశలనుండి విడుదల ప ఒందాలనేది ఒక గమ్యం సైతాను చాలాసార్లు నిరుత్సాహం కలిగించవచ్చు. ఆ సమయాల్లో ప్రోత్సాహాన్నిచ్చేది. ప్రవచనమే. వరదవలే లోకంచుట్టూ ముట్టినను క్రీస్తుతో నమ్మకంగా సాగిపోవుట మన ధ్యేయం. క్రీస్తులో ఆత్మీయంగా బలవంతులుగా నిలవాలి. అనేక మంది భక్తుల జీవితాల్లో ముందుకు సాగిపోయి, అనేకులను బలపర్చగల విశ్వాసులుగా మార్చగల అనుభవాన్నిచ్చేది ప్రవచనమే.

### ఆదరణ :

ఆదరణకు గ్రీకు పదంలో అర్థము శ్రమ, విచారము, హింస, వీటికి స్వస్థత కలుగు అనుభవమే. ఈ ప్రపంచంలో భగ్న హృదయాలతో ఉంటాము. మానసికంగా చితికిన గృహాలు, విరిగిన కోరికలు తప్పవు. ప్రజలకు దయ చూపుట సానుభూతి కాదుగానీ వారికి ఆదరణ కావాలి. దైవిక ఆదరణ పరిశుద్ధాత్మ నుండి మాత్రమే లభిస్తుంది. పరలోక సంబంధమైన ఆదరణ అతి సున్నితంగా లభించే పరిచర్య కోరుకునే వారున్నారు. అదేవారి ప్రార్థన. దానికై వారు ఆరాధనలో పాల్గొంటారు. ఈ మూడు పరిచర్యలు ప్రతి విశ్వాసుల సహవాసంలో అత్యవసర ప్రక్రియగా మారాలి.

"ప్రభూ, ఇవి మా జీవితాల్లో ఎప్పుడు పనిచేస్తాయి? అని అడగాలి. ఈ మూడు క్రియలు పనిచేయునట్లు నన్ను అభిషేకించండి" అని అడగాలి. యథార్థంగా ప్రార్థిస్తే దేవుడు జవాబిస్తాడు. వరాన్ని ప్రసాదిస్తాడు. అద్భుతంగా ఆయన మహిమార్థము మనలని వాడుకుంటాడు. ఎందరో ఆత్మ న్యూనతా భావాలతో ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తున్ననూ అసహాయులై ఒంటరిగా రోదిస్తున్నారు. వారి చేదు జ్ఞాపకాలు మర్చిపోవడానికి మనం

కృషి చేయాలి, వాటినుండి విడిపించాలి. వారి నిరాశనుండి లేవనెత్తాలి. వారి భుజము తట్టి ప్రేమతో వారి హృదయ భారం తొలగించు ప్రయత్నం చేయాలి. వారికై ప్రార్థించాలి. ఈ ప్రవచనాత్మ చాలా గొప్ప ఆదరణనిస్తుంది.

"అన్యభాషలు మాట్లాడుటద్వారా, పరజనుల పెదవులు ద్వారా మాట్లాదును" (1 కొరింథీ 14:20,33). ప్రవక్తల ఆత్మలు వారి ఆధీనంలో ఉన్నవి. దేవుడు సమాధానానికి కర్తగానీ అల్లరికి కాదు. "ప్రవచించుట నిర్లక్షము చేయకుడి కొన్నిసార్లు తప్పుగా వాడుట ప్రమాదమే నిప్పుకొలిమిలో ఉంటేనే క్షేమము (1 థెస్స 5:20). ఇంటి మధ్యలో నిలిపితే అది సరికాదు. అది సరియైన సమయంలో సరియైన స్థితిలో ఉండాలి. విశ్వాస పరిమాణం చొప్పున ప్రవచించాలి (రోమా 12:6). కృపావరాలన్నీ ప్రజ్వలిల్లచేయాలి (2 తిమోతి 1:6). దేవునితో అతి సన్నిహితంగా జీవిస్తూ పవిత్రత కాపాడుకుంటూ, భక్తిగల జీవితము కోరుచూ క్రీస్తు హదయానుసారులకి ప్రవచనాత్మ సులభంగా అందించగలరని గ్రహించాలి, ఆపేక్షించాలి.

## 8. భాషలలో మాట్లాడుట

అవి ఎందుకవసరము?

1. ఇది పరిశుద్ధాత్మ నింపుదలకు స్పష్టమైన గుర్తు. అపొస్తలు 2 అధ్యాయంలో ప్రప్రథమంగా అన్యభాషలు మాట్లాడారు. కొన్ని సంవత్సరాల తర్వాత పేతురు, ఆ తర్వాత 20 సంవత్సరాల తర్వాత పౌలు ఎఫెస్సులో వారిపై చేతులుంచి ప్రార్థించగా భాషలు మాట్లాడసాగారు.

2. ఇది ప్రార్థించుటకు ప్రయోగించు దైవభాష (1 కొరింథీ 14:2). ఇది దేవునితో సంభాషించు పద్ధతి అంతరంగ పురుషుడు దేవునితో ప్రార్థిస్తూ ఊహకందని రీతిగా దేవునితో అనుసంధానము కలిగియుండుట.

3. ఈ భాషలు మాట్లాడుట ద్వారా దేవుని మహిమపర్చు అనుభవాన్ని పొందుతారు. దేవుని

ఘనపరుస్తారు (అపొ.కా. 10:46). పరిశుద్ధాత్మ వరము అన్యులపై సహా కుమ్మరించబడుట చూచి విభ్రాంతి పొందారు. వారు దేవుని ఘనపర్చుచుండగా విన్నారు.

4. భాషలలో మాటలాడువాడు తనకి క్షేమాభివృద్ధి కలుగజేసుకొనునుగాని ప్రవచించి వాడు సంఘమునకు క్షేమాభివృద్ధి చేసికొనును.

5. భాషలలో మాటలాడు స్థితి సంతోషాన్ని, ఆనందాన్ని కలిగిస్తుంది. ఆత్మతో ప్రార్థన చేస్తాను.మనస్సులో ప్రార్థన చేస్తాను (1 కొరింథీ 14:15).

6. భాషలలో మాట్లాడు స్థితి పూర్తిగా విజ్ఞాపనా ప్రార్థనలకు ఆధారము (రోమా 8:26). ఆత్మ మన బలహీనతలను చూచిసహాయము చేయుచున్నాడు. యుక్తముగా ఎలా ప్రార్థించాలో తెలియదు గానీ ఉచ్చరింప సక్యముగాని మల్లులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపన చేయుచున్నాడు.

7. పరిశుద్ధాత్మలో భాషలతో ప్రార్థించుట ఇట్లు ప్రార్థించుటలో తాజా ఆత్మ బలాన్నిస్తుంది. అలసినవారికి నెమ్మది కలుగజేయండి (యెషయా 28:11,12).

8. అందరి ప్రయోజనము కొరకు ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది.

ప్రధమ సంఘము ఏర్పడినపుడు ఆది క్రైస్తవులు మేడగదిలో కనిపెట్టు వేళలో భాషలు మాటలాడుట, భాషలకర్థము చెప్పుట జరిగింది. ఇది భాషను తర్జుమా చేయుట కాదు. ఒకరు భాషలో మాట్లాడగా ఇద్దరు దాని అర్థము చేయికోగల వరాన్ని పొందితే వారి భావాలు తప్పక ఏకీభవిస్తాయి. అది దేవుని అద్భుత శక్తితో దేవుడందించు సందేశాన్ని గ్రహించుటకు దేవుడు ఉయోగించే ప్రత్యేక పద్ధతి.

ఒకసారి బోధకుడు ప్రసంగించు వేలల్లో సమ్‌రాల్‌గారు ఇంగ్లీషులో తెలిపారు. వెంటనే తర్జుమా చేసే వ్యక్తి వారి భాషలో వివరించాడు. ఆ పరిశుద్ధాత్మ భాష గ్రహించుటను బట్టి దేవుని చిత్తములో అందరూ ఆ దేవుని సందేశాన్ని స్పష్టంగా గ్రహించగలిగారు. లేనిచో ఆ వర్తమానాన్ని కోల్పోయేవారు. ఒక్కొక్కసారి భాష మాట్లాడు వ్యక్తికి అర్థము చెప్పువారు

లేకపోవచ్చు ఆ ప్రత్యేక వరము, వినేవారిలో లేకపోవచ్చు. ఒక్కొక్కసారి వ్యక్తిగతంగా భాష వచ్చినపుడు అది దేవుని ఘనపర్చుకే వినియోగించవచ్చు. ఒక దర్శనం చూస్తూ భాషలో మాట్లాడవచ్చు. ఏది ఎట్లున్ననూ కొంత విశ్వాసాన్ని పరిమాణాన్నిబట్టి వారికి క్రొత్త భాషావరం దేవునిచే కృపారంగా ఇవ్వబడవచ్చు. కొన్నిసార్లు దేవుడు ఒక సందేశము అయిన వెంటనే రెండవ సందేశం దేవుడే ఇస్తాడు.

## సమ్‌రాల్ జీవితంలో ఒక అనుభవం :

వాషింగ్టన్ డి.సి.లో ప్రసంగము చేయగానే ఒక వ్యక్తి అన్య భాషలో కూడిన సందేశాన్ని వివరించారు. అది పూర్తి చేయగానే ఒక అపరిచిత యవ్వనుడు వేదిక చేరి అన్యభాషలలో మాట్లాడిన వ్యక్తితో మాట్లాడారు. "నాకే భాషా తెలియదు. మీరు మాట్లాడినది పర్షియన్ భాష. ఎంతో చక్కగా మాట్లాడారు. నేను దేవునితో సరిచేసికోవాలని తెలిపారు. తక్షణమే దేవునితో సత్సంబంధమైన ప్రేమకలిగి యుండాలని హెచ్చరించారు."

ఈ భాషలో మాట్లాడిన వ్యక్తిగారి అర్థము చెప్పినవారికి సందేశం కాదుగానీ అపరిచిత వ్యక్తికి దేవుని సందేశమిచ్చుటకు వీరిని వాడుకున్నా దేవుడు ఆశ్చర్యకరుడు. ఆ క్షణంలో దేవునికి సమర్పించుకొన్నాడు. గొప్ప విశ్వాసిగా మారాడు. కొన్నిసార్లు ప్రభు వరాన్ని క్రొత్తవ్యక్తుల కొరకే ప్రయోగిస్తారు. ఇందు ప్రయాసపడిన ఇద్దరిలో ఒకరు ఇళ్ళు అమ్మేవ్యాపారి కాగా మరొకరు కారు అమ్ము వ్యాపారి. రోస్ బనాస్ అనే పిట్స్‌బర్గ్‌లో నివసించు వృద్ధ స్త్రీతో ఈ వరం అతి సమర్థవంతంగా నిర్వహించబడింది. సాధారణ వ్యక్తి అసాధారణ వ్యక్తిగా మార్చబడు ఈ శక్తిని గూర్చి స్వీయ చరిత్రలో సవివరంగా అద్భుత సాక్షాలు పుస్తకంలో తెలుగులో ఉంది. ఆమె కాథరిన్ కేల్‌మేన్‌గారి మీటింగ్‌కి వెళ్ళగా ఆత్మాభిషేకం పొందింది. ఎన్నో భాషలు తనకు తెలియకుండనే పర్షియన్, కొరియా, రష్యన్, యూడిష్, జర్మన్, జపానీ, మాటలు ఆయా పరిస్థితులో వాడి ఆశ్చర్యపర్చేది. అద్భుత స్వస్థతలు, ప్రవచన వరం, భాషలవరంలో నేటికీ జీవించి సేవ చేస్తున్నారు. ఆమె ఈ అనుభవాలన్నిటికి ఆమెరికాలో ప్రత్యక్షసాక్షి 724-274-5463 రోస్‌బసాస్, ఎమిల్

దంపతులు. నేడు అతి వృద్ధులుగా జీవిస్తు గొప్ప సాక్ష్యాన్ని అందించారు.

## 9. అన్య భాషలు - వాటికి అర్ధము చెప్పుట ఒక వరము

ఈ వరము ఆత్మానుసారమైనది. వాక్యానికి వ్యతిరేకంగా పనిచేసే వరాలు పూర్తిగా సమసిపోతాయి. నేను మీ అందరికంటే ఎక్కువగా భాషలలో మాట్లాడుచున్నాను అందుకు దేవుని స్తుతించెదను. పదివేల మాటలు సంఘములో పలుకుటకంటే ఇతరులకు బోధ కలుగునట్లు నా మనస్సులో 5 మాటలు పలుకుట మేలు (1 కొరింథీ 14:18,19). ఈ భాషలు మాట్లాడు వరము ఇతరులకు ప్రయోగార్ధమై పరిమితమైనది. ఒకరు పాడాలని, ఒకడు బోధించాలి, ఒకడు భాషలో మాట్లాడాలి, ఒకడు అర్ధము చెప్పాలి. సమస్తము క్షేమాభివృద్ధికై జరగాలి (1 కొరింథీ 14:26,27).

ప్రవచన వరము వేరు, భాషా వరం వేరు. ప్రేమకలిగి యుండుటకు ప్రయాసపడాలి. ఆత్మ సంబంధమైన వరాలను ఆసక్తితో ఆపేక్షించాలి.

1. ప్రవచనము ప్రజలను ఉద్దేశించి మాట్లాడేది. భాషలలో సందేశము సూటిగా దేవునితో మాట్లాడేది. దేవుడు పాపిని సంధించి, సరియేటుకే ప్రయోగించను.

2. ప్రవచనము అర్ధము చేసికోగలముగానీ భాష సరిగా అర్ధము చేసికొనలేము. భాషల పరిచర్య ప్రసంగీకునికి క్షేమాభివృద్ధిని కలిగిస్తుంది. ప్రవచనము సంఘానికి ప్రయోజనకరము.

ప్రవచించుట శ్రేష్టమైన వరము భాషలవరపము విశ్వాసికన్నా అవిశ్వాసులకే ఉపయోగకరము (1 కొరింథీ 14:5,22). అవిశ్వాసి దేవుని శక్తిని గ్రహించుటకు ప్రయోగించేది భాషావరమే. క్రీస్తు ప్రభువు తొమ్మిది వరాలు పూర్తిగా నిండుగా ప్రయోగించాడు. ఈ వరాలన్నీ దూరాత్మ సమూహాలతో పోరాడుటకే. విజేతలగుటకు ప్రయోగించిన ఆయుధాలే వీటికి క్రీస్తు మూలం, ఆయన సమాన దైవము. దేవునిచే వాడబడిన మోషే, ఏలీయా, పేతురు, పౌలు వీరికి శక్తి పరిమితం కాదుగానీ అది

అపేక్షించే ప్రతి వ్యక్తికి అందుబాటులోనే ఉంటుంది. సమర్థులుగా నిలుపుతుంది. మోషే, దావీదు, దానియేలు. వీరికి దేవుడిచ్చిన శక్తి వలె ప్రతి వ్యక్తికి ఇచ్చుటకు ఇష్టపడే దేవుడు మనకున్నాడు. ఎందుకనగా ఉన్నవాడను అనువాడనను దేవుని మాటలు నిన్న నేడు రేపు ఒకే రీతిగా ఉండేవి. సమ్‌రాల్ గారి దృష్టిలో 55 సంఘాలు ఈ వరాలని చాలా సమర్థవంతంగా వాడారు.

ఈ తొమ్మిది వరాలు ప్రత్యక్షత, శక్తి, ప్రేరణచే పొందే మూడు విభాగాలైన 9 వరాల పరిచర్య క్రీస్తుకు అతిసన్నిహితంగా జీవించుటకే క్రీస్తు అందించే నిత్యజీవ వారసులని చేయుటకు నిరంతము ఆపేక్షించే ప్రభుని సేవించాలి. ఈ అద్భుత వరాలు గూర్చి పౌలుకు దేవుడే నేర్పించిన బుద్ధివాక్యం, జ్ఞానవాక్యము, ఆత్మల వివేచన ఈ మూడు వరాలు సమృద్ధిగా నిలుచు అనుభవం బట్టి కొన్ని సంఘానికి సుస్పష్టంగా వివరిస్తూ నేడు మనకు అవగాహన కలిగించారు హల్లెలూయా.......

## క్రీస్తులో వరాలు – ప్రయోగము

**బుద్ధివాక్యము :** మత్తయి 24:5,7 – క్రీస్తు ఎన్నో అమూల్య సందేశాలలో అంత్య దినాల్లో ఏమి సంభవిస్తుందోనని సవివరంగా తెలిపారు. దాని నెరవేర్పు చూడగలము. అబద్ద బోధకులు, ప్రవక్తలు అంత్యదినాల్లో వెలుస్తారు. యుద్ధవార్తలు వింటారు. కరవులు భూకంపాలు వస్తాయి. సూర్యుడు కాంతి కోల్పోతుంది. ఇలా గుర్తులన్నీ తెలిపారు.

బుద్ధివాక్య ప్రయోగము క్రీస్తునందు నెరవేరింది. నతానియేలును చూచినపుడు ఇతనిలో ఏ కల్మషము లేని ఇశ్రాయేలీలుడనియు బయలుపర్చారు. “నేనెలా తెలుసు?” అని నతానియేలు అడిగాడు. పిలుపు నిన్ను పిలువకమునుపే అంజూరపు చెట్టు క్రింద నిన్ను చూచానని తెలిపారు. క్రీస్తు ఉపయోగించిన బుద్ధివాక్య జ్ఞానానికి ఆశ్చర్యపడిన నతానియేలు గొప్ప విశ్వాసిగా మారాడు. అతని మాట “బోధకుడా, నీవే దేవుని కుమారుడవు, ఇశ్రాయేలు రాజువు.” ఆ మాట విన్న క్రీస్తు మంచి మాటన్నారు. “ఇంకను గొప్పకార్యాలు చూస్తావు.”

## ఆత్మల వివేచన :

1. నతానియేలు హృదయ స్థితి క్రీస్తు గ్రహించుట వివేచన వరం, ఆత్మాభిషేకంలో నతానియేలు ఇశ్రాయేలు రాజని గ్రహించాడు (యోహాను 6:61). ఒకసారి శిష్యులు మనస్సులో సనుగుగొనుటను క్రీస్తు గ్రహించి గద్దించాడు.

2. చేతులు కడుక్కొనకుండా భోజనము చేస్తున్న యేసు శిష్యులను గూర్చి పరిశయ్యులు హృదయాలోచన క్రీస్తు వివేచన వరం ద్వారా గ్రహించాడు.

3. ఒక్క మాటతో క్రీస్తు అంజూరపు చెట్టును శపించాడు. క్రీస్తు వేషధారణ గల వ్యక్తులను సహించలేకపోవుటయే పండ్లులేని చెట్టును శపించుటకు కారణమైంది. అదే మాట శక్తితో సముద్రాన్ని తుఫానును అణిచారు. విశ్వాస వరము ప్రయోగముతో తుఫాను అణిచిపెట్టబడి నిమ్మళించింది. శాంతంగా మారింది. శిష్యులు ఆశ్చర్యపడ్డారు (మార్కు 6:37-41). విశ్వాసవరంలో గొప్ప శక్తి ఉంది.

## అద్భుతాలు చేయు శక్తి :

క్రీస్తులో అద్భుత శక్తి ఉంది. ఆశక్తి గ్రుడ్డివాని కన్నులు తాకాయి. కుంటి వారిని బాగుచేసాడు (మార్కు 4:41). 5 రొట్టెలు, 2 చేపలు చిన్న వానినుండి తీసికొని ఆశీర్వదించి అనేకమందికి పంచాడు.

## స్వస్థతా వరము :

కుష్ఠువానిని ప్రేమించి బాగు చేసాడు. "నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయండి" అని అడుగగా, "నాకిష్టమే" అన్నాడు. అతని అసహ్యించు కోకుండా తాకాడు. పేతురు అత్త జ్వరము గద్దించి ముట్టి స్వస్థపరిచాడు (మత్తయి 8:2,3). ఒక్క మాటతో రోగులను స్వస్థపర్చాడు. క్రీస్తు పరిచర్యలో స్వస్థత ప్రత్యేక కర్తవ్యంగా భావించారు. ప్రతి వ్యక్తి విజ్ఞాపన ప్రార్థన చేయుట అవసరము. జబ్బు గలవారి పట్ల దయకలిగి యుండేవాడు. ఆయనకు

అనుకరిస్తూ ఇతరులపట్ల దయతో ప్రవర్తించాలని క్రీస్తు ఆకాంక్షయైయున్నది.

## ప్రవచనవరం :

మత్తయి 5-7 అధ్యాయంలో ఉపమానాలతోపాటు మంచిసందేశాలను ప్రసంగరూపంగా తెలిపారు. భవిష్యత్తునకు మెళకువలె ప్రతి వ్యక్తి ఎదుర్కోబోవు శ్రమలు గూర్చి తెలిపారు. క్రీస్తు కాలంలో అన్య భాషలు లేవు. ఆయన మరణించిన తర్వాత శిష్యులు మేడగదిలో ఉండగా ఈ అనుభవాన్ని పొందాడు.

## ప్రథమ సంఘ క్రైస్తవులలో కృపావరాల పరిచర్య :

యోహాను 16:13,15 - క్రీస్తు ఆరోహణమునకు ముందుగా ఎన్నో మంచి విషయాలను బోధించారు. నేను వెళ్ళాక పరిశుద్ధాత్ముడు సర్వసత్యములోనికి మిమ్మును నడిపిస్తాడు. మీరు నన్ను మహిమపరుస్తారు. అబ్రాహాము తన కోడలి కొరకు ఏలియాజరును పంపుతాడు. ఎలియాజరు పరిశుద్ధాత్మకు గుర్తు. క్రీస్తు శిరస్సు, మనమంతా ఆయన అవయవాలము. వరుడు క్రీస్తు, సంఘము వధువు. ఈ వధువు పరిశుద్ధాత్మ ద్వారా వరాలను సాధన చేయు బాధ్యత కలిగియున్నది. పరిశుద్ధాత్ముని ద్వారా శక్తిని పొందగలము. అపుడే సాక్షులుగా ఉండగలము. అధికాము, సామర్థ్యము గల చైతన్యము శక్తి చైతన్యం కాదుగానీ చైతన్యముతో నిండిన అధికారము కలిగి ఉంటుంది. దేవుని సృష్టిని మాట చే చేయగలిగినపుడు అధికారాన్ని వాడారు. వాక్శాక్తినే వాడాడు. ప్రపంచములు దేవుని వాక్యము చేత నిర్మాణములైనవి. ఈ శక్తికి మూలము ప్రధమంగా పరిశుద్ధాత్మయే. ఆ శక్తినే మనము పొందగలము.

మత్తయి 16:17,18 ఒకసారి క్రీస్తు "నేనెవరిని అని తలుస్తున్నాదు? అని ప్రశ్నించగా" సజీవుడవైన దేవుని కుమారుడవే" అని పేతురు జవాబిచ్చాడు. పరిశుద్ధాత్మ నింపుదలతో పేతురు వివేచనా వరంతో చెప్పినట్లుగా గ్రహించాడు. "నీ బండపై నా సంఘాన్ని నిర్మింస్తాను" అన్నారు. ఎవరైనా యుద్ధంలో విజేతలుగా ఉండంలంటే ఆయుధాలుకావాలి

ఆ యుద్ధానికి వాడు పరికరాలే పరిశుద్ధాత్మ వరాలు. ఈ వరాలు శక్తితో అగ్ని ద్వారాలు ఆటంక పర్చలేవు. అనేక రాజ్యాలను కదలించగలవు.

యోహాను 14:12 – నన్ను నమ్మితే ఇంకా గొప్పకార్యాలు చేస్తారు. క్రీస్తు ద్వారా ఆ శక్తి పొందగలము. ఈ శక్తి ఎదిరించుటకు సాతానుకు బలము లేదు. క్రొత్త నిబంధన సంఘము కేవలము 11 శిష్యులచే నిర్మించబడింది. పెంతుకొస్తు దినాన వారు 120 మంది చేరి సంఘం చరిత్రలో ఆధారమైన ముఖ్య పునాది వ్యక్తులుగా గొప్ప అనుభవాలనిచ్చారు. లోకాన్ని తల్లక్రిందులు చేయువారు వీరేకారా? అనే మాట ఎదుర్కున్నారు (అపో.కా. 17:6). బైబిలు స్కూలు స్థాపించలేదు. పబ్లిసిటీ చేయలేదు. ఈ గొప్ప ఉజ్జీవానికి చిన్న సంఘాలే ఆధారము. నీతిమంతుడు విశ్వాసం మూలంగా జీవిస్తాడు (రోమా 1:17). మార్టిన్ లూథర్ గొప్ప ఆధ్యాత్మిక విప్లవాన్ని కలిగించాడు.

జాన్ వెస్లీ, ఐరోపా అమెరికా దేశాలలో ఉజ్జీవాన్ని తెచ్చారు. జాన్‌వాక్స్ స్కాట్‌లాండ్‌ను దేవుని చెంతకు తెచ్చాడు. ప్రస్బిటేరియన్ సంఘాలన్నీ వీరి వల్ల ఆరంభమయ్యాయి. అన్ని ఉజ్జీవాల్లో పేరెన్నికగల అనుభవాలే. పెంతుకొస్తు నాటి ఉజ్జీవము. అదే అన్నిటికీ పునాది. గాలిచే అగ్నిచే పరిశుద్ధాత్మ శక్తి దహించగా 120 మంది ఆత్మాభిషేకాన్ని పొందారు. క్రొత్త నిబంధనలో 5వ పుస్తకానికి ఎందుకింత ప్రాముఖ్యత? అత్యాసక్తిగల అనుభవాలో అపోస్తలు కార్యాలు ప్రపంచ ప్రజలని ఉజ్జీవంతో ఊపేసింది. మనలో ఉజ్జీవ సభలలో 10,000 కాపీల బైబిలు సొసైటీద్వారా కొన్ని అందరికీ పంచారు. అంది ఎంత ఆనందకరము!

**ఆది సంఘము బాల్యదశ :**

ఇది యెరుషలేములో ఆరంభమైంది. రోమా సామ్రాజ్యానికి సవాలుగా నిలిచింది. అన్యదేవతల ప్రభావము మంత్ర శక్తులను ఎదిరించింది. పౌలు ఏథెన్సు, గ్రీకు ప్రాంతాల్లో గొప్ప రీతిగా సవాళ్ళు ఎదుర్కోని అనేక జీవితాలలో ఉజ్జీవ జ్వాలలను రగిలించాడు (అపో.కా. 17:22). ప్రపంచాన్ని మార్చే వారిగా తారుమారు చేయువారిగా నిలిచారు.

సహజ జ్ఞానంతో కాదు, మిలటరీ శక్తితో కాదు, కేవలము పరిశుద్ధాత్మ వరాల శక్తిచే గొప్ప కార్యాలు సాధించారు. వారు ఆత్మీయ యుద్ధంలో జయం పొందుటకు ఈ ఆత్మీయ వరాలనే ఆయుధాలుగా వాడారు. ఈ అద్భుత వరాలు ప్రతి వ్యక్తి పొందాలని ఆపేక్షించాలని పౌలు హెచ్చరించుట నీ కొరకే, నా కొరకే. సంసిద్ధమా?

సంఘంలో నిలచి ఫలించినవారు అపోస్తలులకార్యాలు పుస్తకములో 50 సంఘటనలు ఆత్మ వరాల ప్రదర్శన గమనించగలము. ఆది సంఘము పూర్తి ప్రేమ నిండిన అనుభవాలతో నిలచింది. ఈ ఆత్మీయ పరిచర్య సంఘానికి క్షేమాభివృద్ధి కలిగించుటకే ఈ పరిచర్యలో స్వార్థం లేదు. ఇతరులకు ఆశీర్వాదకరంగా పనిచేస్తుంది. అది ప్రతివ్యక్తి ద్వారా పనిచేస్తుంది. అది వ్యక్తిగతంగా పని చేస్తుంది. ఆనాటి ఉజ్జీవం, అద్భుత సంఘటనిలు నేడు సంఘాలలో అదేరీతిగా వరాల ప్రయోగాన్ని చూడగలుగుట గమనించగలమా.

## క్రీస్తు జ్ఞాన వాక్యాలని శిష్యులకు తెలిపారు :

"మీరు తండ్రి వాగ్దానం కొరకు కనిపెట్టండి. యోహాను నీళ్ళతో బాప్తీస్మ మిచ్చును మీరు శక్తి పొందెదరు. భూదిగంతాల వరకు నాకు సాక్షులైయుంటారు. దూతద్వారా జ్ఞానవాక్యం బయటపడి ఏరీతిగా క్రీస్తుపైకి వెళ్ళారో అట్లే తిరిగి వస్తారు. అదే భవిష్యత్తు గూర్చిన జ్ఞానవాక్యం. అన్యభాషలు మట్లాడుశక్తి 120 మంది క్రీస్తు భక్తులు గ్రహించారు. పేతురు ప్రసంగం ద్వారా 3000 మంది ఒక్కసారిగా రక్షణ పొందారు. ఎందరో ఆత్మీయవరాలతో నింపబడ్డారు.

శృంగారమను దేవాలయం వద్ద ప్రథమ అద్భుతము జరిగింది. పరిశద్ధాత్మ శక్తితో స్వస్థత చేయగలిగాడు. గొప్ప శక్తితో ధైర్యంతో దైవవాక్యాన్ని బోధించుట పరిశుద్ధాత్మ వరమే. అననీయ సప్పీరాలు అబద్ధామాడుట గ్రహించారు. ఆత్మల వివేచన వరం దేవుని భక్తులు ప్రయోగించి యితరుల హృదయాలోచనలని గ్రహించు వరాన్ని ప్రయోగించి దేవుని ఘన పర్చగలరు.

## సూచక క్రియలు అద్భుతాలు :

దైవశక్తితో వరాల ఫలంగా క్రీస్తు శిష్యులు అనేక అద్భుతాలు సూచక క్రియలు చేసారు (అపో.కా. 5:12). పేతురు నీడ పడినపుడు ప్రజలు స్వస్థత పొందారు. దురాత్మలు పారిపోయాయి. దూతల సహకారంతో అద్భుతాలు జరిగాయి. అపొస్తులు చెరసాలలో నుండగా దూత నడిపించి రక్షించింది (అపో.కా. 5:15,16). సైఫను జీవితంలో అద్భుతాలు జరిగాయి (అపో.కా. 6:8). విశ్వాసంతో శక్తితో నిండిన వాడై ప్రజలలో గొప్ప సూచక క్రియలు చేయగలిగాడు. సైఫను శిష్యుడు కాదు, సంఘపెద్ద.

ఫిలిప్పు జీవితంలో గొప్ప కార్యాలు జరిగాయి. దురాత్మలు పారిపోయాయి. కుంటివారు స్వస్థత పొందారు (అపో.కా. 8:5,6). ఫిలిప్పి వారిలో ఉన్న ఇథియోపియా వ్యక్తి రథంలో ప్రయానిస్తుండగా వారిని చేరి వాక్యం చెప్పి, బాప్తీస్మ అనుభవానికి నడిపించాడు. సౌలు పౌలుగా మారుట అద్భుతములో బుద్ధి వాక్య ప్రయోగముగా "నీవు పట్టనములోనికి వెళ్ళు" అననీయ ద్వారా స్వస్థత సందేశము కలిగింది. పేతురు మూర్ఛరోగాన్ని యొప్పెలో డోర్కాను బ్రతికించాడు (అపో.కా. 9:34). మోకాళ్ళాని ప్రార్థించాను. కొర్నేలి దర్శనము దూత సందేశం పొందాడు. పేతురు జైలులో సాక్ష్యము, దూత పరిచర్య సేవకై బర్నబాను సౌలును ప్రత్యేకించుట (అపో.కా. 12:5). ఒక గారడీవాడైన ఎలీయా సువార్త వ్యతిరేకతలో గ్రుడ్డివాడగుట, లుస్త్రలో కుంటివాడి కాళ్ళు బాగువుట, పరిశుద్ధాత్మ సందేశము ఎప్పుడు బోధించాలో, ఆపాలో తెలిపాడు. సేవ చేయుటకు ప్రోత్సహింపబడ్డాడు. పూతాను దయ్యము వదిలించిన పౌలు సాక్షిగా, ఆత్మ పూర్ణుడిగా ఫలభరితమైన సేవ చేసాడు (అపో.కా. 16:18). ఎఫెస్సీ పట్టణంలో శిష్యులద్వారా ప్రవచనాలు, ఆత్మ క్రియలు జరిగాయి. పౌలు వస్త్రాలు ముట్టినవారికి స్వస్థతలభించింది. పౌలు యవనస్తుని బ్రతికించాడు. ఫిలిప్పు కుమార్తెలు ప్రవచించారు. ఆగబు బుద్ధి వాక్యంద్వారా పౌలుకు శ్రమని అని తెలిపాడు (అపో.కా. 17:1-17).

యెరూషలేము విడిచి పెట్టాలి, లేకపోతే శ్రమ అని పౌలు హెచ్చరింపబడ్డాడు.

పౌలు ధైర్యంగా సాక్షమిచ్చుట బుద్ధివాక్య ఫలమే. అద్భుతంగా పౌలును పాము కరిచినను అపాయము రాలేదు. ఆత్మీయ కార్యాలు జరిగాయి. అవసరాలు తీర్చబడ్డాయి. తెలియని దేవుని ఆరాధించువారికి పౌలు ఆత్మీయ జ్ఞానంతో బుద్ధిచెప్పాడు. దేవుని ఆత్మీయ శక్తిని ఎదురించుట ఎవరికి సాధ్యము కాలేదు. ప్రభుత్వము, పార్లమెంటు, సైన్యాలు ఇవేమీ ఎదిరించలేవు. క్రీస్తు కోరిక ఏదనగా ఆయన ప్రేమతో అందించు కృపావరాలు పంచాలనియే. ప్రతి వ్యక్తి క్రీస్తు అందించు శక్తిని పొంది పరిశుద్ధాత్మ ఫలాలు, వరాలు అందుకోవాలి. దానికై శ్రద్ధతో కనిపెట్టాలి.

## పౌలు వరాలు

దైవత్వము ఆత్మీయ పరిపూర్ణతగల తొమ్మిది వరాలు గూర్చి తెలిపిన పౌలు ఉపాధ్యాయుడు, బోధకుడు, రచయిత. ఈ సత్యాలను గ్రహించిన వ్యక్తులకు ఎన్నో వరాలు గూప్తంగా దేవుడు దాచి అందించాడు.

### పౌలు జీవితంలో బుద్ధి వాక్యము :

పౌలు ప్రయాణించు ఓడ ప్రమాదం గూర్చి హెచ్చరించాడు. అందరూ రక్షింపబడగరని ప్రవచనాత్మతో తెలిపాడు (అపొ.కా. 27:10,22). దైవ ప్రత్యక్షత వల్లనే పొందాడు. తిమోతికి వ్రాసిన హెచ్చరికలలో అంత్య దినాల్లో సంభవించు సంఘటనలను గూర్చి వివరించాడు. విశ్వాసం నుండి అనేకులు తొలగిపోతారని తెలిపాడు (1 తిమోతి 4:1). పౌలు జీవితం విజ్ఞాన నిధితో నిండింది. ఆత్మ వరాల సంపూర్ణత కలిగి ఉంది.

### ఆత్మల వివేచనావరం :

సంఘ పరిచర్యయై సేవకులను విభజించుటలో ఆత్మ వివేచన వరప్రయోగముంది. పౌలు జ్ఞానంతో ప్రజలకేమి అవసరమో గ్రహించాడు. వారి అవసరతలు, సమస్యలు విచారాలకై పరిష్కారం ఆలోచించాడు. దురాత్మలను ఎదుర్కొన్నాడు. అధికారుల హృదయాన్ని గ్రహించి తీవ్రంగా ఎదుర్కొని తగిన జవాబిచ్చాడు (అపొ.కా. 16:16,17).

## పౌలు పరిచర్యలో స్వస్థతావరము :

పౌలు పరిచర్యలో కాళ్ళలో సత్తువలేని నడవలేని వ్యక్తిని బాగుచేసాడు. వాడు ఎగిరి గంతులు వేసాడు. వినయంలో విధేయతతో సేవచేసాడు.

## విశ్వాసవరం :

అపొ.కా. 16 అధ్యా. – పౌలు చెరసాలలో శ్రమలో సణగుకొనక పాటలు పాడి స్తుతించాడు. జైలు అధికారి కాళ్ళపై పడ్డాడు. విశ్వాస వరాన్ని బట్టి ధైర్యం ప్రదర్శించాడు. అపొ.కా. 28 అధ్యా. – ద్వీపంలో పాము మంటలో కనిపించగా హాని జరుగలేదు. విశ్వాసంలో నిలచిన పౌలు విశ్వాసవరంగల గొప్ప విశ్వాసి. అద్భుతాలు చేయు శక్తి ప్రవచన వరం గలవాడై పౌలు సేవ ఫలభరితముగా సాగిపోయాడు. అనేకులను ఆశీర్వదించి, సంఘ క్షేమాభివృద్ధికి, హెచ్చరిక ఆదరణ నిచ్చుటకు ధైర్యంతో అనేక సంఘాలకు ఉత్తరాలు వ్రాసాడు.

## పౌలు భాషావరము :

భాషలు ప్రప్రథమ వరమే. ఆ తర్వాత మిగిలిన వరాలు కనిపిస్తాయి. పౌలు సాక్షమిచ్చిన రీతి ఆశ్చర్యం. "నేను అందరికంటే ఎక్కువగా భాషలు మాట్లాడగలను. 10 వేల మాటల కన్నా 5 మాటలు మేలు అన్నాడు. భాషలు తనకొరకే, క్షేమాభివృద్ధి కలిగించగా, ప్రవచనము సంఘానికి క్షేమకరము. కృపచొప్పున వేర్వేరు కృపావరాలు కలిగినవారమని చెప్పాడు. ప్రవచనమైతే విశ్వాస పరిమాణం చొప్పున బోధించు వాడు పంచిపెట్టువాడు ఎట్లుండాలో తెలిపాడు (రోమా 12:6).

చాలా విలువైన హెచ్చిరికలు దైవజ్ఞానంతో అందించాడు. ప్రేమ నిష్కల్మషంగా ఉంటూ ఒకరికంటే ఒకరిని గొప్పగా ఎంచుకోగల ఆసక్తిలో మాంద్యులు కాక, ఆత్మయందు తీవ్రత కలిగి ఉండాలి నిరీక్షణ గలవారై యుండాలి. శ్రమయందు ఓర్పు ప్రార్థనలో పట్టుదల కలిగియుండాలి. సమాధానంతో మెలగాలి. ఈ కృపావరాలన్నీ దేవుని నుండి

పొందగలము.

## పరిశుద్ధాత్మ వరాలు పొందుటెట్లు?

1. దేవుని వాగ్దానాలన్నీ వినయంతో స్వీకరించి నమ్మాలి (అపొ.కా. 2:38,39). ఈ వాగ్దానాలన్నీ మీకు మీ పిల్లలకు పెంచిన వారందకు అన్నారు. నమ్మి బాప్తీస్మం పొందినచో పరిశుద్దాత్మ అనే వరాన్ని పొందగలము. దేవుడు వాగ్దానమిస్తే అది నెరవేర్చు దేవుడు.

2. దైవిక ప్రత్యక్షత ద్వారా పొందగలము (గలతీ 1:17,18). పౌలుకి ఎవరూ బోధించలేదు అది ప్రత్యక్షత ద్వారా గ్రహించినది. పేతురుకు క్రీస్తునుగూర్చి ఎలా తెలిసింది? "నీవే సజీవుడవైన దేవుని కుమారుడవు" తండ్రి నీకు బయలుపర్చాడు అని క్రీస్తు అన్నాడు (మత్తయి 16:16).

3. హస్తనిక్షేపణం అనగా చేయి ఉంచి ప్రార్థించుట ద్వారా పొందగలము. ప్రవచనము మూలమున నీకు అనుగ్రహించపబడిన నీలోఉన్న వరమును నిర్లక్ష్యము చేయకుము. పౌలు బర్నబాస్, సీలా, చేతులుంచి ప్రార్థించారు (1 తిమోతి 4:14).

4. పరిశుద్ధాత్మ వరాలకై ఆసక్తి కావాలి. పరిశుద్ధాత్ముని కోరుము. జీవము యేసు ప్రభుని పేరట వేడుము తెలివిగా వెదకాలి. సహజంగా కోరాలి.

1 కొరింథీ 12:31 – కృపావరాల్లో క్లిష్టమైన దానిని కోరుకోవాలి. ప్రేమ కలిగి ఉండాలి. జారుడు కుర్చీలో కూర్చుని కనిపెట్టరాదు. యుద్ధరంగంలో ప్రధమ వరుసలో నిలిచే సైనికులవలె సంసిద్ధంగా ఉండాలి. వరాలు కావాలనే ఆకాంక్ష అగ్నిగా నీలోకి రావాలి. నదిగా ప్రవహించాలి. మాట నినాదం కావాలి. మీరు ఆత్మ సంబంధమైన వరం విషయమై ఆసక్తి గలవారు గనుక సంఘమునకు క్షమాభివృద్ధి కలుగునట్లు అవి విస్తరించునట్లు ప్రయత్నం చేయుడి (1 కొరింథీ 14:12).

### ఆసక్తి కలిగి దానిని వెదకాలి :

గొప్ప భక్తుల జీవితాన్ని గ్రహించాలి. స్మిత్ వంటి భక్తులు ఉజ్జీవకారకులు శిష్యులు

క్రీస్తును వెంబడించగా ఎమ్మాయి గ్రామంలో వారి గుండెలు మండాయి. ఒకసారి సమ్‌రాల్‌గారి పరిచర్యలో ఒక పిల్ల మీటింగులో పామువలె మెలికలు తిరుగుతుంది. దేవుని స్వరం చెప్పింది. “ఇదిసైతాను పని” నీవు లేచి కూర్చో ఆమెకు ఇంగ్లీషు రాదు. యేసు నామంలో ఇపుడు బయటకు రా అని యేసు నామంలో ఆజ్ఞాపించగానే ఆమె స్వస్థత పొందింది. ఇది చూచిన అనేకులు క్రీస్తును నమ్మారు. రక్షింపబడ్డారు. వేదికచేరి సాక్షమిచ్చారు.

## ఆత్మవరాల వివరణ

### 1. బుద్ధివాక్యము :

భవిష్యత్తులో జరగబోయిన సంఘటనలను గ్రహించుట, పాతనిబంధనలో ఎక్కువ సంఘటనలున్నాయి. అబ్రహామునకు సొదొమ నాశనం గూర్చి దాచలేదు. దూత ద్వారా హెచ్చరించాడు. సైతాను అబద్ధాల జనకుడు (యోహాను 8:44). మాంత్రికులు సోదె చెప్పువారు. సైతాను ప్రతినిధులు జాగ్రత్తపడాలని హెచ్చరిక బుద్ధివాక్యమే. వారి ఫలాలను బట్టి గ్రహించగలము ప్రార్థన ద్వారా ఆయన చిత్తాన్ని గ్రహించగలము (మత్తయి 12:33). నిజాయితీగా దేవుని మెల్లని స్వరం వినాలి. పరిశుద్ధాత్మ పవిత్రమైనది, స్వచ్ఛమైనది, శుద్ధి చేయబడినది. దేవునితో నడిస్తే చాలు, విశ్వాసంతో నడిస్తే చాలు ప్రభువు చేతిలో చేయివేసి పట్టుకుంటే భవిష్యత్తు మంచిదై తృప్తికరంగా నిలుస్తుంది.

### 2. జ్ఞానవాక్యం :

బుద్ధివాక్యం భవిష్యత్తు తెలుపుతుంది. జ్ఞానవాక్యం ఉన్న పరిస్థితి తెలుపుతుంది. ఇది ఆత్మ ద్వారా బయలుపర్చబడును. లేనిచో మిడిమిడి జ్ఞానంతో మోసం చేస్తూ కాలు ఇరుకున పడేస్తుంది, హస్తవాసి చూసే జ్యోతిష్యాలు అట్టివారే.

### 3. ఆత్మల వివేచన :

మానసిక జ్ఞానము కౌన్సిలింగ్, మెడిటేషన్ రూపంలో సైతాను క్రియలు సాగిస్తుంది. మనస్సు సున్నితమైనది. అది దేవునికే చెందాలి. సైతాను తంత్రాలు ఎరగనివారం

కాదు.

**4. విశ్వాస వరం :**

ఇది చాలా ప్రాముఖ్యత గలది. అపూరపవరము. విశ్వాసవీరులు హెబ్రీ 11లో ప్రయోగించిన వరమిదే. విశ్వాసవరంలో అబ్రహాము తెలియని దేశం చేరాడు. విశ్వాసులకు తండ్రి అయ్యాడు.

**5. అద్భుతాలు చేయుశక్తి :**

పాత నిబంధన, క్రొత్త నిబంధనలలో దేవుని శక్తిని బట్టి ఎన్నో అద్భుతాలు బైబిలులో పొందుపర్చబడ్డాయి. ఎన్నో మాంత్రిక శక్తులన్నీ యేసు నామంలో విడిపించుట, ఈ శక్తివల్లనే సాధ్యము మోషె సర్పము ఇతర సర్పాలని చంపుట అద్భుతము.

**6. స్వస్థతా వరం :**

సమ్‌రాల్ బాల్యంలో దర్శనం ద్వారా టిబి వ్యాధి క్షణంలో పోయింది. ఎన్నో అద్భుతాలు చేసిన క్రీస్తు చనిపోయిన వారిని బ్రతికించారు.

**7. ప్రవచించువరము :**

అపోస్తులు 13:6-12 సంఘాలన్నీ శుద్ధి చేయుటకు వాడువరం ప్రవచన వరం ద్వారా రాబోవు ప్రకటన విషయాలు యోహాను ప్రకటనలో వివరించాడు. క్రీస్తు గూర్చిన ప్రవచనాలు యెషయా, మీకా, దావీదు తెలిపారు.

**8. భాషలు మాట్లాడుట :**

భాషలు సైతాను శక్తిలో జరిగినను ఆత్మపూర్ణులు వారిని గద్దించి విడిపించగలరు.

**9. భాషలు మాట్లాడుట అర్థము తెలుపుట :**

కొందరు అంత్యకాలంలో మోసపుచ్చువారిపట్ల జాగ్రత్త వహించాలి.

6000 సంవత్సరాల క్రితము ఆదాము హవ్వము మోసం చేసింది. అధికారులను

భయంతో కొందరు అనుసరిస్తూ పాపంలో పడిపోతారు. మోషేముందు మతస్తులు కానివారి యాంత్రిక చర్యలు ఓడిపోయాయి. నా పేరు పెట్టబడిన ప్రజలు తగ్గించుకొని ప్రార్థించాలని దేవుని వాగ్దానములు (ప్రకటన 13:14) నా పేరు పెట్టుకొని మోసగిస్తారని ఉంది. మోసగించకుండా చూచుకోవాలి. అందుకే దేవుని సహాయం అర్థించాలి. సమస్తాన్ని జయించే శక్తి కావాలి.

ఎఫెసీ 4:12-16 - దేవుడు మనలని పిలిచింది గొప్ప మనస్సుతో.......

1. పరిశుద్ధులగుటకు
2. సంపూర్ణులగుటకు
3. క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకు
4. 5 రకాల పరిచర్యలు కొనసాగించుటకు
5. ప్రేమ కలిగి సత్యము చెప్పుచూ క్రీస్తువలె జీవించుటకు సిద్ధపడాలి.

ముఖ్యముగా మనలను పిలిచిన పిలుపులో .............

1. మనము పొందినది పంచుకోవాలి. ఇతరుల అవసరాల్లో పంచుకోవాలి. పరిపూర్ణులగుటకు పంచుకోవాలి.

2. పరిచర్య కొరకు సాగిపోవాలి. కోత విస్తారము పనివారు కొద్దిమంది తలాంతులను వాడాలి.

3. క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందాలి స్వార్థంకు దూరం కావాలి. ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉండాలి.

4. విశ్వాసులు ఏకం కావాలి. విభేధలు ఉండరాదు.

5. జ్ఞాన విషయంలో మెళకువకావాలి. దేవుడెవరు? ఏమి చేయగలరు?

6. సంపూర్ణలగుటకు అపజయం ఎరుగక పరిపూర్ణులు కావాలి.

7. విశ్వాస పరిమాణం చొప్పున అందుకొని క్రీస్తు సంపూర్ణతలోకి ఎదగాలి.

8. తొట్రిల్లకుండా నిలవాలి. మాయలకు, మోసాలకు దూరంగా ఉండాలి.

9. ప్రేమ కలిగి, సత్యం చెప్పుచూ క్రీస్తని పోలి జీవించాలి.

అపొస్తులుల చర్చి ఉన్నంతకాలము అపొస్తలుంటారు. వీరు 24 మంది గలరు. వీరు పరిశుద్ధాత్మ ద్వారా ఎన్నుకున్నవారు (ఎఫెసీ 4:11). అపోస్తల్స్ అర్థము ఒక అధికారానికి ప్రతినిధిగా శక్తిచే పంపించబడినవారు. క్రీస్తు పక్షంగా క్రీస్తుకొరకు శక్తిచే నియమించబడినవాడు. జతపనివాడు యోధులు అపోస్తలులై యున్నారు. మీ దూతయు ఎపఫొదితును 78 సార్లు అపోస్తలులులని వ్రాయబడి ఉంది. ఒకరివల్ల పంపబడినవాడు అపోస్తలులు అపోస్తలుడైన పౌలువలె పాస్టరు, ఎవాంజలిస్ట్, టీచరు, ప్రవక్త, పరిపాలకులను పాలించగలరు. కార్యక్రమాలన్నీ సమర్థతో చేయువారు.

నేను పౌలును అపోస్తలుడను అని తెలిపాడు (గలతీ 1:1). చివరిగా మత్తయాస్ శిష్యులలో చారాడు (మత్తయి 10:2-4). బన్నబా పేరు ఉన్నది (1 కొరింథీ 9:5,6). అంద్రొనికస్, జూనియా అపొస్తలులుగా ఉన్నారు (రోమా 16:7). అపొల్లో చేరాడు (1 కొరింథీ 4:69). యాకోబు అపోస్తలుడనని పరిచయం చేసికున్నాడు (యాకోబు 1:1). సెల్వాను తిమోతి, తీతుకు ఎఫాప్రొదితు (ఫిలిప్పి 2:25). 70 మంది ఇద్దరిద్దరిని పంపింది. 12 మందివంటివారే అపోస్తలులంతా గొప్ప విశ్వాసులై పరిచర్య కొనసాగించారు.

## ప్రవక్తల బాధ్యత

దేవునిచే ప్రత్యేకించబడినవారు ఆకారము, విద్య పలుకుబడిని బట్టికాక దేవుని ప్రతినిధులుగా నిలిచారు. 78 ప్రవక్తలు ఉన్నారు. దర్శనములను నిలుపుకొనేవారు.

**1. ఆదాము :** ప్రవక్తలలో ప్రథముడు ఆదాము. ఆదాము సృష్టిలో అన్నిటికీ పేర్లు పెట్టాడు. ఆత్మీయ రంగంలో సంచరించాడు. ఏ జంతువు ఎలా ఉండాలో గమనించాడు. నిర్వచనాలిచ్చాడు.

**2. హనోకు** మెతుషెలాను కన్నాడు. ప్రళయము సమయంలో మరణించాడు. యూదా వ్రాసిన అధ్యాయంలో హనోకు ప్రవచనం ఆధారంగా క్రీస్తు 10 వేల పరిశుద్ధుల పరివారంలో వస్తాడు.

**3. నోవహు :** రోబోవు ప్రళయం గుర్తించినవాడు. ఎందరో ఎగతాళి చేసినను నిబ్బరంగా నిలిచాడు. దేవుడు అబద్ధమాడుటకు నరుడుకాడు (సంఖ్యా 23:19).

**4. అబ్రాహాము :** తన కోడలు రిబ్కా కోసం పనివాడిని ఎలియాజరును పంపాడు. నీవు అమ్మాయిని తెస్తావు  అన్నాడు. నిరీక్షణతో యెహోవా మాటలని నమ్మసాగాడు.

**5. యాకోబు :** యాకోబు పట్టుదలతో దీవెనలని పొంది ఎట్టి జీవితం జీవిస్తారో వివరించి తెలిపాడు.

**6. యోసేపు :** కలల అర్థం చెప్పునేర్పు రాబోవు దినాల్లో జరిగే అనుబవాలు కలలు వివరాన్ని బట్టి ప్రవక్త గతంగావచ్చు. దేవునికే ఘనత నిచ్చాడు. కలల అర్థం చెప్పునపుడు దేవుడే శాంతి కరమైన జవాబిస్తాడన్నాడు.

**7. మోషే :** ఆయన జీవితంలో 475 వచనాలు ప్రవచనము నిండినదైయున్నది (నిర్గమ 11:4,5,8). దేవుడు చెప్పినట్లు అందరికీ తెలియచేసేవాడు. అట్లే జరుగుట చూడగలము. స్థలము, సమయము తెల్పే ప్రతిభ దేవునినుండే పొందాడు. మోషే సామాన్యుడే. దేవుని చిత్తానికి లోబడ్డాడు. దేవునితో మాట్లాడుటకు నోరు ఇచ్చాడు. మోషె గొప్ప ప్రవక్త.

**8. సువార్తికులు :** అదే సువార్తికుని మిషన్. వీరంతా క్రీస్తు ప్రేమను క్షమను రక్షణను గూర్చి మాత్రమే చెప్తారు. బైబిలు స్కూలుకు వెళ్ళి చదువుకోనవసరంలేదు. పరిశుద్ధాత్మను కోరితే, ఆయనే మీకు పంపుతాడు. కోత విస్తారమే గానీ పనివారు కొద్ది మందిమే. కోతకు పంపు వారికై కోత యజమానుని వేడుకొనుడని చెప్పెను (మత్తయి 9:37,38). మన హృదయ స్థితిని బట్టి అవసరతను బట్టి దేవుడు మనకు సందేశాలనిస్తాడు. సరియైన ఆఫీసులో తర్ఫీదు లేనివాడే ఫిలిప్పు. అపోస్తలు 6:3 ఆ సమరయ ప్రాంతంలో సువార్త

ప్రబలుటకు ఫిలిప్పు మాత్రమే కృషిచేసిన విశ్వాసి, సువార్తీకుడు.

నాకిష్టమైన కాపరులను మీకు నియమింతును. వారు జ్ఞానముతో వివేకముతో మిమ్ములను ఏలుదురు (యిర్మీయా 3:15). మంచికాపరి వ్యక్తుల ఆత్మీయ ఆకలిని తీర్చగలరు. గాయాలను కట్టగలరు. మంచికాపరి ఉద్యోగములో నియమించబడిన వారు. కాని కాపరి హృదయము దేవుని నుండి దయగలిగిన రీతిగా అభిషేకం రావాలి (యోహాను 10:11-13).

**9. బోధకులు :** వాక్యము వివరించుటకు నియమించబడినవారు సువార్త ద్వారా క్రీస్తు ఎరుగని వారికి బోధించుట నశించినవారి పట్ల జాలి కలిగి ఉండాలి. సువార్తీకులు ఎందరో చదువులేనివారు. కానీ వారికి బైబిలు జ్ఞానముంది. దేవుని అభిషేకాన్ని పొందినవారు సరిగ్గా బోధించువారై యుంటారు. పెద్దలు, డీకన్లు, సహాయకులు అధ్యక్ష పదవి ఆశిస్తే మంచిదే. 1 తిమోతి 3:1 - అధ్యక్ష పదవి ఆశిస్తే మంచిదేగాని, వాక్యము ఉపదేశించువాడు రెట్టింపు సన్మానమునకు పాత్రుడు. 1 తిమోతి 5:17-19 - పనివాడు జీతమునకు పాత్రుడు. అపొ.కా. 20:17 - పెద్దలను పిలువనంపించుటను చూడగలము. యాకోబు 5:14,15 - ఎవరైనా జబ్బుగా నుంటే పెద్దలను పిలిపించి ప్రార్థించుట పరిపాటి. వారు నమ్మకముగా ప్రభువుకు విజ్ఞానము చేయగా అది బలము కలదై సత్ఫలితాలనిస్తుంది. తీతుకు 1:5,6 - ప్రతి పట్టణములో పెద్దలను నియమించారు. సద్విష ప్రియుడు, స్వబుద్ధిగలవాడు, ఆశనిగ్రహము గలవాడు హిత బోధి విషయము నమ్మదగిన వానిగా ఉండుటకు జాగ్రత్తపడాలి.

**10. దైవసేవకు సహాయకులు :** అపొ.కా. 27:17 - పౌలుకు సహాయపడినవారు వీరే -

రోమా 16:1,2 - పౌలుకు పుస్తకాలు అందిస్తూ నమ్మకంగా సేవచేసిన

1. షీబీవాల గొప్ప విశ్వాసిగా పౌలు గుర్తించాడు.

2. లూదియ పౌలు సేవకు అనుచరులకు

3. ఆతిథ్యమిచ్చి సహకరించింది. మోషేకు అహరోను బాహువులు చేతులను ఎత్తిపట్టి ధరించి ప్రార్థనా విజయాలలో సహకరించారు. తోడుగా ఉన్నారు.

4. గిన్నెడు చల్లని నీళ్ళు ఇస్తే తప్పక ప్రతి ఫలముంటుంది. ప్రతి ఇటుక, ఒక గోడకు చాలా అవసరము. టీవిలో ప్రసంగీకునితోపాటు, దానికి సిద్దపర్చే టెక్నికల్ పరివారమంతా చాలా ప్రాముఖ్యమే.

"ఆయన నిమిత్తము కనిపెట్టుకొనువారందరూ ధన్యులు" (యెషయా 30:18).

ఈ పుస్తకములోగల ఆత్మీయ వరాల వివరాలన్నీ ఆత్మను తృప్తిపరుస్తూ, పోషణనిస్తూ క్రీస్తును హత్తుకొని జీవించే విజేతలుగా సమర్థవంతులగు సాక్షులుగా ఛ్రదిస్తుంది. అ నిత్యత్వం చేరుటకు సంసిద్ధులుగా చేసి ఆ దివ్య పరమపురిలో ద్వారాలన్నీ స్తుతుల ద్వారాలేనని స్తుతించగలరు. పునరుత్థానపు ఉదయ ప్రశాంతతలోనే పునరుత్థాన శక్తి ఉందని గ్రహిస్తారు. చదవరులంతా ఆయన ఆ వాగ్దానాలపై విశ్రమిస్తూ శ్రమలేక ఉన్నవారే నిజమైన ఆత్మ పూర్ణులు, సేవకులు అంతటి కృప మీకు లభించుగాక........ఆమెన్



దేవుని మహాకృపలో వివాహ స్వర్ణోత్సవ సందర్భంగా



బ్రో. ఎయండికె ప్రసాద్ గారు, హరీష్ రెడ్డి గారు
మాయెడల ఎంతో ప్రేమను చూపించారు. వందనాలు



కృపానిధి సంఘములో ముఖ్యులు
సిస్టర్ విజయకుమారి చౌదరి గారితో



అమెరికాలో ప్రెయర్ గ్రూప్ పరిచర్యల్లో
బండారు క్రిష్టఫర్, పెర్సిస్ దంపతులు



శ్రీమతి సజ్జా బర్నబాస్ గారితో



శ్రీమతి రూత్ జెర్మియ గొప్ప ప్రసంగికులరాలు



స్పందన దేవ గారు, యుఇసియఫ్ ఫణి
గారితో మా దంపతులు



మమ్మల్నెంతో ప్రేమించే
జోసఫ్ మోజెస్ గారి సంఘములో

# దేవునికి మహిమ!



ఆధ్యాత్మిక గ్రంధాల ప్రచురణలో అలుపెరుగని
యోధురాలు శ్రీమతి గ్రేస్ విజయ గారి కలం నుండి
వెలువడిన మరో అద్భుత గ్రంధం - సౌశీల్య సాక్షులు
ఆసక్తితో కూడిన అంశం - పరలోకంలో
విశ్వాసి చేయలేని పని అనే మార్క్ గారి అద్భుత
గ్రంధాన్ని తెలుగులోనికి అనువందించడానికి
దేవుడు కృప చూపిని దేవునికి హృదయమార
స్తుతులు సమర్పిస్తున్నాము.

ప్రియులు శ్రీ సుందరారావు గారు సోదరి గ్రేస్ విజయ
గారు ఈ మధ్యనే 50 ఏళ్ల గోల్డెన్ ఏనివర్సిరి
జరుపుకున్నారు. ఇన్నేళ్లు కాపాడిన ప్రభువుకు
కృతజ్ఞతలు సమర్పిస్తూ ఈ పుస్తక పఠనకు
ప్రేమతో మిమ్ములను ఆహ్వానిస్తూ....

క్రీస్తునందు మీ సోదరుడు

డా॥ దేవసహాయం దండల
స్పందన